శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
భగవద్యామునాచార్యులవారు ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

(త్రయోదశోఽధ్యాయః)

దేహస్వరూపమాత్మాప్తిహేతురాత్మవిశోధనమ్ ।
బన్ధహేతుర్వివేకశ్చ త్రయోదశ ఉదీర్యతే ॥ 17

## శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా
## కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥
## ॥త్రయోదశోఽధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥
మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।
గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యుద్గ్రన్థాననుసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥
శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేర్యోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

## ॥శ్రీ గీతార్థసంగ్రహః॥

తా.చం.- అత్ర భాష్యమ్ - *తత్ర తావత్త్రయోదశే దేహాత్మనోస్స్వరూపం దేహయాథాత్మ్యశోధనం దేహవియుక్తాత్మప్రాప్త్యుపాయో వివిక్తాత్మస్వరూపసంశోధనం తథావిధస్యాత్మనశ్చాచిత్సంబన్ధహేతుస్తతో వివేకానుసన్ధాన ప్రకారశ్చోచ్యత ఇతి । అత్ర దేహస్వరూపమిత్యనేనైవాభిప్రేతం దేహాత్మనోస్స్వరూపమితి దేహయాథాత్మ్యశోధనమితి చ వివృతమ్ । **ఆత్మాప్తిహేతుః** అమానిత్వమ్ (13.7) ఇత్యాదిభిరుక్తః । **ఆత్మవిశోధనం**- జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి(13.12) ఇత్యుపక్రమ్య కృతమ్ । **బన్ధహేతుస్తు** *కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు (13.21) ఇత్యుక్తః । ధ్యానేనాత్మని పశ్యన్తి (13.24) ఇత్యాదినా వివేకానుసన్ధానప్రకారో యథాధికారం దర్శితః ॥ 17 ॥

## యామునమునులు(ఆళవందార్) సాయించిన

# గీతార్థసంగ్రహం

మూడు షట్కాలలోని సారార్థం.

ప్రతిపదార్థం: **దేహస్వరూపం** = దేహంతాలూకు స్వరూపం, **ఆత్మాప్తిహేతుః** = జీవాత్మస్వరూపాన్ని పొందటానికి ఉపాయమున్నూ, **ఆత్మవిశోధనం** = ఆత్మనిగురించిన పరిశీలనం, **బన్ధహేతుః** = (ఆత్మకి అచిత్తుతో) సంబంధం కలగటానికి కారణాన్నీ, **వివేకః చ** = ఎలా(ఆత్మని అచిత్తునుంచి) విడదీసి అనుసంధించటమున్నూ **త్రయోదశే** = పదమూడవ అధ్యాయంలో **ఉదీర్యతే** = చెప్పబడుతున్నాయి.

మొదటి ఆరు అధ్యాయాల్లోనూ చెప్పిన కర్మ,జ్ఞానయోగాలనీ బాగా అర్థం చేసుకున్న తరువాత , తరువాతి ఆరధ్యాయాలూ పరమాత్మని పొందటానికి ఉపాయమైన భక్తియోగం గురించి చక్కగా చెప్పేయి. చివరి ఆరు అధ్యాయాలలో శరీరం, ఆత్మ, ఈశ్వరుడు, కర్మ,జ్ఞాన,భక్తియోగాలు, వీటి స్వరూపాలని గురించి చెప్పబడింది. అక్కడ ఈ పదమూడవ అధ్యాయంలో దేహము, ఆత్మల స్వరూపము, దేహంతాలూకు యథావస్థితరూపాన్ని పరిశోధించి, దేహంనుండి విడివడిన ఆత్మని పొందటానికి ఉపాయాన్ని, అటువంటి ఆత్మయొక్క స్వరూపాన్నీ పరిశీలించటం, దానికీ ప్రకృతితో ఉన్న సంబంధాన్నీ విచారించటం చెప్పబడుతున్నవి. ఆత్మని పొందటానికి కారణంగా అమానిత్వాది గుణాలు చెప్పబడ్డాయి. ఆత్మనిగురించి చెప్తున్నాను అని ప్రారంభిస్తున్నాడు. ఈ ఆత్మ ప్రకృతితో బంధింపబడటానికి కారణం గుణములతో కలవటమేనని, జన్మనిబట్టికూడా ఉంటుందనీ చెప్పబడింది. ధ్యానంచేత ఆత్మదర్శనం లభిస్తుందని, ఎవరు దర్శించగలరో మొదలైనవిషయాలు ఇందులో చూసబడుతున్నవి. 17

శ్రీః

# ॥ అథ త్రయోదశోఽధ్యాయః ॥

**భా. పూర్వస్మిన్ షట్కే పరమప్రాప్యస్య పరస్య బ్రహ్మణో భగవతో వాసుదేవస్య ప్రాప్త్యుపాయభూత భక్తిరూపభగవదుపాసనాఙ్గభూతం ప్రాప్తుః ప్రత్యగాత్మనో యాథాత్మ్యదర్శనం జ్ఞానయోగకర్మయోగలక్షణ నిష్ఠాద్వయసాధ్యముక్తమ్ । మధ్యమే చ పరమప్రాప్యభూతభగవత్తత్త్వ యాథాత్మ్యతన్మాహాత్మ్య జ్ఞానపూర్వకైకాన్తికాత్యన్తికభక్తియోగనిష్ఠా ప్రతిపాదితా । అతిశయితైశ్వర్యాపేక్షాణా మాత్మకైవల్య-మాత్రాపేక్షాణాం చ భక్తియోగస్తత్తదపేక్షితసాధనమితి చోక్తమ్। ఇదానీముపరితనే షట్కే**

13.తా.చం.॥అథ తృతీయషట్కసఙ్గతిం వక్తుం ప్రథమద్వితీయషట్కార్థం సంగ్రహేణ ఆహ - **పూర్వస్మిన్నితి**। అత్ర పదానాం భావః ప్రాక్ప్రపఞ్చితః। *జ్ఞానకర్మాత్మికే నిష్ఠే యోగలక్ష్యే సుసంస్కృతే। ఆత్మానుభూతిసిద్ధ్యర్థే పూర్వషట్కేన చోదితే॥ (గీ.సం.2) ఇతి ప్రథమషట్కార్థసంగ్రహః। సిషాధయిషితపర్యన్తావిచ్ఛిన్నసాధనానుష్ఠానమిహ నిష్ఠా। *మధ్యమే భగవత్తత్త్వయాథాత్మ్యావాప్తిసిద్ధయే । జ్ఞానకర్మాభినిర్వర్త్యో భక్తియోగః ప్రకీర్తితః॥(3) ఇతి సంగ్రహానుసారేణ మధ్యమషట్కప్రధానార్థముక్త్వా ప్రసఙ్గోక్తంచాహ - **అతిశయితేతి । ఇతిచేతి** చకారోఽన్వాచయార్థః। ఇదం చాన్తే సంగృహీతం *భక్తియోగస్తదర్థీ చేత్సమగ్రైశ్వర్యసాధనమ్। ఆత్మార్థీ చేత్త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః॥ (7)ఇతి। ప్రధానపురుషవ్యక్త-సర్వేశ్వరవివేచనం కర్మ ధీర్భక్తిరిత్యాదిః పూర్వశేషోన్తిమోదితః॥ (4) ఇతి సంగ్రహశ్లోకవ్యాఖ్యానాభిప్రాయేణ తృతీయషట్కం పూర్వోక్తషట్కద్వయేన సంగమయతి -**ఇదానీ**మితి। ఇదానీం - సామాన్యతః ప్రతిపత్త్యా బుభుత్సోదయేన విశోధనావసరే

## శ్రీమాన్ కృష్ణస్వామిదాసుడు రచించిన గీతార్థవివరణము- 13వ అధ్యాయము.

### షట్కము,అధ్యాయముల సంగతియు.

భగవద్గీత మొదటి ఆరు అధ్యాయాలైన ప్రథమషట్కతాత్పర్యం **"జ్ఞానకర్మాత్మికే నిష్ఠేయోగలక్ష్యే సుసంస్కృతే। ఆత్మానుభూతిసిద్ధ్యర్థే పూర్వషట్కేన చోదితే॥"** అని గీతార్థసంగ్రహంలో (గీ.సం.2)లో చెప్పబడింది. దీన్నుండి పరమప్రాప్యుడూ, పరబ్రహ్మమూ, భగవానుడూ అయిన వాసుదేవుడిని పొందటానికి ఉపాయమైయున్న భక్తియోగం అనబడే భగవదుపాసనానికి అంగమై ఉండటాన్ని ప్రాప్త(పొందేవాడు) అయిన జీవాత్మని ఉన్నదానిని ఉన్నట్టుగా (యథాతథంగా) తెలుసుకోవటమనీ, ఆ ఆత్మసాక్షాత్కారాన్ని జ్ఞానయోగం కర్మయోగం అనబడే రెండు ఉపాయాలనీ పరిపూర్ణంగా అనుష్ఠించటంచేత పొందవచ్చునిన్నీ, ఈ రెండు ఉపాయాలవల్ల ఆత్మమాత్రానుభవరూపమైన కైవల్య మోక్షాన్ని పొందవచ్చునిన్నీ స్పష్టమౌతోంది. భగవద్గీతలో మధ్యనున్న ఆరు అధ్యాయాల మధ్యమషట్కతాత్పర్యం **"మధ్యమే భగవత్తత్త్వయాథాత్మ్యావాప్తిస్థితయే । జ్ఞానకర్మాభినిర్వర్త్యో భక్తియోగః ప్రకీర్తితః॥** అని గీతార్థసంగ్రహం (గీ.సం.3)లో చెప్పబడింది. దీనివల్ల పరమప్రాప్యుడైన భగవానుడిని గురించిన జ్ఞానాన్ని చెప్పటం, ఆయన గొప్పతనాన్ని పురస్కరించుకొని ఇతరప్రయోజనాలని వేటినీకూడా తలుచుకొనకుండా, విచ్ఛేదంలేకుండా చెయ్యబడే భక్తియోగాన్ని కర్మజ్ఞానయోగాలవల్ల కలిగిస్తుందనిన్నీ, భగవదనుభవాన్ని కలిగిస్తుందనీ స్పష్టమౌతుంది. దానితో చాలా గొప్పదైన, ఐశ్వర్యకాములకికూడా భగవదనుభవమూ, అచిదనుభవమూ లేని, ఆత్మమాత్రానుభవమనే కైవల్యమోక్షాన్ని కోరినవారికికూడా భక్తియోగం వారివారి కోరుకున్నప్రయోజనాలకి సాధనమౌతుందనిన్నీ ఈ మధ్యమషట్కంలో చెప్పబడింది. ఈ విషయం గీతార్థసంగ్రహంలో **"భక్తియోగస్తదర్థీ చేత్సమగ్రైశ్వర్యసాధనమ్। ఆత్మార్థీ చేత్త్రయోప్యేతే తత్కైవల్యస్య సాధకాః॥"**(గీ.సం.7) (శ్రేష్ఠమైన ఐశ్వర్యాన్ని కోరినవాడైతే భక్తియోగం దాన్ని సాధించి ఇస్తుంది. ఆత్మమాత్రానుభవమనే కైవల్యమోక్షాన్ని కోరినవాడైతే కర్మజ్ఞానభక్తియోగాలనే మూడింటిలో ఏఒక్కటైనా దానిని సాధిస్తుంది) అని చెప్పబడింది. ఇక చివరి ఆరధ్యాయాలనే ఈ మూడవషట్కం తాత్పర్యం **"ప్రధానపురుషవ్యక్తసర్వేశ్వరవివేచనం కర్మధీర్భక్తిరిత్యాదిః పూర్వశేషోఽన్తిమోదితః॥"**(గీ.సం.4) అని గీతార్థ సంగ్రహంలో చెప్పబడింది. దీన్నిబట్టి మూలప్రకృతి, జీవాత్మతత్త్వము- ఈ రెండూ కలిసి ఉన్న స్థూలప్రపంచం, సర్వేశ్వరుడు

**ప్రకృతిపురుషతత్సంసర్గరూప ప్రపఞ్చేశ్వర తద్యాథాత్మ్యకర్మజ్ఞానభక్తిస్వరూప తదుపాదానప్రకారాశ్చ షట్కద్వయోదితా విశోధ్యన్తే। తత్ర తావత్ త్రయోదశే – దేహాత్మనోస్స్వరూపం, దేహయాథాత్మ్యశోధనం,**

---

ప్రాప్త ఇత్యర్థః । **తత్సంసర్గరూపప్రపఞ్చే**తి వ్యక్తశబ్దార్థవివరణమ్। సంసంర్గోऽత్ర సముదాయః; యద్వా, *తస్మిన్ గర్భం దధామ్యహమ్। సంభవస్సర్వభూతానాం తతో భవతి (గీ.14.3) ఇతి సంసర్గవిశేషమూలత్వాత్సంసర్గరూపతోక్తిః। యాథాత్మ్యశబ్దేన వివేచనశబ్దాభిప్రేతకథనమ్ । వివిచ్యతేనేనేతి వ్యావర్తకధర్మోऽత్ర వివేచనమ్ । **తదుపాదానప్రకారా** ఇతి ఆదిశబ్దసంగ్రహోక్తిః। షట్కద్వయోదితా **విశోధ్యన్త** ఇత్యనేన *పూర్వశేషోన్తిమోదితః(గీ.సం.4) ఇత్యేదభిప్రేత సంగతివిశేషవివరణమ్। **విశోధ్యన్త** ఇతి వచనం వక్ష్యమాణస్య సామాన్యతః పునరుక్తిపరిహారార్థమ్ । అభిప్రాయికానుక్తా-పేక్షితాంశప్రతిపాదనేన ప్రాగుక్తానాం సర్వప్రకారేణ నిస్సంశయీకరణం విశోధనమ్॥

అథ *దేహస్వరూపాత్మాప్తిహేతు రాత్మవిశోధనమ్ । బన్ధహేతుర్వివేకశ్చ త్రయోదశ ఉదీర్యతే ॥(17)ఇతి సంగ్రహశ్లోకమపి వ్యాకుర్వంస్త్రయోదశమవతారయతి – **తత్ర తావది**తి। **తత్ర** –తృతీయషట్కే వక్తవ్యే (వా)। **తావత్**–ప్రథమమిత్యర్థః । తేనాధ్యాయాన్తరేభ్యః వక్ష్యమాణేభ్యః పఞ్చభ్యోऽస్య పూర్వత్వం సంగతివిశేషసిద్ధమిత్యభిప్రేతమ్। తథా హి, ప్రథమషట్కం హి శాస్త్రోపోద్ఘాతశాస్త్రావతరణహేతుభూతశోకనివర్తకాత్మదర్శనపరద్వికేన ఆత్మదర్శనస్యైవ సాధనప్రపఞ్చనపరచతుష్కేణ చ భిన్నమ్ । ద్వితీయం చ షట్కం సాధనాధికారిఫలాదిభేదపరికరితభక్తియోగస్వరూపపరేణ తదుత్పత్తివివృద్ధ్య(ర్థార్థ)పరేణ చ త్రికభేదేన భిన్నమ్ । తథా తృతీయం చ షట్కం త్రికద్వయాత్మకమ్ । తత్ర ప్రథమత్రికం ప్రధానపురుషవ్యక్తసర్వేశ్వరరూపతత్త్వవివేచనపరమ్। తత్ర ప్రసఙ్గేన తు మాత్రయా కర్తవ్యానుప్రవేశః । షోడశాదిత్రికం కర్తవ్యవివేచనపరమ్। తత్రాపి, తత్తత్ప్రసఙ్గాన్ మాత్రయా తత్త్వానుప్రవేశః । శాస్త్రవశ్యత్వాదివివేకోపి హి కర్తవ్యసిద్ధ్యర్థమేవ

---

వీటినిగురించిన యథావస్థితజ్ఞానం(ఉన్నదానిని ఉన్నట్టుగా తెలపటం), కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగాల స్వరూపం వాటిని అంగీకరించే ప్రకారాలు – ఇటువంటివాటినిగురించి మొదటిరెండు షట్కాల్లో చెప్పబడిన విషయాలు ఇదివరకు చెప్పబడని విషయాలూ ఈ షట్కంలో బాగావిచారించి సంశయాలని తీర్చి వివరింపబడుతాయని స్పష్టం.

ఇక ఈ పదమూడవ అధ్యాయానికి తాత్పర్యం **“దేహస్వరూపం, ఆత్మాప్తిహేతుః, ఆత్మవిశోధనం। బంధహేతుర్వివేకశ్చ త్రయోదశ ఉదీర్యతే ॥”** (గీ.సం.17) అని గీతార్థసంగ్రహంలో చెప్పబడింది. దానివల్ల దేహం, ఆత్మ అనేవాటి స్వరూపం, ఈ రెండింటి యాథాత్మ్యగుణాలని గురించిన పరిశీలనతో వివరణం, దేహంలోంచి పూర్తిగా విడిపోయిన ఆత్మని పొందటానికి ఉపాయం, ఆత్మ అనాదిగా అచిత్తుతో బంధించబడటానికి కారణం, ఆత్మని అచిత్తునించి విడిపించి అనుసంధించుకునే ప్రకారమూ, ఈ పదమూడో అధ్యాయంలో చెప్పబడుతున్నాయని తెలుస్తుంది.

ఇక్కడ మూడు షట్కాలలోనున్న అధ్యాయాలకి సంగతి తెలుసుకొనదగినది. అంటే, 1. మొదటి షట్కంలో రెండు భాగాలు. అందులో శాస్త్రారంభానికి ముందుమాట, శాస్త్రం ఉదయించటానికి కారణమైన అర్జునుడి శోకాన్ని తొలగించటానికి ఉపదేశించబడిన ఆత్మస్వరూపవివరణమున్న మొదటి రెండధ్యాయాలూ మొదటిభాగం. ఆ ఆత్మసాక్షాత్కారానికి సాధనాన్ని ఉపదేశించే తరువాతి నాలుగు అధ్యాయాలూ రెండో భాగం. 2. మధ్యమషట్కం కూడా రెండు భాగాలు. అంటే సాధనం, అధికారి, ఫలం మొదలైన పరికరాలతోనున్న భక్తియోగస్వరూపాన్ని వివరించే 7, 8, 9 అధ్యాయాలు మొదటి భాగం. ఆ భక్తియోగం కలగటం, దాన్ని వృద్ధిచేసుకోవటం తరువాతి మూడధ్యాయాలు (10,11,12) రెండో భాగం. 3. అలాగే, మూడో షట్కం రెండు భాగాలు. అంటే ప్రకృతి, పురుషుడు, స్థూలప్రపంచం, సర్వేశ్వరుడు– వీరిని గురించి చెప్పే 13,14,15 అధ్యాయాలు మొదటి భాగం. చెయ్యవలసినవాటిని చెప్పేవి తరువాతి మూడు (16,17,18) అధ్యాయాలు రెండవ భాగం. వీటిలో ప్రాసంగికంగా మొదటి భాగంలో చెయ్యవలసినవాటిని గురించిన ప్రస్తావం, రెండో భాగంలో తత్త్వవివరణం కొంతమట్టుకు కలిసిపోయి ఉంటాయి. పదహారో అధ్యాయం చివరలో శాస్త్రప్రామాణ్యాన్ని చెప్పటమనేది, చెయ్యవలసినవాటిని శాస్త్రానుగుణంగానే తెలుసుకోవాలని చూపటానికే. ఈ షట్కానికి చెప్పబడిన గీతార్థసంగ్రహంలోకూడా

**దేహవియుక్తాత్మప్రాప్త్యుపాయః, వివిక్తాత్మస్వరూపసంశోధనం, తథావిధస్యాత్మనశ్చాచిత్సంబన్ధహేతుః తతో వివేకానుసన్ధాన ప్రకార శ్చోచ్యతే ।**

**శ్రీభగవానువాచ –**

। ఏవం త్రికభేదో వివక్షిత ఇతి షోడశారమ్భే దర్శయిష్యతి – *అతీతేనాధ్యాయత్రయేణేత్యాదినా। అత్ర *ప్రధాన పురుషవ్యక్తసర్వేశ్వరవివేచనమ్ (గీ.సం.4) ఇతి సమాసపదేన ప్రథమత్రికార్థస్సంగృహీతః। *కర్మధీర్భక్తిరిత్యాదిరితి తు కర్తవ్య రూపద్వితీయత్రికార్థస్సంగృహీతేతి భాష్యకారాభిప్రాయః। ఏతేన సమాప్తంచ పఞ్చదశేऽధ్యాయే శాస్త్రమ్; ఉత్తరై స్త్రిభిః ఖిలాధ్యాయైః పరిశిష్టా నానాధర్మా నిరూపితాః ఇతి **యాదవప్రకాశ**కల్పనాపి నిరస్తా । అత్ర చ త్రికే త్రయోదశ చతుర్దశాభ్యాం *గతాసూనగతాసూంశ్చ (2.11) ఇత్యాదినా క్రమేణ దేహాత్మవివేకాదిముఖేన ప్రవృత్తప్రథమషట్కార్థ శేషభూతదేహాత్మయాథాత్మ్యసంసారతన్నివర్తకాది పరిశోధ్యతే। పఞ్చదశేన తు మధ్యమషట్కప్రతిపాదిత ద్వివిధ ప్రకృతి శేషిభూతచతుర్విధాధికారిభజనీయపరమపురుషపరిశోధనం క్రియతే। ఇమం చ భేదం పఞ్చదశారమ్భే సూచయిష్యతి– *క్షేత్రాధ్యాయేత్యాదినా। క్షేత్రాధ్యాయప్రసక్తబన్ధహేతుగుణసఙ్గస్య బన్ధహేతుతాప్రకారతన్నివృత్త్యాది పరతయా *పరం భూయః ఇత్యాదేః అధ్యాయస్య (15) పశ్చాద్భావిత్వం సిద్ధమ్ । తతః క్షేత్రాధ్యాయస్య తృతీయ షట్కాదిత్వం యుక్తమితి। తదేతదఖిలమభిప్రేత్య – **తత్ర తావత్ త్రయోదశ** ఇత్యుక్తమ్ । **దేహాత్మనో స్స్వరూపం దేహయాథాత్మ్యశోధన**మితి అధ్యాయశరీరపర్యాలోచనేన సంగ్రహశ్లోకే అనుక్తస్యాపి చకారసముచ్చితస్యోక్తిః । దేహస్వరూపమితి తత్ప్రతిసంబంధ్యాత్మ స్వరూపస్యాప్యుపలక్షణమ్(లక్షణార్థమ్) । *ఆత్మవిశోధనమితి సంగ్రహశ్చ దేహయాథాత్మ్యశోధనస్యాప్యుపలక్షణమ్ । **దేహాత్మనోస్స్వరూప**మితి ధర్మనిర్దేశో వివక్షితః । వివేకశబ్దేన చ న వివిచ్య ప్రతిపాదనమాత్రం భేదమాత్రంచ వివక్షితమ్, *ఆత్మవిశోధనమిత్యనేనైవ గతార్థత్వాత్। *ధ్యానేనాత్మని పశ్యన్తి (24) ఇత్యాదినా ద్రష్టవ్యత్వేన నిర్దిష్టస్యాత్మనః *సమం సర్వేషు(27) ఇత్యాదినా స్వయం వివిచ్యానుసంధానప్రకారో హి వక్ష్యతే । తదాహ – తతో **వివేకానుసన్ధానప్రకారశ్చే**తి।

"ప్రధానపురుషవ్యక్తసర్వేశ్వరవివేచనమ్" అనే వాక్యఖండంచేత చివరి షట్కంలో తత్త్వాలని వివరించే మొదటి భాగంతాలూకు అర్థాన్ని సంగ్రహంగా చెప్పటం జరిగింది. "కర్మధీర్భక్తిరిత్యాదిః" అని చెయ్యవలసిన వాటిని వివరించే మొదటి భాగంతాలూకు అర్థం సంగ్రహంగా చెప్పబడింది. 16వ అధ్యాయారంభంలో గీతాభాష్యంలో కూడా ఈ రెండుభాగాలూ చూపబడ్డాయి. దీనివల్ల "15వ అధ్యాయంతో గీతాశాస్త్రం పూర్తి అయింది. తరువాత ఉన్న మిగిలిన మూడు అధ్యాయాలవల్ల మిగిలిన రకరకాలధర్మాలు నిరూపించబడ్డాయి" అని యాదవప్రకాశుల కల్పన అసంబద్ధమైనదని స్పష్టమౌతోంది. ఈ మూడో షట్కం – మొదటి రెండు షట్కాల్లో చెప్పబడిన అర్థాల వివరణమే అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన విషయం ఇక నిరూపించబడుతోంది. **"గతాసూన్ అగతాసూంశ్చ"** (2.11) అని ప్రారంభించి మొదటి షట్కంలో దేహాత్మస్వరూపాలు మొదలైనవాటిని వివరించే క్రమంలో వాటికి ఉపకరించే దేహాత్మలని గురించిన యథావస్థితజ్ఞానం, ఆత్మ దేహంలో కట్టుబడిపోయినందువల్ల దానికి కలిగే సంసారబంధం, అది తొలగటం, దాన్ని తొలగించేది ఏది? ఇత్యాది విషయాలని ఈ 13వ, 14వ అధ్యాయాలు వివరిస్తున్నాయి. రెండో షట్కం ప్రారంభంలో చెప్పబడిన అచేతనం, జీవుడు అనే రెండుప్రకృతులకీ (ప్రకారాలకీ) స్వామియైనవాడూ, భక్తులైన ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని అనబడే నాలుగురకాలైన అధికారులకి స్వామియైన వాడు పరమాత్మ. అలాంటి పరమాత్మని గురించిన పరిశీలనాత్మకమైన వివరణం 15వ అధ్యాయంలో చెయ్యబడు తున్నది. మొదటి రెండు షట్కాలలో చెప్పబడిన కర్మజ్ఞానభక్తియోగాల వివరణం 16, 17, 18 అధ్యాయాలలో చెయ్యబడింది. దీన్నే గీతార్థసంగ్రహంలో "**పూర్వశేషాన్తిమోదితః**" అని యామునులు కటాక్షించేరు.

1.ప్రతిపదార్థం:– ***శ్రీభగవాన్ ఉవాచ*** = కృష్ణపరమాత్మ చెప్తున్నాడు, ***కౌన్తేయ*** = అర్జునా!, ***ఇదం శరీరం*** = ఈ దేహం, ***క్షేత్రమితి*** = (ఆత్మయొక్క అనుభవానికి) తగిన స్థానం అని, ***అభిధీయతే***= చెప్పబడుతోంది. ***ఏతత్ యః వేత్తి***= ఈశరీరాన్ని ఎవరు తెలుసుకొంటారో, ***తం***= అట్టివాడిని, ***తద్విదః***= ఆత్మజ్ఞానులు, ***క్షేత్రజ్ఞః ఇతి ప్రాహుః***= క్షేత్రజ్ఞుడు అని చెప్తారు.

ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥ 1

**భా॥ ఇదం శరీరం - దేవోహం, మనుష్యోహం, స్థూలోహం, కృశోహం ఇత్యాత్మనా భోక్త్రా సహ సామానాధికరణ్యేన ప్రతీయమానం భోక్తు రాత్మనోర్థాన్తరభూతం తస్య భోగక్షేత్రమితి శరీరయాథాత్మ్యవిద్భి రభిధీయతే । ఏతత్ అవయవశస్సఙ్ఘాతరూపేణ చ, ఇదమహం వేద్మీతి**

అథ గతాసూనగతాసూంశ్చ (2.11) ఇతి ప్రాక్స్వైనైవోపక్షిప్తక్రమేణ సప్తమారమ్భప్రకృతిద్వయనిర్దేశక్రమేణ చాప్సృష్టోప్యవసరే ప్రాప్తే స్వయమేవ పరిశోధయితుం భగవానువాచ ఇదం శరీరమితి । భ్రాన్తిరూపలోకోపలమ్భప్రకారనిర్దేశపర ఇదంశబ్ద ఇత్యభిప్రాయేణ **దేవో**హమిత్యాద్యుక్తిః । దేవోహం, మనుష్యోహమిత్యనన్తజాతిభేదోపలక్షణమ్; స్థూలోహం, కృశోహ మిత్యనన్తగుణభేదోపలక్షణమ్। ఏవం జాతిగుణోదాహరణం గచ్ఛామీత్యాది క్రియావిశేషోపలక్షణార్థమ్ । సంసారిణాం భోక్తృత్వం హి ప్రాయశో దేహాత్మభ్రమమూలమిత్యభిప్రాయేణ **ఆత్మనా భోక్త్రే**త్యుక్తమ్। *క్షేత్రమిత్యభిధీయతే ఇత్యనేనైవ భోగ్యత్వం ప్రతీతమ్। తతశ్చ కేదారాద్దేవదత్త ఇవ ప్రతిసంబంధిత్వేనార్థాక్షిప్తో భోక్తా భోక్తృత్వాకారేణ అర్థాన్తరసిద్ధ ఇత్యాహ - **భోక్తురాత్మనోऽ ర్థాన్తరభూతస్యే**తి । భోగస్యోత్పత్తిస్థానతయా క్షేత్రత్వవాచోయుక్తిరిత్యాహ - **భోగక్షేత్ర**మితి । క్షతత్రాణక్షయక్షరణాద్యప్రసిద్ధక్లిష్టార్థగ్రహణాత్ క్షేత్రవత్కర్మబీజఫలోత్పత్తిస్థానత్వగ్రహణమేవోచితమితి భావః। *అభిధీయత ఇత్యనేన ఆకాంక్షితోచితకర్త్రధ్యాహారః **శరీరయాథాత్మ్యవిద్భి**రితి। యద్వా *తద్విదః ఇతి పదమత్రాపి విపరిణామేన ప్రకృతవిషయతయా **తద్విద్భి**రితి భావ్యమ్। విపరిణతే చ తస్మిన్ తచ్ఛబ్దః ప్రకృతక్షేత్రపర

---

వ్యా."గతాసూన్ అగతాసూంశ్చ" (2.11)(ప్రాణం లేని శరీరాన్నీ, ప్రాణమున్న ఆత్మనూ)అని శాస్త్రారంభంలో "అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం జీవభూతామ్" (7.5) (ఈ అచేతనవస్తువు నా క్షుద్రమైన ప్రకారం; దీనికంటే వేరైన జీవుడు నా ఉత్కృష్టమైన ప్రకారం అని తెలుసుకో) అని 7వఅధ్యాయం మొదట్లోకూడా చెప్పినట్టుగా అచేతనమైన శరీరాన్ని, చేతనుడైన జీవుడినిగురించి వివరించవలసిన సమయం వచ్చిందిగనుక అర్జునుడు అడగకపోయినా, వాటిని వివరించి చెప్పటానికి ప్రారంభిస్తున్నాడు కృష్ణపరమాత్మ. **(ఇదం శరీరం)** నేను దేవతని, నేను మనుష్యుడిని ఇత్యాది జాతివాచకాలతో లెక్కలేనన్ని భేదాలతోనున్నదై, నేను లావుగానున్నాను, నేను సన్నంగా ఉన్నాను వంటి విశేషణగుణాలని బట్టి లెక్కలేనన్ని తేడాలతోనున్నదై, నేను వస్తున్నాను, నేను వెళ్లుతున్నాను -వంటి క్రియలతో లెక్కలేనన్ని భేదాలున్న శరీరాలని "ఇదం శరీరం" అనే పదం చెప్తున్నది. ఈ శబ్దప్రయోగాలు అనుభవించే ఆత్మనీ, ఆత్మచేత అనుభవింపబడే శరీరాన్నీ, సంసారులు ఒక్కటిగానే భ్రమించటంచేత వస్తాయి. నిజానికి అనుభవించేవాడైన జీవుడికంటే అనుభవించబడే శరీరం వేరైనదే. **(క్షేత్రమిత్యభిధీయతే)** ఆత్మకి కర్మకారణంగా కలిగే భోగాలని కల్పించేదని, శరీరంతాలూకు యాథాత్మ్యం తెలిసినవాళ్ళు ఈ శరీరాన్ని క్షేత్రం (వ్యవసాయభూమి, పొలం) అని అంటారు. ఇందువల్లనే క్షేత్రమైన ఈశరీరం అనుభవింపబడేది అనిన్నీ, దీనిని గలవాడిని ఆత్మ అనిన్నీ, ఈ ఆత్మ దీనిని అనుభవించేదవటంవల్ల దీనికంటే వేరైనదని స్పష్టమౌతోంది. **క్షేత్ర**పదానికి **క్షతత్రాణం** (చెడునించి రక్షించేది), **క్షయం** (ఉండే స్థలం) **క్షరణం** (నశించటం) మొదలైన అర్థాలు ఉన్నప్పటికీ అవి ప్రసిద్ధంకాకపోవటంవల్ల పదాన్ని బాధించి అర్థం చెప్పవలసి రావటంవల్లనూ ఆ అర్థాలని చెప్పుకోకుండా ప్రసిద్ధమైన పొలం అనే అర్థాన్నే తీసుకొని కర్మం అనే విత్తనంతాలూకు ఫలాన్ని పుట్టించే స్థలం అని అర్థం చెప్పబడింది. "చెప్పబడుతున్నది" అని మూలం(ఉత్పత్తిస్థానం) లేకుండా చెప్పటంవల్ల "దేహంతాలూకు నిజస్థితిని తెలిసినవారిచేత" అని తగిన ఉత్పత్తిస్థానం (మూలం) అధ్యాహరించుకొన బడింది. (తెచ్చి పెట్టుకొనబడింది). లేక, ఉత్తరార్థంలో ఉన్న "**తద్విదః**" అనే పదం ఇక్కడ **తద్విద్భిః**" అని విభక్తిమార్చి చేర్చుకొనబడింది అనిన్నీ, ఈ పూర్వార్థం క్షేత్రప్రకరణం అవటాన్ని బట్టి "**తత్**" అనే శబ్దం క్షేత్రాన్ని సూచిస్తున్నదని "శరీరంతాలూకు యాథాత్మ్యాన్ని తెలిసినవారిచేత చెప్పబడుతోంది అని భాష్యం ఇయ్యబడిందని గ్రహించవచ్చు. **(ఏతత్ యః వేత్తి తం తద్విదః**

**యో వేత్తి, తం వేద్యభూతాదస్మాద్వేదితృత్వేన అర్థాన్తరభూతమ్, క్షేత్రజ్ఞ ఇతి తద్విదః - ఆత్మయాథాత్మ్యవిదః, ప్రాహుః । యద్యపి దేహవ్యతిరిక్తఘటాద్యర్థానుసన్ధానవేలాయాం దేవోహం, మనుష్యోహం ఘటాదికం జానామీతి దేహసామానాధికరణ్యేన జ్ఞాతారమాత్మాన మనుసన్ధత్తే, తథాపి దేహానుభవవేలాయాం దేహమపి ఘటాదికమివ ఇదమహం వేద్మీతి వేద్యతయా వేదితానుభవతీతి వేదితురాత్మనో వేద్యతయా శరీరమపి ఘటాదివదర్థాన్తరభూతమ్ । తథా ఘటాదేరివ వేద్యభూతాచ్ఛరీరాదపి వేదితా క్షేత్రజ్ఞోర్థాన్తరభూతః । సామానాధికరణ్యేన**

ఇత్యభిప్రాయః । *ఏతద్యో వేత్తీత్యనేనైవ దేహాద్వ్యతిరేకః స్ఫుటీక్రియత ఇత్యాహ - **ఏతదవయవశస్సఙ్ఘాతరూపేణ చేదమహం వేద్మీ**తి । అయమభిప్రాయః - ఇదమహమితి ప్రత్యక్పరాక్త్వాభ్యామేవ తావద్భేదః ప్రతీయతే, గృహాదివదేవ। న చ దేవోహం, మనుష్యోహం ఇతి సామానాధికరణ్యవ్యపదేశహేతుభూతదేహాత్మబుద్ధ్యా సా ప్రతీతః భ్రాన్తిరితి యుక్తమ్, తథైవ దేహాత్మబుద్ధేర్బాధాత్ ।బలవతా హి దుర్బలం బాధ్యేత । ఉపపత్తిశాస్త్రే చ ప్రాక్ప్రపఞ్చితే బలం వ్యతిరేకబుద్ధేః, దేహాత్మబుద్ధేస్తూభయమపి ప్రతికూలమితి । ప్రాగుక్తాం ప్రత్యేకసముదాయాదివికల్పానుపపత్తి మభిప్రేత్య **అవయవశ-స్సఙ్ఘాతరూపేణ చే**త్యుక్తమ్ । **అవయవవ** ఇతి - మమ మూర్ధా, మమ హస్తః ఇత్యాదిరూపేణావయవేభ్యో అహమర్థ స్ఫుటం భిన్నతయా ప్రతీయతే; న త్వహం మూర్ధేత్యాదిరూపేణేతి భావః । సఙ్ఘాతరూపేణ చేతి - మమ శరీరమిత్యేవ హి సఙ్ఘాతేపి భేదధీరితి భావః । *ఏతద్యోవేత్తీత్యనేనాభిప్రేతముపలమ్భసిద్ధం భేదం దర్శయతి - **వేద్యభూతా**దితి । తద్విదః ఇత్యత్ర సామాన్యజ్ఞానమాత్రస్య నిర్ణయానుపయుక్తత్వాత్ **ఆత్మయాథాత్మ్యవిద** ఇత్యుక్తమ్ । మను జ్ఞాతా

**క్షేత్రజ్ఞః ఇతి ప్రాహుః)** ఈ క్షేత్రాన్ని చెయ్యి, కాలు మొదలైన అవయవాలతో అవయవసంఘాతంగానుండే సమూహరూపమైన శరీరంతో "దీనిని నేను తెలుసుకుంటున్నాను" అని ఎవరు తెలుసుకొంటున్నారో, అతడు తెలుసుకొనబడేదైన క్షేత్రంకంటేకూడా వేరైనందున, తెలుసుకొనేదైన ఈ ఆత్మను గురించిన యథార్థజ్ఞానంగలవారు ఆ ఆత్మని "క్షేత్రజ్ఞుడు" అని చెప్తున్నారు. "ఈ ఇల్లు నాకు తెలుసును" అని చెప్పటంలాగ, "ఈశరీరాన్ని, లేక ఈఅవయవాన్ని, నేనుతెలుసుకుంటున్నాను" అని చెప్పటంచేత "**ఇదం**" అని ఇంద్రియాలకి తెలిసే బాహ్యపదార్థమైన శరీరంకంటే, ఇంద్రియాలుగ్రహించలేని లోపలివస్తువైన ఆత్మ, వేరైనదని స్పష్టమౌతోంది. దీనిమీద ఒక ఆక్షేపం వస్తోంది - "నేను దేవుడను", "నేను మనుష్యుడను" అని దేహాన్నీ ఆత్మనీ ఒకటిగాచెప్పే వ్యవహారంనుంచి "నేను దీనిని తెలుసుకొంటున్నాను" అనే పదప్రయోగం భ్రమచేత కలుగుతోందని తెలుస్తోందిగదా- అని ఆక్షేపం. ఈ ఆక్షేపం సరికాదు. "నేను, దీనిని, తెలుసుకొంటున్నాను" అనే పదప్రయోగంతో చెప్పటంవల్ల కలిగే దేహాత్మల భేదజ్ఞానం, శాస్త్రాలనూ, యుక్తినీ అనుసరించినదిగనుక, చాలా బలమైనది. "నేను దేవుడిని" మొదలైన ప్రయోగాల వలనకలిగే దేహాత్మైక్యజ్ఞానం శాస్త్రాలకీ, యుక్తులకీ కుదరదుగనుక, బలంలేనిది. బలమైన జ్ఞానంకంటే తరువాత వచ్చిన బలంలేనిజ్ఞానమే తొలగించబడుతుందిగనుక వెనకచెప్పిన ఆక్షేపం కుదరదు. పైగా, దేహంతాలూకు అవయవాలలో ఏఒక్కదానినీ ఆత్మ అని చెప్పటమూ కుదరదు. అవయవాల చేర్తి(సంఘాతం)కూడా ఆత్మకాదు. వేరుగా కనబడుతూన్న తల, చెయ్యి మొదలైన శరీరావయవాలను శరీరపు అవయవాలనే అంటున్నాంగాని, ఈ తలనో, చేతినో ఇది నా ఆత్మ అని చెప్పటంలేదుగదా! అవయవాల సంఘాతమైన శరీరాన్నికూడా "ఇది నా శరీరం" అని ఆత్మకంటే వేరైనదిగానే చెప్పుతున్నాం. "**ఏతత్ యో వేత్తి**" అనటంవల్ల ఈ శరీరం తెలుసుకోబడేది అనిన్నీ, ఆత్మ దానిని తెలుసుకొనేది అనిన్నీ చెప్పబడటంచేత రెండింటికీ భేదం చూపించబడుతోంది. "**తద్విదః**" అనే పదం "ఈ ఆత్మని తెలుసుకొనినవారు" అనే అర్థంగలదైనా, సామాన్యమైన లోకవ్యవహారపుజ్ఞానం ఆత్మని గురించిన నిర్ణయానికి ఉపకరించదుగనుక, ఇక్కడ "ఆత్మను యథావస్థితంగా తెలిసికొన్నవాడు" అనే ఆ పదానికి అర్థం చెప్పుకోవాలి. దానిమీద ఇక్కడ ఈ క్రింది ఆక్షేపం వస్తోంది - కుండ మొదలైన బాహ్యవస్తువులని మనుష్యుడు చూసినప్పుడు "మనుష్యుడినైన నేను కుండని తెలుసుకొంటున్నాను" అనే జ్ఞానం కలుగుతుంది.

***ప్రతీతిస్తు వస్తుతశ్శరీరస్య గోత్వాదివదాత్మవిశేషణగతైకస్వభావతయా తదపృథక్సిద్ధేరుపపన్నా । తత్ర వేదితు రసాధారణాకారస్య చక్షురాదికరణావిషయత్వాద్యోగసంస్కృతమనోవిషయత్వాచ్చ ప్రకృతిసన్నిధానాదేవ మూఢాః ప్రకృత్యాకారమేవ వేదితారంపశ్యన్తి; తథా చ వక్ష్యతి–ఉత్క్రామన్తం స్థితం***

తావదాత్మేతి సిద్ధమ్; సచ జానామీతి ప్రతీతిసిద్ధః; సైవ ప్రతీతిః జ్ఞాతృత్వమివ దేహాత్మకత్వమపి దేవోహమిత్యాదిరూపేణ యుగపత్ గృహ్ణాతి; ప్రత్యక్షసిద్ధస్య తస్య యుక్త్యా శాస్త్రేణవా దేహాతిరిక్తత్వసాధనే ధర్మిగ్రాహకప్రమాణవిరోధ ఇతి శఙ్కాభిప్రాయేణాహ - **యద్యపీ**తి । యది జ్ఞాతుర్దేహసమానాధికరణతయైవ ప్రతీతిస్స్యాత్, తదైవం శక్యేతాపి; నచ తదస్తి, దేహస్యైవ ప్రధానతయా వేద్యత్వదశాయాం వ్యధికరణతయైవ ప్రతీతిసిద్ధేః; నచ ధర్మిగ్రాహకసిద్ధస్సర్వోప్యాకారో నారోపిత ఇతి నియమః । బుద్బుదముక్తాఫలచషకముకురాదిసమానపరిమాణాన్యేవ గ్రహనక్షత్రహిమకరమార్తాణ్డమణ్డలాని సర్వైరుపలభ్యన్తే; యుక్త్యా, శాస్త్రేణ చాతిపృథుపరిమాణతయా స్థాప్యన్తే; తద్వదత్రాపీత్యభిప్రాయేణాహ - **తథాపీ**తి । అతో ధర్మిగ్రాహకవిరోధరహితశ్రుత్యుపపత్తిసమానార్థవ్యతిరేకప్రత్యయసిద్ధం దేహాత్మనోః పరస్పరభేదం సనిదర్శనమాహ - **ఇతి వేదితు**రిత్యాదినా । ఇతిర్వ్హేతౌ । నను యద్యతో భిద్యతే, న తత్తత్సమానాధికరణతయా ప్రతీయతే; యథా

ఇక్కడ తెలుసుకొంటున్నాను అనటంవల్ల తెలుసుకొనేవాడే ఆత్మ అని స్పష్టం. వాడిని “మనుష్యుడినైన నేను” అని విశేషించిచెప్పటంవల్ల మనుష్యశరీరమే ఆ ఆత్మ అనీ స్పష్టం. అందువల్ల తెలుసుకొనేవాడు అని ఆత్మని కాకుండా, ఈ జ్ఞానం అదేసమయంలో ఆత్మని దేహంగాకూడా చూపిస్తోంది. ఈవిధంగా, ప్రత్యక్షంచేత తెలుసుకొనేదైన ఆత్మని, దేహమని తెలుసుకొంటూ ఉండగా, ఆ జ్ఞానానికి వ్యతిరేకంగా యుక్తితోనూ శాస్త్రాలతోనూ ఆత్మని దేహంకంటే వేరైనది అని నిర్ణయించటం ఎలా కుదురుతుంది అని ఆ ఆక్షేపం. దీనికి సమాధానం ఇలా ఉన్నది – తెలుసుకొనేదైన ఆత్మని ఎప్పుడూ దేహంతో ఒకటిగానే తెలుసుకొంటే, ఈ ఆక్షేపం నిలవవచ్చు కాని అలా లేదుగదా! ఈ ఆత్మ, దేహాన్నే చూపించి “నేను ఈ దేహాన్ని తెలుసుకొంటున్నాను” అని దేహంకంటే తనని వేరైనదిగానే తెలుసుకొంటున్నది. ప్రత్యక్షంగా కనబడే అన్నింటినీ అలాగే నిజం అని గ్రహించటం కుదరటంలేదు. గ్రహాలని చూసేటప్పుడు నీటిబుడగంత పరిమితిగలవిగానే కనబడుతున్నాయి. నక్షత్రాలని చూస్తే ముత్యాలలాగ కనబడుతాయి. చంద్రుడిని చూసినప్పుడు వెండిగిన్నంతగానే కనబడుతాడు. సూర్యమండలాన్ని చూసేటప్పుడు గుండ్రని అద్దమంత సైజులో ఉన్నట్టుగా కనబడుతుంది. ఇవన్నీ ప్రత్యక్షంవల్ల తెలియబడేవే అయినా, కనబడిన దృశ్యాలలోని పరిమితి సరియైనది కాదని నిశ్చయించుకొంటున్నాం. నిజానికి గ్రహాలూ మొదలైనవి చాలా పెద్దవనిన్నీ శాస్త్రాలవల్ల యుక్తులవల్ల నిశ్చయించుకుంటున్నాం. అలాగే ఇక్కడ కూడా ప్రత్యక్షంతో దేహమూ ఆత్మా ఒకటిగా తెలియబడుతున్నా, వెనక చెప్పినట్లుగా శాస్త్రయుక్తులతో ఆత్మ దేహంకంటే వేరైనది అని నిర్ణయించబడుతోంది. ఇక మరొక ఆక్షేపం వస్తోంది – ఏది దేనికంటే వేరైనది అవుతోందో అది, దానితో ఒకే విభక్తితో ఒకటే అనే దృష్టితో చెప్పబడటంలేదు. “ఈ ఘటం మట్టిది.” అన్నట్టుగా “నేను బ్రాహ్మణుడిని”, “నేను నల్లనివాడిని, జ్ఞానంగలవాడిని” అంటూ ఆత్మ దేహంతో ఒకటేనని చెప్పబడుతోంది కనుకనే ఇవి వేరైనవి కావు ఒకటైనవే అనిచెప్పటానికి అభ్యంతరంలేదు అని ఆక్షేపం. దీనికి సమాధానం – ఒకే విభక్తితో చెప్పబడినంత మాత్రాన రెండువస్తువులమధ్యని భేదం లేదనిచెప్పటానికి లేదు. “ఇది ఘటం, నల్లనిది” మొదలైన ప్రయోగాల్లో వస్తువులనీ, దానికంటే వేరైన వాటి జాతి, గుణం మొదలైనవాటినికూడా ఒకే విభక్తితో చెప్పబడుతూండటమున్నది గదా! బౌద్ధులవలె, జాతి, గుణం, మొదలైనవి లేవని చెప్పటమూ కుదరదు. ఘటాన్ని చూస్తే దానికి రూపం అనే ఒక విశేషణం(గుణం) ఉన్నదనీ, ముట్టుకున్నందువల్ల స్పర్శ అనేగుణమున్నదని, ఒకవస్తువును మరొక వస్తువునుంచి వేరుచేసి తెలపటానికి ఉపయోగపడే ఏర్పాటుకి జాతి అనేపేరు ఉన్నందున ఆయా వస్తువులకి వేరువేరు జాతులు ఉన్నాయని కలిగేదీ, కాదనలేనిదీ అయిన తెలివి(జ్ఞానం)చేత వస్తువులకి వాటికంటే వేరైన జాతిగుణాలుంటాయని స్థాపించబడుతోందిగదా! “వస్తువులకీ, జాతి,గుణాలకీ భేదమూ, అభేదమూకూడా ఉన్నాయని కొంతమంది

ఘటేన పటః; సమానాధికరణ(తయా చ)శ్చ మృద్ఘటాదివద్దేహో జ్ఞాత్రా ప్రతీయత ఇతి విపరీతయుక్తిమాశఙ్క్యాహ - **సామానాధికరణ్యేనే**తి । అయమభిప్రాయః - న తావత్సామానాధికరణ్యమాత్రేణాభేదః, జాతిగుణాదిష్వభావాత్ । నచ తాని న సన్తీతి సౌగతీ గతిః, అబాధితప్రత్యయబలేన దర్శనస్పర్శనాభ్యామేకార్థగ్రహణాదిభిశ్చ ధర్మధర్మిభేదసమర్థనాత్ । న చాత్ర భేదాభేదః, వ్యాఘాతాదిప్రసఙ్గాత్ । అతో యథా జాతిగుణక్రియాదిష్వపృథక్సిద్ధేరేవ సంబంధవిశేషాత్ సామానాధి-కరణ్యం, తద్వదత్రాపీతి సర్వానువృత్తం వక్తవ్యమిత్యన్యథైవ, అన్యథాపి వోపపన్నం భేదసాధనే సామానాధికరణ్యమితి । **విశేషణతైకస్వభావతయే**త్యపృథక్సిద్ధి(విశదీకరణ)వివరణమ్ । నను జాతిగుణాదివదిహ ధర్మధర్మిభావ స్సామానాధికరణ్యదశాయాం న ప్రతీయతే; యథా గౌశ్శుక్లో గచ్ఛతీత్యాదిషు గోత్వశుక్లత్వాదివిశిష్ట ఇతి బుద్ధిః, న తథాత్ర ధీః; దేవోహం, మనుష్యోహమిత్యత్ర హి దేవత్వవిశిష్టోహం, మనుష్యత్వవిశిష్టోహం ఇతి ప్రతీతిః; నతు దేవశరీర విశిష్టోహం, మనుష్యశరీరవిశిష్టోహమితి । అతో ఘట ఇత్యత్ర విశిష్టపిణ్డమాత్రప్రతీతివత్ దేవోహమ్, మనుష్యోహ మిత్యత్ర దేవత్వాదిజాతివిశిష్టపిణ్డమాత్రప్రతీతేర్దేహస్య కేచిత్ప్రతి విశేషణత్వాదర్శనాత్ న అపృథక్సిద్ధినిబన్ధనం దేహాత్మ

---

చెప్పటం పూర్వాపరాలకి వ్యతిరేకంకనుక కుదరదు. కనుక, "జాతి, గుణము, క్రియ మొదలైనవి వస్తువులను (పదార్థాలని) వదలియుండనివి గనుక ఆ వస్తువులతోబాటే చెప్పబడుతున్నాయి" అని గ్రహించినట్లే దేహం ఆత్మనివదిలి ఉండలేదుగనుక ఆత్మతో ఒకటిగానే చెప్పబడుతోందని చెప్పుకోవటమే తగినది. ఇక మరొక ఆక్షేపం. "తెల్లటి ఆవు పోవుచున్నది" మొదలైన ప్రయోగాలలో తెల్లదనంమొదలైన లక్షణాలు "గోత్వం" మొదలైన జాతులని వదలివేరుగా ఉండలేని లక్షణాలున్న గోవు అనేవస్తువుని తెలుసుకొంటున్నాం. "నేను దేవుడిని", "నేను మనుష్యుడిని" అన్నప్పుడు దేవత్వం, మనుష్యత్వం మొదలైన లక్షణాలతో ఉన్న దేవతల, మనుష్యులయొక్క మొదలైన శరీరాలని తెలుసుకొంటున్నామే తప్ప, దేవశరీరంతోఉన్న నేను, మనుష్యశరీరంతోనున్న నేను అని తెలుసుకొనటంలేదు కనుక ఘటమని తెలుసుకొనేటప్పుడు ఘటత్వంతో కూడిన ఘటం అనే వస్తువుని తెలుసుకొన్నట్లుగా, నేను దేవుడిని, నేను మనుష్యుడిని అని తెలుసుకొంటున్నప్పుడు దేవత్వం మొదలైన జాతితోనున్న శరీరాన్ని తెలుపుతున్నదని చూస్తున్నాం తప్ప ఆత్మ అనే మరొకదానికి దేహం విశేషణంగా ఉన్నదని ఈ ప్రయోగంవల్ల తెలియటం లేదే అని ఆక్షేపం. దీనికి సమాధానం - ఆత్మతాలూకు ప్రత్యేకలక్షణాలైన జ్ఞానమై ఉండటం, నిత్యంగా ఉండటం అనే లక్షణం, సూక్ష్మమైన అణువుగా ఉండటం అనే లక్షణం మొదలైనవి ఇంద్రియాలచేత గ్రహించబడనివని గ్రహించి, ఈ ఆక్షేపం వచ్చింది. ఇక్కడ మూడుప్రశ్నలు. 1.బాహ్యేంద్రియాలవలన దేహంమాత్రమే తెలుస్తోందంటారా? 2.మనస్సుచేత మాత్రమే ఈ విధంగా తెలుస్తోందంటారా? లేక 3. పరిశుద్ధమైన మనస్సుచేత ఈవిధంగా తెలుస్తోందని భావిస్తున్నారా? అని ఆ మూడు ప్రశ్నలు. మొదటి ప్రశ్నలో చెప్పినట్లుగా ఒప్పుకున్నట్లైతే కన్నుమొదలైన వాటికి ఆత్మని తెలుసుకొనటానికి శక్తి లేదుగనుక, తమచేత తెలుసుకొన సాధ్యం కానివాటినే వాటివల్ల తెలుసుకోలేవు గనుక ఆత్మలేదు అనిచెప్పటం సిద్ధించదు. రెండో ప్రశ్నప్రకారం ఒప్పుకొనబడితే, మనస్సు ఆత్మని తెలుసుకొనగలదైనప్పటికీ రజస్తమస్సులనే అశుద్ధికలిసిన మనస్సుకి ఆత్మనిగురించి తెలుసుకొనటానికి శక్తి లేనందున, దీనివల్లకూడా ఆత్మ లేదని చెప్పటం సిద్ధించదు. మూడో ప్రశ్నలో చెప్పినట్లు వాళ్ళు ఒప్పుకొన్నట్లైతే దేహంకంటే వేరైన ఆత్మని ప్రత్యక్షంగా తెలుసుకొనటానికే అష్టాంగయోగం ఉపదేశించబడింది గనుక, ఆహారనియతి మొదలైనవాటిచేత అశుద్ధి తొలగించబడిన మనస్సుగల యోగులు అష్టాంగయోగంవల్ల ఆత్మని ప్రత్యక్షంగా చూస్తారు అని అనటానికి ఎన్నో అవకాశాలు ఉండటంచేత పరిశుద్ధమైన మనస్సుచేత ఆత్మను తెలుసుకొనటం సాధ్యం కాదు అని చెప్పటం సరికాదు. ఇక్కడ ఒక దృష్టాంతం గమనించదగినది. ఒక లీటరు పాలల్లో కొంచెం నీళ్ళు కలిసినప్పుడు ఆ మిశ్రమాన్ని పాలు అనే అంటాం. అందులో నీళ్ళుకలిసినట్లు తెలియదు. అలాగే ఒక లీటరు నీళ్ళలో కొంచెం పాలు కలిసినా ఆ మిశ్రమాన్ని నీళ్ళనే అంటాం. అందులో పాలున్నట్లు తెలియదు. ఈ తెలియకపోవటం చూసే కంటిలోనూ, రుచి చూసే నాలికలోను ఉన్న లోటువల్ల జరుగుతోంది. అదే విధంగా, కర్మకారణంగా ఎంతోమందికి రజస్తమోగుణాలు బాగా ఉండటంవల్ల ఒకదానితో ఒకటి కలిసి ఉండే దేహాత్మలలో

**వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్ । విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః(15.10) ఇతి ॥1॥**

**క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత! తద్విదః ।**
**క్షేత్రక్షేత్రజ్ఞయోర్ జ్ఞానం యత్తద్జ్ఞానం మత్తం మమ ॥ 2**

**భా॥ దేవమనుష్యాదిసర్వక్షేత్రేషు వేదితృత్వైకాకారం క్షేత్రజ్ఞం చ మాం విద్ధి - మదాత్మకం విద్ధి; *క్షేత్రజ్ఞం చాపీత్యపిశబ్దాత్ క్షేత్రమపి మాం విద్ధీత్యుక్తమితి గమ్యతే । యథా క్షేత్రం**

---

సామానాధికరణ్యమిత్యత్రాహ - **తత్ర వేదితు**రితి । జ్ఞానత్వనిత్యత్వసూక్ష్మత్వాదిరత్రాసాధారణాకారః । అయమభిప్రాయః - కిం బాహ్యకరణైర్దేహమాత్రప్రతీతి రిహ వివక్షితా? ఉత మనోమాత్రేణ? అథవా పరిశుద్ధేన మనసా? నాద్యః, చక్షురాదీనా మాత్మగ్రహణశక్త్యభావేన యోగ్యానుపలమ్భాభావాత్ న ద్వితీయః, మనస ఆత్మగ్రహణశక్తత్వేపి తస్యాశుద్ధస్య దేహవ్యావర్తక పరిమాణాదివిశిష్టత్వేన గ్రహణాశక్తేః । న తృతీయః, అసిద్ధేః । అతిరిక్తతయా గ్రహణార్థమేవ హి యోగోపదేశః । యథా చ యోగినాముపలమ్భః॥ అతో యథా గృహ్యమాణయోరేవ క్షీరనీరద్రవ్యయోర్న్యూనాధికసమభావేన సంసర్గవిశేషేషు క్షీరత్వేన నీరత్వేన వోపలమ్భః; తద్వదత్రాపి గృహ్యమాణయోరేవ దేహాత్మనోస్సన్నిధివిశేషవశేన రజస్తమోవృద్ధిహేతు కర్మవశేన చ భేదాగ్రహాదైక్యాధ్యా ఇతి నిర్ణీతదోషతాదృశోపలమ్భవశేన విరోధః న శఙ్కనీయ ఇతి । మోహహేతుభూత-గుణమయప్రకృతిసన్నిధానేన మూఢతయా యథావస్థితాత్మదర్శనే తస్య యోగసంస్కృతమనోవేద్యత్వే చ వక్ష్యమాణ ముదాహరతి **వక్ష్యతీ**తి ॥ 1 ॥

2. అథైవమన్యోన్యవ్యావర్తకాకారవత్తయా నిర్దిష్టయోః క్షేత్రక్షేత్రజ్ఞయోరపి పరమాత్మవ్యావృత్తిసిద్ధ్యర్థ ముభయానువృత్తం తచ్ఛేషత్వముపదిశ్య ఏవం యథావస్థితక్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానమేవ మోహనివృత్తినిమిత్త మిత్యభిప్రాయేణ

---

ఆత్మ తెలియటం లేదు. అందుచేత దేహాన్నే ఆత్మగా వారు భ్రమిస్తున్నారు. రజస్తమోగుణాలుతగ్గి సత్త్వగుణం నిండుగానున్న మనస్సుచేత యోగులు ఆత్మనే ప్రత్యక్షంగా దర్శించటమనే యథార్థాన్ని త్రోసివేయటం వీలుగాదు. “మోహానికి కారణమైన రజస్తమోగుణాలునిండిన శరీరంలోనున్న అజ్ఞానులైనవారికి ఆత్మని ఉన్నదాన్ని ఉన్నట్లు చూడటం సాధ్యంగాదు. యోగంచేత పరిశుద్ధమైన మనస్సువల్లనే దానిని దర్శించటం సాధ్యమని ఈ విషయం. “**ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్। విమూఢా నాను పశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః**” (గీ. 15.10) (దేహాన్నే ఆత్మ అనిభ్రమించే మూఢులు, సత్త్వరజస్తమోగుణాలతోనిండిన శరీరంతోచేరి ఉన్నందువల్ల మరణకాలంలో ఆ శరీరాన్నించి బైటకి వెళిపోతున్నవారై బ్రతికినంతకాలం దానిలోనే ఉన్నవారై సత్వరజస్తమోమయమైన విషయాలను అనుభవించే ఆత్మను శరీరంకంటే వేరైనదిగానూ, జ్ఞానమే స్వరూపంగాను గలది అని తెలుసుకొనటం లేదు. జ్ఞానులుమాత్రం ఆవిధంగా ఆత్మని చూస్తారు) అని గీతలోనే చెప్పబడి ఉన్నది. 1.

2. ***భారత*** = భరతకులంలో పుట్టినవాడా! ***సర్వక్షేత్రేషు***= (దేవ, మనుష్యాది) అన్ని శరీరాల్లోనూ, ***క్షేత్రజ్ఞం చ అపి***= (క్షేత్రం అనబడే శరీరంలాగ) క్షేత్రజ్ఞుడు అనబడే ఆత్మనిన్నీ, ***మాం విద్ధి***= నన్ను ఆత్మగా అంగీకరించినవాడిగా తెలుసుకో. ***క్షేత్రక్షేత్రజ్ఞయోః యత్ జ్ఞానం***= “శరీరం, ఆత్మా వేరువేరైనవి, నన్ను ఆత్మగా కలవి” అనే జ్ఞానం ఏదైతే ఉన్నదో, ***తత్***= ఆ జ్ఞానం, ***జ్ఞానం***= (స్వీకరించదగిన) జ్ఞానం అని ***మమ మతమ్*** = నా నిర్ణయం.

ఈ విధంగా ఒకదానికొకటి తారుమారైన స్వభావాలనిగలవిగా మొదటి శ్లోకంలో చెప్పబడిన క్షేత్రమనే శరీరం, క్షేత్రజ్ఞుడనబడే జీవుడూ - ఈ రెండింటికీ పరమాత్మైన తనకంటే వేరు అని చూపటానికి రెండింటికీ సామాన్యమైన భగవచ్ఛేషత్వాన్ని ఉపదేశించి, ఇలా శరీర, జీవులస్వరూపాలని ఉన్నదున్నట్టుగా తెలుసుకొనటమే భ్రాంతి తొలగటానికి కారణమౌతోందని వివరిస్తున్నాడు కృష్ణపరమాత్మ. **(సర్వక్షేత్రేషు క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి)** వెనుకటి శ్లోకంలో చెప్పబడ్డ దేవమనుష్యాది సమస్తమైన శరీరాలైన క్షేత్రాల్లోనూ తెలుసుకొనటమే సహజలక్షణంగా గలవాడై అందుచేతనే క్షేత్రజ్ఞుడు అనబడుతున్న జీవాత్మనికూడా నేను అనే తెలుసుకో. అంటే నన్ను ఆత్మగా కలవాడు అని తెలుసుకో. శరీరంలో ఉంటున్నవాడై, దానికంటే వేరైనవాడైనప్పటికీ, అందులో బంధించబడినవాడైన

***క్షేత్రజ్ఞవిశేషణతైకస్వభావతయా మదపృథక్సిద్ధేః మత్సామానాధికరణ్యేనైవ నిర్దేశ్యౌ విద్ధి । పృథివ్యాది-సంఘాతరూపస్య క్షేత్రస్య క్షేత్రజ్ఞస్య చ భగవచ్ఛరీరతైకస్వరూపతయా భగవదాత్మకత్వం శ్రుతయో వదన్తి । యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద, యస్య పృథివీ శరీరం యః పృథివీ మన్తరో యమయతి స త ఆత్మా అన్తర్యామ్యమృతః (బృ. 5. 7. 3) ఇత్యారభ్య, య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త***

ప్రశంసతి – * క్షేత్రజ్ఞం చాపీతి శ్లోకేన । శరీరాతిరిక్తస్య బద్ధావస్థస్య అత్ర క్షేత్రజ్ఞశబ్దేన ఉపాదానమ్, స చ స్వక్షేత్రాపేక్షయా శరీరీ, మదపేక్షయా శరీరమితి సమానాధికరణనిర్దేశతాత్పర్యమిత్యాహ – **దేవమనుష్యాదీ**తి । *క్షేత్రజ్ఞమిత్యేకవచనేన జాత్యైక్యమభిప్రేతమితి దర్శయితుం సర్వక్షేత్రేషు వేదితృత్వైకాకారమిత్యుక్తమ్ । ఫలితమాహ – **మదాత్మకం విద్ధీ**తి। అనుక్తసముచ్చయార్థోపిశబ్దః, అన్యథా నిరర్థకత్వప్రసఙ్గాదిత్యభిప్రాయేణాహ – **క్షేత్రజ్ఞంచాపీత్యపి శబ్దాది**తి । కణ్ఠోక్తం సముచ్చయాగతమాభిప్రాయికం చ సంకలయ్యాహ – **యథా క్షేత్రమి**తి । జీవస్య తచ్ఛరీరేణ సామానాధికరణ్యే యో హేతుః, స ఏవాత్రాపి విద్యత ఇతి ముఖ్యమేవ సామానాధికరణ్యమితి జ్ఞాపనాయాపృథక్సిద్ధికథనమ్ । నను క్షేత్రజ్ఞ-విశేషణత్వం ప్రత్యక్షసిద్ధత్వాత్స్వీక్రియతే; క్షేత్రక్షేత్రజ్ఞయోః పరమాత్మానం ప్రతి విశేషణత్వం న ప్రతీయతే; ప్రత్యుత స్వతంత్రతయైవ క్షేత్రజ్ఞౌ ఘటపటాదయశ్చ ప్రతీయన్తే; అతో న సామానాధికరణ్యం ముఖ్యమితి శఙ్కాయాం

బద్ధజీవుడు ఇక్కడ క్షేత్రజ్ఞశబ్దంచేత చెప్పబడుతున్నాడు. జీవుడు తన శరీరానికి ఆత్మగా ఉన్నప్పటికీ ఆ ఆత్మ–లేదా జీవుడు నాకుశరీరమైనందువల్ల నాచేత నేను అని ఒకే పదంచేత చెప్పబడదగినవాడని భావం. ఇక్కడ క్షేత్రజ్ఞుడు అన్నది జాత్యేకవచనంగనుక బద్ధజీవులందరిని చెప్తోంది. వెనకటి శ్లోకంలో చెప్పబడిన దానితో చేర్చటానికి చకారమే చాలినా, మరొక అపిశబ్దంకూడా ప్రయోగించినందువల్ల వెనుకటి శ్లోకంలో చెప్పిన క్షేత్రముకూడా నేనే అని తెలుసుకో" అనే అర్థంకూడా తెలుస్తోంది. క్షేత్రం అనబడే శరీరం క్షేత్రజ్ఞుడు అనబడే జీవుడికి విశేషణంగా ఉండటం సహజంగనుక ఆ జీవుడిని వదలి ఉండలేకపోవటంతో ఆ జీవుడితోచేర్చి ఒకడుగాచెప్పటం ఎలాగో, అలాగనే క్షేత్రమూ, క్షేత్రజ్ఞుడూ నాకు విశేషణంగా ఉండటమే సహజం గనుక, నన్నువదిలి ఉండలేనిదిగా అతడితో చేర్చి ఐక్యాన్ని చెప్పదగినవిగానే అన్నీ ఉన్నాయి అని తెలుసుకో అని భావం. అపి శబ్దంచేత శరీరాన్నికూడా తానుగా చెప్పటంచేత జీవుడికి వాడి శరీరంతోబాటు ఐక్యాన్ని చెప్పటానికి ఏ శరీరాత్మభావం కారణమౌతోందో, ఆ శరీరాత్మభావం క్షేత్రక్షేత్రజ్ఞులతో నాకూ ఉన్నది; ఇట్లా వేరుచేయలేని శరీరంకావటంచేత క్షేత్రక్షేత్రజ్ఞులకి నాతో ఐక్యతని చెప్పటం ముఖ్యమే అన్నమాట. ఇక్కడ ఒక ఆక్షేపం వస్తోంది – జీవుడికి వాడి శరీరం విశేషణంగా ఉన్నది అని ప్రత్యక్షంచేత తెలుస్తోంది. క్షేత్రక్షేత్రజ్ఞులు పరమాత్మకి విశేషణాలుగా ఉండటం, అలా తెలియటం లేదే! అని. తారుమారుగా అచేతనవస్తువులూ, జీవసమూహాలూ స్వతంత్రాలుగా కనబడుతున్నాయిగదా! కనుక, ఇక్కడ ఒకటేనని చెప్పటం ముఖ్యం అని ఎలా చెప్పగలరు? అని ఆక్షేపం. విశేష్యమైన పరమాత్మవస్తువు ప్రత్యక్షంచేత, తెలియకపోవటంచేత ఆ పరమాత్మవస్తువుకికూడా క్షేత్రక్షేత్రజ్ఞుల మధ్యనున్న శరీరాత్మభావం ప్రత్యక్షంగా తెలియకపోయినా, పరమాత్మవస్తువును చేతనాచేతనాలకి ఆత్మగానే తెలుపటంచేత, సామానాధికరణ్యం (ఒకటే అధికరణంకలిగి యుండడం, ఒకటే విభక్తితో చెప్పటం) ముఖ్యమే అని చెప్పటంలో సందేహంలేదు అని ఈ ఆక్షేపానికి సమాధానం. అంటే **"యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద, యస్య పృథివీ శరీరం, యః పృథివీమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః"** (బృ. 5. 7. 3) (ఏ పరమాత్మ భూమిని లోపల, బయట వ్యాపించి ఉన్నాడో, ఎవనిని భూమి తెలుసుకొనలేదో, ఎవనికి భూమి శరీరమో, ఎవడు భూమిని లోపలప్రవేశించి నియమిస్తున్నాడో, అతడే నీకు నాశములేని ఆత్మయై అన్తర్యామిగా నున్నవాడు) అని ప్రారంభించి **"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరో యమాత్మా న వేద, యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా అన్తర్యామ్యమృతః"** (బృ. 5. 7. 22) (ఎవడు ఆత్మయొక్క లోపల, బయటను ఉండి ప్రకాశిస్తున్నాడో, ఎవనిని ఆత్మ తెలుసుకొనలేదో,

**ఆత్మాన్తర్యామ్యమృతః (బృ. 5. 7. 22) ఇత్యాద్యాః । ఇదమేవ అన్తర్యామితయా సర్వక్షేత్రజ్ఞానా మాత్మత్వేనావస్థానం భగవతస్తత్సామానాధికరణ్యేన వ్యపదేశహే(తుం)తుః । *అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః (10. 10), *న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్(10. 38), *విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ (10. 42) ఇతి పురస్తాదుపరిష్టాచ్చాభిధాయ, మధ్యే సామానాధికరణ్యేన వ్యపదిశతి *ఆదిత్యానామహం విష్ణుః(10. 21)ఇత్యాదినా । యదిదం క్షేత్రక్షేత్రజ్ఞయో**

---

విశేష్యస్యాప్రత్యక్షత్వాదశ్రుతవేదాన్తానాం విశేషణత్వాగ్రహణమిత్యభిప్రాయేణాహ - **పృథివ్యాదిసఙ్ఘాతరూపస్యేతి** । పృథివ్యాదేః పరమాత్మానం ప్రతి శరీరత్వవచనాదేవ తత్సంఘాతరూపస్య దేవమనుష్యాదిపిణ్డస్యాపి శరీరత్వముక్తమేవ; శరీరభూతానాం చ పృథక్పరమాత్మశరీరత్వం వ్యపదిశ్యతి ఇతి, తతోऽపి తత్సముదాయస్య శరీరత్వముక్తం భవతీత్యభిప్రాయేణ - **పృథివ్యాదిసఙ్ఘాతరూపస్యేత్యుక్తమ్** । జీవం ప్రతి క్షేత్రస్యేవ నావస్థాభేదనిబన్ధనమనయోర్ద్వయోః పరమాత్మశరీరత్వం శ్రుతివశాత్స్వీకార్యమ్, తథా స్వక్షేత్రం ప్రతి శరీరిణోऽపి జీవస్యేతి భావః। ఏవం స్వరూపభేదేऽన్తర్యామిత్వే చ సిద్ధే శ్రుతిషు సామానాధికరణ్యవ్యపదేశస్తన్నిబన్ధనః; తదుపబృంహణే (చాస్యాం స్మృతౌ స్మృత్యన్తరే చ । అస్మింశ్చ విభూత్యధ్యాయే)చాస్మిన్ అన్తర్యామిత్వం పురస్తాదుపరిష్టాచ్చాభిధా మధ్యే సామానాధికరణ్యనిర్దేశాదాత్మత్వేనావస్థానమేవ సామానాధికరణ్యే హేతురితి శ్రుత్యుపబృంహణం కృతం భవతి । తత్సమానతయాऽస్మిన్నపి సామానాధికరణ్యే స ఏవార్థం ఇద్యభిప్రాయేణాహ - **ఇదమేవే**తి । ఉత్తరార్థం వ్యాఖ్యాతి - **యదిద**మితి । ప్రస్తుతవివిక్తాకారవిశిష్టయోరేవ హి క్షేత్రక్షేత్రజ్ఞయోరిహ పరామర్శః, తస్త్వాయఃపిణ్డాదివదలీకాకారజ్ఞానస్య

---

ఎవనికి ఆత్మశరీరమో, ఎవడు ఆత్మను లోపలప్రవేశించి నియమించుచున్నాడో అతడే నీకు నాశములేని ఆత్మయైన అంతర్యామి) అన్నంతవరకూ ఉన్న అంతర్యామి– బ్రాహ్మణం, భూమి మొదలైన అచేతనాలనీ, జీవాత్మనీ పరమాత్మకి శరీరంగా చెప్తోంది. దీనినుంచే భూమి మొదలైనవాటితో పంచీకరణం చెయ్యబడియున్న శరీరం అనే క్షేత్రమూ పరమాత్మకి శరీరమని స్పష్టమైంది. ఇట్లా క్షేత్రమూ క్షేత్రజ్ఞుడూ పరమాత్మకి శరీరంగా ఉండటమే సహజమైన లక్షణాలుగా గలవిగనుక వాటిని శాస్త్రం పరమాత్మతో ఒకటిగా చెప్పటం ముఖ్యమైనది అనికూడా స్పష్టం. భూమ్యాదులను మనం పరమాత్మశరీరంగా చూడకపోయినా అంతర్యామిబ్రాహ్మణం చెప్పటంచేత, భూమ్యాదులని పరమాత్మకి శరీరంగా అంగీకరించాలి. అదేవిధంగా మనం చూసే శరీరంగల జీవుడినికూడా అంతర్యామి–బ్రాహ్మణం చెప్పటంవల్ల పరమాత్మకి శరీరం అని అంగీకరించే తీరాలి. ఈ విధంగా పరమాత్మకీ చేతనాచేతనాలకీ స్వరూపభేదం శరీరాత్మభావం స్పష్టమైనప్పుడు, వేదవాక్యాల్లో వాటిని ఒకటిగా చెప్పటం ఈ శరీరాత్మభావంతోటే అనే తెలుసుకోవాలి. ఆ వేదవాక్యాలని వివరించే గీతలో ఇక్కడ తననీ క్షేత్రక్షేత్రజ్ఞులనీ ఒకటిగా చెప్పటంకూడా తానువాటికి అంతరాత్మగానుండి ఆత్మగానుండటంబట్టేనని తెలుసుకొనాలి. **"అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయ–స్థితః"** (10. 10) (అర్జునా! అన్ని జీవరాసుల హృదయాలలోనూ ఉండే ఆత్మని నేనే) అని సమస్తవస్తువులకీ అంతర్యామిగా ఉండటాన్ని చెప్పి **"న తదస్తివినా యత్ స్యాత్ మయా భూతం చరాచరమ్"** (10. 39)( చేతనాలూ, అచేతనాలూ అయిన వస్తువులలో నేనులేకుండా విడిగానున్న వస్తువు ఏదీలేదు) అని అన్ని వస్తువులున్నూ తనని వదలి వేరుగా ఉండలేనివి అని చెప్పి, **"విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్"**(10. 42)(ఈ సమస్తజగత్తునీ నేను నా ఒక అంశచేత ధరించి యున్నాను) అని తాను సమస్తాన్నీ ధరించి ఉంటాడనిచెప్పి ఈ విధంగా ముందువెనుకలుగా సమస్తలోకములూ తనచేతనే ధరింపబడి ఉంటున్నాయని తననివదలి వేరుగా ఉండలేని శరీరం అని చెప్పటం కారణంగానే తనని లోకంలో ఒకటిగానే చెప్పాలని వెనక చెప్పిన ప్రమాణాలకి మధ్యన **"ఆదిత్యానామహం విష్ణుః"**(10. 21) అని ప్రారంభించి గీతలో విభూత్యధ్యాయంలో కృష్ణపరమాత్మ చూపించేదుగదా!

ఇక ఈ ఒకటిన్నర శ్లోకాలలో చూపబడిన క్షేత్రక్షేత్రజ్ఞులని గురించి యథార్థజ్ఞానాన్నే స్వీకరించటమే జ్ఞానం అని తన సిద్ధాంతం అని చూపిస్తున్నాడు ఉత్తరార్థంతో. **(క్షేత్రక్షేత్రజ్ఞయోః యత్ జ్ఞానమ్)** క్షేత్రక్షేత్రజ్ఞుల

**ర్వివేకవిషయం తయోర్మదాత్మకత్వవిషయం చ జ్ఞానముక్తమ్, తదేవోపాదేయం జ్ఞానమితి మమ మతమ్। కేచిదాహుః – *క్షేత్రజ్ఞం చాపి మాంవిద్ధి ఇతి సామానాధికరణ్యేనైకత్వమవగమ్యతే । తతశ్చేశ్వరస్యైవ సతోఽజ్ఞానాత్ క్షేత్రజ్ఞత్వమివ భవతీత్యభ్యుపగన్తవ్యమ్ । తన్నివృత్త్యర్థశ్చాయమేకత్వోపదేశః। అనేన చాప్తతమభగవదుపదేశేన, రజ్జురేషా న సర్ప ఆత్మాప్తోపదేశేన సర్పత్వభ్రమనివృత్తివత్ క్షేత్రజ్ఞత్వ భ్రమో నివర్తతే ఇతి । తే ప్రష్టవ్యాః – అయముపదేష్టా భగవాన్ వాసుదేవః పరమేశ్వరః కిమాత్మయాథాత్మ్య**

పశ్వాదిసాధారణత్వాత్తస్య చాత్ర ప్రశంసానుపపత్తే రిత్యభిప్రాయేణ వివేకవిషయ(మిత్యు)త్వోపాదానమ్ । నహి జ్ఞానస్య జ్ఞానత్వమాత్రం విధేయం, పునరుక్త్యాదిప్రసఙ్గాత్; న చాన్యేషాం జ్ఞానానాం జ్ఞానత్వనిషేధే తాత్పర్యం, వ్యాఘాతాత్; నచ జ్ఞానమిత్యనూద్య మత త్వమాత్రమత్ర విధీయతే, జ్ఞానశబ్దావృత్తినైరర్థక్యాత్; అతోఽత్ర జ్ఞానస్యైవ జ్ఞానమితి విధానం పరిగ్రాహ్యత్వార్థప్రశంసాపర మిత్యభిప్రాయేణాహ – **తదేవోపాదేయం జ్ఞానమితి। మమ మతమితి** । సర్వభూతసుహృదో మమ సర్వశాస్త్రార్థోఽపి– యోగితయా సర్వహితత్వే నేదమేవోపాదేయతయా అభిమతమితి భావః।

ఏవమస్య శ్లోకస్యశ్రుతిస్మృత్యన్తరపూర్వాపరసంగతమర్థమభిధాయ కుదృష్టిదృష్టిం దూషయితుమనుభాషతే – **కేచిది**త్యాదినా । **కేచిది**తి నిరూపకాభాసత్వమభిప్రేతమ్ । బహువచనేన జగద్వ్యామోహనతత్తద్గ్రన్థకారకుమతిపరంపరా ద్యోతనమ్ । **సామానాధికరణ్యేనైకత్వమవగమ్యత** ఇతి । భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానాం ఏకస్మిన్నర్థే వృత్తి స్సామానాధి-

భేదాన్ని గురించిన జ్ఞానమూ, ఆ రెండూకూడా నన్ను ఆత్మగా గలవి అనే జ్ఞానమున్నూ ఈ ఒకటిన్నర శ్లోకాల్లో నాచేత చెప్పబడినవి. **యత్** అనే శబ్దం దగ్గరగానున్నదాన్ని చెప్తుందిగనుక మొదటి ఒకటిన్నర శ్లోకాల్లో చెప్పబడిన క్షేత్రక్షేత్రజ్ఞులని గురించిన యాథాత్మ్యజ్ఞానాన్నే ఆ శబ్దం చెప్తోందని భావించాలి. కాల్చిన ఇనుపదండాన్ని నిప్పుదండం అని చెప్పటంలాగ, దేహాన్నే ఆత్మ అనిన్నీ, స్వతంత్రమైనదనిన్నీ చెప్పుకొనే మిథ్యాజ్ఞానాన్ని విచక్షణాజ్ఞానం లేని ప్రాణులని చెప్పటానికీ ఉపయోగించబడటంతో అర్జునుడికి ఆ మిథ్యాజ్ఞానాన్ని గొప్పగా చెప్పటం కుదరదుగదా! **"తత్ జ్ఞానం మమ మతమ్"** అన్నట్లైతే ఈ జ్ఞానమే జ్ఞానం అని సాధారణంగా వస్తువులని చెప్తే పునరుక్తి మొదలైన దోషాలు వస్తున్నాయి. "ఇతరజ్ఞానాలు జ్ఞానాలు కావు" అని దీని భావం చెప్పటంచేత ఇంకా ఎన్నో జ్ఞానాలు ఉండటంతో విభేదిస్తుంది. ఈ జ్ఞానాన్ని అనువదించి (మళ్ళీ చెప్పటం) **"మతం"** అని ఇదే తనకి నచ్చినది అని చూపుతున్నట్లు చెప్పవచ్చుగదా అంటే అప్పుడు జ్ఞానం అని రెండు సార్లు చెప్పవలసిన ఆవశ్యకత లేదు. **"యత్ జ్ఞానం తత్ మమ మతమ్"** అని చెప్తే సరిపోతుంది. కనుక ఇక్కడ ఈ జ్ఞానమే జ్ఞానమౌతుంది అంటే ఇదే స్వీకరించదగిన జ్ఞానం అని ఈ జ్ఞానాన్ని ప్రశంసిస్తున్నట్లే అని భావించాలి. **(మమ మతమ్)** అన్ని శాస్త్రార్థాలకీ ఉపకరించే ఈ జ్ఞానం అందరికీ హితమైనదిగనుక స్వీకరించ తగినదని "సమస్తజీవరాసులకీ స్నేహితుడైన నాయొక్క నిశ్చయం" అని భావం.

ఈ శ్లోకానికి ఈ విధంగా, వేదవాక్యాలకీ మిగతా స్మృతులకీ, ఇదే భగవద్గీతలో ముందువెనుక వాక్యాలకిన్నీ కుదిరేటట్లుగా అర్థాన్ని చెప్పటానికి మార్గం ఉండగా ఆపాతప్రతీతిని చెప్పుకొనేవాళ్ళు కొంతమంది ఈ శ్లోకానికి అర్థాన్ని ఇలా చెప్తారు – **క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి** (జీవుడిని నేనుగనే తెలుసుకో) అని జీవుడినీ, ఈశ్వరుడినీ ఒకటే విభక్తితో చెప్పటంవల్ల జీవుడన్నా ఈశ్వరుడైన తనన్నా ఒకరేనని కృష్ణుడు చెప్తున్నాడని తెలుస్తోంది. **"భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానాం ఏకస్మిన్ అర్థే వృత్తిః సామానాధికరణ్యమ్"** (భిన్నస్వభావాలని చెప్పే అనేకములైన శబ్దాలు ఆ స్వభావాలు(గుణాలు) గల ఒకే వస్తువుని చెప్తున్నప్పుడు ఆ గుణములు/స్వభావాలనీ ఆవస్తువులనీ ఒకే అర్థంలో చెప్పవచ్చును) అనిగదా శాస్త్రకారులచేత ఏకవిభక్తిని చెప్పటం అనే సామానాధికరణ్యానికి లక్షణం చెప్పబడింది. ఇక్కడ సర్వజ్ఞుడూ, సర్వశక్తిమంతుడూ అయిన ఈశ్వరుడికిన్నీ, అల్పజ్ఞుడూ, అల్పశక్తిగలవాడూ అయిన జీవుడికీ ఐక్యం ఎలా కుదురుతుంది అనే ఆక్షేపం వస్తోంది. దానికి సమాధానం – ఇక్కడ ఈ విధంగా ఇద్దరినీ ఒకరుగా చెప్పటంచేత సర్వజ్ఞుడై సర్వశక్తిమంతుడైన ఈశ్వరుడే అజ్ఞానమనే అవిద్యచేత కప్పబడిపోయి

*సాక్షాత్కారేణ నివృత్తాజ్ఞానః? ఉత న? ఇతి । నివృత్తాజ్ఞానశ్చేత్; నిర్విశేషచిన్మాత్రైక స్వరూపే*

కరణ్యామితి హి తల్లక్షణమితి భావః । సర్వజ్ఞత్వాజ్ఞత్వాదివిరుద్ధధర్మవతోరేకత్వం కథమవగన్తుం శక్యమిత్యత్రాహ - **తతశ్చే**తి । శ్రుతస్య హానాయోగాత్తదర్థాపత్త్యేత్యర్థః ।ఏవకారేణ విరోధశఙ్కాద్యోతనమ్ । సంసారస్యాపాధికత్వేన సర్వాభ్యుప- గతత్వాత్స్వతః క్షేత్రజ్ఞాభావేఽపి దోషవశాత్తత్సంభవ ఇత్యభిప్రాయేణ **అజ్ఞానాది**త్యుక్తమ్ । నను దోషవశాదపి విరుద్ధం న సంభవతి ; నహి దోషేణతేజసస్తిమిరత్వాపాదనం సంభవతి; నచ క్షితిజలాదిసమవధానే శిలాశకలస్యాఙ్కురారమ్భకత్వ మిత్యత్రాహ- **క్షేత్రజ్ఞత్వమివే**తి । విరుద్ధాకారసద్భావో హ్యసంభావితః; తదారోపస్తు రజ్జుసర్పాదివదుపపన్న ఇతి భావః। **అభ్యుపగన్తపేతవ్యమి**తి -గత్యన్తరాదర్శనాదితి భావః । యది పరమార్థతస్సంసారిత్వం నాస్తి; కథం సంసారనిరాకరణా- యోపదేశాది క్రియతే? నహి పరమార్థతః వ్యాధ్యభావే తన్నిరాసాయ చికిత్సోపపద్యేతేత్యత్రాహ - **తన్నివృత్త్యర్థ** ఇతి । క్షేత్రజ్ఞభ్రమనివృత్త్యర్థ ఇతి యావత్ । నహ్యయమైక్యోపదేశో దృష్టివిధ్యాదిష్వివాన్యశేషతయా భాతి; అపి తు ఆత్మయాథాత్మ్య

జీవుడిలాగ కనిపిస్తాడు అని ఒప్పుకొనవలసి వస్తుందిగనుక వెనుక చెప్పిన ఆక్షేపంలో చెప్పినట్లుగా విరోధం ఏమీ లేదు. జీవుడూ, ఈశ్వరుడూ ఇక్కడ ఒక్కరుగానే చెప్పబడుతున్నారు. అది కుదరటానికి అర్థాపత్తి ప్రమాణం ప్రకారం ఇలా కల్పిస్తున్నాం. జీవుడికి సంసారమనే ఈ లోకవాసం ఒక ఉపాధిచేత(కారణంచేత) కలుగుతున్నదని అందరూ అంగీకరించినదే. సహజంగా ఈశ్వరుడు జీవుడు కాలేకపోయినా, అజ్ఞానంచేత జీవుడుగా కనబడు తున్నాడు అని తీసుకోవటంలో తప్పేమీలేదని సమాధానం. దీనిమీద మరొక ఆక్షేపం – “అజ్ఞానమనే దోషంవల్లకూడా, అజ్ఞత్వం, సర్వజ్ఞత్వం మొదలైన విరోధాలు ఒకరికే ఎలా సంభవిస్తాయి? దోషంచేత వెలుగు చీకటి అయిపోవటం సాధ్యం కాదుగదా! మంచి భూమీ, నీరూ ఉన్నప్పటికీ రాయిమీద మొలకెత్తదుగదా! అని ఆ ఆక్షేపం. “ఇక్కడ ఈశ్వరుడు జీవుడిగా ఔతున్నాడు అని మేము ఒప్పుకొనలేదు. ఈశ్వరుడు జీవుడిలాగ కనిపిస్తున్నాడనే ఒప్పుకుంటున్నాం గనుక వెనకచెప్పిన ఈ ఆక్షేపం రావటానికి అవకాశమే లేదు. వ్యతిరేకలక్షణాలు ఒకే చోట ఉన్నట్టు ఒప్పుకొనకుండా రజ్జువుని పాము అని భావించి కలతచెందినప్పటిలాగ వ్యతిరేకలక్షణాలు కలుగుతున్నాయి అనే చెప్తున్నాంగనక తప్పు లేదు. వేరు మార్గం లేదుగనుక ఇట్లు చెప్తున్నాం అని సమాధానం. ఇక మరొక ఆక్షేపం వస్తోంది. “నిజానికి ఈశ్వరుడు సంసారిజీవుడు కాడుగనుక సంసారం తొలగిపోవటానికి ఉపదేశాదులు చెయ్యటం దేనికి? యథార్థంగా వ్యాధిలేనప్పుడు దానిని పోగొట్టటానికి వైద్యం చెయ్యనవసరం లేదుగదా! అని ఆ ఆక్షేపం. దీనికి సమాధానం – “జీవుడు అనే భ్రమ తొలగటానికే ఉపదేశం చెయ్యటం గనుకతప్పులేదు. ఈ ఐక్యోపదేశవాక్యాలు దృష్టవిధివంటివాటివలె అల్పఫలాలని పొందటంకోసం తెచ్చిపెట్టుకొని చెప్పేవాక్యాలు కావుగదా! ఆత్మతాలూకు యథార్థస్వరూపాన్ని తెలపటానికివచ్చిన వాక్యాలనిగదా అందరూ అంగీకరించేం. కంటి దోషంవల్ల చంద్రుడిని రెండుచంద్రుళ్ళుగా భావించేవాడికి కలిగిన భ్రమ తీర్చటంకోసం “చంద్రుడొక్కడే, రెండుచంద్రుళ్ళుగా కనబడటం నీ కళ్ళల్లో ఉన్న దోషంవల్ల కలిగింది” అని ఆప్తుడు ఉపదేశించటం వంటిదేగదా! ఈ ఉపదేశం” అని సమాధానం. ఇక మరొక ఆక్షేపం వస్తోంది. కాదనటానికి వీలులేని ప్రత్యక్షంద్వారా జీవుడికీ ఈశ్వరుడికీ భేదంతెలుస్తోంది. ఆ ప్రత్యక్షానికి విరుద్ధంలేకుండా ఆప్తోపదేశంరావాలి. అలా విరోధం లేకుండేటట్లుగా ఈ ఆప్తోపదేశానికి (శరీరాత్మభావంతో ఐక్యోపదేశం అని) అర్థం చెప్పుకొనటానికి అవకాశం ఉన్నది. అలా ఉన్నప్పుడు ఈ ఆప్తోపదేశంచేత వెనక చెప్పిన భేదప్రత్యక్షాన్ని త్రోసివేయటం ఎలాసాధ్యం?” అన్నది ఆ ఆక్షేపం. దానికి సమాధానం– సాధారణంగా ఆప్తోపదేశం ప్రత్యక్షంతో విరోధించకుండానే ఉన్నప్పటికీ కొన్నిచోట్ల విరోధించటమూ కనబడుతుంది. అలా తీసుకొనకపోతే దీపజ్వాల ఒకటిగానే ప్రత్యక్షంచేత అనిపించినా, ఆప్తులు అనుమానంచేత అది అనేకజ్వాలల సమాహారమే అని నిర్ణయించటం కుదరకపోవును. కనుక ప్రత్యక్షమైనా కాకపోయినా, ఏది దోషంలేనిదో అదిబలిష్టం, ఇతరం బలహీనమైనది అనే చెప్పుకోవాలి. ఒక మనుష్యుడి ఉపదేశ–

**ఆత్మన్యతద్రూపాధ్యాసాసంభావనయా కౌన్తేయాదిభేదదర్శనం, తాన్ ప్రత్యుపదేశాదివ్యాపారాశ్చ న సంభవన్తి । అథాత్మసాక్షాత్కారాభావాదనివృత్తాజ్ఞానః, న తర్హ్యజ్ఞత్వాదేవాత్మజ్ఞానోపదేశసంభవః; *ఉపదేక్ష్యన్తి**

జ్ఞానార్థ ఇతి భవద్భిరప్యభ్యుపేతమిత్యభిప్రాయేణ **అయమి**త్యుక్తమ్ । చన్ద్రభేదభ్రమనివర్తకతదైక్యోపదేశవదితి భావః। అబాధితాప్రత్యక్షతో భేదే దృఢం ప్రతీయమానే కథం తదుపజీవకేన సంభవదభిప్రాయాన్తరేణ పరోక్షేణోపదేశేన బాధ ఇత్యత్రాహ – **అనేనచే**తి । సామాన్యవేషేణోపజీవకత్వం న బాధకత్వవిరోధి; అన్యథా భేదానుమానేన జ్వాలైక్యబాధాయోగాత్; అత ఏవ పరోక్షత్వమపి న దౌర్బల్యప్రయోజకమ్ ।నిర్దోషత్వమేవ హి ప్రాబల్యనిదానమ్ । వాక్యస్య చ దోషా వక్తుర్భ్రమ విప్రలమ్భప్రమాదాశక్తయః । అత్ర చ వక్తుర్వాసుదేవస్యాప్తతమత్వేన విప్రలమ్భగన్ధాభావః; భగవత్త్వేన భ్రమప్రమాదాశక్తీ నామసంభవః। అతస్తదుపదేశేన క్షేత్రజ్ఞత్వభ్రమస్య ప్రత్యక్షస్యాపి బాధ ఉపపద్యత ఇతి భావః।

ఏవమనుభాషితం దూషయితుముపక్రమతే – **తే ప్రష్టవ్యా** ఇతి । సర్వజ్ఞేశ్వరస్యైవ సతోఽజ్ఞానాత్ క్షేత్రజ్ఞత్వభ్రమో భవతి; స ఏవ చేశ్వరః క్షేత్రజ్ఞాయోపదిశతీతి వ్యాకులభాషిణః కిమభిప్రేతమిత్యాశయపరిశోధనేన దూషణం వక్తవ్యమితి భావః । **అయమి**తి– *నత్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః(2-12) ఇత్యుపక్రమే భేదేనైవ స్వాత్మాన

---

వాక్యానికి అతడి భ్రాన్తి, వంచన, అజ్ఞానం, అశక్తి మొదలైనవి దోషాలౌతాయి. ఇక్కడ ఐక్యోపదేశంచేసే వాసుదేవుడు మాత్రం అత్యాప్తుడవటంవల్ల వంచనయొక్క వాసనైనా లేనివాడు. జ్ఞానం, శక్తి మొదలైన అరుగుణాలున్నా నిండుగానున్న భగవానుడుగనుక, భ్రాన్తిగాని, అజ్ఞానంగాని, అశక్తిగాని అతడికి ఉన్నాయని సందేహానికి అవకాశం లేదు. కనుక, ప్రత్యక్షంగా కనబడినా, జీవుడికి ఎప్పుడూ మోహం(భ్రాన్తిని) ఆ వాసుదేవుడి ఉపదేశంచేత తొలగి పోవటం, రజ్జువుని పామని భావించే భ్రాన్తి, అది త్రాడు, పాముకాదు అని తెలియజేసే ఆప్తోపదేశంవల్ల తొలగిపోయినట్లే, తొలగిపోవటానికి అడ్డు లేదు. ఇంతవరకూ మాయావాదులనే అద్వైతుల వాదం.

"అన్నీ తెలిసిన పరమాత్మకి తెలియకపోవటంచేత జీవుడనే భ్రమ కలుగుతున్నది. ఆ పరమాత్మే జీవుడికి ఉపదేశిస్తున్నాడు" అని ముందువెనుకలకి వ్యతిరేకంగాచెప్పే ఈ మాయావాదులభావం వివరించటానికి రెండువిధాలుగా వికల్పించుకొని వారిని ప్రశ్నించాలి. అంటే– అర్జునుడికి ఉపదేశించే పరమేశ్వరుడైన ఈ భగవానుడు వాసుదేవుడు ఆత్మనిగురించిన యథార్థాన్ని ప్రత్యక్షంగా చూచినట్లైతే అజ్ఞానం పోయినవాడు అవుతాడా? లేక తొలగకనే పోతుందా? అన్నవి ఆ ప్రశ్నలు. ఈ ప్రశ్నల భావాలు ఇవిగో – 1. ఉపదేశంచేసే ఈ పరమాత్మ **"నత్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః"**(2.12)( నేనో, నువ్వో, ఈ రాజులో, ఇదివరలో ఎప్పుడూ లేకపోవటం లేదు, ఇక ముందుకూడా లేకపోబోవటమూ లేదు) అని ఈ శాస్త్రం ప్రారంభంలోనే అందరు జీవులకంటె తనను వేరైనవాడిగానే ఉపదేశిస్తున్నాడు. తరువాతి అధ్యాయంలోకూడా క్షరపురుషుడు అక్షరపురుషుడనే రెండురకాలైన జీవులకంటే తనని ఉన్నతమైనవాడిగానే చెప్పుకున్నాడు. ఇటువంటి ఇతడి స్పష్టమైన మాటలనుండి ఇతడు జీవులకంటె వేరైనవాడు అనే తెలుస్తోంది. దీనికి వ్యతిరేకత లేకుండా జీవులని తానుగా చెప్పటంలో భావమేమిటో చెప్పాలని ఒక అర్థం. 2. ఉపదేశించే ఇతడు జ్ఞానం లేనివాడైతే అర్జునుడిలాగనే వీడుకూడా శిష్యుడుగా ఉండదగినవాడే అవుతాడుతప్ప ఉపదేశించే ఆచార్యుడవటానికి తగియుండడని మరొక భావం. 3. ఇతడు జ్ఞానం, శక్తి మొదలైనవాటిచేత పూర్ణుడుగనుక భగవానుడు అని చెప్పబడుతున్నాడు. కనుక ఇతడు అజ్ఞానుడు అనే రెండవవికల్పం **స్వీకరించతగనిదే.** సర్వజ్ఞుడైన ఇతడు అర్జునుడి అజ్ఞానం తొలగించటానికి ఉపదేశంచేస్తున్నాడని మరొక భావం. 4. ఇతడు వాసుదేవుడని పేరుపొందినవాడు. ఈ పేరుకి అర్థం **"సర్వత్రాసౌ సమస్తం చ వసత్యత్ర..**(వి.పు. 1.2.12) (ఇతడు అన్ని వస్తువులలోనూ వ్యాపించి ఉన్నవాడైనా అన్ని వస్తువులు ధరింపబడి ఇతడివద్దనే ఉన్నందువలన ఇతడు వాసుదేవుడు అనబడుతున్నాడు) అని వివరించబడింది. దీనినుంచి ఇతడికిన్నీ ఇతరవస్తువులకిన్నీ భేదమే స్పష్టమౌతోంది. వసుదేవుడి కుమారుడు వాసుదేవుడు అని భావించినా, పరవాసుదేవుడే వసుదేవుడికుమారుడుగా అవతరించినందున మొదటి అర్థమే ఈ సందర్భానికి సరిపోయినది.

***తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః(4.34) ఇతి హ్యుక్తమ్ । అత ఏవమాదివాదా అనాకలిత శ్రుతి స్మృతీ***

ముపదిశన్, పరస్తాచ్చ క్షరాక్షరపురుషవైలక్షణ్యమేవ స్వాత్మనోఽభిధాస్యన్, నికృష్టవ్యవహారేషు జీవానాం పరాగర్థభూత ఇతి భావః । **ఉపదేష్టేతి** - యద్యసావప్యజ్ఞః, తదార్జునవదస్యాపి శిష్యత్వమేవోచితం, న తూపదేష్టృత్వమితి భావః । **భగవానితి** - పరాజ్ఞాననివృత్త్యర్థమేవ హ్యాయముపదిశతి, స్వస్య తత్త్వజ్ఞత్వాదిత్యభిప్రాయః। వాసుదేవ ఇత్యత్రాన్తర్యామిత్వాదివివక్షాయాం *సర్వత్రాసౌ సమస్తంచ వసత్యత్ర (వి.1.2.12) ఇతి భేద ఏవ వ్యక్త ఇతి భావః ।వసుదేవతనయత్వవివక్షాయాం తు స ఏవ హ్యవతీర్ణః *సర్వలోకమహేశ్వరమ్ (5.29), *బిభర్త్యవ్యయ ఈశ్వరః(15.17), *యస్మాత్క్షరమతీతోఽహమ్ ఇత్యాదిషు స్వాత్మానమీశ్వరత్వేనైవ మన్యమానో జీవేభ్యస్సర్వప్రకార(రం)వైలక్షణ్యముప దిశతీత్యభిప్రాయేణ **పరమేశ్వర**శబ్దః । ఈశ్వరస్య భ్రమహేతుభూతమజ్ఞానం న కదాచిదప్యస్తీతి తైర్వక్తుం న శక్యం, తథాసతీశితవ్యప్రతిభాసాభావాదీశ్వరత్వస్యైవాసిద్ధిప్రసఙ్గాత్, అజ్ఞానమన్తరేణ చ మిథ్యాభూతభేదప్రతిభాసాయోగాత్, పరబుద్ధివిషయత్వోల్లేఖరూపస్య తు మిథ్యార్థప్రతిభాసస్య పరసద్భావసాపేక్షత్వాత్, తస్య చ తైరనభ్యుపగమాత్ । అత ఈశ్వరస్యాపి పూర్వమజ్ఞానమస్తి; తచ్చ పశ్చాత్ జ్ఞాననివర్త్యమిత్యభ్యుపగన్తవ్యమ్ । తచ్చోపదేశదశాయాం భవదభిమతహేతువిశేషేణ నివృత్తం న వేత్యభిప్రాయేణ వికల్పయతి - కిమిత్యాదినా । ప్రథమం శిరో దూషయితు మనువదతి - **నివృత్తాజ్ఞానశ్చే**దితి । **నిర్విశేషే**త్యాది । కారణాభావాత్ కార్యాభావ ఇతి భావః । అభ్యుపగతాధిష్ఠానవిశేష-స్వభావాదేవాధ్యాసో న సంభవతి; కిం పునర్దోషస్యాపి నివృత్తావిత్యభిప్రాయేణ నిర్విశేషచిన్మాత్రత్వోపాదానమ్ । తథా హి

అలా జీవులకంటె భేదానికి విరోధంలేకుండానే ఈ శ్లోకంలో చెప్పబడే అభేదానికి అర్థం చెప్పుకోవాలని మరొక భావం. 5. **"సర్వలోక మహేశ్వరమ్"** (5.29), **బిభర్త్యవ్యయ ఈశ్వరః** (15.17) ఇత్యాదిస్థలాలలో పరమాత్మయైన తనని ఈశ్వరుడిగానూ, మహేశ్వరుడిగానూ చెప్తున్నాడు. **"యస్మాత్ క్షరమతీతోఽహమ్"** (15.18) అనే శ్లోకంలో అందరు జీవులకంటే ఉన్నతమైన పురుషోత్తముడుగా తనని ప్రకటించేడు. ఈ జీవభేదానికి అనుగుణంగానే ఈ శ్లోకంలో చెప్పబడే జీవభేదాన్ని గ్రహించాలన్నది ఇంకా మరొక అభిప్రాయం. ఈశ్వరుడికి అద్వైతులు జ్ఞానాన్ని అంగీకరించటంవల్ల విశిష్టాద్వైతులలాగ ఆ పరమాత్మకి ఎప్పుడూకూడా భ్రాంతికి కారణమైన అజ్ఞానం లేదని వాళ్ళచేత అంగీకరింపబడటం కుదరదు. అలా ఒప్పుకుంటే, ఈశ్వరుడివల్ల నియమించబడే లోకావిర్భావం కుదరదు. లోకసృష్టిలేనందున అతడు ఈశ్వరుడుగా ఉండటమే కుదరదు. కనుక ఈశ్వరుడికి ఒకప్పుడు అజ్ఞానం ఉన్నది, అది తరువాత ఆవిర్భవించిన జ్ఞానంవల్ల తొలగించబడిందని వారు ఒప్పుకుతీరాలి. అందుచేతనే అర్జునుడికి ఉపదేశించే ఈ సందర్భంలో ఈశ్వరుడైన కృష్ణుడికి ఆ అజ్ఞానం పోయిందా లేదా? అని వెనుక ప్రశ్నించినట్లు రెండువిధాలుగా వికల్పించి, ప్రశ్నించబడుతోంది. ఉపదేశసమయంలో అజ్ఞానం తొలగిపోయి ఆత్మని యథాతథంగా సాక్షాత్కరించేవాడుగా ఈ ఈశ్వరుడిని చెప్పుకుంటే, ఎలాంటి భేదమూ లేని జ్ఞానమాత్రమైన ఆత్మలో దానికి వ్యతిరేకంగా కనబడ(దర్శనం)టానికీ అవకాశం లేనందున అర్జునుడు, ధృతరాష్ట్రపుత్రులు మొదలైనవాళ్ళని తనకంటే వేరైనవాళ్ళని చూడటం, వాళ్ళకి ఉపదేశించటం సారథ్యం చెయ్యటం మొదలైన వాటిని చెయ్యటం అనేవి కుదరవు. ఏవిధమైన భేదవాసనా లేనటువంటి జ్ఞానమాత్రమైన వస్తువులోన మిథ్యాదర్శనం కలగటానికి అవకాశంలేదు. అజ్ఞానసంబంధంచేత కనబడటం జరిగిందని అంగీకరించినా, ఆ అజ్ఞానం తొలగిపోయినతరువాత ఆ మిథ్యాదర్శనం ఎలా అనువర్తిస్తుంది? గుణాలు మొదలైన విశేషాలను (భేదాలను)గల వస్తువులో ఒక ప్రత్యేకమైన గుణం కప్పబడిపోయినప్పుడు దానికి వ్యతిరేకంగా ఉన్న మరొక గుణంతాలూకు దర్శనం కలగవచ్చు. దాన్ని తెలిసినవాడు ఒకడు ఉంటే ఆ వస్తువుని మిథ్యాకారంలో తెలుసుకొనవచ్చును. ఒక ఏగుణమూ లేని జ్ఞానమాత్రమైన వస్తువులో కప్పివేయబడటానికి ఏ ఆకారమూలేనందున మిథ్యాదర్శనం కలగటానికి అవకాశంలేదు. జ్ఞాత అనేవాడు ఎవరూ లేనందున మిథ్యాదర్శనం కలగటానికి అసలే అవకాశంలేదు. ఇక రెండవ వికల్పంలో చెప్పినట్లుగా ఉపదేశసమయంలో ఈశ్వరుడైన కృష్ణపరమాత్మకి ఆత్మసాక్షాత్కారం కలగనందున అజ్ఞానం

**తిహాసపురాణన్యాయస్వవాగ్విరోధైరజ్ఞానిభి ర్జగన్మోహనాయ ప్రవర్తితా ఇత్యనాదరణీయాః।**

**అత్రేదం తత్త్వమ్ – అచిద్వస్తునశ్చిద్వస్తునః పరస్య (చ) బ్రహ్మణో భోగ్యత్వేన, భోక్తృత్వేన చేశితృత్వేన చ స్వరూపవివేకమాహుః కాశ్చన శ్రుతయః – *అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో**

– సవిశేషే వస్తుని కస్మింశ్చిదసాధారణాకారే తిరోహితేతద్విరుద్ధాకారాన్తరాధ్యాసః ।జ్ఞాతా చ కంచిదర్థమన్యథా మన్యేత; నతు జ్ఞప్తిమాత్రమ్ । కౌన్తేయాదీత్యాదిశబ్దేన జిఘాంసితధార్తరాష్ట్రాదిగ్రహణమ్ । **ఉపదేశాదీ**త్యాదిశబ్దేన సారథ్యాదేరపి సంగ్రహః । ద్వితీయం శిరోఽనుభాషతే – **అథే**తి । నివర్తకసాక్షాత్కారరహితత్వాదితి భావః । **న తర్హీ**తి । నహీన్ద్రియలిఙ్గశబ్దాదివదజ్ఞత్వేఽపి పరజ్ఞానజనకత్వం సంభవతి, ఉపదేశవాక్యప్రయోగస్య జ్ఞానపూర్వకత్వావశ్యంభావాత్ అప్రమితోపదేశేఽనాప్తత్వప్రసఙ్గాదితి భావః। తత్త్వసాక్షాత్కారవత ఏవాధ్యాత్మోపదేష్టృత్వే తస్యైవోక్తిం దర్శయతి-**ఉపదేక్ష్యన్తీ**తి । ఏవం శఙ్కరపక్షోక్తం దోషం భాస్కరాదిపక్షేష్వతిదిశతి – **అత** ఇతి । శఙ్కరమతే భేదశ్రుతయస్సగుణశ్రు

తొలగలేదంటే జ్ఞానశూన్యుడు అనే కారణంచేతనే అతడు అర్జునుడికి ఆత్మజ్ఞానాన్ని ఉపదేశించటానికి అవకాశం లేదు. ఇంద్రియాలు అచేతనాలైనప్పటికీ జీవుడికి ప్రత్యక్షజ్ఞానాన్ని కలిగించగలవు. పొగమొదలైన చిహ్నాలు అచేతనములై ఉన్నప్పటికిన్నీ చేతనులకి అనుమానజ్ఞానాన్ని కలిగించగలవు. శబ్దమచేతనమైనా చేతనులకి శాబ్దజ్ఞానాన్ని కలిగించగలదు. అలాగ చేతనుడు జ్ఞానంలేనివాడైనా ఇతరులకి జ్ఞానాన్ని కలిగించగలడు అని చెప్పటంకుదరదే. జ్ఞానం కలిగినతరువాతేగదా ఉపదేశం చెయ్యగలగటం జరుగుతుంది. తెలియనిదాన్ని ఉప-దేశించేదంటే అనాప్తుడు (నమ్మదగినవాడుకాడు) అనే అపకీర్తిగదా కలుగుతుంది! ఈ గీతలో కృష్ణుడే యథార్థమైన జ్ఞానంగలవాళ్ళే ఉపదేశించదగినవాళ్ళు అన్నవిషయాన్ని “**ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః**” (4.34) (యథార్థాన్ని దర్శించిన జ్ఞానులు నీకు జ్ఞానాన్ని ఉపదేశిస్తారు) అని చెప్పేడు గదా!

ఇంతవరకూ ఖండించబడిన శంకరుల మాయావాదమతంలోనూ, భాస్కరుల భేదాభేదమతంలోనూ, యాదవప్రకాశుల బ్రహ్మపరిణామవాదమతంలోనూ శ్రుతిస్మృతిన్యాయవిరోధాలు మొదలైనదోషాలెన్నో ఉన్నాయి. శంకరులవారి మతంలో భేదశ్రుతులున్నూ, సగుణశ్రుతులున్నూ, అంతర్యామిశ్రుతులున్నూ, ప్రకృతీ పురుషుడూ కూడా నిత్యమని చెప్పేశ్రుతివాక్యాలూ, ఇవన్నీ చెప్పే స్మృతీతిహాసపురాణాలూ విరుద్ధాలే అవుతాయని స్పష్టం. బ్రహ్మన్నీ, జీవుడినీ ఒకటే అని చెప్పే అభేదశ్రుతులలోకూడా బ్రహ్మనికున్న సర్వజ్ఞత్వాది గుణాలున్నూ, జీవుడికి ఉన్న అజ్ఞత్వాది గుణాలనీ త్రోసివేసి, బ్రహ్మజీవవాచకపదాలు నిర్విశేషచిన్మాత్రాన్నే లక్షణచేత చూపుతున్నాయి అని వాళ్ళే ఒప్పుకుంటారు. అందుచేత ఆ శ్రుతులుకూడా వాళ్ళకి ముఖ్యార్థం కాలేవు. అభేదశ్రుతులకీ భేదశ్రుతులకీ కనబడే విరోధాన్ని అంతర్యామిశ్రుతులతో నిర్గుణశ్రుతులకీ సగుణశ్రుతులకీ కనబడే విరోధాన్ని మొదటచెప్పబడిన నిర్గుణశ్రుతులకి బ్రహ్మంలో హేయగుణాలు లేవనిన్నీ, సగుణశ్రుతులకి కల్యాణగుణాలున్నాయనీ చెప్పుతున్నాయని వివరించి సమన్వయంచేయటానికి అవకాశం ఉన్నా అభేదశ్రుతులూ, నిర్గుణశ్రుతులూ వరుసగా భేదశ్రుతులనీ, సగుణశ్రుతులనీ బాధిస్తాయని వారంగీకరించటంచేత వారిమతంలో న్యాయవిరోధంకూడా వస్తోంది. అంతే కాకుండా, వారు బ్రహ్మన్ని నిర్విశేషమని సాధిస్తున్నప్పుడు ఒక హేతువుతోటే సాధించాలి. అప్పుడు ఆ హేతువుచేత చెప్పబడే విశేషాన్ని (గుణాన్ని) బ్రహ్మనికి అంగీకరించవలసి వస్తుంది. ఇది, బ్రహ్మం విశేషణాలులేనిది అని కొంచెం ముందర చెప్పిన తమవాక్యాలకి విరోధంగా ఉంటుంది. “అనుభూతి (జ్ఞానం) తెలుసుకొనదగినది కాదు” అని చెప్పుతున్నప్పుడు అనుభూతిని అనుభూతిఅనే శబ్దంచేతనే తెలుసుకొనవలసినదేనని వారు చెప్పాలికనుక, ఇక్కడకూడా స్వవాక్యవిరోధం వస్తోంది. “బ్రహ్మం శబ్దంచేత చెప్పబడటానికి సాధ్యంగాదు” అని వాళ్ళు చెప్పుతున్నప్పుడు బ్రహ్మశబ్దంచేత అది తెలియబడేదిగా ఉండాలిగనుక, ఇక్కడ స్వవాక్యవిరోధం వస్తోంది. భాస్కరీయుల భేదాభేదమతంలోకూడా భేదశ్రుతులూ, అభేదశ్రుతులూ అనే రెండింటికీ విరోధం రావటమున్నది. వికారమున్న అచిత్తుకి బ్రహ్మస్వరూపంతో ఐక్యాన్ని ఒప్పుకొనటంచేత, “బ్రహ్మం వికారం లేనిది” అని చెప్పే

**మాయయా సన్నిరుద్ధః (శ్వే.4-7), *మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్**

తయః ప్రకృతిపురుషనిత్యత్వశ్రుతయస్తథావిధాశ్చ స్మృత్యాదయో విరుద్ధా ఏవ; అభేదశ్రుత్యాదయశ్చ ముఖ్యార్థపరిత్యాగేన నిర్విశేషలక్షకతయా తైరేవాభ్యుపగమాత్ ముఖ్యార్థప్రతిపాదకాకారేణ విరుద్ధాః।విషయవ్యవస్థాదిభిర్విరోధపరిహారే సంభవతి బాధ్యబాధకభావా(ద్య)భ్యుపగమాన్న్యాయవిరోధః । స్వవచనవిరోధస్తు, బ్రహ్మనిర్విశేషమ్, ఏవంత్వాదిత్యత్ర హేతుసాధ్యధర్మాన్వయావశ్యంభావాత్, అనుభూతిరవేద్యా ఇత్యత్రానుభూతిశబ్దబోధ్యత్వాదేరవశ్యాభ్యుపగన్తవ్యాత్। ఏవం బ్రహ్మ న శబ్దప్రతిపాద్యమిత్యాదిష్వపి భావ్యమ్ । భాస్కరపక్షేతు భేదగోచరశ్రుత్యాదిభిస్తత్ప్రతిపక్షమభేదమసహమానైర్విరోధో వక్తవ్యః। అచితోఽపి బ్రహ్మస్వరూపైక్యాభ్యుపగమాత్ నిర్వికారత్వప్రతిపాదకైర్విరోధః। బ్రహ్మణ ఏవోపహితస్య జీవత్వాన్నిర్దోషశ్రుతివిరోధః। అభేదశ్రుతయోఽపి ప్రాయశో న ముఖ్యాః। జీవేశ్వరసామానాధికరణ్యే ఘటాకాశో మహాకాశః

శ్రుతివాక్యాలతో విరోధం వస్తోంది. ఉపాధితోకూడిన బ్రహ్మమే హేయతలున్న జీవుడౌతున్నాడు అని చెప్తున్నందున బ్రహ్మం హేయత లేనిది అని చెప్పే శ్రుతులతో విరోధిస్తుంది. అఖండమైన మహాకాశమూ, ఘటంలోనున్న ఘటాకాశం రెండూ ఏవిధంగా ఒకటే అవుతున్నాయో, అఖండమైన బ్రహ్మమే, శరీరంలోనున్న జీవుడు అనబడుతోంది, కనుక రెండూ ఒకటే అని వీరు చెప్తారు. అనంతమైన మహాకాశమూ పరిమితమైన ఘటాకాశమూ ఒకటి కాలేవు అని స్పష్టం. అదేవిధంగా అపరిచ్ఛేద్యమైన బ్రహ్మం, శరీరంలో ఇమిడిపోయియున్న జీవుడున్నూ ఒకటి కాలేవు అని స్పష్టం. కనుక, వాళ్ళమతంలో అభేదశ్రుతులున్నూ, సాధారణంగా ముఖ్యార్థాన్ని గలవి కావు. అదేవిధంగా "**తత్ త్వమసి**" మొదలైన వాక్యాల్లో జీవుడినీ, ఈశ్వరుడినీ ఒకటే అని ఐక్యాన్ని చెప్పటంకూడా స్వారస్యం లేనిదే. సర్వజ్ఞత్వం, మొదలైన గుణాలతో ఉన్న బ్రహ్మనికి అన్ని జీవాత్మలతో ఐక్యాన్ని ఒప్పుకున్నట్లైతే అన్ని జీవాత్మల దుఃఖాలనీ బ్రహ్మం తెలుసుకొని అనుభవించవలసిరావటం అనే దోషం వచ్చి తీరుతుంది. కనుక, బ్రహ్మం దోషరహితమైనది అనే వేదవాక్యాలతో వచ్చే విరోధాన్ని తప్పించుకొనసాధ్యంగాదు గనుక, వీరి మతంలో న్యాయవిరోధం వస్తోంది. యాదవప్రకాశుల మతంలో బ్రహ్మం సహజంగా వేరుగానూ, వేరుకాకుండానూకూడా ఉండే సమస్తమైన జీవులుగా పరిణమిస్తుంది అని ఒప్పుకొనే మహాదోషం కనబడుతోంది. "**ఘటోస్తి పటోస్తి**" ఇత్యాదిప్రయోగాలలో **అస్తి**(ఉన్నది) అని మొదలయ్యే సత్తయే బ్రహ్మం అని వారు చెప్తారు. అప్పుడు బ్రహ్మం కంటితో చూడబడేదే అని అంగీకరించాలి. ఇది బ్రహ్మం కంటితో దర్శింపబడసాధ్యం గానిది అని చెప్పే వేదవాక్యాలతో విరోధిస్తుంది. ఘటంతాలూకు ఉనికి ఘటాన్ని వదిలి ఉండలేనట్లుగా ఉండే దాని జాతియే అవుతుందిగనుక వీరిమతంలోకూడా బ్రహ్మం ఘటాదుల జాతియే అని చెప్పవలసి వస్తుంది. ఈ విధంగా ఇంకా ఎన్నో శ్రుతివిరోధాలు ఈ మతంలో వస్తున్నాయి. భాస్కరయాదవప్రకాశమతాల్లో బ్రహ్మనికి లోకంతో భేదం, అభేదం అన్న రెండింటినీ అంగీకరించటంవల్ల బ్రహ్మం దోషసహితమైనదీ, దోషరహితమైనదీ అని ఒప్పుకొనవలసివస్తోంది. "లోకం ఉన్నదిగానూ, లేనిదిగానూ కూడా అవుతోంది అని ప్రారంభించి సప్తభంగిని అంగీకరించే జైనమతంలోలాగ భేదాభేదాలని ఒప్పుకొనే వీరి మతాలలోకూడా స్వవచనవిరోధం బైటపడుతోంది. ఈ విధంగా ఈ మూడుమతాలూశ్రుతిస్మృతీతిహాసపురాణవచనాలనీ, న్యాయాలనీ కూడా స్వవాక్యవిరోధం వస్తుందా అనే విచారంకూడా చేయని మందమతులచేత వ్యాపింపచెయ్యబడి లోకం భ్రమలో పడిపోయేందుకు కారణమౌతున్నవిగనుక, ఈ మతాలు ప్రాజ్ఞులచేత ఆదరింపదగినవి కావు.

ఇక పైన మన విశిష్టాద్వైతమతంలో ఇతరులు చెప్పే శ్రుతివిరోధం మొదలైన దోషాలు తొలగించబడుతున్నాయి. వారు చెప్పే దోషాలు - లోకానికీ బ్రహ్మనికీ మూలభేదాన్ని మీరు అంగీకరించినట్లైతే, "**తన్నామ-రూపాభ్యాం వ్యాక్రియత్**" (ఆ పరమాత్మవస్తువు(సృష్టికాలంలో) నామరూపాలని పొందింది) అని కారణమైన బ్రహ్మమే కార్యవస్తువుల నామరూపాలని పొందుతుంది అని చెప్పే వేదవాక్యంతో విభేదిస్తుంది. బ్రహ్మమొక్కదానిని తెలుసుకొన్నట్లైతే మిగతావన్నింటినీ తెలుసుకొన్నట్లే అవుతుందని వేదం చెప్పటంకూడా కుదరదు. ఘటం

ఇతివన్నిర్దివ్యమానవేషైక్యాసిద్ధేః। ఏవమేవ చిదీశ్వరయోరపి న సామానాధికరణ్యస్వారస్యమ్। సర్వజ్ఞత్వాదిగుణగణవిశిష్టస్య బ్రహ్మణ స్సర్వతాదాత్మ్యే సర్వదుఃఖప్రతిసన్ధానప్రసఙ్గాన్నిరవద్యశ్రుత్యాదివిరోధప్రశమనాభావేన న్యాయవిరోధః । యాదవప్రకాశపక్షేతు స్వత ఏవ భిన్నాభిన్నసర్వజీవత్వాభ్యుపగమోఽతిశయితః । సర్వానువృత్తసన్మాత్రస్య బ్రహ్మత్వాభ్యుపగ(మాత్)మే అదృశ్యత్వాది శ్రుతివిరోధశ్చ। సత్తాయా ఘటాదిధర్మత్వేన ప్రతీయమానత్వాత్ బ్రహ్మణో జాతిరూపత్వప్రసఙ్గః ఇత్యాదయో దోషా ద్రష్టవ్యాః। అనయోస్స్వవచనవిరోధస్తు సప్తభఙ్గీవాదినామివ భేదాభేదాభ్యుపగమా త్తన్మూలనిర్దోషత్వసామానాధికరణ్యాచ్చ వ్యక్తః । జగన్మోహనాయ ప్రవర్తితా ఇతి న తేషామభిప్రాయేణోచ్యతే, *అజ్ఞానిభిరిత్యుక్తత్వాత్; అపితు తేషామజ్ఞానాం వాదో దైవాజ్జగన్మోహనాయ జాత ఇత్యుచ్యతే ।

నను యుష్మత్పక్షేఽపి శ్రుతివిరోధాది దూషణం సమానమ్। తథా హి - యది జగద్బ్రహ్మణోరత్యన్తభేద ఏవాభ్యుపగతః, తదా తన్నామరూపాభ్యాం వ్యాక్రియత (శ్వే.4.9) ఇతి కారణస్యైవ బ్రహ్మణః కార్యనామరూపభాక్త్వ శ్రుతివిరోధః, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞావిరోధః; నహి ఘటజ్ఞానేన తతోఽత్యన్తభిన్నస్య పటస్య జ్ఞాతత్వం సంభవతి; అత్యన్తభిన్నయో ర్జగద్బ్రహ్మణో స్సామానాధికరణ్యం చ న సంభవతి, ఘటపటవదేవ లక్షణయా నిర్వాహశ్చేత్ పరపక్షే కః ప్రద్వేషః? బ్రహ్మోపాదానత్వం చ జగతోన సిధ్యతి, మృద్ఘటాదివజ్జగద్బ్రహ్మణోరేకద్రవ్యత్వానభ్యుపగమాత్; అన్యథా సత్కార్యవాదవిరోధాత్ । యది శిష్టైరేవ ప్రకృతిపురుషేశ్వరైర్జగదారమ్భః, తే కిమేకీభూతాః కార్యమారభన్తే? ఉత

---

ఒక్కదాన్నీ తెలుసుకున్నట్లైతే దానికంటే చాలాభిన్నమైన వస్త్రం మొదలైనవాటిని తెలుసుకొనటం జరగదే! పూర్తిగా భిన్నమైన లోకాన్నీ బ్రహ్మన్నీ ఒకటిగా చెప్పటం ఘటాన్నీ వస్త్రాన్నీ ఒకటిగా చెప్పుతున్నారంటే అదేవిధంగా, లక్షణచేత నిర్వహించే మామతంమీద మీరు దోషారోపణచేయటానికి అవకాశం లేకపోతుంది. కారణమైన మట్టినీ, కార్యమైన ఘటాన్నీ చెప్పినట్లు బ్రహ్మమూ, లోకమూ ఒకే ద్రవ్యం అని మీరు ఒప్పుకొనరు గనుక బ్రహ్మం లోకానికి ఉపాదానకారణం అని వేదాలు చెప్పటం కుదరదు. బ్రహ్మం తనస్థానంకాని లోకాన్ని సృష్టిస్తోంది అని అన్నట్లైతే సత్కార్యవాదంతో విరోధిస్తుంది. ఇక వేరువేరైన ప్రకృతి, పురుషుడు, ఈశ్వరుడు అనేవాటిచేత కార్యమైనలోకం ఆరంభింపబడుతుంటే "అవి ఒకటిగాచేరి లోకాన్ని ఆరంభిస్తున్నదా? లేకవేరువేరుగా ఉంటూనే లోకాన్ని ఆరంభింపచేస్తున్నాయా?" అనే ప్రశ్న వస్తోంది. ఒకటిగాచేరి లోకాన్ని ఆరంభిస్తున్నాయి అంటే ఒకదాని స్వభావం మరొకదానితో కలిసిపోతుందిగనుక యాదవప్రకాశమతం మొదలైనవాటిలో చెప్పిన దోషం మీకూ వస్తుంది. లేదు వేరువేరుగా ఉంటూనే లోకాన్ని ఆరంభింపచేస్తున్నాయి అని అంటే, "ఒక్కొక్కటీ విడివిడిగా కార్యాన్ని ఆరంభిస్తున్నాయా, లేక ఒకే కార్యాన్ని ఆరంభిస్తున్నాయా?" అనే ప్రశ్న వస్తుంది. వేరువేరుగా కార్యాన్ని ఆరంభిస్తున్నాయి అని మీరు చెప్పినట్లైతే "అన్నింటికీ బ్రహ్మం కారణం" అనే మీమతం పోయిందన్నమాటే. ఒకే కార్యాన్ని ఆరంభిస్తున్నాయంటే, ప్రకృతి, పురుషుడు, ఈశ్వరుడూ అనే ముగ్గురి స్వభావాలూ కలసిపోతాయి అనే దోషం కార్యస్థితిలో వచ్చితీరాలి. బ్రహ్మం స్వరూపతః వికారం లేనిదని చెప్పే మీకు బ్రహ్మం కార్యంగా పరిణమించుతోంది అని చెప్పే శ్రుతులతో విరోధం కలుగుతోంది. అందుకోసం బ్రహ్మం కార్యంగా వికారం చెందుతోంది అని ఒప్పుకున్నట్లైతే యాదవప్రకాశమతం మొదలైనవాటిలో మీరు చెప్పినట్లుగా నిర్వికారశ్రుతితో విరోధం వస్తుంది. బ్రహ్మం ఎల్లప్పటికీ సర్వజ్ఞత్వం మొదలైన కల్యాణగుణాలని గలిగి ఉంటుంది అని చెప్పే మీ మతానికి "బ్రహ్మం గుణాలులేనిది" అనిచెప్పే నిర్గుణశ్రుతులతోనూ, "బ్రహ్మం జ్ఞానమాత్రం" అనిచెప్పే శ్రుతుల తోనూ విరోధం వస్తోంది. బ్రహ్మనికీ లోకానికీ ఎప్పుడూ భేదాన్నే ఒప్పుకొనే మీమతానికి భేదమే లేదనే శ్రుతుల తోనూ విరోధం వస్తుంది. మీ మతంలో న్యాయవిరోధంకూడా వస్తోంది. అంటే బ్రహ్మనికి భేదమున్నది, గుణములున్నాయి, శరీరమున్నది అని చెప్పే వేదవాక్యాలూ, బ్రహ్మనికి ఇవేమీ లేవు అనే చెప్పే వేదవాక్యాలకీ అర్థస్వభావంచేత క్రమంగా మొదటివాక్యాలు, తరువాత వాక్యాలతో మొదట లేవని చెప్పి తరువాత ఉన్నాయి

పృథగవస్థితా ఏవ? పూర్వత్ర పరస్పరస్వభావసఙ్కరః పరపక్షవత్ప్రసక్తః । ఉత్తరత్రాపి కిం పృథక్కార్యకారిణి? ఉత న? పృథక్కార్యకరత్వే సర్వస్య బ్రహ్మకారణత్వమభ్యుపగతం పలాయతే; ఏకకార్యకరత్వే కార్యావస్థాయాం స్వభావసంకరస్తదవస్థః । యది చ బ్రహ్మ స్వరూపతో నిర్వికారం, తదా తస్య కార్యాత్మకత్వాదినీభిశ్శ్రుతిభిర్విరోధః। అథ సవికారత్వాభ్యుపగమః, తదా పరపక్షప్రసక్తనిర్వికారశ్రుతివిరోధస్తదవస్థః । యది చ సర్వదా సర్వజ్ఞత్వాది గుణగణవిశిష్టమేవ బ్రహ్మ, తదా నిర్గుణశ్రుతిభిః జ్ఞానమాత్రశ్రుతిభిశ్చ వ్యాఘాతః । సర్వదా భేదశ్చ యద్యభ్యుపగతః, తదా భేదనిషేధశ్రుతివిరోధః । న్యాయవిరోధశ్చ, విధినిషేధయో రర్థస్వభావలబ్ధేన పౌర్వాపర్యేణాపచ్ఛేదవద్బాధ్యబాధక భావస్యానభ్యుపగమాత్ । స్వవచనవిరోధశ్చ, సర్వాత్మకం బ్రహ్మ సర్వవిలక్షణం చేత్యభ్యుపగమాత్। అతో దోషసామ్యే కస్య మతం తత్త్వమితి చోద్యమభిప్రాయానభిజ్ఞైః పరైః శ్వవరాహకలహన్యాయేన ప్రవర్తితం పరిహృత్య సమీచీనశారీరకన్యాయానుగృహీత సర్వవేదాన్తసారార్థప్రతిపాదనపరతామస్య శాస్త్రస్య స్థాపయితుం ఆహ – **అత్రేదం** తత్త్వమితి। **అత్ర** –శ్రుతిస్మృతీతిహాసాద్యవిరుద్ధార్థగవేషణాయామిత్యర్థః; శ్రుత్యాదిష్వితివా । **ఇదం**– యథా ప్రమాణం వక్ష్యమాణమ్; న తు శఙ్కరాద్యుక్తమిత్యర్థః । **తత్త్వం** – ప్రామాణికమిత్యర్థః । శఙ్కితాన్ దోషాన్ పరిహరిష్యన్ స్వపక్షం

---

అని చెప్పే మొదటివాక్యాలని త్రోసివేయబడుతున్నాయి అని నిర్ణయించే పూర్వమీమాంసలోనున్న అపచ్ఛేద న్యాయంతో విరోధం మీకు వస్తుంది. సమస్తమూ అయిన బ్రహ్మం అన్నింటికంటే విలక్షణమైనదిగా ఉన్నది అని మీరు చెప్పటంచేత స్వవచనవిరోధమూ, వస్తోంది. ఇంతవరకూ విశిష్టాద్వైతంమీద ఇతరులు చెప్పే ఆక్షేపాలు.

నువ్వెంతంటే నువ్వెంత అనుకొన్నట్లుగా, ఏ మతం సరియైనదో తెలుసుకోలేనట్లుగా కలగాపులగం చేసేసి, కుక్క, పంది పోట్లాడుకుంటూంటే కన్నుమూసుకొని దాటిపోయి గొణుక్కున్నట్లు చెయ్యబడే పోట్లాటే అవుతుంది తప్పవిచక్షణాజ్ఞానమున్న మనుష్యులు చేసే వివాదం కాదిది అని చూపి, శారీరకమీమాంసలోనున్న సారార్థాన్నే ఈ గీతాశాస్త్రం చూపుతున్నదని ప్రమాణాలతో యుక్తులతో స్థాపిస్తున్నాం ఇకమీదట. ఎన్నో వేదవాక్యాలు అచేతనవస్తువులు, చేతనులు అనుభవించటంకోసం ఏర్పాటు అయినాయని, జీవులు ఈ అచేతనవస్తువులని అనుభవించేవాళ్ళనీ ఈ తత్త్వత్రయాలనీ విడివిడిగా చూపి, ఒక్కొక్కదానికీ ఇకా అనేకస్వభావాల(గుణాల)ని చూపిస్తున్నాయి. ఆ వాక్యాలేవి అంటే, – “అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః (శ్వేతా. 4–9) (మాయ అనబడే ఈ ప్రకృతినుండి మాయగలవాడుగనుక “మాయీ” అనబడే సర్వేశ్వరుడు ఈ లోకాన్ని సృష్టిస్తున్నాడు. అందులో ఈ రెండింటికంటే వేరైన జీవుడు మాయ అనబడే ప్రకృతిచేత బంధింపబడి ఉన్నాడు). ఇందులో ప్రకృతినుండే లోకం సృష్టింపబడుతోందని చెప్పటంచేత ప్రత్యక్షంగా వికారంపొందేది అచిత్తైన ప్రకృతే అనీ, మాయీ అనబడే సర్వేశ్వరుడు వికారం చెందటం లేదనీ చూపబడుతోంది. అందుచేత **నిర్వికారశ్రుతికి విరోధం లేదు**. అచిత్తుకంటే ఈశ్వరుడుకంటే వేరైన జీవుడు మాయచేత బంధింపబడియున్నాడని ఇచ్చట **చెప్పటంచేత బ్రహ్మమే జీవుడనే శంకరాదిమతాలు నిరసింపబడినాయి**. ఇక్కడ మాయచేత కప్పివేయబడి బ్రహ్మం వేరైనజీవుడుగా కనబడుతున్నది అని చెప్పలేదే. సహజంగా బ్రహ్మంకంటే వేరుగానున్న జీవుడు మాయలో (ప్రకృతిలో) కట్టుబడియున్నాడు అనిగదా ఈ వాక్యం ఘోషిస్తోంది. మాయచేత జీవుడు తనకి సహజమైన సర్వజ్ఞత్వము, అంతులేని ఆనందమూ అనే లక్షణాలు ప్రకాశితంకాకుండా అయిపోయినాయి అనిగదా దీనికి అర్థం. 2. “మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్”(శ్వే. 4–10) మాయ అనబడేది మూలప్రకృతియే కావలెను ఆ మాయగలవాడు గనుక మాయీ అనబడేవాడే ఈశ్వరులకందరికీ ఈశ్వరుడైన మహేశ్వరుడు. ఈ శ్రుతినుండి అద్వైతులు మాయాశబ్దానికి మిథ్య అన్న అర్థం చెప్పటం కుదరదు అని చూపబడుతోంది. మాయీ అని ఉపనిషత్ చెప్పినదాన్నే సంగతమిళపురాతనగ్రంథాలనుండీ, ఇప్పటిదాకా “మాయోన్, మాయన్, మాయప్పిరాన్, మాయవన్” అనిన్నీ శ్రియఃపతి పేరుగా ప్రయోగిస్తూవచ్చేరు. మరేదైవానికీ ఈ

***(శ్వే. 4-10), *క్షరం ప్రధానమమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః(శ్వే. 1-10), *అమృతాక్షరం హరః ఇతి భోక్తా నిర్దిశ్యతే; ప్రధానమాత్మనో భోగ్యత్వేన హరతీతి హరః । *స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః (శ్వే. 6-9), *ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః (శ్వే. 6-13), *పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం (నా. 11), *జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ***

తావత్ప్రమాణతస్థాపయతి - **అచిద్వస్తున** ఇత్యాదినా **సత్యమభవది**త్యన్తేన। భోగ్యత్వాదికం యథాక్రమమ్। **భోగ్యత్వేన భోక్తృత్వేన చేశితృత్వేన చే**తి భేదకధర్మాన్తరాణాముపాదాస్యమానశ్రుతిసిద్ధానాముపలక్షణమ్। అనుక్తసముచ్చయార్థేన చకారేణ వా తత్సంగ్రహః। స్వరూపవివేకం - స్వరూపాణాం భిన్నత్వమిత్యర్థః। వివేకశబ్దో భ్రమనిరాకరణద్యోతనార్థః। నహి భేదవాదినీనాం శ్రుతీనాం శ్రుతిత్వే సర్వస్మృతిరిత్యభిప్రాయేణ కాశ్చనశ్రుతయ ఇత్యుక్తమ్। బహువచనేన భూయసాం న్యాయోప్యవిరుద్ధ ఇతి జ్ఞాపితమ్। భేదశ్రుత్యవిరోధేన సామానాధికరణ్యశ్రుత్యర్థం స్థాపయితుం ప్రథమం భేదశ్రుత్యు పాదానమ్ । **అస్మాది**త్యనేన సాక్షాద్వికారాశ్రయత్వమచిద్ద్రవ్యస్యేతి సిద్ధమ్ । అన్యో మాయయా సన్నిరుద్ధః ఇత్యనేనోపహితస్య బ్రహ్మణ ఏవ జీవత్వమిత్యాదిప్రలాపా నిర్మూలితా। నహ్యత్ర మాయయా సన్నిరోధాదన్యత్వముచ్యతే; అపి తు అన్యస్యైవ సతో మాయయా సన్నిరోధః। సన్నిరుద్ధః - స్వాభావికసర్వజ్ఞత్వనిరతిశయానన్దాద్యావిర్భావరహిత ఇత్యర్థః । పరాభిమతో మాయాశబ్దార్థశ్శ్రుత్యైవ ప్రతిక్షిప్త ఇతి దర్శయితు మాహ - **మాయాంత్వి**తి । క్షరమిత్యాదౌ హరశబ్దస్యోత్తరపదాన్వయేన కుదృష్ట్యున్నీతయోజనాన్తరప్రతిక్షేపార్థమాహ - **అమృతాక్షరం హర ఇతి భోక్తా నిర్దిశ్యత** ఇతి। రుద్రే రూఢస్య కథం భోక్తృమాత్రసాధారణ్యమిత్యత్రాహ - **ప్రధానమితి**। **హరతీతి హరః** ఇత్యేతావన్నిర్వచనమ్; శేషమర్థాత్సిద్ధకథనమ్। అయమభిప్రాయః - యది హరశబ్దః *దేవ ఏక ఇత్యనేనాన్వీయతే, తదా *అమృతాక్షరమిత్యస్య

పేరుని ఉపయోగించలేదు. 3. "**క్షరం ప్రధానం అమృతాక్షరం హరః క్షరాత్మనావీశతే దేవ ఏకః**" (శ్వేతా. 1-10) ప్రధానమనబడే మూలప్రకృతి స్వరూపవికారం పొందేదిగనుక క్షరం అనబడుతోంది. భోగ్యవస్తువుగా పరిణమించి, దానిని తనకొరకు గ్రహించటంచేత హరః అనబడే జీవాత్మ స్వరూపవికారంలేనివాడుగనుక అక్షరం అనబడు తున్నాడు. ఈ రెండింటినీ మాయీ అయిన ఒక దేవుడే నియమిస్తున్నాడు). ఇక్కడ "**క్షరం ప్రధానం**" అని మూలప్రకృతిని, "**అమృతాక్షరం హరః**" అని జీవాత్మనీ పూర్వార్ధంలో చెప్పి, తరువాత ఉత్తరార్ధంలో "**క్షరాత్మానౌ**" అని ఈరెండింటినీ అనువదించటంచేత హరశబ్దన్ని ఉత్తరార్థంలో ఉన్న "**దేవ ఏకః**" అన్నదానితో చేర్చి రుద్రపరంగా చెప్పటం కుదరదు. కనుక, మూలప్రకృతిని తనకి భోగ్యంగా హరిస్తున్నాడు అనే వ్యుత్పత్తిచేత ఈ హరశబ్దం జీవాత్మనే చెప్పుతున్నదని గ్రహించాలి. శ్వేతాశ్వతరోపనిషత్తు మాయియైన శ్రియఃపతిని పరమాత్మగా చెప్పుతున్నది. రుద్రుడిని పరమాత్మగా చెప్పటం లేదు అని విష్ణుచిత్తవిజయంలో వివరంగా విచారించబడింది. ఈ శ్రుతినుండి కూడా చిదచిదీశ్వరతత్త్వములు వేరువేరైనవే అని స్పష్టంగా తెలుస్తున్నది. 4. "**స కారణం కరణాధిపాధిపః న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః**" (శ్వే. 6-9) (ఆ పరమాత్మ అందరికీ కారణమౌతున్నాడు. ఇంద్రియాలకి అధిపుడైన జీవుడికి అధిపుడు. ఆయనని సృష్టించినవాడు అనేవాడూ లేడు, ఆయనకి స్వామియైనవాడూ లేడు) ఈ వాక్యంనుంచికూడా జీవేశ్వరభేదమూ, బ్రహ్మంతాలూకు కారణత్వమూ, స్వామిత్వమూ మొదలైన గుణాలున్నూ స్పష్టంగా తెలుస్తున్నాయి. 5. "**ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః**" (శ్వే. 6-13) (మూలప్రకృతికీ, జీవుడికీ అధిపతి పరమాత్మ. కల్యాణగుణగణములన్నింటికీ స్థానమైనవాడు) ఈ శ్రుతికూడా లోకానికి, బ్రహ్మనికీ పూర్తిగా భేదాన్నీ, బ్రహ్మం కల్యాణగుణాలు గలవాడు అనిన్నీ నిశ్చయిస్తోంది. 6. **పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివ మచ్యుతమ్**" (తై.నా. 11) (లోకానికంతటికీ ఈశ్వరుడు, తనకి తానే ఈశ్వరుడు ఎల్లప్పటికీ మంగళమైయున్నవాడు, తనని ఆశ్రయించినవారిని మధ్యన వదలనివాడును అయినవాడు నారాయణుడు) నారాయణుడే పరబ్రహ్మమని, పరతత్త్వమని, పరంజ్యోతి అనిన్నీ పరమాత్మ అనిన్నీ ఘోషించే నారాయణానువాకంలోనున్న ఈ మంత్రంచేతకూడా లోకానికి బ్రహ్మనికీ చాలా భేదం ఉన్నదని స్పష్టమౌతున్నది. 7. "**జ్ఞా జ్ఞౌ ద్వావజావీశనీశౌ**"(శ్వేతా 1-9)

***(శ్వే. 1-9), *నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్ (శ్వే. 6-13), *పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి (శ్వే. 1-6), *తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి (ముం. 3-1-1), *అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం***

విధేయత్వం న స్యాత్; అథ అమృతాక్షరమిత్యసమస్తం లుప్తవిభక్తికముద్దేశ్యోపాదేయపరముచ్యేత, తదా విభక్తిలోపక్లేశః వ్యుత్క్రమేణోద్దేశ్యోపాదేయనిర్దేశశ్చ స్యాత్ ; న చాత్ర *క్షరం త్వవిద్యా హ్యమృతం తు విద్యా (శ్వే.4.1) ఇతివదమృతశబ్ద ఏవోద్దేశ్యపరః, క్షరాక్షరశబ్దయోరేవ మిథఃప్రతిరూపత్వాత్ । ఋక్షు చ పాదభేదేనార్థవ్యవస్థా సంభవన్తీ న పరిత్యాజ్యా । ఏవం *క్షరం త్వవిద్యా హ్యమృతం తు విద్యా విద్యావిద్యే ఈశతే యస్తు సోऽన్యః(శ్వే.5.1) ఇతి వాక్యాన్తరశైలీ చానుసృతా స్యాత్, అన్యథా వ్యవహితాన్వయశ్చ । నచ *దేవ ఏకః ఇత్యత్ర విశేషాకాంక్షాऽస్తి । తావతా చ మాహాత్మ్యమతిశయేన వ్యజ్యతే । క్షరాత్మనో (శ్వే.1.10) ఇతి పుల్లిఙ్గాన్తానువాదశ్చ తల్లిఙ్గనిర్దిష్టవిషయతాయాం స్వరసః । శబ్దాన్తరేణానువాదస్తు పక్షద్వయేऽపి సమః । అస్మత్పక్షే తు హరశబ్దస్య ఆత్మజాతివిషయత్వజ్ఞాపనార్థతయా సప్రయోజనశ్చ । *అమృతాక్షరమితి సవిశేషణనిర్దేశోऽపి తత్స్వభావవిశేషజ్ఞాపనేన సార్థః । ఏవం హరశబ్దస్య అత్ర ప్రధానసహపఠితపురుషతత్త్వవిషయత్వే అవశ్యంభావిని లక్షణాదేశ్చాసంభవే శ్రుత్యన్తరస్వప్రకరణాదివిరుద్ధరూఢిపరిత్యాగేన యౌగికార్థపరత్వమైన్ద్ర్యాదిన్యాయేన అఙ్గీకార్యమితి । క్షేత్రజ్ఞేశ్వరయోస్సర్వజ్ఞత్వ కిఞ్చిజ్జ్ఞత్వనియన్తృత్వనియామ్యత్వరూపం భేదం ద్వయోరజత్వం చ ద్విశబ్దేనైవ సంఖ్యాయ వదన్తీం శ్రుతిం దర్శయతి - **జ్ఞాజ్ఞా**వితి । సుషుప్తిమరణమూర్చ్ఛాప్రలయేషు క్షేత్రజ్ఞస్యాత్యన్తాజ్ఞత్వమ్; జాగరస్వప్నయోరపి జ్ఞానం కతిపయవిషయమ్, అజ్ఞానం త్వనన్తగోచరమ్ । ఈశ్వరాత్పృథగ్భూతానామేవ జీవానాం నిత్యత్వం బహుత్వం జీవేశ్వరయోశ్చైతన్యాశ్రయత్వమీశ్వరస్య చాద్వితీయత్వం సకలఫలప్రదత్వం చ *నిత్యో నిత్యానామితి

(ఇరువురును పుట్టుక లేనివారైనను, సర్వజ్ఞుడైన పరమాత్మయు, అల్పజ్ఞుడైన జీవుడును (వరుసగా) సమస్తమును నియమించు ఈశునిగను, దేనిని నియమించలేని అనీశునిగను ఉన్నారు)ఈ శ్రుతినుండికూడ జీవుడును పరమాత్మయు అనాదియైయున్నను, ఈశ్వరుడు సర్వజ్ఞుడై, జీవుడు అల్పజ్ఞానము గలవాడై యుండుటను చెప్పుటచే జీవేశ్వరుల అత్యన్తభేదము నిత్యమైనది అని స్పష్టమగుచున్నది. సుషుప్త్యవస్థలోను(నిదురించుచున్నప్పుడును), మూర్ఛావస్థలోను, మరణావస్థయందును, ప్రళయకాలమందును జీవుడు ఏమియును తెలుసుకొనుటలేదు. ప్రబుద్ధావస్థలోను, స్వప్నావస్థయందును, కొన్ని విషయములను మాత్రము తెలుసుకొనుచున్నాడు. ఇతడికి తెలియని విషయములు అపరిమితములు. ఇట్టి జీవుడును, పరమాత్మయు ఎట్లు ఒకటే కాగలదు? 8. "**నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్**" (శ్వేతా. 6-13, కఠ. 2-5-13) (ఎల్లప్పుడును ఉన్నవాడై, జ్ఞానము గలవాడై, అద్వితీయునిగానుండు ఏ సర్వేశ్వరుడు, సర్వకాలములయందును ఉన్నవారై, జ్ఞానముగలవారై, అనేకులైన జీవులకు వారి కోరినఫలములను ఇచ్చుచున్నాడో) ఈ వాక్యము ఈశ్వరునికంటెను, జీవులు వేరైనవారనియు, సంసారస్థితితోబాటు మోక్షస్థితితోబాటు సర్వకాలములయందును ఉండువారనియు, అనేకులనియు, ఈశ్వరునివలెనే జ్ఞానమునకు స్థానమైయున్నవారనియు, ఈశ్వరుడు సాటి లేనటువంటి వాడనియు, జీవులకు సమస్తఫలములను ప్రసాదించువాడనియు, ఘోషించి, శంకరాదిమతములను త్రోసిపుచ్చుచున్నది. జీవేశ్వరులకు ఎల్లప్పటికిని అత్యన్తభేదమును స్థిరీకరించుచున్నది. 9. "**భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా**" (శ్వేతా. 1-12) (అచేతనవస్తువును అనుభవించు జీవుడు, అతడిచే అనుభవింపబడు అచేతనవస్తువు, సమస్తమును నియమించు ఈశ్వరుడు అను ముగ్గురిని తలంచి) 10. "**పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వ మేతి**" (శ్వేతా. 1-6) (తనను తానును, తనను నియమించు సర్వేశ్వరునియు, వేరువేరైనవారని తెలుసుకొని, ఆ సర్వేశ్వరునిచే కటాక్షింపబడినవాడై జీవుడు మోక్షమునందుచున్నాడు) ఈ వాక్యములలో జీవేశ్వరభేదమును తెలుసుకొనవలెనని వేదమే విధించుచున్నది. ఇట్లు భేదమును తెలిసికొని, పరమాత్ముని కటాక్షమునకు పాత్రులైననే

***జనయన్తీం సరూపామ్ । అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః(శ్వే. 4-5, నా. 12.5), *గౌరనాద్యన్తవతీ సా జనిత్రీ భూతభావినీ (మం.ఉ.), *సమానే వృక్షే పురుషో***

---

శ్రుత్యా సిద్ధమ్ । స్వశబ్దాదేవ భేదస్య వేద్యత్వవాదినీం భేదజ్ఞానపూర్వకపరమాత్మప్రీతివిషయత్వేన మోక్షం చ ప్రతిపాదయన్తీం శ్రుతిం ఆహ **పృథ**గితి । జీవేశ్వరయోరేకశరీరానుప్రవిష్టయోరేవ కర్మఫలభోక్తృత్వాభోక్తృత్వరూప వైధర్మ్యపరం వాక్యమాహ -**తయోరన్య** ఇతి । తయోరన్యః తయోరేక ఇత్యర్థః । స్వాద్వత్తీతి పుణ్యఫలోదాహరణ ముపలక్షణార్థమ్। **అభిచాకశీతి** - అభితో అధికం ప్రకాశతే । తాదృశజీవనియన్తృత్వలక్షణోఽతిశయ ఏవ తదానీమపి సిద్ధ్యతి ; నతు జ్ఞానసఙ్కోచాదీత్యుక్తం భవతి । సత్త్వరజస్తమోమయ్యాః ప్రకృతేః పురుషస్య చాజత్వం, ప్రకృతేః పురుష-కర్మానురూపపరిణామవిశేషభాక్త్వేనాధ్యాసప్రసఙ్గరాహిత్యం, బద్ధముక్తవ్యవస్థాం, ముక్తదశాయామపి ప్రకృతేర్విశ్లేషమాత్రం , జ్ఞాపయతి - **అజా**మితి । ఉక్తశ్రుత్యుపబృంహణాయాస్మిన్నేవ ప్రతిపాదితం నిత్యం ప్రకృతిపురుషేశ్వరభేదం దర్శయతి - **అత్రాప్యహఙ్కార ఇతీ**తి । మే ప్రకృతిరితి వ్యధికరణనిర్దేశాదీశ్వరాత్ప్రకృతిపురుషయోర్భేదస్సిద్ధః । *ఇతస్త్వన్యామిత్యనేన

---

జీవునికి మోక్షము లభించుననియు ఘోషింపబడుచున్నది. వాక్యార్థజ్ఞానముచే జీవబ్రహ్మలకు ఐక్యమును తెలసిన వానికే మోక్షమని చెప్పు అద్వైతమతము దీనిచే ఖండింపబడుచున్నది. 11. "**ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే । తయో రన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో అభిచాకశీతి**" (ముండ.3-1-1) సహాయకునిగానున్నవాడై అందమైన ఱెక్కలు గలవాడై, సమానమైన గుణముగలవారైన రెండు పక్షులు (జీవుడు, ఈశ్వరుడును)ఒకే వృక్షముపై (శరీరములో) జీవించుచున్నవి. వాటియందు ఒకటి (జీవుడు) మధురమైన ఫలమును (కర్మఫలమును) తినుచున్నది. మరియొక పక్షి (ఈశ్వరుడు) ఆ ఫలమును "తినకపోయినను మిక్కిలి ప్రకాశించుచు ఉన్నది) ఈ వాక్యము ఒకే శరీరములోనుండు జీవేశ్వరులలో జీవుడు జ్ఞానసంకోచమును పొంది, కర్మఫలమును భుజించుటచే వాడియున్నాడనియు, సర్వేశ్వరుడు అతడిని నియమించుచున్నందున ప్రకాశమును పొంది యున్నాడని చెప్పుటచే జీవేశ్వరుల అత్యన్తభేదము దీనినుండియు స్పష్టమగుచున్నది. 12. "**అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయనీత్తం సరూపామ్" అజో హ్యేకో జుషమాణోనుశేతే జహాత్యేనమ్భుక్తభోగామజోన్యః॥**" (శ్వేతా 4-5), తై.నా.12-5) (ఎఱ్ఱదనము (రజస్సు) తెలుపు (సత్త్వము) నలుపు (తమస్సు) అను మూడు రంగులును (గుణములను) గలదియై తనతో సమానమైన బహుప్రజలను (కార్యములను) సృష్టించునదియై ఒకటియేయై జన్మములేనిదైన మూలప్రకృతిని జన్మములేని సంసారిజీవుడు ఆనందముతో అనుభవించుచున్నాడు. దీనిని మొదటనే అనుభవించిన జన్మము లేనివాడైన ముక్తజీవుడు దీనిని చేజార్చుకొనుచున్నాడు.) ఈ శ్రుతిలో సత్త్వరజస్తమోగుణములను గల ప్రకృతి, పురుషుడు, రెండును అనాదియైనవనియు, పురుషునియొక్క కర్మాను-రూపముగా ప్రకృతిపరిణామమును పొందుచున్నదనియు, బద్ధజీవుడును, ముక్తజీవుడును వేరు అనియు, బద్ధజీవుడు ముక్తిని పొందునపుడు ప్రకృతిని వదలిపోవుననియే ఉన్నదని చూపబడుచున్నది. బ్రహ్మమును మాయ కప్పివేయుచున్నదను అద్వైతుల సిద్ధాంతమునకు ఇది విరుద్ధముగా నున్నది. 13 "**గౌరనాద్యన్తవన్తీ సా జనిత్రీ భూతభావినీ** (మంత్రికోపనిషత్తు 1-5) (ఆదియు అంతమును లేనిదై మహత్తు, అహంకారము మొదలైన (జ్ఞానము లేని) సమష్టికార్యవస్తువులను, అండములోపలనుండు అచేతనవస్తువులైన వ్యష్టికార్యవస్తువులను, సృష్టించునదై, (సత్త్వము, తమస్సు, రజస్సు అనబడు మూడుగుణములైన) తెలుపు, నలుపు, ఎరుపు వర్ణములుగలదై సర్వేశ్వరునికి లీలారసమైన పాలను చేపునట్టి గోవైయున్నది మూలప్రకృతి) ఈ శ్రుతిలో మూలప్రకృతిని ఆదిలేనిది అనుటయేకాక, అంతమును లేనిదని చెప్పియుండుటచే మోక్షమును పొందినపిదప, లోకము కనబడుట కప్పివేయబడి, నిర్విశేష-చిన్మాత్రబ్రహ్మమే మిగిలియుండునను అద్వైతుల మతము నిరసింపబడినది. పరమాత్మకి లీలారసాన్ని కలిగించే మూలప్రకృతి ఎప్పుడూ ఉండడం యథార్థం అన్న విశిష్టాద్వైతమతం బలపడిందన్నమాట. 14. "**సమానే వృక్షే**

**నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః । జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః (శ్వే. 4-7) ఇత్యాద్యాః । అత్రాపి, *అహఙ్కార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా । అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ । జీవభూతాం (7-4), *సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్। కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ । ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః**

ప్రధానాత్పురుషస్య భేదః । సృష్టిప్రళయయోరధ్యాసతన్నివృత్తిరూపత్వవ్యుదాసాయం పరమాత్మశరీరభూత ప్రకృత్యవిభాగ విభాగరూపత్వమాహ - **సర్వభూతానీ**తి । అత్రాపి మామికామిత్యాదిభిర్భేదః స్ఫుటః । ప్రధానపురుషయో

**పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః । జుష్టం యథా పశ్యత్యన్యమీశం అస్య మహిమానమితి వీతశోకః॥"** (శ్వే. 4-7) (వృక్షమువలె నశింపగలొకే శరీరములో మునిగి ప్రకృతిసంబంధముచే భ్రాంతిచెందితన స్వరూపమును తెలుసుకొనకుండ జీవుడు దుఃఖపడుతున్నాడు. ఎప్పుడు అతడు తనను ధరించినవాడై నియమించేవాడై తనకు స్వామిగా ఉండటంవల్ల వేరైనవాడై తన కర్మచే ఆరాధింపబడి ఆనందాన్నిపొందిన సర్వేశ్వరుడిని, అతడి పరత్వాన్నీ దర్శిస్తాడో, అప్పుడు దుఃఖం తొలగినవాడౌతున్నాడు.) ఈ శ్రుతివాక్యంనుండి శరీరంలో మునిగిపోయి భ్రాంతిలో ఉన్న జీవుడికంటే అతడికి స్వామియై, నియామకుడై ధారకుడైన ఈశ్వరుడు అత్యన్తమూ భిన్నమైనవాడు అనిన్నీ, సర్వేశ్వరుడియొక్క ఆనందంచేతనే జీవుడు సంసారమును తొలగించుకొనగలుగుతున్నాడు అనిన్నీ స్పష్టమౌతున్నది. దీనిలోకూడా ఈ భేదజ్ఞానమే మోక్షకారణం అనే విశిష్టాద్వైతసిద్ధాంతమే బలపరచబడుతోంది అనిన్నీ, జీవబ్రహ్మల అభేదజ్ఞానం మోక్షకారణం అనే అద్వైతసిద్ధాంతం నిరసింపబడింది అనిన్నీ గమనీయము.

వేదవాక్యాలలో ఈవిధంగా ఉన్నట్లుగానే ఈ గీతలోకూడా ఎన్నో ప్రకరణాలలో చిత్తు అచిత్తు ఈశ్వరుడు అనే వారిలో భేదమే చూపబడుతోంది. 1. **భూమిరాపోఽనలో వాయుః ఖం మనోబుద్ధిరేవ చ ।అహంకార ఇతీయం మే భిన్నప్రకృతిరష్టధా॥" "అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్॥** (7-4,5) (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు మొదలైన ఇంద్రియాలూ, మహత్తు, అహంకారము, అనబడే ఎనిమిదివిధములుగా విభజించబడిన ఈ ప్రకృతి, నాకు చెందినదేనని తెలుసుకో. గొప్పబాహువులుగలవాడా! ఈ అచేతనప్రకృతి తక్కువస్థితిగలది. దీనికంటెను చాల భిన్నమైనదిన్నీ, జీవుడు అన్న పేరుగలదై వెనుకచెప్పిన అచేతనప్రకృతికంటెను గొప్పదైన ఏ జీవభూతప్రకృతిచే ఈ లోకమంతా ధరింపబడుతున్నదో, అట్టి గొప్పదైన ప్రకృతి నాదేనని తెలుసుకొనుము.) ప్రకృతులను తనవని చెప్పటం ద్వారా సర్వేశ్వరుడికిన్నీ, చేతనాచేతనాలకిన్నీ భేదమే కృష్ణపరమాత్మ చూపుతున్నాడు. అపరాప్రకృతియైన అచేతనమున్నూ, ఆ ప్రకృతియైన చేతనమున్నూ వేరైనవేనని ఇక్కడ చూపుతున్నాడు. 2. **"సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ ।కల్పక్షయే పునస్తానికల్పాదౌ విసృజామ్యమ్ ॥ ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః । భూతగ్రామమిమం కృత్స్నం అవశం ప్రకృతేర్వశాత్ ॥ మయాధ్యక్షేణప్రకృతిః సూయతే సచరాచరమ్ । హేతునాఽనేన కౌన్తేయ! జగద్ధి పరివర్తతే ॥**"(9-7,8,10) (ఓ కుంతీపుత్రా! చతుర్ముఖుడి ఆయుస్సుచివర సమస్తవస్తువులున్నూ నాకు శరీరమైన మూలప్రకృతిని చేరుతాయి. వాటినే నేను సృష్టికాలప్రారంభంలో తిరిగి సృష్టిస్తున్నాను. (అనేక విధాలుగా పరిమించే) నా మూలప్రకృతిని (ఎనిమిదివిధాలుగా పరిణమింపజేసి (దేవతలు మొదలైన నాలుగు విధములైన) ఈ జీవరాసులన్నీ మూలప్రకృతికి వశపడియున్నందున తనవశాన్ని పోగొట్టు కొనేటట్లు మళ్ళీమళ్లీ సృష్టిస్తున్నాను. ఓ కుంతీపుత్రా! నాకు చెందిన మూలప్రకృతికి స్వామినైన నాచేత నిలబెట్టబడిన జంగమాజంగమా లన్నింటితోనున్న లోకాన్ని (జీవుల కర్మానుగుణంగా) సృష్టింపబడుతున్నది. (జీవుల కర్మానుగుణమైన నా సంకల్పమనే) ఈ కారణంచేత వెనుకచెప్పిన ఈ లోకం సృష్టింపబడటం, వృద్ధిచెందటం నశించటంగా అగుచున్నది

***భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥ ...మయాఽధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునాఽనేన జగద్ధి పరివర్తతే ॥ (9-7) *ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి(13-14), *మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్। సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత॥ (14-3) ఇతి । *జగద్యోనిభూతం మహద్బ్రహ్మ మదీయం ప్రకృత్యాఖ్యం భూతసూక్ష్మమచిద్వస్తు***

శ్చరాచరాద్యవస్థాపత్తేః పరమాత్మభ్రమమూలత్వవ్యుదాసాయ తదధిష్ఠానమూలతామాహ - **మయేతి**। జీవానామధ్యాసాధీన సిద్ధిత్వవ్యుదాసాయ ప్రకృతిపురుషయోరవిశేషేణానాదిత్వం, తత ఏవ జగత్సృష్టిమ్, ఏవంప్రకారేణ త్రయాణామన్యోన్యభేదం చోదాహరతి -**మమ యోని**రితి। జగదపేక్షయా యోనిత్వం, జగత్సృష్టిరధిష్ఠాతృతయా సంబన్ధః; తదాహ - **జగద్యోనీ**తి। ముఖ్యబ్రహ్మణో మమేతి వ్యధికరణనిర్దేశాద్యోనిత్వసామర్థ్యాచ్చ బ్రహ్మశబ్దోపచరితమాహ **ప్రకృత్యాఖ్య**మితి ।

---

గదా! ) ఈ శ్లోకాలనుంచి పరమాత్మయొక్క శరీరమైన మూలప్రకృతి సూక్ష్మస్థితినుండి స్థూలస్థితిని పొందటమే సృష్టి అనిన్నీ, మళ్ళీ సూక్ష్మస్థితిని పొందటమే ప్రళయం అనీ తెలియటంవల్ల - మాయ కప్పినందున సృష్టి అనిన్నీ, ఆ కప్పివేయటం తొలగిపోతే ప్రళయమనీ చెప్పే అద్వైతమతం నిరసింపబడుతోంది. ఇక్కడకూడా, "నా ప్రకృతి" అనటంచేత ప్రకృతికీ ఈశ్వరుడికీ భేదం స్పష్టంగా తెలుస్తున్నది. పరమాత్మ నియమించటంవల్లనే చరాచరరూపమైన లోకం సృష్టింపబడుతోంది అని చెప్పటంచేత పరాత్మయొక్క భ్రమచేత లోకసృష్టి జరుగుతోంది అని చెప్పే అద్వైతమతం నిరసింపబడుతోంది. 3. "**ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి**" (13-14) (ప్రకృతి పురుషుడు అనే రెండింటినీ అనాదియైనవి అని తెలుసుకొనుము.) ప్రకృతిపురుషులని ఒకేవిధంగా అనాదియైనవి అని ఇక్కడ చెప్పటంవల్ల ప్రకృతి అనేది మిథ్య అనిన్నీ, మాయ కప్పివేయటంవల్లనే బ్రహ్మమే జీవుడిగా అవుతున్నాడని చెప్పే అద్వైతమతం నిరసింపబడుతోంది. 4. "**మమ యోనిం మహద్బ్రహ్మతస్మిన్ గర్భం దధామ్యహమ్ । సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥**"(14×3) (భరతకులోద్భవుడా! పెద్దదై బ్రహ్మము అనబడే మూలప్రకృతి ఈ లోకానికి కారణమైయున్నందున నాదిగా కూడా ఉన్నది. అతి సూక్ష్మమైన ఆ అచిత్తులో చేతనుడైన గర్భమును నేను చేర్చుచున్నాను. దానిచే సమస్తభూతముల ఉత్పత్తియు జరుగుచున్నది) దీనినుండి లోకములను సృష్టించేటప్పుడు భగవానుడి శరీరమైన ప్రకృతియే పరిణామమును పొందుతున్నదని సృష్టికి ఉపకరించే ప్రకృతిపురుషులచేర్తి సర్వేశ్వరుడి సంకల్పంచేత జరుగుతున్నదనిన్నీ, అందుచేతనే దేవ, మనుష్య, తిర్యక్, స్థావరరూపమైన చతుర్విధశరీరములతో కూడిన జీవులసృష్టి జరుగుతున్నదనిన్నీ స్పష్టమవటంచేత చిత్, అచిత్ ఈశ్వరుడు అనే మూడు తత్త్వములును వేరువేరైనవే అని చూపబడుతోంది. మూలప్రకృతే లోకంలో నున్న అచేతనవస్తువులుగా పరిణమించటంవల్ల ఈశ్వరుడు దానిని ఆవిధంగా పరిణమింప జేసి, జీవుడిని దానితో చేర్చటంవల్లనూ, మూడు తత్త్వాలకీ భేదం స్పష్టంగా తెలుస్తున్నది. బ్రహ్మశబ్దానికి మూలప్రకృతి అని అర్థం చెప్పవచ్చా అంటే, పరబ్రహ్మమైన తనకంటే వేరైనదానిగా బ్రహ్మన్ని ఎత్తుకొనటంవల్లనూ, "**తస్మాదేతత్ బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే**" (ముండక. 1-1-10) (అట్టి అక్షరబ్రహ్మమువలన బ్రహ్మశబ్దముచే చెప్పబడు ఈ మూలప్రకృతియొక్క కార్యరూపమైన అవ్యాకృతప్రకృతి నామరూపములు కలదిగ, జీవులకు భోగ్యమగు స్థూలచేతనమిశ్రితప్రపంచరూపముగను అగుచున్నది) అన్నప్పుడు బ్రహ్మశబ్దముచేత మూలప్రకృతియొక్క ఒక స్థితిని చెప్పుటచేత, అచిత్తైన మూలప్రకృతిని బ్రహ్మశబ్దముచే చెప్పుట తప్పులేదు. ఇట్లు ఇంతవరకును చిత్, అచిత్ ఈశ్వరుడు అనే మూడు తత్త్వాల భేదం వేదవాక్యాలతో స్థాపించబడింది. ఈ భేదం, నైయాయికులు, వైశేషికులు మొదలైనవారిచేతకూడా అంగీకరించబడింది. కాని మన మతంలో బ్రహ్మన్నీ, లోకాన్నీ ఒకటే అని చెప్పే అభేదశ్రుతులుకూడా ముఖ్యమవటంకోసం ఘటకశ్రుతులతో లోకానికీ బ్రహ్మనికీ శరీరాత్మభావాన్ని

***యత్ । తస్మిన్ చేతనాఖ్యం గర్భం సంయోజయామి; తతో మత్సఙ్కల్పకృతాచ్చిదచిత్సంసర్గాదేవ దేవాదిస్థావరాన్తానామచిన్మిశ్రాణాం సర్వభూతానాం సంభవో భవతీత్యర్థః । శ్రుతావపి భూతసూక్ష్మం బ్రహ్మేతి నిర్దిష్టం *తస్మాదేతద్బ్రహ్మ నామ రూపమన్నం చ జాయతే (ముం.1-1-9) ఇతి । ఏవం భోక్తృభోగ్యరూపేణావస్థితయోః సర్వావస్థావస్థితయోశ్చిదచితోః పరమపురుషశరీరతయా తన్నియామ్యత్వేన తదపృథక్స్థితిం పరమపురుషస్య చాత్మత్వమాహుః కాశ్చన శ్రుతయః । యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి (బృ.5-7-3) ఇత్యారభ్య, య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా***

---

చిన్మిశ్రభూతోత్పత్తిహేతుతయా ప్రకృత్యాధేయతయా చ సిద్ధం గర్భశబ్దార్థమాహ - **చేతనాఖ్య**మితి । దధామీత్యాధానం వివక్షితమిత్యాహ - **సంయోజయామీ**తి । విస్తరోఽస్య స్థానే భవిష్యతి । ఏవం బహుషు ప్రదేశేషు ప్రకృతిపురుషజగత్సృష్ట్యాది ప్రతిపాదనదశాయాం జీవాధ్యాసజగన్మిథ్యాత్వాదిసూచకం న కిఞ్చిద్దృశ్యత ఇత్యభిప్రాయః ।

ఏవం చిదచిదీశ్వరాణాం స్వరూపభేదః కాణాదప్రభృతిభిరభ్యుపగత ఇతి తతో విశేషం ఘటకశ్రుతిసిద్ధం శరీరాత్మభావం సామానాధికరణ్యముఖ్యత్వసిద్ధ్యర్థమాహ - **ఏవం భోక్త్రి**తి । ఏకీభావావస్థాయామపి శరీరత్వం యస్య *తమశ్శరీరమ్ (బృ.5.7.13), *యస్య మృత్యుశ్శరీరమిత్యాదిభిస్సిద్ధమితి జ్ఞాపనాయ **సర్వావస్థావస్థితయో** రిత్యుక్తమ్। ప్రత్యక్షాద్యప్రాప్తస్య జగద్బ్రహణోశ్శరీరాత్మభావస్య తత్త్వోపదేశతత్పరానేకశ్రుతిసిద్ధత్వాన్న తత్పరిత్యాగశ్శ(జ్)క్యః ।

---

అంగీకరించటం జరిగింది. ఆ ఘటకశ్రుతులు కారణస్థితిలోనూ, కార్యస్థితిలోనూ భోక్తయైన చేతనుడినీ, భోగ్యమైన అచేతనాన్నీ, పరమపురుషుడికి శరీరంగానూ ఆయనచేత నియమింపబడేవిగానూ ఉండటంచేత ఆయననివదలి ఉండలేని అపృథక్స్థితిలోనున్నవి అని, ఆయన ఆ రెండింటికీ ఆత్మగా ఉన్నాడని చెప్తున్నాయి. లోకానికి బ్రహ్మానికీ ఉన్న ఈ శరీరాత్మభావం ప్రత్యక్షం మొదలైన ఇతరప్రమాణాలవలన తెలియబడేది గాదు. తత్త్వోపదేశం చేసే అనేకవేదవాక్యాలు ఆదరంతో దీనిని ఘోషిస్తున్నాయి. కనుక, ఈ శ్రుతులు అభేదశ్రుతులచేత బాధింపబడుతున్నాయి అని శంకించటానికి అవకాశం లేదు. అందుచేత, ఈ వేదవాక్యాలకి అనుగుణంగా శరీరలక్షణాన్ని చెప్పుకోవాలి. ఆ ఘటకశ్రుతులు ఏవి అంటే - 1. **యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద, యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి**" (బృ. 5-7-3) (ఎవడు భూమికి బయట లోపలకూడా వ్యాపించియున్నాడో, ఎవనిని భూమి తెలుసుకొనలేదో, ఎవనికి భూమి శరీరమో, ఎవరు భూమిని లోపలప్రవేశించి నియమించు చున్నాడో) అని ప్రారంభించి "**య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరః యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః**" (బృహ. 5-7-22) (ఎవడు ఆత్మయొక్క బయటను, లోపలను వ్యాపించియున్నాడో, ఎవనిని ఆత్మ తెలియదో, ఎవనికి ఆత్మశరీరమో, ఎవడు ఆత్మను లోపలప్రవేశించి నియమించుచున్నాడో, నాశములేని అతడే నీకు ఆత్మయై అంతర్యామియై యున్నవాడు) అని బృహదారణ్యకంలో అంతర్యామిబ్రాహ్మణంలో కారణస్థితిలోనూ, కార్యస్థితిలోనూ ఉన్న ప్రకృతిపురుషులు పరమాత్మయొక్క శరీరమై యుండుటలో ఏమాత్రమును తేడా లేదు అని చూపబడింది.. 2. "**యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేద**" (ఎవడు భూమిలోపల వ్యాపించి యున్నాడో, ఎవనికి భూమి శరీరమో ఎవనిని భూమి తెలుసుకొనలేదో) అని ప్రారంభించి, "**యోక్షరమన్తరే సంచరన్ యస్యాక్షరం శరీరం యం అక్షరం న వేద**" (ఎవడు మూలప్రకృతియొక్క స్థితియైన అక్షరములోపల వ్యాపించియున్నాడో ఎవనికి అక్షరం శరీరమో, ఎవనిని అక్షరము తెలుసుకొనదో), **యో మృత్యుమన్తరో సఞ్చరన్ యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః**" (సుబాల. 7)ఎవడు మృత్యువు అనబడే మూలప్రకృతిలో వ్యాపించియున్నాడో, ఎవనికి మృత్యువు శరీరమో, ఎవనిని మృత్యువు తెలుసుకొనదో, ఇతడే

***శరీరం య ఆత్మానమన్తరో యమయతి, స త ఆత్మాన్తర్యామ్యమృతః (బృ-5-7-22. మా) ఇతి ; తథా *యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేద ఇత్యారభ్య, యోఽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద, యోమృత్యుమన్తరే సఞ్చరన్ యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః(సు. 7)। అత్ర మృత్యుశబ్దేన తమశ్శబ్దవాచ్యం సూక్ష్మావస్థమచిద్వస్త్వభిధీయతే, అస్యామేవోపనిషది *అవ్యక్తమక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే(సు. 2) ఇతి వచనాత్; *అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా (య.ఆ. 3.11.2) ఇతి చ । ఏవం సర్వావస్థావస్థితచిదచిద్వస్తు-శరీరతయా తత్ప్రకారః పరమపురుష ఏవ కార్యావస్థకారణావస్థజగద్రూపేణావస్థిత ఇతీమమర్థం***

తదనుగుణతయా చ శరీరలక్షణమనుసన్ధేయమితి భావః । అన్తర్యామిబ్రాహ్మణే సర్వావస్థప్రకృతిపురుషయోరవిశేషేణ పరమాత్మశరీరత్వం దర్శయతి-**యః పృథివ్యామితి**। ఇమమేవార్థమీషదావాపోద్వాపభేదేన ప్రతిపాదయన్త్యా సుబాలోపనిషదా అన్తర్యామిబ్రాహ్మణోక్తమపహతపాప్మత్వాదిగుణయోగమద్వితీయత్వం నారాయణత్వం చ విశదయతి -**యః పృథివీమితి**।

సమస్తభూతములకును అన్తరాత్మయై పాపము లేనివాడై పరమపదములో నుండువాడై, నారాయణుడు అనబడు సాటిలేని దేవుడు) అని సుబాలోపనిషత్తులో అంతర్యామిబ్రాహ్మణంలో చెప్పబడిన అర్థమునే సుమారుగా చెప్పి అక్కడ చెప్పబడిన అపహతపాప్మత్వము (పాపరహితత్వము), సాటిలేనితనము మొదలైన గొప్పతనములనుగల బ్రహ్మము నారాయణుడే అని స్పష్టముగా చూపబడినది. ఇక్కడ **మృత్యు** అనబడినది తమస్ అనబడే అత్యన్తము సూక్ష్మస్థితిలోనున్న మూలప్రకృతియే అనే విషయం "**అవ్యక్తం అక్షరే లీయతే అక్షరం తమసి లీయతే**"(సుబాల-2) (అవ్యక్తము అనబడు సూక్ష్మమైన అచేతనవస్తువు అక్షరమనబడు అతిసూక్ష్మమైన అచేతనవస్తువులో అయిస్తున్నది. ఆ అక్షరం తమస్ అనబడే అత్యన్తసూక్ష్మమైన మూలప్రకృతిలో లయిస్తున్నది) అని చూపబడింది. కనుక, ఇక్కడ తమస్ అనబడేది కాంతికి ఎదిరియైన చీకటి కాదు అని తెలుస్తున్నది. 3. **అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా**" (యజు. ఆరణ్య3-11-2) (సమస్తజీవులను లోపలప్రవేశించి నియమించుటచే ఈ పరబ్రహ్మము సర్వాత్మ అగుచున్నది) అని యజుర్వేదములోనున్న వాక్యము ఆత్మయొక్క లక్షణమును చెప్పుచు పరబ్రహ్మము అందరికిని ఆత్మ అని ఘోషించుచున్నది. లోకములో రాజుకు గల బాహ్యనియమనత్వము అను గొప్పతనము గలదు. కాని అతడు వారిని వ్యాపించియుండడు. ఆకాశము అనేకవస్తువులలో వ్యాపించియున్నది. కాని అది ఆ వస్తువులను నియమించుట లేదు. పరమాత్మకు మాత్రము అన్తర్వ్యాప్తియు, నియమనము రెండును ఉన్నందున శరీరమైన సమస్తమునకును ఆత్మ అగుచున్నది అని భావం.

ఈ విధంగా కారణావస్థలోనూ, కార్యావస్థలోనూకూడా ఉన్న చేతనాచేతనవస్తువులను శరీరంగా కలిగి ఉండటంచేత వాటిని ప్రకారంగాగల పరమపురుషుడే రెండు అవస్థలలోనూ ఉన్న జగత్తుగా ఉన్నాడు అనే ఈ అర్థాన్ని చెప్పటంకోసమే కొన్ని వేదవాక్యాలు రెండవస్థలలోనూ ఉన్న లోకాన్ని ఆ పరమపురుషుడుగానే చెప్తున్నాయి. అవి ఏవంటే - 1. '**సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్**" (ఛాం.6-2-1) (అబ్బాయీ! ఈ లోకం మొదట సత్ అనబడే బ్రహ్మంగానే ఉండెను. ఒకటిగానే ఉన్నది. రెండోది అనేది లేకుండానే ఉన్నది.), "**తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత**" (ఛాం.6-2-1) ఆ పరమాత్మవస్తువు "నేనే(అండంలో నున్న) అనేకమైన వ్యష్టివస్తువులుగా అగుదును (దానికొరకు అండకారణమైన) సమష్టివస్తువులుగాకూడ అగుదును" అని సంకల్పించింది. అది సమష్టివస్తువులలో ఒకటైన తేజస్సును సృష్టించింది" అని ప్రారంభించి, "**సన్మూలాః సోమ్య ఇమాస్సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః**" (ఛాం.6-8-6)( అబ్బాయీ! ఈ వస్తువులన్నీ సత్

***జ్ఞాపయితుం కాశ్చన శ్రుతయః కార్యావస్థం కారణావస్థం చ జగత్ స ఏవేత్యాహుః । *సదేవ సోమ్యేదమగ్ర ఆసీతేకమేవాద్వితీయం (ఛాం.6-2-1) *తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోసృజత (6-2-3) ఇత్యారభ్య *సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః (6-8-6), *ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో (6-8-7) ఇతి । తథా సోఽకామయత, బహు స్యాం ప్రజాయేయేతి, స తపోఽతప్యత, స తపస్తప్త్వా, ఇదం సర్వమసృజత***

అత్ర మృత్యుశబ్దస్య స్థానప్రమాణేనఅతిసూక్ష్మదశాపన్నమూలప్రకృతివిషయత్వమాహ - **అత్రే**తి । అత్ర అక్షరపర్యాయా దనన్తరే పర్యాయే ఇత్యర్థః తేజఃప్రతిద్వన్ద్వితమోవ్యుదాసాయ **సూక్ష్మావస్థమచిద్వస్త్వి**త్యుక్తమ్ । **అస్యామేవే**త్యనేన శీఘ్రప్రత్యభిజ్ఞానం సూచితమ్ । ఆత్మలక్షణపూర్వకమాత్మత్వం దర్శయత్తైత్తిరీయక వాక్యమాహ - **అన్తఃప్రవిష్ట** ఇతి । నృపనభోవ్యావర్తకాభ్యామన్తఃప్రవేశనియమనాభ్యాం శరీరిత్వసిద్ధిః । ఉక్తభేదశ్రుతిఘటకశ్రుత్యనుసారేణసామానాధికరణ్య శ్రుతీనా మర్థం ముఖ్యమేవాహ - **ఏవం సర్వావస్థే**తి । అత్ర ఉభయావస్థపరమపురుషప్రకారద్రవ్యైక్యం సామానాధికరణ్య శ్రుతీనాం వివక్షితమిత్యర్థః । **ఇమమర్థం జ్ఞాపయితు**మితి - న పునశ్శ్రుత్యన్తరస్వప్రకరణస్వవచనప్రత్యక్షాదివిరుద్ధం జ్ఞాపయితుమిత్యర్థః । ఛాన్దోగ్యవదేవ సామానాధికరణ్యం, తస్య చ చేతనాంశోఽప్యనుప్రవేశపూర్వకత్వం తైత్తిరీయకే దర్శయతి - **తథే**తి । స తపోఽతప్యత- ఆలోచనమకరోదిత్యర్థః; *తపసా చీయతే బ్రహ్మ(ము.1-1-9) ఇతి ప్రకరణే *యస్య జ్ఞానమయం తపః ఇతి వ్యాఖ్యానాత్ । న కేవలం ప్రకరణాన్తరగతైర్ఘటకవాక్యైర్భేదాభేదశ్రుత్యవిరోధః. అపి తు స్వప్రకరణస్థైరపీత్యాహ - **అత్రాపీ**తి । సామానాధికరణనిర్దేశవతోః ఛాన్దోగ్యతైత్తిరీయకప్రకరణయోరిత్యర్థః । జీవేనాత్మనా

అనబడే పరబ్రహ్మంనుంచే పుట్టేయి. దానినే స్థానముగాగలిగి ఉంటాయి, చివరకి దానినే చేరుతాయి), "**ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్ త్వమసి శ్వేతకేతో**" (ఛాం.6-8-7) (ఈ లోకమంతా ఈ బ్రహ్మంగానే ఉన్నది. ఆ బ్రహ్మం మార్పులు లేనిదై ఆత్మగా ఉంటున్నది, ఓ శ్వేతకేతూ! ఆ బ్రహ్మం నీవు అవుతున్నావు) అని ఛాందోగ్యంలో ఈవిధంగానే చెప్పబడి ఉండడం చూడవచ్చు. దీన్నిబట్టి భేదశ్రుతులకీ ఘటకశ్రుతులకీ అనుగుణంగా ఈ అర్థం చెప్పుకొనేటప్పుడు బ్రహ్మాన్నీ జగత్తునీ ఒకటిగా (ఐక్యం) చెప్పటం ముఖ్యార్థమే అని స్పష్టం. ఇలా, ఒకటిగా చెప్పే వేదవాక్యాలు కారణావస్థలోనూ, కార్యావస్థలోనూ పరమపురుషుడి ప్రకారంగా ఉండే చేతనాచేతనద్రవ్యం ఒకటిగా ఉండటమే అనే భావంగలవే. ఈ వేదవాక్యాలకి విరుద్ధంగానూ, ప్రత్యక్షం, అనుమానం, తన వచనమైనవాటికి విరుద్ధంగానూ అద్వైతులు జీవబ్రహ్మైక్యాన్ని చెప్పి, జగత్తు మిథ్య అనేదే వీటిచేత నిరసింపబడుతోంది. భాస్కరయాదవప్రకాశమతాలుకూడా వీటికి విరుద్ధంగానే ఉన్నవని తెలుస్తున్నది. 2. ఛాందోగ్యంలో చెప్పినట్లుగా శరీరాత్మభావమే బ్రహ్మంతో చేతనాచేతనాలని ఒకటిగా (ఐక్యమని) చెప్పటంకోసం కారణమని తైత్తిరీయోపనిషత్తుకూడా చెప్తోంది. "**సోఽకామయత బహు స్యామ్ ప్రజాయేయేతి స తపోఽతప్యత సతపస్తప్త్వా ఇదం సర్వ మసృజత**" (తై.ఆనం.6) (ఆ పరబ్రహ్మం నేను అనేవ్యష్టివస్తువులుగా అగుదును. దానికొరకు సమష్టివస్తువులుగాకూడ కాగలను" అని సంకల్పించినది. అది జ్ఞానమయమైన తపస్సును చేసినది. అట్లు తపమును చేసి, ఇది సమస్తమును సృష్టించినది) అని ఆరంభించి, "**సత్యంచానృతంచ సత్యమభవత్**" వికారముపొందని చేతనముగను, వికారము చెందు అచేతనముగను అయి వికారములేకనే ఉన్నది) అని ఆ వాక్యం పూర్తి అవుతోంది. ఇక్కడ తపము అంటే కాయక్లేశరూపమైన తపస్సు కాదు. "**తపసా చీయతే బ్రహ్మ**" (ముం.1-1-9) అని ప్రారంభమయే ప్రకరణంలో **యస్య జ్ఞానమయం తపః** అని వ్యాఖ్యానించబడటంవల్ల జ్ఞానమయమైన ఆలోచనమే ఇక్కడ తపస్సు అనబడుతోందని తెలుస్తున్నది. ఈ ఛాందోగ్య, తైత్తిరీయప్రకరణాలలోనే భేదాభేదశ్రుతులు ఒకదానికొకటి విరోధించకపోవటానికి బ్రహ్మం జగత్తుని అనుప్రవేశించటమే కారణం అని

**ఇత్యారభ్య, సత్యం చానృతం చ సత్యమభవత్ (ఆ.6) ఇతి । అత్రాపి శ్రుత్యన్తరసిద్ధః చిదచితోః పరమపురుషస్య చ స్వరూపవివేకః స్మారితః-*హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనా ऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి (ఛాం.6-3-2), తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య, సచ్చ త్యచ్చాభవత్.. విజ్ఞానం చావిజ్ఞానం చ, సత్యం చానృతం చ సత్యమభవత్(ఆ.6)ఇతి చ । ఏవంభూత మేవ నామరూప-వ్యాకరణం తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత**

- జీవేన మయేత్యర్థః । *సింహేన భూత్వా బహవో మయాSSత్తాః (వి.ధ.98.17)ఇతివత్ । తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్యేత్యచిదనుప్రవేశో వ్యక్తః; జీవే తు సామానాధికరణ్యమాత్రం తదనుప్రవేశకృతమితి తైత్తిరీయకే వ్యక్తమిత్యభిప్రాయేణాహ - **తత్సృష్ట్వే**తి । ఏవం జీవశరీరకపరమాత్మానుప్రవేశాన్నామరూపవ్యాకరణం, నామ్నాం చ పరమపురుషపర్యన్తత్వం, తత ఏవ సామానాధికరణ్యముఖ్యత్వం చ సిద్ధమ్ । ఏతదైకరస్యాత్సర్వశాఖాప్రత్యయన్యాయేన

స్పష్టపరచబడబోతోంది. అంతర్యామిబ్రాహ్మణం మొదలైన వేరు ప్రకరణాలలోనున్న ఘటకశ్రుతులను వెతకవలసిన అవసరమూ లేకపోయిందన్నమాట. ఆ వాక్యాలేమిటంటే ఇవిగో - **హన్తాహమిమాస్తిస్రోదేవతాః అనేన జీవేనాత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి**(ఛాం.6-3-2) (నేను అగ్ని, జలములు, భూమి అనే ముగ్గురు దేవతలను ఈ జీవసమష్టియైన నాచే (నా శరీరంలో) వ్యాపించి నామరూపాలను చేయుదును(అని పరదేవత సంకల్పించెను)) అన్నది ఛాందోగవాక్యం. ఇక్కడ **అనేన జీవేనాత్మనా** (ఈ జీవుడైన నాచే) అన్నది "**సింహేన భూత్వా బహవో మయాత్తాః**" (విష్ణుధర్మం 98-17)(సింహమైన నాచే అనేకులు భుజింపబడ్డారు.) అన్న ప్రయోగంవంటిది. 4. "**తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్**" (తై.ఆనం.6) (ఆ బ్రహ్మం దానిని సృష్టించి దానిలోనే ప్రవేశించింది. దానిని లోపలప్రవేశించి వికారంలేనిదై జ్ఞానమయమైన చేతనంగానూ, వికరించేదీ జ్ఞానశూన్యమూ అయిన అచేతనంగానూ అయింది. ఈవిధంగా చేతనాచేతనాలయిన తరువాతకూడా తాను వికారం లేనిదే అయినది. (తానుమాత్రం మార్పు లేనిదిగానే ఉన్నది)) అన్నది తైత్తిరీయవాక్యం. ఛాందోగ్యవాక్యంలో అచిత్తుని వ్యాపించటం స్పష్టంగా చెప్పబడింది. జీవుడివిషయంలో ఒకేవిభక్తితో (ఐక్యాన్ని) చెప్పటమే కనబడుతుంది. తైత్తిరీయవాక్యంలోమాత్రం చేతనాచేతనాలనే తేడాలేకుండా రెండింటిలోనూ బ్రహ్మంతాలూకు వ్యాప్తి చెప్పబడుతోంది. ఈ రెండువాక్యాలవల్లా జీవుడిని శరీరంగాగల పరమాత్మయొక్క వ్యాప్తిచేత కార్యవస్తువులకి నామరూపాలు ఏర్పరచబడుతున్నాయి అనిన్నీ, ఆ నామాలు చేతనాచేతనాలని చెప్పటంతోబాటు పరమపురుషుడివరకూ చెప్తున్నాయనిన్నీ, కనుక ఒకటిగా చెప్పటం ముఖ్యమైనదే అని చూపబడినట్లైంది. 5. **తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీ-త్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత** (బృ.3-4-7) అటువంటి ఈ పరమాత్మవస్తువు ప్రళయకాలంలో అవ్యాకృత మనబడే మూలప్రకృతిగనే ఉండెను. సృష్టికాలంలో ఆ బ్రహ్మం నామరూపాలుగల వ్యష్టివస్తువులుగా అయినది) అని బృహదారణ్యకంలో చేతనాచేతనాలను బ్రహ్మం వ్యాపించి ఉండటం గురించిన మాట లేకుండా నామరూప వ్యాకరణాన్ని చెప్పినప్పుడుకూడా ఛాందోగ్య, తైత్తిరీయవాక్యాలలోలాగనే బ్రహ్మంతాలూకు వ్యాప్తినేచెప్పి నామరూప-వ్యాకరణాన్ని చెప్పినదనే గ్రహించాలి.

ఇక వెనుక మనవిశిష్టాద్వైతంమీద ఇతరమతాలవారు ఆరోపించిన దోషాలు నిరసింపబడుతున్నాయి. 1. కారణమైన బ్రహ్మన్ని తెలిసినట్లైతే కార్యమైన జగత్తుని తెలుసుకొన్నట్లే అవుతుంది అని వేదవాక్యాలు చెప్పటం కుదరదు అనే ఆక్షేపం. ఈ ఆక్షేపం నిలవదు ఎందువల్లనంటే, కారణాన్ని తెలుసుకొనటం అంటే, కార్యశబ్దంచేత చెప్పబడే వస్తువులు కారణాన్ని తెలుసుకొన్నందువల్ల తెలిసినట్లే అయింది. ఉదాహరణంగా ఠీవిగా కూర్చొని ఉండే ఒకడిని మొదట చూసి, వాడినే నడుస్తూండగా తరువాత చూస్తున్నప్పుడు "వీడు ఇదివరకే చూడబడ్డాడు"(వీటిని ఇదివరకే చూసేం) అని అనటం జరుగుతుంది. అలాగనే ఇదికూడా. కనుక కారణం

***(బృ.3-4-7) ఇత్యత్రాప్యుక్తమ్। అతః కార్యావస్థః కారణావస్థశ్చ స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరః పరమపురుష ఏవేతి, కారణాత్ కార్యస్యానన్యత్వేన కారణవిజ్ఞానేన కార్యస్య జ్ఞాతతయా ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం చ సమీహిత ముపపన్నతరమ్ । *హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి(ఛాం.6-3-2)ఇతి *తిస్రోదేవతాః ఇతి సర్వమచిద్వస్తు నిర్దిశ్య తత్ర స్వాత్మకజీవానుప్రవేశేన నామరూపవ్యాకరణవచనాత్ సర్వే వాచకశబ్దాః అచిజ్జీవవిశిష్టపరమాత్మన***

---

చిదచిదనుప్రవేశోక్తిరహితప్రకరణాన్తరేష్వపి నామరూపవ్యాకరణవచనమేవం ప్రకారప్రవేశాభిప్రాయపూర్వకమేవేత్యాహ - **ఏవంభూతమేవే**తి ।

ఇత ఆరభ్య ప్రాగుక్తచోద్యానాం క్రమేణ పరిహారః । తథా హి - కారణవిజ్ఞానేన కార్యస్య జ్ఞాతత్వం నామ కార్యశబ్దనిర్దిష్టస్య ద్రవ్యస్య కారణవిజ్ఞానేన విషయీకృతత్వమ్ । పూర్వమాసీనం దేవదత్తం దృష్ట్వా, తమేవ గచ్ఛన్తమప్యవలోక్య అసౌ పూర్వమేవ దృష్టః ఇతి మి వదతి; అతః కార్యావస్థాయాః పూర్వమజ్ఞాతత్వేऽపి నాస్య వ్యవహారస్య అముఖ్యత్వమి(తి; ఏతద)త్యభిప్రాయేణాహ - **అతః కార్యావస్థ** ఇతి । పరపక్షే త్వేతదనుపపన్నతరమితి చాభిప్రేతమ్ । తథా హి -ఏకనిర్విశేషవిజ్ఞానేన సర్వస్య జ్ఞాతత్వమిత్యత్ర జ్ఞాతవ్యసర్వశబ్దార్థాభావాత్, సత్యమిథ్యారైక్యప్రజ్ఞాదిభిశ్చ సర్వస్య జ్ఞాతత్వమిత్యేతన్న ఘటతే; సర్వస్య మిథ్యాత్వేన జ్ఞాతవ్యమితి యోజనాయామధ్యాహారాదిదోషః; అవిద్యావిశిష్టక-బ్రహ్మవిజ్ఞానేన తత్కార్యప్రపఞ్చవిజ్ఞానమితి వివక్షాయాం అదూరవిప్రకర్షేణాస్మత్పక్ష ఏవానుఉప్రవేశః; సర్వప్రమాణసంక్షోభ స్త్వధికః । ఏవమేవ పక్షాన్తరయోరపి సూక్ష్మచిచ్ఛక్తివైశిష్ట్యస్య దుష్పరిహరత్వా ద్విశిష్టైక్యవిజ్ఞానే తత్కార్యవిజ్ఞానమిత్యేవ నిర్వాహ్యమ్; తథా చ నిర్వికారనిర్దోషశ్రుత్యవిరుద్ధోऽస్మత్పక్ష ఏవోపపన్నతర ఇతి । పరపక్షే సామానాధికరణ్యస్య లాక్షణికత్వం తైరేవాభ్యుపగతమితి న కించిత్త్రత్ర వక్తవ్యమితి కృత్వా స్వపక్షే తన్ముఖ్యత్వముపపాదయతి - **అహమిమా** ఇతి । ప్రకరణాన్త-

---

తెలిసినప్పుడు కార్యావస్థని తెలుసుకొనకపోయినా, రెండు అవస్థలలోనూ తెలియబడే వస్తువు ఒకటే గనుక కారణాన్ని తెలుసుకొన్నట్లైతే కార్యాన్నికూడా తెలిసినట్లే అవుతుంది అని ముఖ్యార్థంగానే ప్రయోగించటమే అవుతుంది. బ్రహ్మంవిషయంలోకూడా సూక్ష్మచేతనాచేతనపదార్థాలని శరీరంగా గ్రహించిన పరమపురుషుడే కారణం అవుతున్నాడు. స్థూలచేతనాచేతనపదార్థాలని శరీరంగా గల అతడే కార్యంగాకూడా అవుతున్నాడు. ఈవిధంగా రెండు అవస్థలనిగలిగి ఉండటం పరమపురుషుడనబడే బ్రహ్మమే గనక, కారణంకంటే, కార్యం వేరుకాకుండా ఉన్నది. అందుచేత కారణాన్ని తెలుసుకున్నట్లైతే కార్యంకూడా తెలియబడినదే అవుతుంది. కనక బ్రహ్మం ఒక్కదానిని తెలుసుకొనినట్లైతే కార్యవస్తువులైన జగత్తంతటినీ తెలుసుకొన్నట్లే అని వేదవాక్యం చెప్పటం చక్కగా కుదురుతున్నది.. అద్వైతమతంలో ఈ వేదవాక్యం అసలే కుదరదు. ఎందుకంటే, ఒకటైన నిర్విశేషబ్రహ్మాన్ని తెలుసుకొన్నట్లైతే ఈ లోకంలో ఉన్న వస్తువులన్నీ తెలిసినట్లే అని ఈ వేదవాక్యానికి వారు అర్థాన్ని చెప్పవలసి వస్తుంది. వారిమతంలో ఒకటే అయిన నిర్విశేషమే యథార్థమైనది, ఈ జగత్తులోనున్న వస్తువులు మిథ్యాభూతాలే. యథార్థమైనదాన్ని తెలుసుకొన్నందువల్ల మిథ్యయైనదికూడా తెలిసినదే కావాలి అంటే, ఆ రెండూ ఒకటిగా అయి ఉండాలి. ఇది ఎలా కుదురుతుంది? ఒకదాన్ని తెలుసుకొన్నట్లైతే మిగతావన్నీ మిథ్యాభూతాలే అని తెలిసినట్లే అవుతుంది అని ఈ వాక్యానికి అర్థం చెప్తాం అంటే, వాక్యంలో లేని పదాలని అధ్యాహరించుకొని (తెచ్చిపెట్టుకొని) అర్థం చెప్పటం అనే దోషం వస్తుంది. “అవిద్యతోనున్న ఒంటరియైన బ్రహ్మాన్ని తెలుసుకొన్నందువల్ల దాని కార్యమైన జగత్తుని తెలుసుకొనినట్లే అవుతుంది అని అర్థం చెప్తున్నాం అంటే, సూక్ష్మచేతనాచేతనాలతోనున్న బ్రహ్మంగురించి తెలిస్తే దాని కార్యమైన స్థూలచేతనాచేతనాలతోనున్న బ్రహ్మాన్ని తెలుసుకొన్నట్లే అవుతుంది అనే మాపక్షానికి చేరినదే అవుతుంది. బ్రహ్మం అవిద్యతో (అజ్ఞానంతో) ఉన్నది అనే ప్రమాణవిరుద్ధమైన ప్రతిపాదనని అంగీకరించటం అనే దోషం వారికి తప్పించుకొనసాధ్యంకానిదే. భాస్కరయాదవప్రకాశమతాల్లోకూడా సూక్ష్మమైన

**ఏవ వాచకా ఇతి కారణావస్థపరమాత్మవాచినా శబ్దేన కార్యవాచినశ్శబ్దస్య సామానాధికరణ్యం ముఖ్యవృత్తమ్ । అతః స్థూలసూక్ష్మచిదచిత్ప్రకారం బ్రహ్మైవ కార్యం కారణం చేతి బ్రహ్మోపాదానం**

రాధీతానామపి తత్త్వానాం సఙ్కుచితాభిధానప్రకరణేఽపి శాఖాన్తరనయేన సమాహారమభిప్రేత్య ఆహ- **తిస్రో దేవతా ఇతి సర్వమచిద్వస్తు నిర్దిశ్యేతి**। జగద్బ్రహ్మణోస్స్వరూపతోఽత్యన్తభేదేఽపి విశిష్టవేషేణ కార్యకారణయో రేకద్రవ్యత్వసిద్ధేర్జగతో బ్రహ్మోపాదానత్వం యుజ్యత ఇత్యాహ - **అతః స్థూలేతి**। సామానాధికరణ్యవ్యపదేశస్య ముఖ్యత్వాదిత్యర్థః।

అచేతనశక్తితోకూడియున్నదే కారణమైనబ్రహ్మం అని అంగీకరించవలసిరావటంచేత “ఈ విశిష్టమైన వస్తువుని తెలుసుకొనినట్లైతే దాని కార్యాన్ని తెలుసుకొనినట్లే అవుతుంది” అని నిర్వహించవలసి వస్తుంది. అప్పుడుకూడా “బ్రహ్మం వికారములేనిది దోషం లేనిది” అని చెప్పే శ్రుతివిరోధం వారికి వస్తుందిగనుక ఆ దోషంలేని మామతమే తగియున్న మతము. 2. లోకానికీ బ్రహ్మనికీ సామానాధికరణ్యం (ఒకే విభక్తిలో చెప్పటం) విశిష్టాద్వైతమతంలో కుదరదు అనే ఆక్షేపం. ఈ ఆక్షేపంకూడా నిలవనిదే. ఎందువల్లంటే, “**హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి**”(ఛాం,6-3-2) అని వెనుక ఎత్తుకొన్న వాక్యంలో ముగ్గురు దేవతలు అని అగ్ని, జలము, పృథ్వి అని త్రివృత్కరణం చెయ్యబడిన మూడు భూతాలని ఎత్తుకొనటం పంచీకరణం చెయ్యబడిన అయిదు భూతాలకీ ఉపలక్షణం గనుక, ఈ పదం అచేతనవస్తువుల నన్నింటినీ చూపుతున్నది. ఆ అచేతనవస్తువులలో తనను అంతర్యామిగాగల జీవుడిని ప్రవేశింపజేసి, నామరూపవ్యాకరణం చేయబడుతున్నది అని ఈ వాక్యంలో చెప్పటంచేత లోకంలో ఆయావస్తువులను చెప్పే అన్ని పదాలూ ఆయా అచేతనవస్తువులతో వాటిలో ఉన్న జీవులతో అంతర్యామిగా వాటితోకలిసి ఉండే పరమాత్మనికూడా చెప్తాయి. ఈ కారణంచేతనే కారణావస్థలో ఉన్న పరమాత్మని చెప్పే శబ్దంతోబాటు కార్యవస్తువులని చెప్పే శబ్దాలని సామానాధికరణ్యంతో చెప్పటం ముఖ్యార్థంతోటే అవుతుంది. శంకర, భాస్కర, యాదవప్రకాశమతాల్లో ఈ సామానాధికరణ్యాన్ని వారే లక్షణగా గ్రహించేరు. 3. అత్యంతభిన్నమైన లోకానికి విశిష్టాద్వైతమతంలో బ్రహ్మం ఉపాదానకారణంగా కుదరదు అనే ఆక్షేపం. ఈ ఆక్షేపమూ నిలవదు. వెనుక చెప్పిన నిరూపణాలవల్ల సూక్ష్మచేతనాచేతనాలను ప్రకారంగా గల బ్రహ్మమే కారణవస్తువుగానూ, స్థూలచేతనాచేతనవస్తువులను ప్రకారంగాగల బ్రహ్మమే కార్యవస్తువుగానూ ఔతోంది అని తెలియటంవల్ల ఈ లోకానికి (స్థూలచేతనాచేతనాలతో కూడియున్న బ్రహ్మనికి) (సూక్ష్మచేతనాచేతనములతో కూడియున్న) బ్రహ్మమే ఉపాదానకారణమౌతోంది అనికూడా స్పష్టమౌతోంది. ఇందువల్ల (గీత మొదలైనవాటిలో చెప్పబడిన) “ఉన్నవస్తువు నశించదు లేనిదానిని సృష్టించటం కుదరదు” అనే సత్కార్యవాదంతో మన విశిష్టాద్వైతం విరోధించకుండా ఉన్నది అని స్పష్టమౌతున్నది. 4. బ్రహ్మమే కారణమూ, కార్యమూ అయినట్లైతే చేతనాచేతనాల స్వభావాలూ ఈశ్వరుడి స్వభావమూ ఒకదానితో మరొకటి కలిసిపోవలసివస్తుంది అనే ఆక్షేపం. ఈ ఆక్షేపంకూడా కుదరనిదే. మనమతంలో సూక్ష్మచేతనాచేతనవస్తువులను శరీరంగా గల బ్రహ్మమే లోకానికి ఉపాదానకారణమౌతోంది అని చెప్పుతున్నాం. అదే స్థూలచేతనాచేతనాలతోకూడిన బ్రహ్మంగా కార్యావస్థలో అవుతున్నదన్నమాట. ఈవిధంగా చిదచిదీశ్వరుల స్వభావాలు ఒకదానితో ఒకటి కలసిపోవటం అనేది లేదు అనికూడా మనమతంలో చక్కగా అమిరిపోతుంది. ఉదాహరణంగా చిన్నపిల్లవాడుగా ఉన్న జీవుడు యువకుడౌతున్నాడు. అప్పుడు చిన్నపిల్లడి శరీరం, ఆ శరీరాన్ని అధిష్ఠించి ఉన్న జీవుడి ఆత్మ అనే రెండింటి స్వభావాలూ ఒకదానితో ఒకటి కలసిపోవటం లేదుగదా! అదేవిధంగా ఇక్కడకూడా అని గ్రహించవలెను. కారణావస్థలో స్వభావాలు కలవవు అనటానికి ఒక ఉదాహరణం చూడవచ్చు. అంటే - తెలుపు, నలుపు, ఎరుపు రంగులలోఉన్న తంతువులతో నేయబడిన రంగురంగుల వస్త్రంలో ఆయా రంగులతోనున్న తంతువులు ఉంటూనే ఆయా రంగులుగల దారాలు కనబడుతున్నవే

***జగత్ । సూక్ష్మచిదచిద్వస్తుశరీరం బ్రహ్మైవ కారణమితి జగతో బ్రహ్మోపాదానత్వేఽపి సంఘాతస్యోపాదానత్వేన చిదచితోర్బ్రహ్మణశ్చ స్వభావాసఙ్కరోఽప్యుపపన్నతరః । యథా శుక్లకృష్ణ రక్తతన్తుసంఘాతోపాదానత్వేఽపి చిత్రపటస్యతత్తత్తన్తుప్రదేశ ఏవ శౌక్ల్యాదిసంబన్ధ ఇతి కార్యావస్థాయామపి న సర్వత్ర వర్ణసఙ్కరః; తథా చిదచిదీశ్వరసంఘాతోపాదానత్వేఽపి జగతః కార్యావస్థాయామపి భోక్తృత్వ-భోగ్యత్వనియన్తృత్వాద్యసఙ్కరః । తన్తూనాం పృథక్స్థితియోగ్యానామేవ పురుషేచ్ఛయా కదాచి***

సత్కార్యవాదావిరోధశ్చ సిద్ధ ఇత్యభిప్రాయః । ఉపాదానావస్థాయా మైక్యాపత్త్యా ప్రసక్తం స్వభావసంకరం పరిహరతి - **సూక్ష్మే**తి । బాలస్య యువత్వాపత్తౌ బాలశరీరస్య తదభిమానిచేతనస్య చ యథా స్వభావసంకరో నాస్తి, తద్వదత్రాపీ-త్యభిప్రాయేణ **సంఘాతస్యోపాదానత్వే**నేత్యుక్తమ్ ।ఏక కార్యారమ్భాత్కార్యదశాయాం ప్రసక్తసంకరం నిరస్యతి - **యథా శుక్లే**తి । నను శుక్లకృష్ణరక్తతన్తూపాత్తస్య పటస్య న కేనచిచ్ఛుక్లేన కృష్ణేన రక్తేన వా తన్తువిశేషేణ విశేషతస్సామానాధికరణ్యం దృశ్యతే; తన్తవః పట ఇతి తు కథఞ్చిదుచ్యేత; అతోఽత్రాపి ప్రకృతిపురుషేశ్వరరూపసఙ్ఘాతోపాత్తస్య జగత ఈశ్వరేణ విశేషతస్సామానాధికరణ్యం న స్యాదిత్యత్రాహ - **తన్తూనామి**తి । అయమభిప్రాయః - న సర్వప్రకారసాధర్మ్యమభిప్రేత్య తన్తుపటదృష్టాన్తః; అపి తు స్వరూపతోఽత్యన్తభిన్నానాం సంభూయ కార్యదశాయామపి స్వభావాసంకరమాత్రమభిప్రేత్య;

తప్ప ఒక దారంతాలూకు రంగు మరొక రంగున్న దారాలమీద కలిసిపోవటం లేదని గమనిస్తున్నాం. అదేవిధంగా చిదచిదీశ్వరుల చేర్తియే ఉపాదానమై ఉన్నప్పటికీ, కార్యావస్థలోకూడా చిత్తుతాలూకు భోక్తృత్వం, అచిత్తుతాలూకు భోగ్యత్వం, ఈశ్వరుడియొక్క నియన్తృత్వం మొదలైన స్వభావాలు ఒకదానితో ఒకటి కలిసిపోవటం లేదు. ఇంకా, దీనిమీద మరొక ఆక్షేపం వస్తోంది. వెనక చెప్పిన ఎన్నోరంగుల వస్త్రాన్నీ, దానికి కారణమైన ఒక్కొక్క రంగుదారాన్నీ ఒకటిగా (ఒకే విభక్తితో) చెప్పటం లేదుగదా. "దారాలే వస్త్రం" అన్నది కావాలంటే ఒకవిధంగా సర్ది చెప్పవచ్చు. శాస్త్రం ఎలా సమర్థిస్తుంది? అని ఆక్షేపం. దీనికి సమాధానం - దారాలు ఒక్కొక్కటీ వేరువేరుగా ఉండగలిగేవే. ఒకప్పుడు ఒక మనిషి వాటిని చేర్చినప్పుడు దారాలకి కారణత్వమూ వస్త్రానికి కార్యత్వమూ వస్తోంది. ఇక్కడైతే కారణావస్థలోనూ కార్యావస్థలోనూ చిదచిత్తులు పరమపురుషుడి శరీరంగానే ఉన్నాయి. వాటిని తనకి ప్రకారంగా గల పరమపురుషుడే కారణంగానూ కార్యంగానూకూడా అవుతున్నాడు. అందుచేతనే అతడే ఎప్పటికీ తనకి ప్రకారమైన ఏ వస్తువుని చెప్పే శబ్దంచేతనైనా చెప్పబడుతున్నాడు అనే వైలక్షణ్యం అతడికే చెందినది. దారం వస్త్రం దృష్టాంతాన్ని ఎత్తుకొనటం ఇక్కడ అన్నివిధాలుగానూ ఐక్యాన్ని చెప్పటం లేదు. వేరువేరైన వస్తువులు ఒకటిగా చేరి కార్యాన్ని సృష్టించినప్పుడు కార్యావస్థలో వేరువేరైన వాటి లక్షణాలు ఒకదానితో ఒకటి కలిసిపోవు అనే విషయానికే దృష్టాంతం చెప్పబడింది. ప్రకారప్రకారిభావంగల ఈశ్వరుడి విషయంలోనే సామానాధికరణ్య ప్రయోగం (ఒకే విభక్తితో చెప్పటం) వస్తుంది. తంతుపటాలు ప్రకారప్రకారిభావంగలవికావుగనుక వాటికి అటువంటిప్రయోగం చెప్పటానికి అవకాశంలేదు. 5. బ్రహ్మం జగత్తుగా పరిణమిస్తోందని చెప్పే విశిష్టాద్వైతమతంలో బ్రహ్మం వికారం లేనిది అనిచెప్పే నిర్వికారశ్రుతివిరోధం వస్తుంది అనే ఆక్షేపం. ఈ ఆక్షేపమూ నిలవదు. ఈవిధంగా బ్రహ్మం కార్యమైనప్పుడుకూడా చేతనాచేతనముల స్వభావం దానికి రాదు అని స్పష్టమైనప్పుడు నిర్వికారంగానే ఉంటుందిగనుక నిర్వికారశ్రుతివిరోధమూ లేదు. మనం బ్రహ్మస్వరూపాన్ని మాత్రం ఉపాదానంగా చెప్పటం లేదు. సూక్ష్మచేతనాచేతనవిశిష్టమైన బ్రహ్మస్వరూపాన్నే ఉపాదానంగా గ్రహిస్తున్నాం. కారణావస్థ, కార్యావస్థ, అనే తేడా లేకుండా చేతనాచేతనముల స్వభావాలు బ్రహ్మానికి సంక్రమించవని చెప్తున్నాం. నిర్వికారశ్రుతి బ్రహ్మస్వరూపం నిర్వికారమైనది అనే చూపుతోంది. చేతనాచేతనవిశిష్టమైన బ్రహ్మమే ఉపాదాన కారణంగానూ కార్యంగానూ అవుతున్నది అని కారణవాక్యాలు చూపుతున్నాయి. కనుక, వీటితో విరోధం లేదు. బ్రహ్మస్వరూపమే వికారం చెందుతోంది అనే యాదవప్రకాశమతంలోనే నిర్వికారశ్రుతి ఏమాత్రం అవకాశాన్ని

**త్సంహతానాం కారణత్వం కార్యత్వం చ; ఇహ తు చిదచితోస్సర్వావస్థయోః పరమపురుషశరీరత్వేన తత్ప్రకారతయైవ పదార్థత్వాత్ తత్ప్రకారః పరమపురుష ఏవ కారణం కార్యం చ; స ఏవ సర్వదా సర్వశబ్దవాచ్య ఇతి విశేషః । స్వభావభేదస్తదసఙ్కరశ్చ తత్ర చాత్ర చ తుల్యః । ఏవం చ సతి పరస్య బ్రహ్మణః కార్యానుప్రవేశేఽపి స్వరూపాన్యథాభావాభావాదవికృతత్వముపపన్నతరమ్। స్థూలావస్థస్య నామ రూపవిభాగవిభక్తస్య చిదచిద్వస్తున ఆత్మతయాఽవస్థానాత్కార్యత్వమప్యుపపన్నమ్। అవస్థాన్తరాపత్తిరేవ హి కార్యతా । నిర్గుణవాదాశ్చ పరస్య బ్రహ్మణో హేయగుణసంబన్ధాభావాదుపపద్యన్తే। *అపహతపాప్మా**

సామానాధికరణ్య తు యత్ర శబ్దానామేకవిశేష్యపర్యవసానహేతుభూతప్రకారప్రకారిభావోఽస్తి, తత్ర స్యాత్, నాన్యత్రేతి। కస్తర్హి అవిశేష ఇత్యత్రోపజీవ్యాంశమాహ - **స్వభావే**తి । ఉపాదానత్వేన కార్యభావోఽపి నిర్వికారశ్రుత్యవిరోధమాహ - **ఏవం చ సతీ**తి । ఏవం విశిష్టస్యోపాదానత్వాత్సర్వదైవాసంకీర్ణస్వభావత్వాచ్చేత్యర్థః । నిర్వికారశ్రుతిస్తు స్వరూపవిషయా; ఉపాదానత్వకార్యత్వశ్రుతిర్విశిష్టవిషయేతి నానయోః పరస్పరవిరోధః । స్వరూపపరిణామపక్షే తు నిర్వికారశ్రుతేర్న కశ్చిద్విషయ ఇతి భావః । నహి వ్యం స్వరూపైకదేశేఽపి వికారం బ్రూమ ఇత్యభిప్రాయేణ **ఉపపన్నతర**మిత్యుక్తమ్ । అవికృతస్య కార్యత్వప్రకారమాహ - **స్థూలావస్థస్యే**తి । **ఆత్మతయాఽవస్థానాది**తి । తదాతనతత్తన్నియమనవిశిష్టత్వ లక్షణావస్థాన్తరాపత్తిర్విశేష్యేఽప్యస్తీతి భావః । ఉత్సర్గాపవాదన్యాయేన సగుణశ్రుత్యవిరోధాయ నిర్గుణవాదానాం విషయం

పొందకుండా అర్థంలేకుండా పోతోంది. మన మతంలో బ్రహ్మస్వరూపంలో ఏవిధంగా చూసినా వికారాన్ని అంగీకరించలేదుగనుక, నిర్వికారశ్రుతి పూర్తిగా మన మతానికి తగియే ఉన్నది. 6. వికారం లేని బ్రహ్మం కార్యం అవుతున్నది అని చెప్పటం కుదరదే అని ఆక్షేపం. కాని ఈ ఆక్షేపమూ నిలవదు. వెనుకటి సమాధానంలో చెప్పినట్లుగానే సూక్ష్మచేతనాచేతనాలతో కూడియున్న బ్రహ్మమే స్థూలచేతనాచేతనాలతో కూడినదిగా కార్యావస్థలో ఉన్నది. విశేషణాలైన చేతనాచేతనాలే స్థూలావస్థలో నామరూపభేదంగలవిగా అవుతున్నాయి. ఆ అవస్థలోకూడా బ్రహ్మం వాటికి ఆత్మగానే ఉండటంవల్ల బ్రహ్మమే కార్యమవుతోంది అని చెప్పటంలో తప్పేమీ లేదు. ఒక అవస్థలోనున్న ఒక వస్తువు వేరొక అవస్థని పొందటమే కార్యత్వం అనబడుతుంది. "ఎలా చెప్పినా విశేషణమైన చేతనాచేతనాలకి కార్యత్వం వస్తుందే తప్పవిశేష్యమైన నిర్వికారబ్రహ్మానికి కార్యత్వం ఎలా వస్తుంది? అంటే, స్థూలావస్థలో ఉన్న చేతనాచేతనాలని నియమించటం ధరించటం మొదలైనసామర్థ్యాలతో నున్నదిగా బ్రహ్మకూడా ఈ అవస్థలో ఉన్నందువల్ల , ఈ అవస్థగలదికావటం అనే కార్యత్వం బ్రహ్మానికి కూడా ఉంటుంది. 7. బ్రహ్మం కల్యాణగుణాలుగలది అని అంగీకరించే విశిష్టాద్వైతమతంలో బ్రహ్మం నిర్గుణమని చెప్పే వేదవాక్యాలు కుదరవని ఆక్షేపం. ఈ ఆక్షేపమూ వెనుకటి ఆక్షేపాలలాగనే నిలవనిదే. "బ్రహ్మం గుణాలు లేనిది" అని సాధారణంగా నిర్గుణవాక్యాలు గుణాన్ని లేదు అని అంటున్నాయి. ఇంకా మరికొన్ని వాక్యాలు బ్రహ్మం సర్వజ్ఞత్వాది కల్యాణగుణాలు గలది అని వినిపిస్తున్నాయి. ఈ రెండూ ఒకదానితో ఒకటి భేదించకుండా ఉండటానికి ఉత్సర్గాపవాదన్యాయంతో విధింపబడిన కల్యాణగుణాలకంటే వేరైన హేయగుణాలనే నిర్గుణశ్రుతులు నిషేధిస్తున్నాయి అని చెప్పటమే ఇక్కడ సరియైనది. "**అపహతపాప్మా, విజరః విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః**" (ఛాం. 8-1-5) (బ్రహ్మం పాపరహితమైనది, ముసలితనము లేనిది, మరణం లేనిది, దుఃఖంలేనిది, ఆకలి, దప్పికలు లేనిది) అని హేయమైన గుణాలు బ్రహ్మంలో లేవు అని ఘోషించే వేదవాక్యమే తరువాత **సత్యకామః సత్యసఙ్కల్పః** (వ్యర్థంకానటువంటి కల్యాణగుణములు గలవాడనీ, అప్రతిహతమైన సంకల్పం గలవాడనిన్నీ కల్యాణగుణాలని విధించటం ఏన్యాయాన్నీ అపేక్షించకుండా ఈ విషయాన్ని నిశ్చయిస్తోంది. న్యాయాలుకూడా దీన్నే బలపరుస్తున్నాయి. ఉత్సర్గాపవాద న్యాయంచేత విధింపబడిన కల్యాణగుణాలకంటె వేరైన హేయగుణాలనే నిర్గుణవాక్యం నిషేధిస్తున్నది అని ఈ వేదవాక్యమే చూపుతున్నది. పైగా, నిర్గుణవాక్యం సామాన్యంగా గుణాలని నిషేధిస్తున్నది. ఈ వేదవాక్యంతాలూకు

***విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః (ఛాం. 8-1-4) ఇతి హేయగుణాన్ ప్రతిషిధ్య సత్యకామ స్సత్యసఙ్కల్పః ఇతి కల్యాణగుణగణాన్విదధతీయం శ్రుతిరేవాన్యత్ర సామాన్యేనావగతం గుణనిషేధం హేయగుణవిషయం వ్యవస్థాపయతి। జ్ఞానస్వరూపం బ్రహ్మేతి వాదశ్చ సర్వజ్ఞస్య సర్వశక్తే ర్నిఖిలహేయ-***

వ్యవస్థాపయతి - **నిర్గుణవాదాశ్చే**తి। ఏవం వ్యవస్థాపితం విషయభేదమేకస్మిన్నేవవాక్యే శ్రుతిరేవ దర్శయతీత్యాహ - **అపహతే**తి। అవధారణేన న్యాయనైరపేక్ష్యం సూచితమ్। ఆర్థగుణనిషేధం పరిహరతి - **జ్ఞానస్వరూపమి**తి। **సర్వజ్ఞస్య**

పూర్వభాగం హేయగుణాలని ఎత్తిచూపించి వాటిని నిషేధిస్తున్నది. నిర్గుణవాక్యంలో సామాన్యంగా నిషేధింపబడిన గుణాలు ఈ వాక్యంలో పూర్వఖండంలో చూపబడి నిషేధింపబడినవి హేయగుణాలే అవుతాయని సామాన్యవిశేషన్యాయంతో స్పష్టం చేయబడుతున్నది. అంతేకాక, గుణశబ్దం శాస్త్రాల్లో ప్రకృతిగుణాలైన సత్వరజస్తమోగుణాలని చూపటంకూడా చూస్తున్నాం. నిర్గుణవాక్యాలు ప్రకృతిగుణాలైన సత్వరజస్తమోగుణాలు బ్రహ్మనికి లేవు అని చెప్తున్నాయని అంగీకరించినా సగుణనిర్గుణవాక్యవిరోధంలేకపోతుంది. నిర్గుణవాక్యాలు సామాన్యంగానే గుణాలని నిషేధించటం, "**అపహతపాప్మా**" అనే వాక్యం హేయగుణాలని చూపించి నిషేధించటం ఎన్నో వేదవాక్యాలు కల్యాణగుణాలని చెప్పి విధించటం, ఏ వేదవాక్యమూ కల్యాణగుణాలని ఎత్తి చూపి నిషేధించక పోవటం గమనించటం మధ్యస్థులకి మనం చెప్పినట్టు ఉత్సర్గాపవాదన్యాయంతోగాని, సామాన్యవిశేషన్యాయంతో గాని నిర్గుణవాక్యంలో గుణశబ్దంసత్వరజస్తమోగుణాలని చూపిస్తోందనిగాని సగుణనిర్గుణవాక్యాలలో పైకి కనబడే విరోధాన్ని నిషేధించటమే న్యాయమైనది అని స్పష్టమౌతుంది. అద్వైతులు అపచ్ఛేదన్యాయంతో నిర్గుణవాక్యాలు సగుణవాక్యాలని బాధిస్తున్నాయనిచెప్పటం ఏమాత్రమూ కుదరదని విశిష్టాద్వైతవిజయం అనే గ్రంథంలో శ్రీమాన్ ఉ.వే.కృష్ణస్వామి అయ్యంగారిచేత మొదటి భాగంలో విస్తారంగా నిరూపించబడింది. అది ఇక్కడ అనుసంధేయం.

ఇక బ్రహ్మం జ్ఞానస్వరూపం అని వేదవాక్యాలు చెప్పటంచేత, దానికి జ్ఞానం మొదలైనవి గుణంకాలేవని అద్వైతులు చెప్పటంకూడా కుదరదు. ఎందుకంటే, "**యస్సర్వజ్ఞః సర్వవిత్**" (ముం. 1-1-10) (ఎవడు సమస్తవస్తువుల స్వరూపస్వభావాలని తెలుసుకొంటున్నాడో), "**పరాస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే, స్వాభావికీ జ్ఞానబలక్రియా చ**" (శ్వే. 6-8) (పరమపురుషుడికి చాలగొప్పదైనవీ, స్వాభావికమైనవీ బహుముఖమైనవీ అయిన శక్తి, జ్ఞానము, బలము, క్రియ ఉన్నవి అని ఘోషింపబడుచున్నది), "**విజ్ఞాతారమరే కేన విజానీయాత్**" (బృ 4-4-14) (తెలుసుకొనేవాడైన పరమాత్మను దేనిచే తెలుసుకొనవచ్చును?) మొదలైన వేదవాక్యాలు బ్రహ్మాన్ని జ్ఞానం మొదలైనవాటిని గుణాలుగా గలది అని ఘోషిస్తున్నాయి గనుక అన్నింటినీ తెలిసినదై, సమస్తశక్తులనీ గలదియై, సమస్తహేయగుణప్రత్యనీకమై, కల్యాణగుణైకతానమైన బ్రహ్మంతాలూకు స్వరూపం జ్ఞానంతోటే నిరూపింపబడవలసినదియై, తనంతటతానే ప్రకాశించేది గనుక జ్ఞానస్వరూపంగానూ ఉన్నది అనే "**విజ్ఞానం ఆనందం బ్రహ్మ**", "**సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ**" (తై.ఆనం) మొదలైన వాక్యాలు చెప్తున్నాయని గ్రహించి, వాటితో గుణాలని నిషేధించవలసిన ఆవశ్యకత లేదు. జ్ఞానం, ఆనందం మొదలైనవి బ్రహ్మనికి స్వరూపనిరూపకములు అన్నదే ఆ వేదవాక్యాలకి భావం. స్వరూపనిరూపకధర్మాన్ని చెప్పే శబ్దాలు ధర్మినికూడా చూపగలిగినవే అన్నది "**తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్**" (బ్ర.సూ. 2.3.29) (జ్ఞానగుణాన్ని సారంగా గలదిగనుక (ఆత్మ) జ్ఞానమని సూచింపబడుతోంది. సర్వజ్ఞుడైన పరమాత్మ (ఆనందగుణాన్ని సారంగా గలవాడైనందున ఆనందం అని చెప్పబడటంవలె), "**యావదాత్మభావిత్వాచ్చ న దోషః తద్దర్శనాత్**" ((బ్ర.సూ. 2.3.30) (ఆత్మ ఉన్నంతవరకూ (నిత్యంగా జ్ఞానమూ) ఉండటంచేత (ఆత్మను జ్ఞానమనటంలో) తప్పులేదు. (నిత్యధర్మమైన గోత్వాదులతో గోవులు మొదలైనవి గోవు మొదలైన శబ్దంచేత) వ్యవహరించబడటం కనబడుతుండటంవల్ల) అని బ్రహ్మసూత్రాలలోకూడా

***ప్రత్యనీకకల్యాణగుణాకరస్య బ్రహ్మణస్స్వరూపం జ్ఞానైకనిరూపణీయం స్వప్రకాశతయా జ్ఞానస్వరూపం చేత్యభ్యుపగమాదుపపన్నతరః। *యస్సర్వజ్ఞస్సర్వవిత్(ముం.1-1-10), *పరాऽస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ(శ్వే.6-8), *విజ్ఞాతారమరే కేన విజానీయాత్ (బృ4-4-14), ఇత్యాదికా జ్ఞాతృత్వమావేదయన్తి। *సత్యం జ్ఞానమ్(ఆ.1) ఇత్యాదికాశ్చ జ్ఞానైకనిరూపణీయతయా స్వప్రకాశతయా చ జ్ఞానస్వరూపతామ్; *సోऽకామయత, బహుస్యామ్ (ఆ.) *తదైక్షత బహు స్యామ్ (ఛాం.6-2-3), తన్నామరూపాభ్యామేవ వ్యాక్రియత (బృ.3-4-7) ఇతి బ్రహ్మైవ స్వసఙ్కల్పాద్విచిత్రస్థిరత్రసరూపతయా***

---

**సర్వశక్తే**రిత్యాదికం శ్రుత్యన్తరసిద్ధావిరోధార్థమ్। జ్ఞానైకనిరూపణీయమితి - స్వరూపనిరూపణధర్మశబ్దా హి ధర్మముఖేన ధర్మిణమపి ప్రతిపాదయన్తీతి భావః। సూత్రితం చ *తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్, *యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్ (బ్ర.2.3.29,30) ఇతి।(371) అనుక్త సముచ్చయార్థేన సౌత్ర చకారేణ ద్యోతితం వృత్త్యన్తరమభిప్రేత్యాహ - **స్వప్రకాశతయా జ్ఞానస్వరూపం చే**తి। ధర్మభూతజ్ఞానవజ్జ్ఞానశబ్దప్రవృత్తినిమిత్తయోగోऽప్యస్తీతి భావః। నిర్విశేషవాదినో జ్ఞాతృత్వం పరిత్యజన్తి ; వైశేషికాదయస్తు జ్ఞానత్వమ్; ఉభయేషామపి శ్రుతివిరోధమభిప్రేత్య స్వపక్షే తదానుగుణ్యమాహ

---

చెప్పబడింది. వెనుక ఎత్తుకొనబడిన 30వ సూత్రంలో ఉన్న చకారం ఆత్మ జ్ఞానస్వరూపమై ఉండటమే కాకుండా, జ్ఞానాన్ని ధర్మంగా(గుణంగాకూడ) గలదియై ఉన్నదని చూపుతున్నది. జీవాత్మ, పరమాత్మల స్వరూపమూ, ధర్మభూత-జ్ఞానమూ తమంతట తామే ప్రకాశించేవి గనుక రెండింటినీ జ్ఞానమనే వ్యవహరించటం తగినదే అని గమనించ వలెను. అద్వైతులు బ్రహ్మంతాలూకు స్వరూపాన్ని జ్ఞానం అని అంగీకరించి, దానికి జ్ఞానమనే గుణం లేదు అంటారు. వారిని బ్రహ్మమును జ్ఞానంగలది (జ్ఞానగుణకము) అని చూపించే వెనుక చెప్పబడిన వేదవాక్యాలు విరోధిస్తున్నాయి. నైయాయికులు వైశేషికులు బ్రహ్మానికి జ్ఞానమనేధర్మాన్ని అంగీకరిస్తూ దానిస్వరూపం పాషాణ-సదృశంగా జడమైనది అని చెప్తారు. వీరిపద్ధతిని బ్రహ్మాన్ని జ్ఞానస్వరూపంగా చెప్పేవాక్యాలు విరోధిస్తాయి. బ్రహ్మాన్ని జ్ఞానమయంగానూ, జ్ఞానగుణకంగానూ ఒప్పుకొనే మనమతంలోనే ఈ రెండువిధాలైన వాక్యాలూ చక్కగా కుదరటం సంభవిస్తుంది. ఇక బ్రహ్మవ్యతిరిక్తమైన వస్తువేలేదు అని భేదాన్ని నిషేధించే వాక్యాలకి బ్రహ్మానికీ, చేతనాచేతనాలకీ భేదాన్ని విధించే వాక్యాలతో విరోధంలేకుండా అర్థంచెప్పేటప్పుడు బ్రహ్మాన్నితప్ప స్వతంత్రమైన వేరొక వస్తువులేనే లేదనే చెప్పాలి. అంటే, "**సోకామయత బహుస్యాం**" (తై.ఆనం) (ఆ బ్రహ్మము తానే అనేకముగ కావలెనని సంకల్పించినది), "**తదైక్షత బహు స్యామ్**"(ఛాం.6-2-3) ( ఆ బ్రహ్మము అనేకమైన వస్తువులుగా కావలెనని సంకల్పించినది.) "**తన్నామరూపాభ్యాం వ్యాక్రియత**" (బృ. 3. 4. 7) (బ్రహ్మము తనంతటతానే నామములను, రూపములను సృష్టిచేసినది) మొదలైన వేదవాక్యాలు బ్రహ్మమే తన సంకల్పంతో ఆశ్చర్యకరమైన స్థావరజంగమవస్తువులుగా ఎన్నోవిధాలుగా తననుచేసుకున్నది అనిచెప్తున్నాయి. దీనివల్ల బ్రహ్మాత్మకమైన అనేకవస్తువులు ఉన్నాయి అని స్పష్టం అవుతోంది. దీనికి విరోధంలేకుండాఅర్థం చెప్పుకొన్నప్పుడు, "**మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి**"(కఠ.4-10) (ఎవడు ఈ బ్రహ్మయందు భేదమును చూచుచున్నాడో అతడు సంసారమందు క్రూరమైన సంసారమును పొందుచున్నాడు), "**నేహ నానాస్తి కిఞ్చన**" (కఠ.4-11) (ఈ బ్రహ్మముయొక్క విషయములో ఏమాత్రమును భేదము లేదు), "**యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి, యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్ కేన కం పశ్యేత్**"(బృ.4-4-14) (రెండు వస్తువులు ఉన్నచో ఒకడు వేరొకదానిని చూడవచ్చును. ఎవనికి అన్నివస్తువులును పరమాత్మయే అగుచున్నవో అతడు దేనితో వేరు వస్తువును చూచును) ఇత్యాది వాక్యాల్లో బ్రహ్మంతప్ప వేరువస్తువే లేదు అని చెప్తున్నాయి. వెనుక చెప్పిన వాక్యాల్లో చెప్పినట్లుగా బ్రహ్మాత్మకం కాని స్వతంత్రంగా వేరు వస్తువు లేదనే భావాన్నే చెప్తున్నదని గ్రహించాలి. ఆ విధంగా, తీసుకొనకుండా, బ్రహ్మానికి గుణాలు, ఐశ్వర్యమూ, రూపాలూ ఉన్నాయని విధించే వేలకొలదీ ఉన్న వాక్యాలని

***నానాప్రకారమవస్థితమితి తత్ప్రత్యనీకాబ్రహ్మాత్మకవస్తునానాత్వమతత్త్వమితి ప్రతిషిధ్యతే । *మృత్యోస్సమృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి...నేహ నానాస్తి కిఞ్చన (క.4-10), యత్ర హి ద్వైతమితి భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ (బృ.6.5.15) ఇతి నిషేధవాక్యారమ్భే చ తత్స్థాపితం, సర్వం తం పరాదాద్యో ఽన్యత్రాత్మనస్సర్వం వేద (బృ.4.4.6), *తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతదృదృగ్వేదః (సు.2) ఇత్యాదినా । ఏవం***

– **యస్సర్వజ్ఞ** ఇతి । భేదనిషేధకవాక్యానాం భేదవిధాయకవాక్యావిరుద్ధం విషయమాహ –**సోకామయతే**తి । బ్రహ్మగుణ-విభూతిరూపభేదస్య విహితత్వాత్తన్నిషేధో న శక్య ఇతి భావః । పరాభిమతం శ్రుతివిరోధేన ప్రతిక్షిపతి – **న పున**రితి । యత్ర త్వస్యేత్యాదేరబ్రహ్మాత్మకనానాత్వనిషేధే తాత్పర్యం శ్రుత్యైవ హ్యుక్తమిత్యాహ- **నిషేధవాక్యారమ్భ** ఇతి । అన్యథోపక్రమవిరోధ ఇతి భావః । **తత్స్థాపితమి**తి – బహు స్యామిత్యాదిశ్రుత్యన్తరసిద్ధం వక్ష్యమాణనిషేధానాస్కన్దితత్వేనాసంజాత విరోధదశాయాం స్థాపితమిత్యర్థః । అథ స్వపక్షే సర్వప్రకారవిరోధం పరపక్షేషు చ సర్వప్రకారవిరోధం శ్రుతహానాశ్రుత కల్పనాదిరూపం సంగ్రహేణ వదన్నుపసంహరతి – **ఏవమి**తి । **శ్రుతిభిరేవే**తి – న్యాయేఽపి నాత్యన్తాపేక్షా, స్ఫుటతరత్వాస్యార్థ

ఏవో ఈ కొన్ని వాక్యాలతో నిషేధించటం ఏ న్యాయానికీ కుదిరేది కాదు. "**బహు స్యాం ప్రజాయేయ**" (తై.ఆ.6, ఛాం.6-2-3) మొదలైన వెనుక ఎత్తుకొనబడిన శ్రుతులలో బ్రహ్మం తనసంకల్పంవల్ల తనను బహుప్రకారంగా నామరూపాలను గలదిగా చేసుకున్నది అని చెప్పినప్పుడు, వాటిని ఈ వాక్యాలు బాధిస్తున్నాయి అని చెప్పటం ఎట్లా కుదురుతుంది? "**యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్**"(బృ.4-4-14)అని భేదాన్ని నిషేధించేవాక్యం ప్రారంభం లోనే "**సర్వం తం పరాదాద్యోన్యత్రాత్మన స్సర్వం వేద**" (బృ.4-4-6) (ఎవడు పరమాత్మకంటే వేరైనవి అని అన్ని వస్తువులనీ భావిస్తున్నాడో, వానిని అన్ని వస్తువులును నిందించును) అనే వాక్యం బ్రహ్మాన్నివదలి విడిగా ఉండే, వేరువస్తువేలేదు అన్నదే తరువాతవచ్చే భేదాన్నినిషేధించే వాక్యాలభావమని చూపుతున్నది. ఉపక్రమాధికరణన్యాయం ప్రకారం ప్రారంభంలో ఉన్న ఈ వాక్యానికి అనుగుణంగానే తరువాత వచ్చే భేదనిషేధకవాక్యాలకి అర్థం చెప్పవలెను అని స్పష్టం. "**తస్య హవా ఏతస్య మహతో భూతస్య నివ్వసితమేతదృదృగ్వేదః** (బృ.4-4-10)(అటువంటి ఈ మహాభూతమైన పరమాత్మకి ఋగ్వేదం మొదలైనవి నిశ్వాసము (ఊపిరియే) అగును) అన్న ఉపక్రమాన్ని తరువాత నున్న వాక్యంలోకూడా పరమాత్మకి ఇతరవస్తువులకి భేదం స్థాపించబడింది. మొదట ఎత్తుకున్న "**బహుస్యాం ప్రజాయేయ**" (తై. ఆ.6, ఛాం.6-2-3)అని భేదాన్ని స్థాపించినప్రతిచోట, తరువాత భేదాన్ని నిషేధించే వాక్యాలు లేవుగనుక అక్కడ ఇక్కడవలెనే "మున్ముందు నిషేధించటానికి మొదట భేదాన్ని చెప్పుతున్నది) అని కుయుక్తివాదం చెయ్యటానికీ అవకాశం లేదు. ఈ విధంగా చిత్, అచిత్ ఈశ్వరుడు అనే మూడు తత్త్వములూ స్వరూపంలోనూ, స్వభావంలోనూ వేరైనవే అని చెప్పే భేదశ్రుతులకీ, బ్రహ్మమే కారణంగానూ, కార్యంగానూ అవుతున్నది అనిన్నీ, కార్యకారణాలు వేరు కాదు అనిన్నీ చెప్పే అభేదశ్రుతులకీ ఉత్పన్నమయే విరోధం – చేతనాచేతనాలకీ పరమాత్మకీ ఎప్పటికీ శరీరాత్మభావము ఉన్నదనిన్నీ, శరీరమై ఉండే చేతనాచేతనాలు కారణావస్థలో నామరూపవిభాగానర్హమైన సూక్ష్మావస్థని పొందుతున్నవి అనిన్నీ, అవి కార్యావస్థలోనామరూపవిభాగార్హములై స్థూలావస్థని పొందుతున్నవి అనిన్నీ చెప్పే ఘటకశ్రుతులచేత మన సిద్ధాంతంలో తొలగించబడుతున్నది అని ఏ ఒక్క న్యాయాన్నీ అపేక్షించకుండా వేదవాక్యాలనుంచే స్పష్టంగా తెలియటంచేత మన మతమే అన్ని వేదవాక్యాలకీ తగినట్లున్న మతం అని స్పష్టం అవుతున్నది. ఇతరమతాలలో కొన్ని వేదవాక్యాలు త్రోసివేయబడుతున్నాయి. వేదవాక్యాల్లో చెప్పబడని కొన్ని విషయాలు కల్పించబడుతున్నాయి. కనుక, బ్రహ్మానికి అజ్ఞానాన్ని చెప్పే అద్వైతమతమూ, బ్రహ్మానికి ఒక ఉపాధి చేతనే భేదాన్ని చెప్పే భాస్కరమతమూ, బ్రహ్మమే జగత్తుగా పరిణమిస్తున్నదనిచెప్పే యాదవప్రకాశమతమూ, పరమాణుకారణవాదం మొదలైనవాటిని చేసే నైయాయికమతమూ, ఇటువంటి అనేకమైన ఇతరమతాలూ,

**చిదచిదీశ్వరాణాం స్వరూపభేదం స్వభావభేదం చ వదన్తీనాం కార్యకారణభావం కార్యకారణయో రనన్యత్వం వదన్తీనాం చ సర్వాసాం శ్రుతీనామవిరోధః, (చిదచితోః పరమాత్మనశ్చ సర్వదా శరీరాత్మభావం శరీరభూతయోః కారణదశాయాం నామరూపవిభాగానర్హసూక్ష్మదశాపత్తిం కార్యదశాయాం చ తదర్హ-స్థూలదశాపత్తిం వదన్తీభిః) శ్రుతిభిరేవ జ్ఞాయత ఇతి బ్రహ్మాజ్ఞానవాదస్య ఔపాధికబ్రహ్మభేదవాదస్యాన్యస్యాపృప-న్యాయమూలస్య సకలశ్రుతివిరుద్ధస్య న కథంచిదప్యవకాశో దృశ్యత ఇత్యలమతివిస్తరేణ ॥ 2 ॥**

**తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।**
**స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥ 3**

స్యేతి భావః । అన్యస్యాపీతి యాదవప్రకాశనైయాయికాద్యభిమతయోజనాసంగ్రహః । అపన్యాయమూలస్య సకలశ్రుతి విరుద్ధస్యేత్యుభయం బ్రహ్మాజ్ఞానవాదాదిషు సర్వేషు నేతవ్యమ్ ॥ 2 ॥

3.తా.చం.॥ శృణ్వత ఏవార్జునస్య పునః *శృణ్వీత్యవధానార్థ ముచ్యతే – *తత్క్షేత్రమితి । మహాభూతాని(5) ఇత్యుపక్రమ్య సంఘాతః (6) ఇత్యన్తవక్ష్యమాణపరామర్శాదాద్యన్తౌ యచ్ఛబ్దౌ జడద్రవ్యతత్సంఘాతవిషయావిత్యపున-రుక్త్యభిప్రాయేణాహ- **యద్ద్రవ్యమితి** వక్ష్యమాణేన్ద్రియాద్యాశ్రయత్వానుసారేణ యాదృక్ఛబ్దార్థమాహ – **యేషామాశ్రయ-**

అన్నీ వేదవాక్యాలతో విరోధించేవే గనుక, సరికాని న్యాయాలచేత (యుక్తులచేత) చెప్పబడినవేగనుకనూ, అభియుక్తులచేత ఏమాత్రమూ అంగీకరింపదగినవి కావు అని స్పష్టం. విస్తరభీతిచే ఇంతటితో ఆపివేయబడుతున్నది. దీని వివరణం వేదార్థసంగ్రహం, శ్రీభాష్యం మొదలైనవాటిలో చూడదగును. ఇక్కడ "**అత్రేదం తత్త్వం**" అని ప్రారంభించి "**న కథఞ్చిదప్యవకాశో దృశ్యతే**" అన్నంతవరకూ ఉన్న మహావాక్యం శ్రీభాష్యంలో జిజ్ఞాసాధికరణ-రచనలో అధికరణార్థాన్ని విచారించటానికి పూర్వం కొంచెం మార్పులతో అట్లే చెప్పబడటం అనుసంధేయం. 2

**3.ప్రతిపదార్థం–*తత్క్షేత్రం*=** వెనుకటి రెండు శ్లోకాల్లో చెప్పబడిన క్షేత్రమనబడే శరీరం, ***యత్ చ***= ఏ ద్రవ్యముచే అనియును, ***యాదృక్ చ***= వేటికి స్థానముగా నున్నది అనియును, ***యత్ వికారి***= ఎవివిగా పరిణమించుచున్నది అనియును, ***యతః చ***= ఏప్రయోజనమునకు ఇది సృష్టింపబడినది అనియును, ***యత్*** = ఇది ఎట్టి స్వరూపమును గలది అనియును, ***సః చ యః***= వెనుకటి రెండు శ్లోకములలో చెప్పబడిన క్షేత్రజ్ఞుడైన జీవుడు ఎట్టి స్వరూపము గలవాడు అనియు, ***యత్ప్రభావః చ***= అతడి మహత్త్వము ఎటువంటిది అనియును, ***తత్***= (అను) వీటన్నింటిని, ***సమాసేన***= సంగ్రహముగా ***మే శృణు***= నానుండి వినుము.

వ్యా. మొదటి రెండు శ్లోకాల్లో చెప్పబడిన క్షేత్రమనే శరీరాన్నీ, క్షేత్రజ్ఞుడైన జీవుడినీ గురించి ఈ అధ్యాయం అంతటిలోనూ చెప్పబోవటాన్ని మొదట సంగ్రహంగా చెప్పబోతున్నట్లు ప్రతిజ్ఞ చేస్తున్నాడు ఈ శ్లోకంలో. (**తత్ క్షేత్రమ్**) మొదటిరెండు శ్లోకాల్లో క్షేత్రం అని చెప్పబడిన జీవాత్మయొక్క శరీరం; (**యచ్చ**) ఏ ద్రవ్యంచేత అనిన్నీ, ఈ విషయం 5వ శ్లోకం పూర్వార్ధంచేత సంగ్రహంగా చెప్పబడుతోంది. (**యాదృక్చ**) అది దేనికి వాసస్థానంగా ఉన్నది అనే విషయాన్నీ, ఈ విషయం 5వ శ్లోకం ఉత్తరార్ధంచేత చెప్పబడుతున్నది. (**యద్వికారి**) ఈ శరీరంతాలూకు పరిణామాలు ఏవి అనే విషయాన్నీ, ఈ విషయం "**ఇచ్ఛాద్వేషస్సుఖం దుఃఖమ్**" అనే 6వ శ్లోకం పూర్వార్ధంచేత చెప్పబడుతోంది. ఈ విధంగా తరువాత తరువాతమొదలుపెట్టి వివరించటంవల్ల **"యచ్చ" "యాదృక్చ", "యద్వికారి"** అనే మూడు ప్రశ్నించిన పదాలకీ ఈ విధంగా అర్థం చెప్పటమే తగినది. ఇక ఈ శ్లోకం పూర్వార్ధంలో **యతశ్చ, యత్** అనే రెండు పదాలున్నాయి. వివరించే ఆరో శ్లోకంపూర్వార్ధంలో "**సంఘాతః, చేతనాధృతిః** అనే రెండుపదాలున్నాయి. వీటిలో దేనికి ఏది వివరణం అని చూస్తే **యత్** అనే పదం మొదట చెప్పబడిన **యత్** అనేపదంతో పునరుక్తం కాకుండా ఉండటానికి, మొదట చెప్పబడిన **యత్** అనే

***భా॥ తత్క్షేత్రం యచ్చ - యద్ద్రవ్యమ్, యాదృక్చ - యేషా మాశ్రయభూతమ్, యద్వికారి - యే చాస్య వికారాః, యతశ్చ - యతో హేతోరిదముత్పన్నమ్, యస్మై ప్రయోజనాయోత్పన్నమిత్యర్థః, యత్ - యత్స్వరూపం చేదమ్, స చ యః - స చ క్షేత్రజ్ఞో, యః - యత్స్వరూపః, యత్ప్రభావశ్చ -- యే చాస్య ప్రభావాః, తత్సర్వమ్, సమాసేన - సంక్షేపేణ మత్తః శృణు ॥ 3 ॥***

**భూత**మితి। యే వికారా అస్య కార్యతయా సన్తి, తద్యద్వికారి; తత్ర యచ్ఛబ్దనిర్దిష్టే తాత్పర్యమితిప్రకాశనాయ **యేచాస్య వికారా** ఇత్యుక్తమ్। *యతః ఇతి నోపాదానాదిపరం, ప్రథమం తదుక్తేరిత్యభిప్రాయేణాహ *యతో హేతోరితి। చేతనా-ధృతిః(6)ఇతి వక్ష్యమాణం హేతువిశేషమాహ- **యస్మై ప్రయోజనాయే**తి। క్షేత్రకర్తురీశ్వరస్య ధీస్థతయా హేతుః; ప్రయుజ్యతే చ అధ్యయనేన వసతీతి। **యత్స్వరూప**మితి సంఘాతపరమ్ । సన్నివేశవిశేషో హి శరీరత్వాది; అతః ప్రథమయచ్ఛబ్దో జడాజడద్రవ్యవిశేషనిర్ధారణార్థః; ద్వితీయస్తు జడత్వనిశ్చయే జడద్రవ్యేషు అనేకేషు అన్యతమాత్మకత్వ- సంఘాతాత్మక-త్వానిశ్చయార్థ ఇతి భావః। *మామితి (2) పరమాత్మనోऽపి ప్రసఙ్గాత్తత్పరామర్శభ్రమవ్యుదాసాయాహ- **స చ క్షేత్రజ్ఞ** ఇతి। *యః *యత్ప్రభావః ఇత్యుభాభ్యాం స్వరూపప్రకారయోర్నిర్దేశః। ప్రభావా ఆశ్చర్యభూతాః ప్రకృష్టాస్స్వభావవిశేషాః ॥ 3 ॥

తా॥ స్వేనోపదిశ్యమానస్యార్థస్య ఇతిహాసపురాణమీమాంసానుగృహీతానేకశ్రుతిసిద్ధత్వమాహ -* ఋషిభిరితి

శబ్దంచేత చెప్పబడే పంచభూతాలు మొదలైన వాటితో కలిసే చివరనున్న **యత్** అన్న శబ్దంచేత చెప్పబడుతోంది అనిన్నీ, అదే ఆరో శ్లోకంలో **సంఘాతః** (చేర్తి) అని వివరింపబడుతోంది అనిన్నీ చెప్పటమే తగి ఉంటుంది. మిగిలిన **యతశ్చ** అనే పదం పారిశేష్యన్యాయంచేత మిగిలిన **చేతనాధృతిః** అనే పదంచేత వివరింపబడుతున్నదని చెప్పుకోవాలి. కనుక, **చేతనాధృతిః** అనే ఆ పదం ప్రయోజనాన్ని చూపేదిగనుక, **యతశ్చ** అన్నదానికి ఏప్రయోజనంకోసం ఈ శరీరం సృష్టింపబడింది అనే విషయాన్నీ అనే అర్థం చెప్పుకొనాలి. "**యతశ్చ**" అన్నది ఏకారణంకోసం ఇది సృష్టింపబడిందో అని అర్థం వస్తుంది. ఈ శరీరాన్ని సృష్టించిన సర్వేశ్వరుడు ఏప్రయోజనాన్ని ఆశించి దీన్ని సృష్టించేడో అనే దీనికి తాత్పర్యంచెప్పాలిగనుక ఇక్కడ చెప్పబడే కారణం ఈశ్వరుడు ఆశించినదే అవాలి. "**అధ్యయనేన వసతి**" వేదాధ్యయనమనే ప్రయోజనాన్ని ఆశించి ఉంటున్నాడు) అని చెప్పినప్పుడు భావించే ప్రయోజనంకూడా ఉండటానికి కారణంగా చెప్పబడుతున్నదిగదా! చివరగా ఉన్న "**యత్**" అన్నదానికి "**యత్స్వరూపం**" అని భాష్యంలో ఉన్నది. ఇక్కడ స్వరూపమనేది (సంఘాతం) చేరిక అనే అర్థంగలది. పంచభూతాలు మొదలైనవాటి చేరిక అనే ఏర్పాటుగదా శరీరం అంటే. మొదటి **యచ్ఛబ్దం** ఈ శరీరమనేది జడద్రవ్యమా అజడద్రవ్యమా అనే ప్రశ్న వస్తే జడద్రవ్యమే అని నిశ్చయించటానికి ఏర్పడింది. జడద్రవ్యం అని నిశ్చయించిన తరువాత జడద్రవ్యాలన్నింటిలో ఏదో ఒకటా లేక కొన్నింటితో కలిసిన ఏర్పాటా అనే సందేహం వస్తే, వాటి సంఘాతమే అని నిశ్చయించటంకోసం ఏర్పడిందీ రెండవ **యచ్ఛబ్దం**. ఇక మూడో పాదంతో క్షేత్రజ్ఞుడైన జీవుడి స్వరూపస్వభావాలని సంగ్రహంగా చెప్పబడబోతుందని చెప్తున్నాడు - **స చ యః** అంటూ. మొదటి రెండు శ్లోకాల్లో చెప్పబడిన క్షేత్రజ్ఞుడైన జీవుడు ఏ స్వరూపంగలవాడు అనిన్నీ, ముందరి శ్లోకంలో "**మాం**" అని పరమాత్మని గురించిన్నీ చెప్పినా, రెండు శ్లోకాల్లోనూ ప్రధానంగా వివరించబడేవాడు జీవుడే గనుక, పన్నెండో శ్లోకంనుంచీ చెప్పబడేది జీవుడిని గురించేగనుక, "**సః**" అనే పదానికి జీవుడినే అర్థంగా చెప్పుకొనటమే తగినది. (**యత్ప్రభావశ్చ**) ఈ జీవుడు ఏ విశేషమైన స్వభావాలని (ధర్మాలని) గలవాడు అనే విషయాన్నీ, ప్రభావం అంటే ప్రకృష్టస్వభావం. అంటే, విశేషమైన ధర్మాలు. (**తత్**) ఇవన్నీ. (**సమాసేన మే శృణు**) సంగ్రహంగా నేను చెప్పబోయేదాన్ని విను. (**శృణు**) ఇదివరకే వినియున్న అర్జునుడిని "వినుము" అని చెప్పటం శరీరాత్మభ్రమచేత స్థానంకానిచోట స్నేహాన్ని, కరుణనీ చూపించే ఇతడికి శరీరం ఆత్మలని గురించిన ఈ వివరణం ధ్యానంతో వినదగినది అని చెప్పటంకోసమే. 3.

**ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్ ।**
**బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః ॥ 4**

**భా. తదిదం క్షేత్రక్షేత్రజ్ఞయాథాత్మ్యం ఋషిభిః – పరాశరాదిభిః బహుధా – బహుప్రకారం, గీతమ్ – *అహం త్వం చ తథాఽన్యే చ భూతైరుహ్యామ పార్థివ! గుణప్రవాహపతితో భూతవర్గోఽపి యాత్యయమ్ ॥ కర్మవశ్యా గుణా హ్యేతే సత్త్వాద్యాః పృథివీపతే । అవిద్యాసఞ్చితం కర్మ తచ్చాశేషేషు**

శ్లోకేన। విశదోపబృంహణవాక్యానుసారేణ అవిశదవేదవాక్యార్థనిశ్చయాయ ప్రథమం ఋషిభిర్గీతత్వోక్తిః । రాజసతామసోపబృంహణ వ్యవచ్ఛేదాయ ఋషిశబ్దోక్తాన్విశినష్టి – **పరాశరాదిభి**రితి । **బహుప్రకార**మితి । అర్థస్యైకత్వేఽపి వచనవ్యక్త్యా రథచక్ర(నద్యా)నాభ్యాదికల్పనాప్రకారభేదః । యద్వా సంక్షేపవిస్తరాదిరూపేణేత్యర్థః । అవివిక్తదేహాత్మస్వరూపస్య రాజ్ఞో వాహ్యవాహకత్వోక్తిప్రతిక్షేపార్థం వాక్యం **అహం త్వం చే**తి । అధ్యాత్మగన్ధివాక్యశ్రవణమూలస్య కస్త్వమితి ప్రశ్నస్యోత్తరం – **పిణ్డ** ఇతి । *శిరః పాణ్యాదిలక్షణః ఇత్యనేన కృత్స్నైకదేశచేతనత్వ వికల్పో ద్యోతితః । ప్రతిపాదితార్థస్య శ్రోతర్యపి స్వప్రయత్నేన దృఢీకరణార్థం వాక్యం కింత్వమితి । ఏవమ్ *ఇదం శరీరమితి శ్లోకేనోక్తస్య సంవాదకముపాత్తమ్ । నను

4.ప్రతిపదార్థము– (నేను చెప్పబోయే క్షేత్రము, క్షేత్రజ్ఞుల గురించిన యథార్థమైన జ్ఞానం) **ఋషిభిః** =(పరాశరులు మొదలైన)ఋషులచే, **బహుధా**= అనేకవిధములుగా **గీతం**= పాడబడినది **వివిధైః**=అనేకవిధములైన **ఛన్దోభిః**= వేదములచేతను **పృథక్(గీతమ్)**= (ఈ దేహాత్మస్వరూపము)విడివిడిగా పాడబడినది. **హేతుమద్భిః**= యుక్తులతో కూడియున్న **వినిశ్చితైః**=విశేషమైన నిశ్చముగలవైన **బ్రహ్మసూత్రపదైశ్చ ఏవ**= (బాదరాయణులు ప్రసాదించిన) బ్రహ్మసూత్రమందున్న సూత్రములచేతను, **పృథక్ గీతమ్**=(ఈ విషయము) విడివిడిగా పాడబడినది.

వ్యా. తనచే ఉపదేశింపబడబోయే దేహాత్మస్వరూపం – ఋషులచేత రచించబడిన ఇతిహాసపురాణాలు, బాదరాయణులు ప్రసాదించిన బ్రహ్మసూత్రం అనేవాటిచేత వివరించబడిన పలువిధాలైన వేదవాక్యాలచేత స్పష్టబరచ బడిన అర్థమే అని చెప్పుతున్నాడు కృష్ణపరమాత్మ. (**ఋషిభిః బహుధా గీతమ్**) పరాశరాదిమునులచేత ఎన్నో విధాలుగా పాడబడినది– నేను చెప్పబోయే దేహాత్మస్వరూపం ఎన్నోవిధాలుగా చెప్పబడినది. "**ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్**" (ఇతిహసపురాణాలవలన వేదానికి వివరణం చెప్పబడవలెను) అని చెప్పబడినట్లుగా, స్పష్టమైన అర్థంతో ఇతిహాసపురాణాలద్వారా గుప్తార్థంతో ఉన్న వేదవాక్యాల అర్థాలని తెలుసుకొనటం సాధ్యం కాకపోవటంవల్ల మొదట ఆ అర్థాలని చెప్తున్నాడు. "**ఋషిభిః**' అని సామాన్యంగా చెప్పబడినా, రాజసములు తామసములు అయినస్మృతిపురాణాలవల్ల వేదార్థాన్ని ఉన్నదాన్ని ఉన్నట్టుగా తెలుసుకొనటం సాధ్యంకాదు గనుక సాత్త్విక పురాణాలని రచించిన పరాశరులు, వేదవ్యాసులు, వాల్మీకి, మనువుమొదలైనవాళ్ళే ఇక్కడ ఋషిశబ్దంచేత చెప్పబడుతున్నారని గ్రహించాలి. (**బహుధా**) అర్థం ఒక్కటే అయినా, వాక్యనిర్మాణం ఎన్నోవిధాలుగా ఉండటాన్ని చెప్తున్నది. "రథచక్రాల నాభిస్థానంలో పరమాత్మా, ఆకుల స్థానంలో జీవాత్మలూ నేమి అని చెప్పబడే గుండ్రంగా ఉండే కమ్మి స్థానంలో అచేతనవస్తువున్నూ ఉండి క్రమంగా ఒకదానిని మరొకటి ధరించి ఉంటున్నాయి" ఇత్యాది వాక్యకల్పనలచేత ఎన్నోవిధాలుగా ఉండటాన్ని చెప్పుతున్నట్టుగా గ్రహించవచ్చు. లేదా, ఒకరు సంగ్రహంగానూ, మరిఒకరు విస్తారంగానూ చెప్పటంతో ఎన్నో విధాలుగా అని చెప్పినట్లుగా అర్థం చెప్పవచ్చును. అటువంటి వేదవివరణమైన ఋషివాక్యాల్లో కొన్ని ఇక్కడ ఇయ్యబడుతున్నాయి – 1. "**అహం త్వం చ తథాన్యే చ భూతైరుహ్యామ పార్థివ। గుణప్రవాహపతితో భూతవర్గోపి యాత్యయమ్**", "**కర్మవశ్యా గుణాహ్యేతే సత్త్వాద్యాః పృథివీపతే । అవిద్యాసఞ్చితంకర్మ తచ్చాశేషేషు జన్తుషు॥, ఆత్మా శుద్ధోక్షరశ్శాన్తో నిర్గుణః ప్రకృతేః పరః** " (వి.పు. 2-13-69-71) (ఓ రాజా!నేనూ,నువ్వూ మిగతావాళ్ళూ (దేహంగా పరిణమించే) పంచభూతాలచేత ధరింపబడి ఉంటున్నాం. (ఒకరినొకరు మొయ్యటం కాని నిలబెట్టి ఉంచటంగాని కాదు). ఈ పంచభూతాలూ సత్త్వరజస్తమోగుణప్రవాహంచేత ఈడ్చుకొనబడి నడుస్తున్నాయి. ఈ సత్త్వాది గుణాలున్నూ కర్మకి వశపడి ఉన్నవే. (దేహాన్ని ఆత్మగా భావించే)

***జన్తుషు ॥ ఆత్మా శుద్ధోఽక్షరశ్శాన్తో నిర్గుణః ప్రకృతేః పరః ॥ (వి.1.13.69-71) తథా *పిణ్డః పృథగ్యతః పుంసఃశిరఃపాణ్యాదిలక్షణః। తతోఽహమితి కుత్రైతాం సంజ్ఞాం రాజన్కరోమ్యహమ్ (వి.2. 13.89); తథా (చ) *కిం త్వమేతచ్ఛిరః కిం ను ఉరస్తవ తథోదరమ్ । కిము పాదాదికం త్వం వై తవైతత్కిం మహీపతే ! సమస్తావయవేభ్యస్త్వం పృథగ్భూప! వ్యవస్థితః । కోహమిత్యేవ నిపుణో భూత్వా***

*ద్వాసుపర్ణా(ముం.3-1-1) ఇతి మన్త్రే *తయోరన్యః పిప్పలం స్వాద్వత్తీతి కర్మఫలభోక్తా జీవ ఉచ్యతే; *అనశ్నన్నన్యో అభిచాకశీతీతి పరమాత్మేతి **శారీరకే** *గుహాం ప్రవిష్టావాత్మానౌ హి తద్దర్శనాత్ (1.2.11) *స్థిత్యదనాభ్యాం చ (1.3.6) ఇత్యాదిషు ప్రపఞ్చితమ్। పైఙ్గిరహస్యబ్రాహ్మణే తు *తయోరన్యః పిప్పలం స్వాద్వత్తీతి సత్త్వమితి జన్తువాచినా సత్త్వశబ్దేన జీవమభిధాయ *అనశ్నన్నన్యో అభిచాకశీతి *అనశ్నన్నన్యో అభిపశ్యతీతి (క్షేత్ర)జ్ఞః, ద్వావేతౌ సత్త్వక్షేత్రజ్ఞౌ తదేతత్సత్త్వం యేన స్వప్నం పశ్యతి అథ యోఽయం శారీర ఉపద్రష్టా స క్షేత్రజ్ఞః ఇతి క్షేత్రజ్ఞశబ్దేన పరమాత్మానమేవాభిధత్తే । తావేవాత్ర క్షేత్రజ్ఞోపద్రష్టృశబ్దౌ ప్రత్యభిజ్ఞాయతే । తం ప్రాహుః క్షేత్రజ్ఞః(గీ.13.1)ఇతి, ఉపద్రష్టానుమన్తా (22) ఇతి చ।

అజ్ఞానంచేత చేర్చబడి ఉన్నది పుణ్యపాపరూపకర్మం. ఆ కర్మం సమస్తజీవులకీ ఉన్నది. (ఆ జీవుల) ఆత్మలైతేమాత్రం కర్మ మొదలైన దోషాలులేనివి. నాశంలేనివి, ఆకలి, దాహం మొదలైన ఊర్మిషట్కం అని చెప్పబడే ఆరు హేయత్వములును లేనివి. సత్వం మొదలైన గుణాలూ లేనివే. అచేతనమైన ప్రకృతికంటే, ఉత్తమమైనవి.). 2. "**పిణ్డః పృథగ్యతః పుంసః శిరఃపాణ్యాది లక్షణః । తతోఽహమితి కుత్రైతాం సంజ్ఞాం రాజన్కరోమ్యహమ్**" (వి.పు.2-13-89) (ఓ రాజా! శిరస్సు హస్తము, పాదము మొదలైనవాటియొక్క చేరికయైన శరీరమున్నూ జీవుడికంటే వేరైనదిగా ఉండటంవల్ల, ఈ శిరస్సు, హస్తము, పాదము మొదలైనవాటిలో దేనిని నేను అనే పదంతో వ్యవహరిస్తాను?), 3. "**కిం త్వమేతచ్ఛిరః కంను ఉరస్తవ తతోదరమ్ । కిము పాదాదికం త్వం వై తవైతత్ కిం మహీపతే! సమస్తావయవేభ్యస్త్వం పృథగ్భూప వ్యవస్థితః । కోహమిత్యేవ నిపుణోభూత్వా చిన్తయ పార్థివ**" (వి.పు.2-13-102,103) – ఓ రాజా!నీవు ఈ శరరములోనున్న శిరస్సా, వక్షస్థలమా? ఉదరమా? లేక పాదాదులా? ఇవియన్నియు నీతో ఏమిసంబంధము గలవి?, ఈ సమస్తమైన అవయవములకంటెను నీవు వేరైనవానివిగా ఉన్నావు. పరిశోధించే స్వభావంగలవాడివై "నేను ఎవరిని" అని పరిశీలన చెయ్యి) ఈ మూడు ప్రమాణాలే దర్శాగానున్న జడభరతుడిని చూచి, రాజు అడిగిన ప్రశ్నలకి భరతుడు చెప్పిన సమాధానాలు. దేహంకంటే వేరైనది ఆత్మ అని తెలుసుకొనకుండా తనయొక్క పల్లకీని మోస్తున్నవాడిగా రాజు తమని భావించిన ఈ మొదటి ప్రమాణంలో జడభరతుడు ఆక్షేపిస్తున్నాడు. అతడిని జ్ఞాని అని తెలుసుకొనిన రాజు, "మీరు ఎవరు" అని అతడిని ప్రశ్నిస్తే దానికి సమాధానంగా ఉన్నది రెండవ ప్రమాణం. ఇందులో శిరస్సు, హస్తం, మొదలైనవాటిలో ఒకటిగాని లేక అన్నీ కలసిగాని ఆత్మగా ఉండటం సాధ్యంకాదు అని తెలుపబడింది. ఈ రెండో ప్రమాణంలో చెప్పబడిన దేహాత్మవివేకాన్ని రాజుకూడా తెలుసుకొని నిశ్చయించుకొనటానికి జడభరతుడు అతడిని అడిగే ప్రశ్నలుగా ఉన్నది మూడవ ప్రమాణం. ఈ మూడు ప్రమాణాలవల్లను, ఈ అధ్యాయపు మొదటి శ్లోకార్థం వివరింపబడింది. ఇక క్రిందివిధంగా, ఒక ఆక్షేపం వస్తోంది – "**ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే తయోరన్యఃపి పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్ అన్యో అభిచాకశీతి**" (ముం.3-1-1) (జ్ఞానమనే సరిసమానమైన గుణమును గలవారై సఖులైనవారు రెండు పక్షులు (పరమాత్మ, జీవాత్మ) ఒకే చెట్టుని(శరీరాన్ని) ఆశ్రయించి ఉన్నారు. ఆ పక్షలలో ఒకటి (జీవుడు)మధురమైన ఫలమును(కర్మఫలమును) తినుచున్నది. మరియొక పక్షి (పరమాత్మ) తినకపోయినా, ప్రకాశిస్తున్నది.) అనే ముండకోపనిషత్తులోనున్న మంత్రంలో కర్మఫలాన్ని అనుభవించేవాడిగా జీవుడు చెప్పబడు తున్నాడు. దాన్ని అనుభవించనివాడుగా పరమాత్మ చెప్పబడుతున్నాడు. ఈ విషయం "**గుహాం ప్రవిష్టావాత్మానౌ హి తద్దర్శనాత్**" (బ్ర.1-2-11) (హృదయగుహాలో ప్రవేశించియుండేవారు ఇద్దరూ– జీవాత్మ, పరమాత్మలే. (ప్రాణం జీవులూ కారు.) జీవపరమాత్మలకే

***చిన్తయ పార్థివ! ॥ (వి.2.13.103) ఇతి । ఏవం వివిక్తయోః ద్వయో ర్వాసుదేవాత్మకత్వం చాహుః ఇన్ద్రియాణి మనో బుద్ధిస్సత్త్వం తేజో బలం ధృతిః। వాసుదేవాత్మకాన్యాహుః క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ । (వి.స) ఇతి। ఛన్దోభిర్వివిధైః పృథక్ పృథగ్వివిధైశ్ఛన్దోభిశ్చ ఋగ్యజుస్సామాథర్వభిః దేహాత్మనోః స్వరూపం పృథగ్గీతమ్ – *తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః । ఆకాశాద్వాయుః । వాయోరగ్నిః***

మనుశ్చ యోస్యాత్మనః కారయితా తం క్షేత్రజ్ఞం ప్రచక్షతే । యః కరోతి తు కర్మాణి స భూతాత్మోచ్యతే బుధైః ॥ (12.12) ఇతి క్షేత్రజ్ఞశబ్దేన పరమాత్మానమాహ । అతః కథమత్ర క్షేత్రజ్ఞో జీవ ఇత్యుచ్యత ఇతి శఙ్కామర్థాత్పరిహరన్ *క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధీత్యస్య సంవాదకం తస్యస్వోక్తార్థానుగుణ్యం సూచయన్నవతారయతి – **ఏవం వివిక్తయో**రితి । తథా చ క్షేత్రజ్ఞశబ్దస్య జీవేఽపి ప్రయోగదర్శనాత్ క్షేత్రజ్ఞో జీవ ఇత్యుపపద్యతే । ప్రత్యేకం సముదాయేన వా మమేదం శిరః మమేమః పాణీ, మమేదం శరీరమితి క్షేత్రవేదిత్వాత్వాజ్జీవస్య క్షేత్రజ్ఞత్వమ్; పరమాత్మనస్తు, ఇదం శరీర

---

హృదయగుహలో ప్రవేశించటం ఉన్నందున), "**స్థిత్యదనాభ్యాం చ**" (బ్ర.సూ. 1.3.6) (పరమపురుషుడికి శరీరంలో) ఉండటంమాత్రమున్నూ, జీవుడికి కర్మఫలభోగమును చెప్పుటచేతనున్నూ, (ద్యుభ్వాద్యాయతనం పరమపురుషుడే) మొదలైన బ్రహ్మసూత్రాలలో కూడా స్థిరపరచబడింది. ఈ ముండకమంత్రాన్ని వివరింపబోయిన పైంగిరహస్య బ్రాహ్మణం "**తయోరన్యః పిప్పలం స్వాద్వత్తీతి సత్త్వం**" (తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనే వాక్యం సత్త్వం (జంతువు) అనబడే జీవుడిని చెప్పుతున్నది) అని మంత్రంలో మూడవ పాదాన్ని వివరించి "**అనశ్నన్ అన్యోఽభిచాకశీ- తీతి క్షేత్రజ్ఞః ద్వావేతౌ సత్త్వక్షేత్రజ్ఞౌ తదేతత్ సత్త్వం యో స్వప్నం పశ్యతి అథ యోయం శారీర ఉపద్రష్టా స క్షేత్రజ్ఞః**" (ఎవడు స్వప్నమును చూచుచున్నాడో, ఆ జీవుడే సత్త్వమనబడుతున్నాడు. అతడిని శరీరంగాగలిగి సమస్తాన్నీ దర్శించే పరమాత్మ క్షేత్రజ్ఞుడనబడుతున్నాడు) అని నాలుగవ పాదవివరణంలో క్షేత్రజ్ఞశబ్దంచేత పరమాత్మ చెప్పబడుతున్నాడు. ఈ పైంగిరహస్యబ్రాహ్మణంలో కనబడే క్షేత్రజ్ఞశబ్దమే "**తం ప్రాహుః క్షేత్రజ్ఞః ఇతి**" అని మొదటి శ్లోకంలో చెప్పబడి, అతడిని గురించి ఇక్కడున్న ఉపద్రష్ట అనే శబ్దం "**ఉపద్రష్టానుమన్తా**" అని గీతలో 22వ శ్లోకంలో ప్రయోగించబడింది. దీన్నిబట్టి పైంగిరహస్యబ్రాహ్మణానికి వివరణంగానే భగవద్గీత ఉన్నదని తెలుస్తోంది. మనుస్మృతిలోకూడా "**యోస్యాత్మనః కారయితా తం క్షేత్రజ్ఞం ప్రచక్షతే। యః కరోతి తు కర్మాణి స భూతాత్మోచ్యతే బుధైః** "(మను. 12-12) (ఎవడు ఈ జీవాత్మను కర్మలు చేయునట్లు చేయిస్తున్నాడో, ఆ పరమాత్మయే 'క్షేత్రజ్ఞుడు' అని జ్ఞానులు చెప్పుతారు. ఎవడు కర్మలని చేస్తున్నాడో, ఆ జీవుడు "భూతాత్మా" అని వారిచేత చెప్పబడుతున్నాడు) అని క్షేత్రజ్ఞశబ్దంచేత పరమాత్మే చెప్పబడుతున్నాడు. అలా ఉన్నప్పుడు గీతలో ఇక్కడ క్షేత్రజ్ఞశబ్దం చేత జీవుడు చెప్పబడుతున్నాడని భాష్యం చెప్పటం ఎలా కుదురుతుంది అనే ఆక్షేపాన్ని పరిహరిస్తోంది నాలుగవ ప్రమాణం. దాంతో "**క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి**" అనే ఈ అధ్యాయంలో రెండోశ్లోకభాగానికి ఈ ప్రమాణం వివరణంగాకూడా ఉన్నది. అంటే, "**ఇన్ద్రియాణి మనోబుద్ధిః సత్త్వం తేజో బలం ధృతిః । వాసుదేవాత్మకాన్యాహుః క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ**" (మ.భా.అను.వి.స.స్తో)(ఇంద్రియాలు, మనస్సు బుద్ధి సత్త్వగుణం, తేజస్సు, బలం ధైర్యం క్షేత్రమనబడే శరీరం, క్షేత్రజ్ఞుడైన జీవుడు అనే సమస్తమూ వాసుదేవుడికి శరీరంగానూ ప్రకారంగానూ ఉన్నవి అని శాస్త్రాలు చెప్తున్నాయి) అన్నది. ఇట్లా ఈ ప్రమాణంవల్ల క్షేత్రజ్ఞశబ్దంచేత జీవుడినీ చెప్పటం ఉన్నదనీ, అతడు వాసుదేవశరీరమనీ తెలుస్తున్నందున భాష్యంలోసాయించిన అర్థం సరియైనదే. వేరువేరుగానూ, సముచ్చయంగానూ "ఇది నా శిరస్సు. ఇవి నా చేతులు, ఇది నా శరీరం" అని క్షేత్రమనే శరీరాన్ని జీవుడు తెలుసుకుంటున్నాడు గనుక, అతడిని క్షేత్రజ్ఞుడు అని చెప్పటానికి ఆటంకం ఏమీ లేదు. పరమాత్మో అంటే, "ఈ శరీరం ఈకర్మని మొదలుపెట్టటానికీ, ఈ కర్మతాలూకు ఫలాన్ని అనుభవించటానికీ ఏర్పడింది" అని శరీరాన్ని గురించిన సమస్తయథార్థాన్ని తెలిసినవాడు గనుక క్షేత్రజ్ఞుడు అనబడుతున్నాడు. జీవుడికి 'క్షేత్రజ్ఞ' శబ్దం వెనుకచెప్పినట్లుగా క్షేత్రాన్ని తెలుసుకొన్నందున వచ్చింది అని ఈ అధ్యాయపు మొదటి శ్లోకభాష్యంలో చూపబడింది.

**అగ్నేరాపః । అద్భ్యః పృథివీ । పృథివ్యా ఓషధయః । ఓషధీభ్యోఽన్నమ్ । అన్నాత్పురుషః । స వా ఏష**

మేతత్కర్మారంభాయైతత్కర్మఫలభోగాయేత్యాది క్షేత్రయాథాత్మ్యవేదిత్వేన । ఏతచ్చ ఏతదవయవశ స్సంఘాతరూపేణ చ *ఇదమహం వేద్మీతి యో వేత్తీతి భాష్యేణ *యోఽస్యాత్మనః కారయితేతి మనువచనేన చ జ్ఞాపితమ్ । ఏవ ముపద్రష్టృత్వమపి జీవస్య స్వశరీరమాత్రం ప్రతి, పరమాత్మనస్తు సర్వచేతనాచేతనాన్ ప్రతీత్యుభయోరప్యుపద్రష్టృత్వ మవిరుద్ధమ్ । అతో న కస్యాపి ప్రమాణస్య విరోధ ఇతి భావః । స్వరూపవైవిధ్యస్య ఛన్దోభిరితి బహువచనేనైవ లాభాత్ వివిధశబ్దః ప్రకృతప్రతిపాద్యప్రకారవైవిధ్యపర ఇత్యభిప్రాయేణాహ - **పృథగ్విధై**రితి । పృథగ్భూతాః విధాః ప్రతిపాద్యప్రకారా యేషామితి విగ్రహః । ఆమ్నాయశ్ఛన్దసాం దణ్డః ఇత్యాదిప్రయోగానుసారేణ ఛన్దశ్శబ్దో వేదపరః; న తు గాయత్ర్యాదిపర ఇత్యభిప్రయన్నాహ - **ఋగ్యజు**రితి । పృథక్ఛబ్దస్య ఋషిభిరుక్తాత్పృథక్త్వపరత్వభ్రమవ్యుదాసాయ అధ్యాహారానుషఙ్గాభ్యాం యోజయతి - **దేహాత్మనోః స్వరూపం పృథగ్గీతమి**తి । పరస్పరవిలక్షణం గీతమిత్యర్థః*తద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభావరా అర్పితాః ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేర్పితాః (కౌ.3.9) *ఏష మ ఆత్మాన్తర్హృదయే...ఏతమితః ప్రేత్యాభిసంభావితాస్మి (ఛాం.3.14.4),* దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యన్తరో

క్షేత్రాన్నిగురించిన సమస్తాన్నీ తెలిసినవాడుగనుకనే పరమాత్మ క్షేత్రజ్ఞుడు అనబడుతున్నాడన్నది వెనుక ఎత్తుకొనబడ్డ మనువచనంలో స్పష్టంగాచూపబడింది. ఈవిధంగా తనశరీరాన్ని చూస్తున్నవాడుగనుక జీవుడినికూడా ఉపద్రష్ట అని గీతలో చెప్పటంలో తప్పు లేదు. పరమాత్మకూడా సమస్తచేతనాచేతనాలనీ చూస్తూంటాడు గనుక పైంగిరహస్యంలో అతడిని ఉపద్రష్ట అనిచెప్పటంలోనూ దోషంలేదు. అందువల్ల ఇక్కడ భాష్యానికి ఏ ప్రమాణ–విరోధమూలేదని గ్రహించవలెను. (**ఛన్దోభిర్వివిధైః పృథక్**) పలువిధాలైన ఋక్, యజుస్, సామ, అథర్వవేదవాక్యాల చేతకూడా దేహాత్మల స్వరూపం వేరువేరుగా గానం చేయబడింది. 'వివిధ'శబ్దం వివరించే ప్రకారాలు అనేకవిధాలైనవి అని చూపుతోంది. ఛన్దశ్శబ్దాన్ని గాయత్ర్యాది ఛందస్సులుగా చెప్పటం ఇక్కడ కుదరదు గనుక, "**ఛాదయతి ఇతి ఛన్దః**" (అర్థమును కప్పియుంచి చెప్పటంచేత ఛందస్(కప్పునది) అనబడుతున్నది వేదం) అనే వ్యుత్పత్తిచేతకూడా "**ఆమ్నాయ శ్ఛందసాం దణ్డః** ఇత్యాది ప్రయోగాలనబట్టి కూడా ఇక్కడ వేదాన్ని చెప్పుతున్నదనే చెప్పటం తగినది. "**పృథక్**" అనే శబ్దానికి "ఋషులచేత చెప్పబడినదానికంటే వేరుగా"అని అర్థాన్ని గ్రహించటం కుదరదు గనుక, కొన్నిపదాలని అధ్యాహరించుకొని "దేహాత్మల స్వరూపం వేరువేరుగా వివరింపబడుతుంది" అని అర్థం గ్రహించబడింది. దేహాత్మలు ఒకదానితో ఒకటి వేరువేరు అయినవిగా పాడబడినవి అని తాత్పర్యం. అలా చూపించిన వేదవాక్యాలు – మొదట యజుర్వేదవాక్యం ఒకదాన్ని చూద్దాం. "**తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశ స్సంభూతః, ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః అగ్నేరాపః అద్భ్యః పృథివీ, పృథివ్యా ఓషధయః ఓషధీభ్యోన్నమ్, అన్నాత్పురుషః స వా ఏష పురుషోఽన్నరసమయః**" (తై.ఆనం) (అట్టి ఈ పరమాత్మనుండి ఆకాశము సృష్టింపబడినది ఆకాశమునుండి వాయువును, వాయువునుండి అగ్నియు, అగ్నినుండి జలము జలమునుండి పృథివి(భూమి)యు సృష్టింపబడినవి. భూమినుండి ఓషధులు(ధాన్యములు) సృష్టములగుచున్నవి. ఓషధుల(ధాన్యముల)నుండి అన్నము సృష్టమైనది. అన్నమునుండి జీవశరీరము సృష్టమగుచున్నది. ఈ శరీరముతోనున్న జీవుడు అన్నరసమునుండి పుట్టినవాడేగదా!)అని దేహస్వరూపమును చెప్పి అందులో ఉన్నదని ప్రాణమయమనబడు ప్రాణమును, దానికంటెను సూక్ష్మముగానున్న మనోమయమనబడు మనస్సునుచెప్పి **తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్ అన్యోన్తర ఆత్మా విజ్ఞానమయాత్**" అని ఈ మనోమయముకంటె సూక్ష్మమైన విజ్ఞానమయుడు అనబడు జీవుని స్వరూపమును చెప్పి, ఈ విజ్ఞానమయుడైన జీవునికిని అంతర్యామిగానున్నవాడై ఇతడికంటెను వేరైన ఆనందమయుడైన పరమాత్మ "**తస్మాద్వా ఏతస్మా ద్విజ్ఞానమయాత్ అన్యోన్తర ఆత్మా ఆనన్దమయః**" అని చెప్పబడినాడు. ఇది యజుర్వేదమందున్న ఒక మహావాక్యము. ఇట్లే ఋగ్వేదములోను, సామవేదములోను, అథర్వవేదములోనూ, అచ్చటచ్చట శరీరము, జీవుడు వేరైనవనియు, ఆ రెండునూ బ్రహ్మశరీరమని చాల స్పష్టముగా చెప్పబడినది. వాటిలో కొన్ని – **తద్యథా రథస్యారేషునేమి రర్పితాః నాభావరా అర్పితాః ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః**

**పురుషో ऽన్నరసమయః (ఆ.1) ఇతి శరీరస్వరూపమభిధాయ తస్మాదనన్తరం ప్రాణమయం తస్మాచ్చానన్తరం మనోమయ మభిధాయ *తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్। అన్యోऽన్తర ఆత్మా విజ్ఞానమయః ఇతి క్షేత్రజ్ఞస్వరూపమభిధాయ, తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ । అన్యోऽన్తర ఆత్మాऽऽనన్దమయః ఇతి క్షేత్రజ్ఞస్యాప్యన్తరాత్మతయా ఆనన్దమయః పరమాత్మాऽభిహితః । ఏవమృక్సామాథర్వసు చ తత్ర తత్ర**

హ్యాజః । అప్రాణో హ్యమనాశ్శుభ్రో హ్యక్షరాత్పరతః పరః (ము.2-1-2), *సకారణం కరణాధిపాధిపః (శ్వే.6.9), భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి (శ్వే.1.9) ఇత్యాదికమభిప్రేత్యాహ - **ఏవమృక్సామాథర్వస్వితి**। *బ్రహ్మసూత్రేత్యత్ర లుప్తషష్ఠ్యర్థస్సమ్బన్ధః ప్రతిపాదకత్వమిత్యభిప్రేత్య *సూత్రపదైరిత్యత్ర షష్ఠీసమాసభ్రమం వారయతి - **బ్రహ్మప్రతిపాదనసూత్రాఖ్యైః పదై**రితి । ఫలితమాహ - **శారీరకసూత్రై**రితి । **హేతుయుక్తై**రితి - హేతుప్రతిపాదకై రిత్యర్థః కర్మణి క్తాశ్రయణే ప్రయోజనాభావాద్విశేషతో నిశ్చితం యేషామితి భావే క్తం బహువ్రీహిం చాభిప్రేత్యాహ - **నిర్ణయాన్తై**రితి । నిర్ణయఫలకైరిత్యర్థః **న వియదశ్రుతేరిత్యారభ్యే**త్యనేన *అస్తి తు(2.3.2) ఇత్యాదికం సూత్రషట్కమ్,

**ప్రాణే(ష్వ)ర్పితాః** (కౌషీతక. 3. 9) (ఏ విధంగా చక్రంతాలూకు ఆకులలో దాని నేమి(వలయం)అల్లబడియున్నదో, దాని ఆకులు దాని ఇరుసులో అల్లబడినవో అదే విధముగా ఈ పంచభూతములతో చేయబడిన శరీరము జ్ఞానమయుడైన జీవాత్మతో అల్లబడియున్నది. ఆ జీవుడు ప్రాణమనబడు పరమాత్మయందు అల్లబడియున్నాడు.) 2. **ఏష మ ఆత్మా అన్తర్హృదయే...ఏతమితః ప్రేత్య అభిసంభవితాస్మి**"(ఛాం. 3. 14. 4) (నాయొక్క హృదయములో నుండి, నాకు అంతరాత్మగా నున్నవాడితడే. ఈలోకమునుండి తొలగి మోక్షము పొందునప్పుడు ఇతడినే చేరుదును.) 3. **దివ్యో హ్యమూర్తః పురుషః స బాహ్యాభ్యన్తరో హ్యజః । అప్రాణో హ్యమనాశ్శుభ్రో హ్యక్షరాత్పరతః పరః** (ముం. 2. 1. 2) (పరమపదమందుండువాడై, కంటితో చూడబడసాధ్యము కానివాడై సమస్తమందును లోపలను, బయటనుకూడ వ్యాపించియున్నవాడై గొప్ప తేజస్సు గలవాడై మూలప్రకృతికంటెను గొప్పవాడైన జీవునికంటెను మీది(గొప్ప)వానిగా నున్నవాడు పరమపురుషుడు). 4. "**స కారణం కరణాధిపాధిపః**"(శ్వే. 6-9)(ఆ పరమాత్మ ఇంద్రియములను నియమించు జీవునికిని అధిపుడై, కారణమైయున్నవాడు), **భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వాజుష్టస్తతస్తేనామృతత్వమేతి**(శ్వే. 1-9)( అనుభవింప బడునదైన అచేతనమును, దానిని అనుభవించువాడైన జీవునిని, రెండింటిని నియమించువాడైన పరమాత్మను తెలుసుకొని ఆపరమాత్మచే కటాక్షింపబడి జీవుడు మోక్షమును పొందుచున్నాడు) అనునవి. ఇట్లు వేదములును, దానిని వివరించుటకున్న ఋషులును చిదచిదీశ్వరతత్త్వత్రయముల భేదమునే దృఢపరచుచున్నారు అని చూపబడినది. ఇక శ్లోకపు ఉత్తరఖండంచేత బ్రహ్మసూత్రాలవల్లకూడా ఈ విషయమే నిర్ణయింపబడిందని చూపుతున్నాడు. (**బ్రహ్మసూత్రపదైశ్చైవ**) బ్రహ్మాన్ని గురించిచెప్పే సూత్రాలనే పదాలతోకూడా ఈవిషయమే ఎన్నోవిధాలుగా చెప్పబడింది. "**శారీరకమీమాంస**" అని ప్రసిద్ధమైన బ్రహ్మసూత్రాల్లో కూడా ఇది చెప్పబడిందన్న మాట. ఈ బ్రహ్మసూత్రాలు ఎటువంటివి అనేవిషయాన్ని రెండు పదాలతో వివరిస్తున్నారు – (**హేతుమద్భిః**) హేతువులతో ఉన్నవాటితో. నిర్ణయించే అర్థాలకి హేతువుని చూపేవాటితో అన్నమాట. (**వినిశ్చితైః**) "**విశేషతో నిశ్చితం యేషాం తైః**" అనే వ్యుత్పత్తిచేత విశేషమైన నిర్ణయాన్ని గలవాటితో అని అర్థం అన్నమాట. పూర్వపక్షాలైన ఆక్షేపాలని చూపించి సిద్ధాంతాలైన నిర్ణయాలని చేసేవాటితో అన్నమాట. అవేవంటే – 1. (పూ.సూ) **న వియదశ్రుతేః** (2. 3. 1) (ఆకాశము సృష్టింపబడటం లేదు; (సృష్టింపబడటాన్ని తెలియజేసే) శ్రుతి లేనందున) అని ప్రారంభించి, 2.(సి.సూ)"**అస్తి తు**"(2. 3. 2) (ఆకాశానికి ఉత్పత్తి ఉన్నది), 3.(పూ.సూ) **గౌణ్యసంభవాత్ శబ్దాచ్చ**" (2. 3. 3) (అగ్నిని మొదట సృష్టించినట్లు చెప్పటం) కుదరదు గనుకను, (వికారంలేనిది ఆకాశం అనే) శ్రుతిచేతకూడా (ఆకాశానికి ఉత్పత్తిని చెప్పే శ్రుతి) ముఖ్యమైనది కాదు) 4. (పూ.సూ) "**స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్**" (బ్ర.సూ. 2. 3. 4) (ఆకాశవిషయంలో గౌణంగా ప్రయోగింపబడిన 'సంభూతః' అనే శబ్దం)ఒక్కదానికే (అగ్ని మొదలైన విషయాల్లో అనుషంగం చేసినప్పుడు ముఖ్యప్రయోగం) కావచ్చును; (ఒకే ప్రకరణంలో

**క్షేత్రక్షేత్రజ్ఞయోః పృథగ్భావస్తయోర్బ్రహ్మాత్మకత్వం చ సుస్పష్టం గీతమ్ । బ్రహ్మసూత్రపదైశ్చైవ - బ్రహ్మప్రతిపాదనసూత్రాఖ్యైః పదైః శారీరకసూత్రైః, హేతుమద్భిః - హేతుయుక్తైః, వినిశ్చితైః - నిర్ణయాన్తైః ; న వియదశ్రుతేః (2,3,1) ఇత్యారభ్య క్షేత్రప్రకారనిర్ణయ ఉక్తః, *నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః (2.3.18) ఇత్యారభ్య (*జ్ఞోత ఏవ(2.3.19)) ఇత్యాదిభిః) క్షేత్రజ్ఞయాథాత్మ్యనిర్ణయ ఉక్తః; *పరాత్తు**

---

*ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః (2.3.8), *తేజోఽతస్తథా హ్యాహ (10), *ఆపః(11),* పృథివీ(12) ఇతి సూత్రచతుష్టయం చ వివక్షితమ్ । **ఉక్త** ఇతి - అనేనాకాశాదీనాముత్పత్తికథనేన తత్సంఘాతాత్మకక్షేత్రయాథాత్మ్యముక్తప్రాయమితి భావః। నాత్మా శ్రుతేరిత్యారభ్యేత్యనేన *జ్ఞోఽత ఏవ(2.3.19), *ఉత్క్రాన్తిగత్యాగతీనాం, *స్వాత్మనా చోత్తరయోః, *నాణురతత్ శ్రుతేరితి చేన్నేతరాధికారాత్, *స్వశబ్దోన్మానాభ్యాం చ, *అవిరోధశ్చన్దనవత్, *అవస్థితివైశేష్యాదితి చేన్నాభ్యుపగమాద్ధృది హి, *గుణాద్వాలోకవత్, *వ్యతిరేకో గన్ధవత్తథా చ దర్శయతి, *పృథగుపదేశాత్, *తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్, *యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్, *పుంస్త్వాదివత్త్వస్య సతోఽభివ్యక్తియోగాత్, *నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గోఽన్యతరనియమో వాఽన్యథా, *కర్తా శాస్త్రార్థవత్త్వాత్, *ఉపాదానాద్విహారోపదేశాచ్చ,*వ్యపదేశాచ్చ క్రియాయాం న చేన్నిర్దేశవిపర్యయః, *ఉపలబ్ధివదనియమః, *శక్తివిపర్యయాత్, *సమాధ్యభావాచ్చ, *యథాచ తక్షోభయథా, *పరాత్తు

---

గౌణంగానూ, ముఖ్యంగానూ కూడా ప్రయోగింపబడే)బ్రహ్మశబ్దంవలె. 5. (సి.సూ) "**ప్రతిజ్ఞాఽహానిః అవ్యతిరేకాత్**" (2.3.5) (బ్రహ్మాన్ని తెలుసుకొన్నట్లైతే అన్నింటినీ తెలుసుకొన్నట్లు అవుతుంది అనే) ప్రతిజ్ఞకి హానిలేకపోవటం (ఆకాశమూ, బ్రహ్మకార్యం అవటానికి ఉపకరించేటట్లు బ్రహ్మంకంటే) వేరైనదికాకుండా ఉండటంవల్లనే అవుతుంది) 6. (సి.సూ) "**శబ్దేభ్యః**" (బ్ర.సూ. 2.3.6) (సృష్టికి పూర్వం బ్రహ్మం ఒక్కటే ఉండెను అని చెప్పే) వేదశబ్దాలవల్లకూడా ఆకాశానికి ఉత్పత్తి ఉన్నదని స్పష్టమౌతోంది) 7. (సి.సూ) "**యావద్వికారం తు విభాగో లోకవత్**" (బ్ర.సూ. 2.3.7) (ఆకాశం మొదలైన) సమస్తకార్యవస్తువులకీ ఉత్పత్తి (శ్రుతిలో చెప్పబడే ఉన్నది) (తేజస్సు మొదలైన కొన్నింటిని గురించిచెప్పటం)లోకంలోవలెనే, 8.(సి.సూ)"**ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః**" (బ్ర.సూ. 2.3.8) (దీనిచే వాయువున్నూ (ఉత్పత్తిగలదని) వివరింపబడినది), 9.(పూసూ) "**తేజోఽతస్తథా హ్యాహ**" (బ్ర.సూ. 2.3.10) (అగ్నితత్త్వం దానికంటె ముందరి తత్త్వమైన వాయువునుంచే (పుట్టింది) (శ్రుతి) అలాగే చెప్పుతున్నది గదా!). 10. (పూ.సూ) "**ఆపః**" (2.3.11) (జలతత్త్వంకూడా (దానికంటె ముందరిదైన అగ్నినుంచే పుట్టింది); (శ్రుతి) అలాగే చెప్తోంది గదా!). 11. (పూ.సూ) "**పృథివీ**" (2.3.12) (పృథివీతత్త్వంకూడా (దానికంటె ముందరి తత్త్వమైన జలతత్త్వంనుంచే పుట్టింది) (శ్రుతి) అలాగే చెప్పుతున్నది గదా!) అనే పదకొండు సూత్రాలచేత క్షేత్రం అనబడే అచిత్తుతాలూకు గుణాలు నిర్ణయింపబడ్డాయి. ఈ సూత్రాలలో ఆకాశం మొదలైనవాటి ఉత్పత్తిని చెప్పటంచేత వాటి చేర్తిగా ఉన్న క్షేత్రాన్ని గురించిన యథార్థజ్ఞానం చెప్పబడినది. ఇక 1. (సి.సూ) "**నాత్మా శ్రుతేః నిత్యత్వాచ్చ తాభ్యః**"(2.3.18) (ఆత్మ సృష్టింపబడటమనేదిలేదు, శ్రుతి అట్లా చెప్పటంవల్లనూ, ఆ శ్రుతులనించే ఆత్మ నిత్యమైనది అని తెలియటం వల్లనూ) 2. (సి.సూ) "**జ్ఞోత ఏవ**" (2.3.19) (శ్రుతులవలన ఆత్మ జ్ఞానంగలదిగానే ఉన్నదని (తెలుస్తున్నది)), 3.(సి.సూ) "**ఉత్క్రాన్తి గత్యాగతీనాం**" (2.3.20) ((శరీరంలోంచి)మీదికి వెళ్తున్నప్పుడున్నూ, (లోకాంతరాలకి) వెళ్ళటమూ, (లోకాంతరాలనుంచి) వెనకకి తిరిగిరావటమూ (జీవుడికి శ్రుతుల్లో) చెప్పబడటంచేత (ఆత్మ అణువే)), 4.(సి.సూ) "**స్వాత్మనా చ ఉత్తరయోః**" (2.3.21) (గతి, ఆగతి అనే తరువాతి రెండూ తన ఆత్మస్వరూపంచేతనే (జరగవలసినవి గనుక ఆత్మ అణువు అని నిశ్చయం)) 5. (సి.సూ) "**నాణురతచ్ఛ్రుతేరితి చేన్న ఇతరాధికారాత్**" (2.3.22) (అణుత్వంకంటేవేరైన విభుత్వం శ్రుతిలో జీవుడికి చెప్పబడిందిగనుక (జీవుడు) అణువుకాడు అన్నట్లైతే, జీవుడికంటే వేరైన పరమాత్మనిగురించిన ప్రస్తావమున్నందున ఆ విభుత్వం జీవుడికిచెప్పినది కాదు). 6. (సి.సూ) "**స్వశబ్దోన్మానాభ్యాం చ**"(2.3.23) (జీవుడిని గురించి) అణుశబ్దంకూడా (అణువస్తువును) తీసుకొని దాని పరిమాణం (శ్రుతిలో) చెప్పబడటంవల్లకూడా (జీవుడు అణువే). 7. (సి.సూ) "**అవిరోధ శ్చన్దనవత్**" (2.3.24)

***తచ్ఛ్రుతేః (2.3.40) ఇతి భగవత్ప్రవర్త్యత్వేన భగవదాత్మకత్వముక్తమ్ । ఏవం బహుధా గీతం క్షేత్రక్షేత్రజ్ఞయాథాత్మ్యం మయా సంక్షేపేణ సుస్పష్టముచ్యమానం శృణ్విత్యర్థః ॥ 4 ॥***

తచ్ఛ్రుతేః(40) ఇత్యన్తం సూత్రజాతమభిప్రేతమ్ । **ఇత్యారభ్య జ్ఞేత ఏవేత్యాదిభి**రితి పాఠే త్వాది- శబ్దేనైతద్వివక్షితమ్ । **భగవత్ప్రవర్త్యత్వేనే**తి చేతనం ప్రతి నియమేన నియామ్యద్రవ్యత్వస్య శరీరక్షణత్వాదితి భావః । శ్రుత్యాదిభిః ప్రతిపాదితస్యైవ క్షేత్రక్షేత్రజ్ఞయాథాత్మ్యస్య జ్ఞాతుం శక్యత్వాత్ త్వత్తః కిమర్థం శ్రోతవ్యమిత్యాశఙ్కాపరిహారాయ పూర్వోక్తం *తత్సమాసేన మే శృణు(3) ఇత్యేదత్ర సంగమయ్య తత్తాత్పర్యమాహ - **ఏవం బహుధా గీత**మిత్యాది।

(దేహంతాలూకు ఒక భాగంలోనున్న) చందనం (దేహం అంతా ఉండటాన్ని తెలుపటం)వలె విరోధంలేదు), 8. (సి.సూ) "**అవస్థితివైశేష్యాదితి చేన్న అభ్యుపగమాత్ హృది హి**" (2.3.25) (చందనపు పొడి)దేహంలో ఒకచోట ఉండటంవల్ల (దేహం అంతా సుఖాన్ని కలిగించటంలో లోటు లేదు, కాని జీవుడు అలా కాదుగదా) అంటే, ఈ ఆక్షేపం కుదరదు, (జీవుడికి దేహంతాలూకు ఒకభాగంలో ఉండటం) అంగీకరించబడినందున, హృదయంలోగదా (జీవుడికి ఉండటం చెప్పబడుతోంది)) 9. (సి.సూ) "**గుణాద్వా ऽऽలోకవత్**" (2.3.26) ((సూర్యుడు మొదలైనవాటి) కిరణాలవలె గుణమైన జ్ఞానంవల్ల (జీవుడు దేహమంతా వ్యాపించి ఉంటున్నాడు). 10. (సి.సూ) "**వ్యతిరిక్తో గన్ధవత్ తథా చ దర్శయతి**" (2.3.27) (వాసనకి (దానినిగల పృథివికంటే భేదం సిద్ధించటం)వలె, (ధర్మభూత- జ్ఞానానికి దాన్నిగల ఆత్మకంటే) భేదం (సిద్ధిస్తున్నది) (శ్రుతికూడా) ఆవిధంగానే చూపుతున్నది), 11. (సి.సూ) "**పృథగుపదేశాత్**" (2.3.28) ((ఆత్మకంటే జ్ఞానాన్ని) వేరుగా ఉపదేశించటంచేత (జ్ఞానానికి ఆత్మకంటే భేదం సిద్ధం)) 12.(సి.సూ) "**తద్గుణసారత్వాత్ తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్**" (2.3.29) (జ్ఞానగుణాన్ని సారంగాగలదిగనుకనే (ఆత్మ) జ్ఞానమని చెప్పబడుతోంది. సర్వజ్ఞుడైన పరమాత్మ (ఆనందగుణాన్ని సారంగా గలవాడైనందున ఆనందం అని చెప్పబడటం)వలె) 13. (సి.సూ) "**యావదాత్మభావిత్వాచ్చ న దోషః తద్దర్శనాత్**" (2.3.30) ((ఆత్మను జ్ఞానమని చెప్పటంలో) దోషం లేదు. (నిత్యధర్మమైన గోత్వాదులతో పశువు మొదలైనవి 'గో' ఇత్యాది శబ్దాలచేత) ప్రయోగింపబడటం కనబడుతున్నందున), 14. (సి.సూ) "**పుంస్త్వాదివత్ త్వస్య సతోऽభివ్యక్తియోగాత్**" (2.3.31) ((ఎల్లప్పుడూ ఆత్మలో) ఉన్న ఈ ధర్మభూతజ్ఞానానికి పుంస్త్వం మొదలైనవాటి (మనుష్యుడికి ఒకప్పుడు బయట పడినట్లు) (జాగృదవస్థ మొదలైన కొన్ని అవస్థలలో) జ్ఞానవైశద్యం కలగటం ఉంటుంది గనుక, (ఆత్మకి జ్ఞానం నిత్యధర్మమే)) 15. (సి.సూ.) "**నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసఙ్గోऽన్యత్ర నియమో వాన్యథా**" (2.3.32) (ఆత్మను ఎప్పటికీ పూర్ణమైనదిగాను, జ్ఞానమాత్రమైనదిగానూ అంగీకరించే పక్షంలో ఆత్మనిగురించిన జ్ఞానం, అజ్ఞానం ఎప్పుడూ కలుగుతూండవలసి వస్తూంటుంది. లేక ఆ జ్ఞానం, అజ్ఞానం అనే రెండింటిలో ఏదో ఒకటి ఎప్పుడూ కలుగుతూనే ఉండితీరాలి), 16. (సి.సూ) **కర్తా శాస్త్రార్థవత్త్వాత్**" (2.3.33) (శాస్త్రం ప్రయోజనంగలదిగా ఉండాలి గనుక, ఆత్మ కర్తగా కూడా ఉన్నాడు) 17. (సి.సూ) "**ఉపాదానాత్ విహారోపదేశాచ్చ**" (2.3.34) (శరీరేంద్రియాల) తోనే (జీవుడు) సంచరిస్తాడని ఉపదేశించటంచేతనూ (జీవుడే కర్త)); 18.(సి.సూ)"**వ్యపదేశాచ్చ క్రియాయాం నచేన్నిర్దేశవిపర్యయః**" (2.3.35) (లౌకిక, వైదిక)క్రియలలో (కర్తగా) చెప్పటంచేతను (జీవుడే కర్త) (విజ్ఞానశబ్దంచేత ఆత్మని) చెప్పలేదే అంటే (విజ్ఞానేన అని) విభక్తిని మార్చి ఉండవలసింది) 19.(సి.సూ)."**ఉపలబ్ధివదనియమః** (2.3.36) (వెనుకటి అధికరణంలో చివరి(2.3.32)సూత్రంలో చెప్పబడిన)ఉపలబ్ధివలె (కర్మఫలభోగంలో) నియమంలేకపోతుంది), 20.(సి.సూ) "**శక్తివిపర్యయాత్**"(2.3.37) (ప్రకృతికి కర్తృత్వాన్ని అంగీకరిస్తే, దానికే భోక్తృత్వశక్తినికూడా ఒప్పుకొనవలసివస్తుందిగనుక, ఆత్మకి) భోక్తృత్వశక్తి లేకపోతుంది; 21. (సి.సూ) "**సమాధ్యభావాచ్చ**"(2.3.38)((మోక్షసాధనభూతమైన సమాధి కుదరదుగనుకనూ) ఆత్మయే కర్త); 22. (సి.సూ) "**యథా చ తక్షోభయథా**"(2.3.39)((ఆత్మ కర్తగా ఉంటేనే) వడ్రంగివలె (ఇష్టముంటే పనిచేస్తాడు; లేకపోతేచెయ్యడు అనే) రెండువిధాలైనవ్యవస్థకూడా (కుదురుతుంది), 23.(సి.సూ) "**పరాత్తు తచ్ఛ్రుతేః**" (2.3.40) ((జీవుడియొక్క) ఆ కర్తృత్వమో అన్నట్లైతే, పరమాత్మచేతనే కలుగుతున్నది శ్రుతి అలా చెప్పటంవల్ల) అనే ఈ 23 సూత్రాలవల్ల

మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్తమేవ చ ।
ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః ॥ 5 ॥
ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనాధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్ ॥ 6 ॥

**భా. మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్తమేవ చేతి క్షేత్రారమ్భకద్రవ్యాణి; పృథివ్యప్తేజో వాయ్వాకాశా మహాభూతాని, అహంకారో భూతాదిః, బుద్ధిర్మహాన్, అవ్యక్తం ప్రకృతిః; ఇన్ద్రియాణి**

---

క్షేత్రక్షేత్రజ్ఞయాథాత్మ్యస్య శ్రుత్యాదిభిరతివిస్తరేణ బహుధా గీతత్వాత్కిఞ్చిత్‌జ్ఞేన స్పష్టమవగన్తుమశక్యత్వాత్సర్వజ్ఞేన మయా సంక్షేపేణ సుస్పష్టముచ్యమానం తచ్ఛ్రోతవ్యమితి భావః । 4

5,6 తా. ॥ *తత్క్షేత్రం యచ్చ యాదృక్చేత్యాదౌ *యచ్చేతి ప్రతిజ్ఞాతస్య *మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్తమేవ చేత్యేతత్ప్రతిపాదకమిత్యభిప్రాయేణాహ – **మహాభూతానీత్యారభ్య ఇతి క్షేత్రారమ్భకద్రవ్యాణీ**తి । భూతశబ్దస్య సశరీరచేతనాదావపి ప్రయోగాత్ తద్భ్రమవ్యుదాసాయ ప్రకృతోపయుక్తమర్థమాహ – **పృథివ్యప్తేజ** ఇతి । అహఙ్కారశబ్దస్య త్రివిధాహఙ్కారవాచిత్వే౽పి సాత్త్వికాహఙ్కారస్య ఇన్ద్రియారమ్భకత్వాత్ రాజసస్యోభయా-నుగ్రాహకత్వాత్ తామసపరత్వ మాహ – **అహఙ్కార** ఇతి । బుద్ధిశబ్దస్యాధ్యవసాయపరత్వ భ్రమవ్యుదాసాయాహ –

---

క్షేత్రజ్ఞుడైన జీవుడిని గురించిన యథార్థజ్ఞానం నిర్ణయించబడింది. "పరాత్తు తచ్ఛ్రుతేః" అనే సూత్రంలో జీవుడు పరమాత్మకి శరీరమై, అంతర్యామియైన ఆయనచేత ఎప్పుడూ నియమింపబడుతూండేవాడు అని చూపబడింది. ఈ విధంగా వేదాలచేతనూ, ఋషులచేతనూ, బ్రహ్మసూత్రాలచేతనూ, క్షేత్రక్షేత్రజ్ఞులను గురించిన యథార్థజ్ఞానం చాల విరివిగా బహుముఖాలుగా గానంచేయబడినందువల్ల అల్పజ్ఞానంగల నీచేత వాటిని స్పష్టంగా తెలుసుకొనటం సాధ్యంకాదు. కనుక సర్వజ్ఞుడినైన నేను ఇక్కడ వాటినిగురించి సంగ్రహంగానూ, చాలా స్పష్టంగానూ చెప్పబోవటాన్ని నువ్వు వినుమా అని వెనుకటి శ్లోకంతో కలిపి అర్థం చెప్పుకొనవలెను. 4.

**5,6 ప్రతిపదార్థం–** **మహాభూతాని**= పంచభూతములు, **అహఙ్కారః**= (వాటికి కిరణమైన) భూతాది, **బుద్ధిః**= (దానికి కారణమైన) మహాన్, **అవ్యక్తమ్ ఏవ చ**= (దానికి కారణమైన మూలప్రకృతి, **దశ ఏకం చ ఇన్ద్రియాణి**= అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, వీటిని నియమించే మనస్సు, ఇట్లా మొత్తం పదకొండు ఇంద్రియాలున్నూ, **పఞ్చ ఇన్ద్రియగోచరాః చ** = శబ్దస్పర్శరూపరసగన్ధములు అనబడే అయిదు విషయాలున్నూ, **ఇచ్ఛా**= కోరిక, **ద్వేషః**= ద్వేషము, **సుఖం**=సుఖం, **దుఃఖం**= దుఃఖమూ **చేతనాధృతిః సఙ్ఘాతః**=(సుఖదుఃఖాలని అనుభవించటానికీ, భోగమోక్షాలను సాధించటానికీ) జీవుడికి ఆధారంగా ఉండే భూతసమూహం, **ఏతత్**= ఇవన్నీ **సవికారం**= కార్యాలతోచేరిన **క్షేత్రం**= క్షేత్రమని **సమాసేన**=సంగ్రహంగా **ఉదాహృతమ్**= చెప్పబడినది.

వ్యా. క్షేత్రక్షేత్రజ్ఞులని గురించిన యాథాత్మ్యజ్ఞానాన్ని సంగ్రహంగా చెప్పటానికి ప్రారంభించినవాడై, ఈ రెండు శ్లోకాల్లో క్షేత్రమనబడే అచేతనంగురించిన యథార్థజ్ఞానాన్ని సంగ్రహంగా చెప్తున్నాడు. (**మహాభూతాని అహఙ్కారః బుద్ధిః అవ్యక్తం ఏవ చ**) భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము అని చెప్పబడే మహాభూతాలూ, వాటికి కారణమైన భూతాది అనబడే అహంకారమున్నూ, దానికి కారణమైన అవ్యక్తం అనబడే మూలప్రకృతిన్నీ. దీనివల్ల క్షేత్రం అనబడే శరీరానికి కారణమైన ద్రవ్యాలు ఎత్తుకోబడ్డాయి. మూడవ శ్లోకంలో "యచ్చ" అని చెప్పినదాని వివరణం ఇది. భూతశబ్దం జీవరాసులు మొదలైనవాటినికూడా చెప్పినప్పటికీ, శరీరానికి కారణమైన వస్తువులని చెప్పే ప్రకరణం గనుక, అయిదు మహాభూతాలనే ఇక్కడ మహాభూతశబ్దంచేత చెప్పబడుతున్నాయని గ్రహించటమే సరియైనది. ఆవిధంగా అహంకారశబ్దంకూడా దేహాత్మాభిమానం మొదలైనవాటిని చెప్పేదైనా, ప్రకరణానుసారంగా భూతాలకి కారణం కావటంచేతనూ, రాజసాహంకారం, సాత్త్విక, తామసాహంకారాలు

***దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరా ఇతి క్షేత్రాశ్రితాని తత్త్వాని; శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణాని పఞ్చ జ్ఞానేన్ద్రియాణి, వాక్పాణిపాదపాయూపస్థాని పఞ్చ కర్మేన్ద్రియాణీతి, తాని దశ, ఏకమితి మనః,***

బుద్ధిర్మహానితి । అవ్యక్తశబ్దస్య *అవ్యక్తమక్షరే లీయతే (సు.2)ఇత్యుక్త్యావ్యక్తపరత్వే తత్కారణమపి వక్తవ్యం స్యాదిత్యభిప్రయంస్తద్వ్యాచష్టే - **అవ్యక్తం ప్రకృతి**రితి । *ఇన్ద్రియాణి దశైకం చేత్యాదికం *యాదృక్చేతి ప్రతిజ్ఞాతస్య ప్రతిపాదకమిత్యభిప్రాయేణాహ - **ఇన్ద్రియాణి దశే**త్యారభ్య **ఇతి క్షేత్రాశ్రితాని తత్త్వానీ**తి । ఇన్ద్రియాణామేకాదశత్వ వ్యక్తీకరణాయ తద్గోచరా ఇత్యుక్తపఞ్చసంఖ్యా- స్పష్టీకరణాయ చ *త్వక్చక్షుర్నాసికా జిహ్వా శ్రోత్రమత్ర చ పఞ్చమమ్ । శబ్దాదీనామవాప్త్యర్థం బుద్ధియుక్తాని (వై) చ ద్విజ । పాయూపస్థౌ కరౌ పాదౌ వాక్చ మైత్రేయ పఞ్చమీ । విసర్గశిల్పగత్యుక్తి కర్మ తేషాం చ కథ్యతే । ఏకాదశం మనశ్చాత్ర (వి.1.2.48,49) ఇతి పరాశరోక్త్యనుసారేణ తాని ఇన్ద్రియార్థాంశ్చ విశేషతః కథయతి -శ్రోత్రత్వగిత్యాదినా । *ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖమిత్యేతత్ *యద్వికారీత్యుక్తస్య

రెండింటికీ వాటివాటి కార్యోత్పత్తికి ఉపకరించేదే కావటంవల్లనూ, పంచభూతాలకీ కారణమై అందుచేతనే "**భూతాది**" అనబడే తామసాహంకారమే ఇక్కడ అహంకారశబ్దంచేత చెప్పబడుతున్నదని గ్రహించాలి. అదేవిధంగా, **బుద్ధి**శబ్దంకూడా ఆధారమైన, తగినటువంటి జ్ఞానాన్ని చెప్పేదే అయినా, ఇక్కడ ప్రకరణానుసారంగా, ఆ జ్ఞానాన్ని పోషించటంచేత బుద్ధి అనబడేదై, అహంకారానికి కారణమైన **మహాన్** అనే తత్త్వాన్నే చెప్తుంది.'**అవ్యక్త**'శబ్దం ఇంద్రియాలకి విషయాంకాలేని ఎన్నో వస్తువులని చెప్పేదైనా, ఈ ప్రకరణానుసారంగా, ఇక్కడ మహాన్‌కి కారణమైన మూలప్రకృతిని చెప్తోంది. అందులోనూ, "**అవ్యక్తమక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే, తమః పరే దేవ ఏకీ భవతి**" (సుబాల. 2) (మహాన్‌కి కారణమైన అవ్యక్తం అనబడే ప్రకృతియొక్క అవస్థ అక్షరం అనబడే ప్రకృత్యవస్థలో లయిస్తుంది. ఆ అక్షరం **తమస్** అనబడే మూలప్రకృతిలో లయిస్తున్నది) అని చెప్పినప్రకారం, అవ్యక్తమనబడే మూలప్రకృతియొక్క స్థితిని చెప్పితే దానికి కారణమైన అక్షరాన్నీ, తమస్సునీ, చెప్పవలసివస్తుంది గనుక, మూలప్రకృతి తాలూకు చివరిస్థితి అయిన తమస్సునే ఇక్కడ అవ్యక్తశబ్దం చెప్తున్నదని గ్రహించాలి. ఇక మూడో శ్లోకంలో "**యాదృక్చ**" అనిచెప్పబడినదై, క్షేత్రాన్ని తమకి స్థానంగా గల వస్తువులు శ్లోకంలోని ఉత్తరఖండంచేత వివరింపబడు తున్నాయి. (**ఇంద్రియాణి దశ ఏకం చ పంచ చ ఇంద్రియగోచరాః**) శబ్దాన్ని గ్రహించే చెవి, స్పర్శని గ్రహించే చర్మం, రూపాన్ని గ్రహించే కన్ను, రసాన్ని తెలుసుకొనే జిహ్వ, గంధాన్ని గ్రహించే నాసిక అనే జ్ఞానేంద్రియాలు అయిదు, మాటాడటానికి పనికివచ్చే నోరు, పనిచేయటానికి ఉపకరించే చెయ్యి, నడవటానికి పనికివచ్చే, కాలు, మలవిసర్జనానికి ఉపయోగపడే పాయువు, మూత్రరేతోవిసర్జనానికి తగిన పరికరమైన ఉపస్థ (స్త్రీత్వ, పుంస్త్వాలని చూపే అవయవం) అనే కర్మేంద్రియాలు అయిదున్నూ, ఈ పది ఇంద్రియాలనీ నడిపించే మనస్సు అనే ఇంద్రియమూ, "**ఇంద్రియాణి దశ ఏకం చ**" అని చెప్పబడుతున్నాయి. "**త్వక్చక్షుర్నాసికాజిహ్వా శ్రోత్రమత్ర చ పంచమమ్ । శబ్దాదీనాం అవాప్త్యర్థం బుద్ధియుక్తాని చ ద్విజ॥ పాయుపస్థౌ కరౌ పాదౌ వాక్చ మైత్రేయ పంచమీ, విసర్గశిల్పగత్యుక్తి కర్మ తేషాం చ కథ్యతే॥**" (వి.పు. 1.2.48,49), "**ఏకాదశం మనశ్చాత్ర**" (వి.పు. 1.2.47) (శబ్దస్పర్శరూపరసగంధాలని గ్రహించటానికి క్రమంగా ఏర్పడిన చెవి, చర్మం,కన్ను, నాలుక, ముక్కు అనే ఐదున్నూ జ్ఞానేంద్రియాలనబడుతాయి.. మలాన్ని బహిష్కరించే పాయువు, మూత్రాన్నీ రేతస్సునీ బహిష్కరించటానికి ఉపయోగించే ఉపస్థం, కార్యం చేయటానికి ఉపకరించే చేతులు, నడవటానికి ఉపకరించే కాళ్ళూ, మాటాడటానికి ఉపకరించే నోరు అనే అయిదున్నూ క్రియలని చేయటానికి పనికివచ్చే కర్మేంద్రియాలు అనబడుతాయి. వీటిని (నడిపించే)మనస్సు పదకొండవ ఇంద్రియం. )అని పరాశరమహర్షి చెప్పినది ఇక్కడ అనుసంధేయం. జ్ఞానేంద్రియాల వల్ల తెలియబడే శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే అయిదు విషయాలూ "**పంచేంద్రియగోచరాః**" అని చెప్పబడుతున్నాయి. ఇట్లా ఈ శ్లోకంచేత క్షేత్రం అనబడే శరీరానికి కారణమైన ద్రవ్యాలూ, ఆ శరీరాన్ని ఆశ్రయించి

***ఇన్ద్రియగోచరాశ్చ పఞ్చ - శబ్దస్పర్శరూపరసగన్ధాః; ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖమితి క్షేత్రకార్యాణి క్షేత్రవికారా ఉచ్యన్తే; యద్యపీచ్ఛాద్వేషస్సుఖదుఃఖాన్యాత్మధర్మభూతాని, తథాऽప్యాత్మనః క్షేత్రసంబన్ధ-ప్రయుక్తానీతి క్షేత్రకార్యతయా క్షేత్రవికారా ఉచ్యన్తే; తేషాం పురుషధర్మత్వం *పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే (20) ఇతి వక్ష్యతే; సఙ్ఘాతశ్చేతనాధృతిః - ఆధృతిరాధారః, సుఖదుఃఖే భుఞ్జానస్య***

ప్రతిపాదకమిత్యాశయేనాహ - **ఇచ్ఛా ద్వేష** ఇతి । ఇచ్ఛాదీనాం భూతసఙ్ఘాతరూపక్షేత్రపరిణామత్వాభావేన కథం క్షేత్రవికారత్వమ్, ప్రత్యుతాత్మధర్మభూతజ్ఞానవికారత్వమేవేత్యాశయేన శఙ్కతే - **యద్యపీ**తి । తేషాం క్షేత్రవికారత్వవ్యపదేశ ఔపచారిక ఇత్యాశయేన పరిహరతి -**తథాపీ**తి । క్షేత్రాసాధారణ- కార్యత్వముపచారనిమిత్తమితి భావః । నను కథమిచ్ఛాదీనాం ధర్మభూతజ్ఞానవికారత్వమ్, కామస్సఙ్కల్పః (బృ.3.5.3) ఇత్యాదినా తేషాం మనోవికారత్వశ్రవణాత్, *పఞ్చవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే (2.4.11) ఇతి సూత్రభాష్యే *న కామాదికం మనస్తత్త్వాన్తరమితి భాషితత్వాచ్చేత్యత ఆహ - **తేషామి**తి ।। నచాశ్రయత్వమన్తరేణ హేతుత్వమస్త్వితి వాచ్యమ్, కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే (గీ.13.20) ఇతి పూర్వవాక్యే క్రియాశ్రయత్వరూపకర్తృత్వం ప్రతి ప్రకృతేరాశ్రయత్వేన హేతుత్వోక్త్యా తద్వైరూప్యాపత్తేః । నచాన్తఃకరణావచ్ఛిన్నచైతన్యరూపజీవస్య పురుషశబ్దేన వివక్షితత్వాత్, *కామస్సఙ్కల్పః ఇత్యాదిశ్రుత్యనుసారేణ యోగ్యతయాన్తఃకరణస్య తదాశ్రయత్వపరమేవ *పురుషస్సుఖదుఃఖానాం (13.20) ఇతి వాక్యమితి వాచ్యమ్, దేహాదివదన్తఃకరణస్యాపి ప్రకృతిపరిణామత్వేన కార్యకరణకర్తృత్వే సుఖదుఃఖానాం భోక్తృత్వే చ హేతుః ప్రకృతి రుచ్యత ఇత్యేవోక్త్యాపత్తేః । చైతన్యసంబన్ధప్రయుక్తం భోక్తృత్వాశ్రయత్వమితి పురుష స్సుఖదుఃఖానామిత్యుక్తిరితి చేత్;

ఉండే తత్త్వాలూ చెప్పబడ్డాయి. ఇక మూడవ శ్లోకంలో ఉన్న "**యద్వికారి**" అన్న పదం - తరువాతి శ్లోకంలో మొదటిపాదంచేత వివరింపబడుతున్నది. "క్షేత్రం" అనే శరీరంతాలూకు వికారాలు చెప్పబడుతున్నవన్నమాట. (**ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం**) కోరిక, వ్యగ్రత, సుఖం, దుఃఖం - ఇక్కడ ఒక ఆక్షేపం రావచ్చు - అదేమిటంటే, ఇచ్ఛ, ద్వేషం, సుఖం, దుఃఖం అనేవి పంచభూతసంఘాతమైన శరీరంతాలూకు పరిణామంగా కనబడవే! దానికి బదులుగా, ఆత్మయొక్క ధర్మభూతజ్ఞానంతాలూకు పరిణామంగాగదా అవి తెలుస్తున్నవి. అలా ఉంటూంటే, వాటిని శరీరవికారాలు అనటం ఎలా కుదురుతుంది? - అని ఇదీ ఆక్షేపం. దీనికి సమాధానం - ఆత్మకి ఈ శరీరసంబంధంచేతనే ఇచ్ఛ, ద్వేషం, సుఖం దుఃఖం కలుగుతాయి గనుక, దానితో ఉపచారప్రయోగంగా వీటిని శరీరవికారాలుగా చెప్పటం జరుగుతున్నది. "**మనసా హ్యేవ పశ్యతి,మనసా శృణోతి, కామః సఙ్కల్పః విచికిత్సా శ్రద్ధా అశ్రద్ధా, ధృతిః అధృతిర్హ్రీః ధీః భీః ఇత్యేతత్ సర్వం మన ఏవ**"(బృ. 3. 5. 3)(మనసుచేతనే జీవుడు చూడటం, మనస్సుచేతనే వింటున్నాడు, విషయాలమీద ఇచ్ఛ, నిశ్చయం, సందేహం, కర్మలని చెయ్యటంలో పట్టు, అందులో ఆసక్తి లేకపోవటం, సుఖం, దుఃఖం, అసహ్యం, ప్రమాణాలవల్ల మాత్రమే జ్ఞానం కలిగే జ్ఞానం, భయం, ఇవన్నీ మనస్సే) అనే వేదవాక్యంలో ఇచ్ఛాదులు మనోవికారాలే అని చెప్పబడటంచేతనూ, "**పంచవృత్తిః మనోవదవ్యపదిశ్యతే**" (బ్ర.సూ. 2-4-12) (అయిదు వృత్తులుగల ప్రాణమే (పలువిధమైన క్రియలుగల) మనస్సువలె, ప్రాణం అపానం మొదలైన అయిదు పేర్లతో చెప్పబడుతున్నది) అనే సూత్రభాష్యంలో "**న కామాదికం మనసః తత్త్వాన్తరమ్**" (ఇచ్ఛాదులు మనస్సుకంటెను వేరైన వస్తువులు కావు) అని భాష్యం చెప్పినందుననూ, ఇక్కడ ఇచ్ఛ మొదలైనవాటిని ధర్మభూతజ్ఞానంతాలూకు పరిణామంగా చెప్పటం ఎలా కుదురుతుంది అంటే, "**కార్యకారణ కర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ॥ పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥**"(గీ. 13. 20) (శరీరేంద్రియాల కార్యాలని చేయించే స్వభావానికి (పురుషుడిచేత అధిష్ఠింపబడిన) శరీరరూపమైన ప్రకృతియే కారణంగా చెప్పబడుతోంది. పురుషుడు అనబడే జీవుడు (శరీరంతో కలిసిఉండి సుఖదుఃఖాలని అనుభవించటానికి కారణమగును) అని ఈ గీతలో "సుఖం,దుఃఖం మొదలైనవాటికి జీవుడే స్థానమే ఉన్నాడు" అని చెప్పబడబోతున్నది గనుక, వీటిని జీవాత్మధర్మంగానే గ్రహించాలి. భగవద్గీతలో జీవుడిని సుఖదుఃఖానుభవానికి కారణం అని చెప్పిఉండటమే

**భోగాపవర్గౌ సాధయతశ్చ చేతనస్యాధారతయోత్పన్నో భూతసఙ్ఘాతః; ప్రకృత్యాది పృథివ్యన్త ద్రవ్యారబ్ధ మిన్ద్రియాశ్రయభూతమిచ్ఛాద్వేషసుఖదుఃఖవికారి భూతసఙ్ఘాతరూపం చేతనసుఖదుఃఖోపభోగాధారత్వ**

కర్తృత్వాశ్రయత్వమపి తత్సంబన్ధాయత్తమితి తత్రాపి తథోక్తిస్స్యాత్ । నచైవం కామస్సఙ్కల్ప ఇతి శ్రుతేః *పఞ్చవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే (2-4-11) ఇతి సూత్రభాష్యస్య చ కథముపపత్తిరితి వాచ్యమ్, కామస్సఙ్కల్పాదిశబ్ద-వాచ్యధర్మభూతజ్ఞానపరిణామహేతుభూతమనోవృత్తీనాం తత్కార్యవాచిశబ్దేనాభిధానపూర్వకం మనసస్తత్త్వాన్తరత్వాభావప్రతిపాదనపరత్వేనోపపత్తేః । ననూభయసంప్రతిపన్నమనోవృత్తిభిరేవ తత్తన్నామభి స్సర్వకార్యోపపత్తౌ కామాదిశబ్దవాచ్యధర్మభూతజ్ఞానపరిణామకల్పనే ప్రమాణాభావాత్కామాదిశబ్దానాం మనోవృత్తిషు లాక్షణికత్వమనుపపన్నమితి చేన్న, *సోఽకామయత (ఆ.6) *అథ పురుషో హ వై నారాయణోకామయత(నా.ఉ.) ఇతి స్థానే *తదైక్షత (ఛా.6.2.3) *స ఈక్షాం చక్రే(ప్ర.6.3) ఇత్యన్తఃకరణరహితజగత్కారణాశ్రితజ్ఞానవిశేషవాచీక్షతి-శబ్దపాఠాత్, *స తపోఽతప్యత (ఆ.6) ఇతి తత్స్థానపఠితతపశ్శబ్దస్య *యస్య జ్ఞానమయం తపః (ముం.1.1.9)

తప్ప, ఆ అనుభవానికి స్థానమైనవాడు అని చెప్పలేదే, స్థానంకాకపోవటమే హేతువై ఉండవచ్చుగదా అంటే శ్లోకం పూర్వభాగంలో "శరీరం కర్మకి(క్రియకి స్థానంగా ఉంటూనే హేతువౌతోంది" అని చెప్పటంచేత ఇక్కడ పురుషుడు సుఖదుఃఖాలకి స్థానంగా ఉంటూ హేతువుగాఉన్నాడని చెప్పటమే తగియున్నది. దీనిమీద అద్వైతులు చేసే ఆక్షేపం ఏమిటంటే – "అన్తఃకరణమనే మనస్సుతో సంబంధించిన చైతన్యమే(జ్ఞానమే) జీవుడనీ పురుషుడనీ చెప్పబడుతున్నది. కనుక, "**కామః సంకల్పః**" అనే ఉపనిషద్వాక్యాన్ని అనుసరించి ఇచ్ఛ, మొదలైనవాటిని మనస్సులో ఉండేవిగా తీసుకొనవచ్చును. **పురుషస్సుఖదుఃఖానామ**నే గీతావాక్యంకూడా ఈ అర్థాన్నే చెప్తున్నది" అనే వాదం. దేహంలాగనే మనస్సుకూడా ప్రకృతియొక్క పరిణామమే గనుక, ఈవిధంగా చెప్పుకున్నప్పుడు, శ్లోకపూర్వభాగంలో కర్తృత్వానికి కారణంగా ప్రకృతిని చెప్పినట్లుగానే ఉత్తరభాగంలో భోక్తృత్వానికి కారణంగాకూడా ప్రకృతినే చెప్పవలసి వస్తుంది. మనస్సుకి చైతన్యసంబంధం ఉండటంవల్ల ఉత్తరఖండంలో "సుఖదుఃఖాలకి స్థానమై ఉన్నవాడు పురుషుడని చెప్పబడింది. అంటే, కర్తృత్వానికి స్థానంగానుండే శరీరానికీ, చైతన్యసంబంధమున్నదిగనుక, పూర్వఖండంలోనూ కర్తృత్వానికి స్థానం పురుషుడే అని చెప్పవలసి వస్తుంది. ఇక **కామః సంకల్పః** అనే ఉపనిషద్వాక్యానికీ, బ్రహ్మసూత్రం 2. 4. 12లో భాష్యకారులు "ఇచ్ఛ మొదలైనవి మనస్సుకంటే వేరైనవి కావు అని చెప్పటానికీ ఎలా కుదిరింది అంటే, "కామం, సంకల్పం మొదలైనవిగా ధర్మభూతజ్ఞానం పరిణమించటానికి కారణమైన మనోవృత్తులు వాటి కార్యమైన కామం. సంకల్పం మొదలైనవాటిని చెప్పే పదాలతోనే చెప్పబడేవి అయి, మనస్సుకంటే, వేరైనవికావు" అన్నదే ఆ ఉపనిషద్వాక్యానికీ, ఆ భాష్యానికీ భావం అని చెప్పవచ్చును. ఇక వాదిప్రతివాదులు ఇద్దరూ అంగీకరించే మనోవృత్తులకే ఇచ్ఛ మొదలైన పేర్లు ఉన్నాయి గనుక, అంతా చక్కగా కుదిరిపోయినప్పుడు, ధర్మభూతజ్ఞానానికి పరిణామంగా ఇచ్ఛాదులను కల్పించటంలో ప్రమాణంలేదుగనుక, ఆశబ్దాలు మనోవృత్తులని లక్షణతో సూచిస్తున్నాయన్నది కుదరదే" అంటే, **సోఽకామయత** (తై. ఆ. 6), **అథ పురుషో హ వై నారాయణోఽకామయత** (నారాయణోపనిషత్) అని పరమాత్మతాలూకు జగత్సృష్టిసంకల్పాన్ని చెప్పేటప్పుడు కొన్ని ఉపనిషద్వాక్యాలు కామశబ్దాన్ని ప్రయోగిస్తున్నాయి. మరికొన్ని ఉపనిషద్వాక్యాలు ఆ పదంస్థానంలో **తదైక్షత** (ఛాం. 6–2–3)), **సా ఈక్షాం చక్రే**(ప్ర. 6. 3)అని జ్ఞానాన్నిచెప్పే "**ఈక్షతి**"శబ్దాన్ని చెప్తాయి. ప్రాకృతమైన మనస్సు, లేని జగత్కారణవిషయంలో ఈ విధంగా "**కామ**"శబ్దం జ్ఞానాన్ని చెప్తున్నదని స్పష్టమైనప్పుడు జీవుడికికూడా అలాగే అర్థం చెప్పుకోవటం న్యాయం. పైగా, మరో వేదవాక్యంలో "**స తపోఽతప్యత**" (తై. ఆనం. 6) అని కామశబ్దస్థానంలో చెప్పబడిన తపశ్శబ్దానికి "**యస్య జ్ఞానమయం తపః**"(ముం. 1–1–9) అని మరొక ఉపనిషద్వాక్యం జ్ఞానమని అర్థం చెప్తున్నది.

**ప్రయోజనం క్షేత్రమిత్యుక్తం భవతి; ఏతత్ క్షేత్రం సమాసేన - సంక్షేపేణ సవికారం - సకార్య**

ఇతి జ్ఞానశబ్దేన వ్యాఖ్యానాత్, స యది పితృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య పితరస్సముత్తిష్ఠన్తి (ఛాం.8.2.1) ఇతి ముక్తాశ్రితత్వేన కామసఙ్కల్పయో శ్రవణాత్, సుఖత్వాపరపర్యాయానన్దత్వస్య రసం హ్యేవాయం లబ్ధ్వానన్దీ భవతి(ఆ.7) ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ (ఆ.9) ఇత్యాదిషు అనుకూలజ్ఞానమేవ హ్యానన్దః ఇతి భాష్యకృతుక్తరీత్యా ముక్తబ్రహ్మసంబంధిజ్ఞానవృత్తిత్వశ్రవణాత్, నిరస్తాతిశయాహ్లాదసుఖభావైకలక్షణా । భేషజం భగవత్ప్రాప్తిరేకాత్యన్తికీ మతా ॥ (వి.5-6-59) ఇతి భగవదనుభవరూపభగవత్ప్రాప్తే స్సుఖరూపత్వస్మృతేశ్చ కామసంకల్పసుఖాదీనాం జ్ఞానావస్థావిశేషత్వస్య అవశ్యాభ్యుపగమనీయత్వాత్. మనోవృత్తీనామజ్ఞానత్వేనాన్యాధీనప్రకాశతయా అనన్యాధీనప్రకాశత్వాది రూపవ్యాపకనివృత్త్యా వ్యాప్యభూతార్థాన్తరప్రకాశాదిహేతుత్వాసంభవేన జ్ఞానావస్థావిశేషానఙ్గీకారే విషయప్రకాశవ్యవహారాదేః అనుపపత్తేః స్వప్రకాశజ్ఞానావస్థావిశేషాణా మావశ్యకత్వాత్. అనేకశక్తికల్పనే గౌరవేణ కామసఙ్కల్పాదిశబ్దానాం వృత్తిషు లాక్షణికత్వస్య న్యాయ్యత్వాచ్చ. నచ వృత్తీనాం చైతన్యసంబన్ధేన విషయప్రకాశాదిసమర్థత్వమితి వాచ్యమ్, నిర్విశేషచైతన్యస్య సర్వవిషయవిముఖస్య విషయప్రకాశాద్యయోగ్యత్వేన తత్సహాయస్య శతమప్యన్ధానాం న పశ్యతీతి న్యాయేన విషయప్రకాశాదిసామర్థ్యానాపాదకత్వాత్ నిర్విశేషచైతన్యస్య తద్యోగ్యత్వే తేనైవ ప్రకాశాద్యుపపత్తౌ వృత్త్యవచ్ఛేదకల్పనా నిష్ఫలా స్యాత్. న చ సంసారదశాయాం సఙ్కుచితస్య తస్య విషయవ్యవ(స్థిత్యా)స్థాపయికతయా సాఫల్యమితి వాచ్యమ్,

---

"**స యది పితృలోకకామో భవతి సంకల్పా దేవాస్య పితా స్సముత్తిష్ఠన్తి**" (ఛాం. 8-2-1) (ఆ ముక్తపురుషుడు పితరులని చూడాలని కోరినట్లైతే అతడి సంకల్పంచేతనే అతడి(పూర్వ)పితరులు మీదికి వస్తున్నారు) అని ప్రాకృతమైన మనస్సు లేని ముక్తుడు కామసంకల్పాలకి స్థానంగా ఉన్నదని మరొక వేదవాక్యం ఘోషిస్తున్నది. అంతేకాక, సుఖశబ్దంతోఒకే అర్థమున్న ఆనందశబ్దంవల్ల చెప్పబడే ఆనందాన్ని "**రసం హ్యేవాయం లబ్ధ్వా ఆనన్దీ భవతి**"(తై. ఆనం. 7) (రసమయుడైన పరమాత్మని ఈ ముక్తాత్మ పొంది, ఆనందంగలవాడగుచున్నాడు), "**ఆనందం బ్రహ్మణో విద్వాన్**"(తై. ఆనం. 9) (బ్రహ్మముయొక్క ఆనందమును తెలుసుకొనినవాడు) అనే వేదవాక్యాలు వరుసగా ముక్తాత్మకి, బ్రహ్మానికీ ఉన్నవని చెప్తున్నాయి. "**అనుకూలజ్ఞానమేవ హ్యానన్దః**" (అనుకూలమైన జ్ఞానమే ఆనందమనబడుతున్నది గదా!) అని భాష్యకారులు ప్రసాదించిన పద్ధతిలో సుఖం మొదలైనవాటిని ధర్మభూతజ్ఞానం తాలూకు పరిణామమే అన్నది ఈ వాక్యాలనించికూడా స్పష్టం అవుతున్నది గదా! ఇంకా

"**నిరస్తాతిశయాహ్లాద సుఖభావైకలక్షణా ।**
**భేషజం భగవత్ప్రాప్తి ఏకాన్తాత్యన్తికీ మతా ॥** (వి.పు. 6-5-59)

(తనకి ఇంతకంటె గొప్పది మరొకటి లేని ఆనందరూపమైన సుఖంగా ఉండటమే లక్షణంగాగలదై, దుఃఖమిశ్రంకాని నిత్యమైన భగవదనుభవం (సంసారవ్యాధిచేత బాధింపబడుతున్నవాడికి) మందుగా భావించబడుతున్నది.) అని భగవదనుభవమనే మహానందాన్ని పరాశరమహర్షి "సుఖరూపమైనది" అని చెప్పేరు. వీటన్నింటివల్లనూ కామం, సంకల్పం, సుఖం, మొదలైనవాటిని ధర్మభూతజ్ఞానంతాలూకు పరిణామంగానే గ్రహించాలి అని తెలుస్తున్నది. అద్వైతులు చెప్పినట్లుగా మనస్సుతాలూకు వ్యాపారాలే (వృత్తులే) కామం, సుఖం మొదలైనవని చెప్పినట్లైతే ఆ వ్యాపారాలు జ్ఞానశూన్యమైన జడవస్తువులేగనుక, వేరొకదానిచేత ప్రకాశింపబడేవే అనే గ్రహించవలసివస్తుంది. ఏది మరొకదానిచేత ప్రకాశితం అవుతున్నదో, అది వేరొకదానిని ప్రకాశింపజేయటం కుదరదు. కనుక కామం, సుఖం మొదలైనవి జ్ఞానావసస్థలే అని గ్రహించాలే తప్ప అవి మిగతా వస్తువులని ప్రకాశింపజేయటం కుదరదు. కనుక, వాటిని జ్ఞానంతాలూకు స్థితులనే చెప్పుకొనాలి. అట్లే వాటిని మనస్సుయొక్క అవస్థలేనని లాక్షణికప్రయోగాలే అని గ్రహించాలి. ఇక "మనోవృత్తులకి జ్ఞానసంబంధం ఉన్నది గనుక అవి వస్తువులని ప్రకాశింపచేయటం కుదరుతుందని గ్రహించాలి" అని అద్వైతులు చెప్పేమాటుంటే, ఏవిశేషమూ లేని ఆ జ్ఞానం ఏవిషయాన్నీకూడా

***ముదాహృతమ్ ॥ 5,6 ॥***

తస్య సఙ్కోచాఙ్గీకారే నిర్వికారత్వాదిప్రతిపాదకశ్రుత్యాదివిరోధాచ్చక్షురాదివృత్తిభిరేవ విషయవ్యవస్థోపపత్తేశ్చ, ధర్మభూతజ్ఞానస్య చ వికారోఽఙ్గీకృత ఏవేతి నకిఞ్చిదనుపపన్నమస్మాకమితి । ఏతత్సర్వమభిప్రేత్య భాషితం - **తేషాం పురుషధర్మత్వం *పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ఇతి వక్ష్యత** ఇతి । చేతనాధృతిరిత్యత్ర న తావత్ద్వదద్వయమ్, చైతన్యస్య క్షేత్రానన్తర్భావాత్; ఏకపదత్వేఽపి చేతనాయా ధృతిరితి న విగ్రహః, ధృతిశబ్దస్యాధారపరత్వే శరీరస్య చైతన్యాధారత్వాసంభవాత్; భోగస్థానపరత్వే నిర్విశేషచైతన్యస్య భోక్తృత్వానభ్యుపగమాత్ ఏష హి ద్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తావిజ్ఞానాత్మా పురుషః (ప్ర.4.9) ఇతి జ్ఞాతృత్వకర్తృత్వవిశిష్టచేతనస్యైవ భోక్తృత్వశ్రవణాచ్చ । చేతనస్యాధృతిరితి విగ్రహః ।చేతనశబ్దేనాత్మా నిర్దిశ్యతే । భూతైరుహ్యేమ (వి.2.3.69) ఇతివత్ ఆధృతిశబ్దోపి ఈకర్తరి చ కారకే సంజ్ఞాయామ్ (అష్టా.3.3.9) ఇత్యాధారపర ఇత్యాహ - **ఆధృతిరాధార** ఇతి । అత్ర ఉద్దిష్టార్థక్రమవశాద్వ్యుత్క్రమేణ వ్యాఖ్యాతమ్ । ఆధారత్వాస్య అత్ర భోగాయతనత్వరూపత్వాన్నాధేయత్వ రూపశరీరలక్షణవిరోధ ఇత్యభిప్రేత్య ఆహ- సుఖేతి । మహాభూతానీత్యాదేః సుగ్రహత్వాయ మహాభూతానీత్యాదేః తత్క్షేత్రం యచ్చ యాదృక్చ ఇత్యాదియద్వృత్త పఞ్చకార్థవిషయతాం

---

తెలుపలేదుగనుక దానితోసంబంధమున్నంతమాత్రాన మనోవృత్తులు వస్తువులని ప్రకాశింపజేయటం కుదరదు. నూరుమంది గ్రుడ్డివాళ్ళు ఒకచోట చేరినా, విషయాలని చూడలేరుగదా! నిర్విశేషమైన జ్ఞానమే, వస్తువులని ప్రకాశింపజేయటం ఉన్నదనుకున్నట్లైతే, "మనోవృత్తులతో సంబంధంగల అవి విషయాలని గ్రహిస్తున్నాయి" అని చెప్పవలసిన అవసరం లేదు. పైగా, విషయగ్రాహకత్వం అనే గుణంగలవిగా స్పష్టమవటంవల్ల, ఆ జ్ఞానం నిర్గుణం అనే సిద్ధాంతాన్ని కూడా నిరసించినట్లే అయింది. సంసారావస్థలో ఆ జ్ఞానం సంకోచించి ఉండటంవల్ల విషయాలని గ్రహించుతున్నది" అని చెప్తే, "బ్రహ్మం వికారరహితమైనది, సంకోచం లేనిది" అని ప్రతిచోటా ఘోషిస్తున్న వేదవాక్యాలకి విరుద్ధమే అవుతుంది. మన విశిష్టాద్వైతమతంలో అంగీకరించబడే చేతనధర్మభూతమైన జ్ఞానానికి సంకోచవికాసాలు శ్రుతుల్లో చెప్పబడి ఉన్నందున ఈ దోషం రాదు. కనుక, ఇచ్ఛాద్వేషాలు, సుఖదుఃఖాలూ అనే ఆత్మధర్మభూతజ్ఞానంతాలూకు వికారాలైనప్పటికీ, శరీరసంబంధంచేతనే అవి కలుగుతున్నాయని ఇక్కడ వాటిని శరీరవికారాలుగా చెప్పబడటం తగినదే అవుతుంది. (**సంఘాతశ్చేతనాధృతిః**) ఆ ధృతిశబ్దం ఆధారాన్ని చెప్పుతుంది. సంఘాతశబ్దంచేత సుఖదుఃఖాలను అనుభవించటానికి భోగమోక్షాలని సాధించటానికీ ఆధారంగా సృష్టించబడిన పంచభూతసంఘాతం చెప్పబడుతున్నది. **చేతనా, ధృతిః** అని రెండు పదాలుగా విడదీస్తే, చేతనా అనబడేజ్ఞానం శరీరవికారంకానందున, శరీరంతాలూకు వికారాలనిచెప్పే ఈ శ్లోకంలో అది స్థానంపొందటం కుదరదు. ఒకేపదంగా తీసుకున్నా, **చేతనాయాః ధృతిః** అని విడదీసినప్పుడు శరీరం జ్ఞానానికి ఆధారం కాలేదు గనుక, ధృతిశబ్దానికి ఆధారం అనే అర్థం కుదరదు. భోగస్థానం అనే అర్థం చెప్పినా విశేషణాలు లేని కేవలచైతన్యం భోక్త కాలేదుగనుక ఆ అర్థమూ కుదరదు. "**ఏష హి ద్రష్టా శ్రోతా ఘ్రాతా, రసయితా మన్తా బోద్ధా విజ్ఞానాత్మా పురుషః**" (ప్ర. 4-9) (జ్ఞానమున్న ఈ పురుషుడే చూసేవాడుగానూ, వినేవాడుగానూ, వాసనచూసేవాడుగానూ, రుచి చూసేవాడుగానూ, తలంచేవాడుగానూ తెలుసుకొనేవాడుగానూ క్రియచేసేవాడుగానూ ఉన్నటువంటివాడు) అని జ్ఞానమున్నవాడినిగదా వేదం భోక్తగా చెప్పింది. కనుక, "**చేతనస్య ఆధృతిః**" అని విడదీసి చేతనుడికి భోగస్థానమై ఉండే పంచభూతసంఘాతం అని అర్థం చెప్పుకొనటమే తగి ఉంటుంది. చేతనశబ్దంచేత, సంసారంలో బంధింపబడియున్న జీవాత్మ చెప్పబడుతున్నాడు. ఆధృతి శబ్దంకూడా, "**భూతై రుహ్యేమ**" (వి.పు. 2. 3. 69)(మనం అందరం పంచభూతాలచేత ధరింపబడుతున్నాం) అని చెప్పినట్లుగా భోగస్థానమైన ఆధారాన్ని చెప్తున్నది. ఈ కారణంవల్లనే "చేతనుడిచేత ధరింపబడే ఆధేయమైన శరీరం అతడికి ఎలా ఆధారం కాగలదు?" అనే ప్రశ్నకి

**భా॥ అథ క్షేత్రకార్యేషు ఆత్మజ్ఞానసాధనతయా ఉపాదేయాః గుణాః ప్రోచ్యన్తే -**

**అమానిత్వమదమ్భిత్వమహింసా క్షాన్తిరార్జవమ్ ।**
**ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥ 7**

**భా॥ అమానిత్వం - ఉత్కృష్టజనేష్వవధీరణారహితత్వం; అదమ్భిత్వమ్- ధార్మికత్వయశః-**

దర్శయన్నిష్టితార్థమాహ - **ప్రకృత్యాదీతి** । స వికారశబ్దేనేచ్ఛాదీనాం క్షేత్రపరిణామత్వ- శఙ్కావ్యుదాసాయ ఆహ **సకార్యమితి** ॥ 5,6 ॥

7. తా ॥ పూర్వం క్షేత్రజ్ఞాదపి పశ్చాత్ జ్ఞానోద్దేశేపి తత్సాధనానామనుష్ఠేయానామిచ్ఛాదివత్క్షేత్రకార్యత్వాత్తదనన్తర మిహ తదుక్తిరిత్యభిప్రాయేణాహ - అథ క్షేత్రకార్యేష్వితి । విద్యాభిజనధనాదిసంపత్తిమూల ఉత్కృష్టజనావమానహేతుర్గర్వో ఽత్ర మానః; తద్వాన్మానీ తదన్యో ఽమానీ; తస్య భావస్తత్త్వమ్; మానిత్వస్యాభావో వా ఽత్రామానిత్వమ్; ఏవమదమ్భిత్వ మపి; తదాహ - తద్రహితత్వమితి । ధర్మధ్వజః (వి.ధ.81.35) ఇతి స్మృత్యనుసారేణాహ -ధార్మికత్వయశః- ప్రయోజనత- యేతి । న పునశ్చోదితకర్తవ్యతాబుద్ధ్యా ఇతి భావః । అనర్థైకఫలపరపీడారూపో వ్యాపారో హింసా; స చ

అవకాశంలేకుండా పోతుంది. కనుక, దీనంతటివల్లను, మూడవశ్లోకంలో చెప్పబడిన అయిదు విషయాలని సంగ్రహంగా చెప్పే ఈ శ్లోకాలవల్ల క్షేత్రం అనబడేది **1.** ప్రకృతిమొదలు పృథివి వరకూ ఉన్న ద్రవ్యములచేత చేయబడినంది. **2.** ఇంద్రియాలకి స్థానమై ఉన్నది,**3.** సుఖదుఃఖాలు, ఇచ్ఛాద్వేషాలుగానూ పరిణమించుతుంది **4.** భూతాల సంఘాతమై ఉన్నది, **5.** చేతపుడు సుఖదుఖాలనీ అనుభవించటానికి స్థానంగా ఉండటమే ప్రయోజనంగా గలది అని వివరించినట్లైనది. 5,6.

7. ప్రతిపదార్థం -**అమానిత్వమ్**= గొప్పవారిని అవమానించకపోవటం, **అదమ్భిత్వమ్**= కీర్తిని సంపాదించటం అనే ఉద్దేశంతోటే ధర్మకార్యాలని చెయ్యకపోవటం, **అహింసా**= త్రికరణములచేతను ఇతరులను బాధించకపోవటం, **క్షాన్తిః**= ఇతరులచేత బాధింపబడుతున్నప్పటికీ, మనస్సులో భేదాన్ని పొందకపోవటం, **ఆర్జవమ్**= ఇతరుల విషయంలో త్రికరణశుద్ధిగా ఉండటం. **ఆచార్యోపాసనం**= (ఆత్మజ్ఞానాన్ని ఉపదేశించే) ఆచార్యుడివిషయంలో విధేయుడుగా ఉండటం **శౌచం**= ఆత్మజ్ఞానానికి, దాని సాధనకి ఉపకరించే) త్రికరణశుద్ధి, **స్థైర్యమ్**= (శాస్త్రం చెప్పే అర్థంలో) నిశ్చయంకలిగి ఉండటం **ఆత్మవినిగ్రహః**= (ఆత్మస్వరూపంకాని విషయాల్లో అభినివేశం చెందకుండా) మనస్సుని నిగ్రహించుకొనటం.

వ్యా. ఇక అయిదుశ్లోకాల్లో ఆత్మజ్ఞానసాధనంగా కలిగియుండవలసిన గుణాలనిగురించి చెప్పుతున్నాడు. 12వ శ్లోకంనుంచీ ఆత్మనిగురించి చెప్పిన తరువాత ఆత్మజ్ఞానసాధనమైన గుణాలని గురించి చెప్పటమే తగినదైనప్పటికీ, ఆ గుణాలు వెనకటి శ్లోకంలో చెప్పబడిన ఇచ్ఛాద్వేషాలు, సుఖదుఃఖాలూ అనే వాటివలె క్షేత్రమైన శరీరంచేత వచ్చేవి కావటంచేత క్షేత్రాన్ని వివరించటంతోబాటు వాటినికూడా వివరిస్తున్నాడు. 1. అమానిత్వం - గొప్పవారిని అవమానించకపోవటం. మానమంటే - **విద్యామదో ధనమద స్తృతీయోపి జనో మదః । ఏతే మదావలిప్తానాం ఏత ఏవ సతాం దమః ॥** (మదించినవారికి విద్యకూడా మదానికి కారణం అవుతున్నది. ధనంకూడా మదహేతువే అగును. మంచి వంశంలో పుట్టటంకూడా మదహేతువౌతోంది. (విద్య, ధనం, కులం అనే) ఇవే మంచివారికి దమానికి (నియమనం చేసుకునేందుకు) కారణమౌతున్నాయి) అని చెప్పినట్లుగా విద్య, సంపదలు మంచి వంశంలో పుట్టటం అనేవాటిలో ఆధిక్యత కారణంగా (వాటిలో తక్కువగా ఉన్న)వారిని అవమానించే గర్వమే అవుతుంది. అటువంటి గర్వంగలవాడిని మానీ అని అంటారు. అటువంటివాడి లక్షణం మానిత్వం అనబడుతుంది. అలాంటి మానిత్వం లేకపోవటమే అమానిత్వం అనే గుణం అని చెప్తారు. లేక, మానికంటే భిన్నమైనవాడు అమాని, వాడి లక్షణం అమానిత్వం అని కూడా చెప్పవచ్చు. పెద్దలని అవమానించకుండా ఉండటం అమానిత్వం అని స్పష్టం అన్నమాట.

**ప్రయోజనతయా ధర్మానుష్ఠానమ్ దమ్భః, తద్రహితత్వమ్; అహింసా - వాఙ్మనఃకాయైః పరపీడా-రహితత్వమ్; క్షాన్తిః - పరైః పీడ్యమానస్యాపి తాన్ప్రత్యవికృతచిత్తత్వమ్; ఆర్జవమ్ - పరాన్ప్రతి వాఙ్మనః-కాయప్రవృత్తీనామేకరూపతా; ఆచార్యోపాసనమ్-ఆత్మజ్ఞానప్రదాయిన్యాచార్యే ప్రణిపాత పరిప్రశ్నసేవాది**

వాఙ్మనఃకాయైస్త్రిభిరపి శాపాదిద్వారా సంభవతీతి సంభావితసమస్తప్రకారనిషేధస్య వచనాత్సిద్ధస్య అసంకోచేన వివక్షితత్వాత్ వాఙ్మనఃకాయై రిత్యుక్తమ్। పరపీడేతి ప్రాయికత్వాభిప్రాయమ్, అశాస్త్రీయస్వపీడాయా అపి హింసత్వాత్। మనస్యన్యద్వచనస్యన్యత్ ఇత్యేవంరూపం హి కౌటిల్యమ్; తన్నివృత్తిరార్జవమిత్యభిప్రాయేణాహ - పరాన్ప్రతి వాఙ్మనఃకాయప్రవృత్తీనామేకరూపతేతి। ఉపకారబుద్ధ్యా ఆచార్యోపాసనస్య స్వరసవిహిత్వజ్ఞాపనాయాహ - ఆత్మజ్ఞానప్రదాయినీతి। యద్వా ఆత్మజ్ఞానాపేక్షితత్వ జ్ఞాపనాయ తదుక్తిః। తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా (4.34) ఇతి ప్రాక్ప్రపఞ్చితమిహోపాసనశబ్దేన సంగృహీతమితి జ్ఞాపనాయ ప్రణిపాతాద్యుపాదానమ్। అశుచిత్వం హ్యుత్తరకర్మాద్యయోగ్యత్వరూపమ్; శుచిత్వం చ తద్యోగ్యత్వమ్; తచ్చాత్ర ప్రకరణవిశేషితవిషయమిత్యాహ - ఆత్మజ్ఞానేతి। రాగాదయోనృతాదయో నిషిద్ధభక్షణాదయశ్చ మనోవాక్కాయానామశుద్ధయః। ప్రత్యక్షాద్యగోచరత్వప్రామాణికత్వ

2. అదంభిత్వం - కీర్తికోసం ధర్మాన్ని చెయ్యకుండా ఉండటం. దంభమంటే - "శాస్త్రాల్లో విధించబడింది గనుక ధర్మం చేయదగినది" అని భావించకుండా, "ఇతను గొప్ప ధార్మికుడు" అనే పేరు పొందటానికి ధర్మాన్ని చెయ్యటం, అలా చేసినవాడిని దంభి అని అంటారు. అటువంటివాడి లక్షణం దంభిత్వం. అది లేకపోవటం అదంభిత్వం అనికూడా చెప్పవచ్చు. ధర్మం చెయ్యటం కీర్తిని పొందటానికి కాకుండా శాస్త్రవిధిగా చేయటాన్ని అదంభిత్వం అని చెప్పవచ్చు. 3. అహింస - మనోవాక్కాయాలనే త్రికరణాలచేతనూ అచేతనంకాని ఏ జీవరాసినీ బాధించకపోవటం అహింస అని చెప్తుతారు. అనర్థాన్నే కలిగించేదై, ఇతరులకి దుఃఖాన్ని కలిగించే పనిని హింస అని అంటారు. "భయం, కోపం, అయిష్టం- వీటితో ఉన్న బౌద్ధసన్యాసిగాని, జైనసన్యాసిగాని, శాక్యులుగాని నీవిషయంలో సహించరానివాటిని మాట్లాడితే...వాడి తల నరికివేయటమే చెయ్యవలసిన పనిగదా" అని తిరుమాలై ప్రబంధంలో తొండరడిప్పొడియాళ్వారులచేతనూ, "**యథా హి చోరః స తథాహి బుద్ధః**" అని రామాయణం అయోధ్యాకాండలో 109వ సర్గలో (దొంగవాడిని ఎలా శిక్షించాలో అదేవిధంగా బౌద్ధుడిని దండించవలెను) అని ఆళ్వారు చెప్పినదానికి మూలమైన శ్రీరామాయణవచనంలోనూ చెప్పబడినట్లు శాస్త్రవిరుద్ధమైన కార్యాలని చేసేవాళ్ళని బాధించటం మంచినే కలిగిస్తుందిగనుక, అది హింసకాదు. అగ్నిష్టోమయాగంలో చేయబడే పశహింస ఎవరికీ అనర్థాన్ని కలిగించదుగనుకనూ, శాస్త్రంలో విధింపబడినందుననూ హింస కానేరదు. పైగా, హింస అనేది, వాక్కు మనస్సు, శరీరం అనే మూడు కరణాలచేతనూ చేయబడుతున్నది. కనుక, ఇతరులకి అనర్థాన్ని కలిగించేదుఃఖాన్ని ఇచ్చేదై త్రికరణములచేతనూ చెయ్యబడే పరపీడను చెయ్యకపోవటమే అహింస అవుతుంది. ఇక్కడ భాష్యంలో పరపీడ అన్నది శాస్త్రవిరుద్ధంగా తననితాను బాధించుకొనటానికి కూడా ఉపలక్షణం. శాస్త్రవిరుద్ధంగా తనకిగాని ఇతరులకిగాని అనర్థాన్ని తెచ్చిపెట్టే బాధించటం చెయ్యకుండా ఉండటమే అహింస అని చెప్పబడుతున్నది. 4. క్షాంతిః ఇతరులచేత బాధింపబడినా, వాళ్ళనిగురించి కోపం మొదలైన వికారాలు లేకుండా ఉండగలిగిన సహిష్ణుత. 5. ఆర్జవం - ఋజుత్వం. "**మనస్యన్యత్ వచస్యన్యత్ కర్మణ్యన్యత్ దురాత్మానామ్**" (దుష్టులకు మనస్సు, వాక్కు క్రియ మూడును వేరువేరైయున్నవి) అనే దుష్టలక్షణమనే కౌటిల్యానికి ఎదిరియై "**మనస్యేకం వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మనాం**" అన్నట్లుగా ఇతరులగురించి మనస్సు వాక్కు కాయములచేత ఒకటేవిధంగా ఉండటం అనే మహాత్మలక్షణాన్ని గలిగియుండటాన్ని ఆర్జవం అంటారు. 6. ఆచార్యోపాసనం - ఆత్మజ్ఞానాన్ని కలిగించే ఆచార్యుడి విషయంలో "**తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా**" (గీత. 4-34) (బాగుగా వంగి నమస్కరించటంచేతను, అనుసరించి ఉండి ప్రశ్నించటంచేతనూ, కైంకర్యంచేతనూ ఆత్మజ్ఞానాన్ని జ్ఞానులనుండి తెలుసుకొనుము) అని చెప్పబడిన నమస్కారాదులను గలిగి ఉండటం ఆచార్యోపాసన

***నిరతత్వమ్; శౌచమ్-ఆత్మజ్ఞానతత్సాధనయోగ్యతా మనోవాక్కాయగతా శాస్త్రసిద్ధా; స్థైర్యమ్ - అధ్యాత్మశాస్త్రోదితేఽర్థే నిశ్చలత్వమ్; ఆత్మవినిగ్రహః - ఆత్మస్వరూపవ్యతిరిక్త విషయేభ్యో మనసో నివర్తనమ్ ॥ 7 ॥***

***ఇన్ద్రియార్థేషు వైరాగ్యమనహఙ్కార ఏవ చ ।***
***జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్ ॥ 8***

ప్రతిపాదనాయ తత్తద్విశేషావగమాయ చ శాస్త్రసిద్ధే త్యుక్తమ్ । స్థైర్యం నిశ్చలత్వం; తచ్చ ప్రకృతే నియచ్ఛతి - అధ్యాత్మేతి । నిశ్చలత్వం బాహ్యకుదృష్టిభిరక్షోభణీయత్వం, నిస్సందేహత్వమిత్యర్థః । నిగ్రాహ్యత్వసామర్థ్యాదత్రాత్మశబ్దో మనోవిషయః । అత ఏవ పరోక్తం సఙ్ఘాతపరత్వమయుక్తమ్। స్వభావేన సర్వతః ప్రవృత్తస్య నిగ్రహశ్చాపథాన్నివర్తనం, తదాహ - ఆత్మస్వరూపేతి ॥ 7 ॥

తా॥ బాహ్యవిషయవైరాగ్యం హి ఆత్మ(ని)రాగనిబన్ధనమిత్యభిప్రాయేణాహ - **ఆత్మవ్యతిరిక్తేషు విషయేష్వితి**। విరాగస్య భావో వైరాగ్యం, తత్ప్రకారమాహ - **సదోషతానుసన్ధానేనోద్వేజన**మితి ।దుఃఖసాధ్యత్వదుఃఖమిశ్రత్వనశ్వరత్వాదిభి

మనబడుతుంది. 7. శౌచం -- "**సంధ్యాహీనోశుచిఃనిత్యమనర్హస్సర్వకర్మసు । యదన్యద్కురుతే కర్మ న తస్య ఫలభాగ్భవేత్॥**" (సంధ్యావందనం చేయనివాడు ఎల్లప్పుడూకూడా శుద్ధిలేనివాడే, ఇతరకర్మలని చేయటానికి వాడు అనర్హుడే అవుతాడు. వేరుకర్మని దేనిని చేసినా, దాని ప్రయోజనం పొందలేడు) అన్నప్రకారం ఇతరమైన కర్మలువేటినీ చెయ్యటానికి అర్హతలేకపోవటం అశుచిత్వమనబడుతుంది. అలా కాకుండా, దానికి తగిన అర్హతని కలిగి ఉండటం శుచిత్వం అనే శౌచం. ఇక్కడ ప్రకరణాన్ననుసరించి ఆత్మజ్ఞానం దానికి సాధనం అయినవాటికి తగినవాడవటం శౌచమౌతుంది. అశుచి, మనస్సులో ఉండే పేరాశ మొదలైనవిగానూ, మాటలో అబద్ధంచెప్పటం మొదలైనవిగానూ, శరీరానికి సంబంధించిన నిషిద్ధపదార్థభోజనం మొదలైనవిగానూ, మూడురకాలుగా ఉంటుంది. ఆ మూడువిధాలైన అశుచి లేకుండా ఉండటం ఇక్కడ శౌచశబ్దంచేత చెప్పబడుతోంది. స్నానం చెయ్యటం, మొదలైనవాటితో ప్రత్యక్షంగా కలిగే శుద్ధిమాత్రం శౌచం కాదు. ప్రత్యక్షాదులచేత తెలియబడేదికాక, శాస్త్రంతోటే తెలియబడే శౌచాలు ఇక్కడ చెప్పబడుతున్నాయి. 8. స్థైర్యం - స్థిరతని కలిగి ఉండటం. ఇక్కట ప్రకరణానుసారంగా ఆత్మనిగురించిన శాస్త్రాలలో చెప్పినవిషయాల్లో అవిచాల్యమైన నిశ్చయం కలిగినవాడుగా ఉండటం చెప్పబడుతోంది. వేదబాహ్యమైన బౌద్ధం మొదలైన బాహ్యమతానుయాయులు, వేదానికి అపార్థాలు చెప్పే మాయావాదులు, శైవులు, మొదలైన కుదృష్టిమతానుయాయులు ఎంతగా వితండవాదాలు చేసినా, చలించని నిశ్చయం గలిగి ఉండటం ఇక్కడ స్థైర్యమనబడుతోంది. 9. ఆత్మవినిగ్రహః - ఆత్మని నిగ్రహించుకొని ఉండటం. తనచేత నిగ్రహింపబడేదిగా చెప్పబడటంచేత శరీరంతో ఉన్న తనకంటే వేరైన మనస్సే ఇక్కడ ఆత్మశబ్దంచేత చెప్పబడుతున్నదని గ్రహించాలి. దానివల్లనే శరీరేంద్రియసంఘాతాన్ని ఆత్మశబ్దానికి అర్థంగా శంకరులవారు చెప్పటం సరికాదు అని స్పష్టం. ఆ సంఘాతానికి ఆత్మశబ్దాన్ని ప్రయోగించటం లేదుగదా! వినిగ్రహశబ్దం త్రిప్పటాన్ని చెప్తుంది. ఇక్కడ ప్రకరణాన్నిబట్టి సహజంగానే అన్ని విషయాలలోనూ తిరుగుతూండే మనస్సుని ఆత్మస్వరూపంకాని ఇతరశబ్దాదివిషయాల్లోకి వెళ్ళకుండా త్రిప్పటమే- నిగ్రహించటమే చెప్పబడుతోంది. 7

8. ప్రతిపదార్థం - **ఇన్ద్రియార్థేషు వైరాగ్యమ్**= ఇంద్రియాలచేత తెలియబడే శబ్దాది విషయాలలో ఆసక్తి లేకపోవటం; **అనహఙ్కారః ఏవ చ**= దేహమే ఆత్మ అనే అభిమానం లేకపోవటం; **జన్మమృత్యుజరావ్యాధి-దుఃఖదోషానుదర్శనమ్**= జన్మ మరణం, ముసలితనం, వ్యాధి, దుఃఖం అనే దోషాలని అనుసంధించటం.

ఈ శ్లోకంలో మరో మూడు గుణాలని చెప్తున్నాడు. 10.(**ఇంద్రియార్థేషు వైరాగ్యం**) ఆత్మస్వరూపంకంటే వేరైనవీ, ఇంద్రియాలచేత తెలియబడేవీ అయిన శబ్దాదివిషయాలు దోషాలతో నిండినవి అని అనుసంధించుకొనటం

***భా॥ ఇన్ద్రియార్థేషు వైరాగ్యమ్ - ఆత్మవ్యతిరిక్తేషు విషయేషు సదోషతానుసన్ధానేనోద్వేజనమ్; అనహంకారః - అనాత్మని దేహే ఆత్మాభిమానరహితత్వమ్; ప్రదర్శనార్థమిదమ్; అనాత్మీయే-ష్వాత్మీయాభిమానరహితత్వం చ వివక్షితమ్; జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్ - సశరీరత్వే జన్మమృత్యుజరావ్యాధిదుఃఖరూపస్య దోషస్యావర్జనీయత్వానుసన్ధానమ్ ॥ 8 ॥***

స్తేషాం దోషమయత్వమ్ । గర్వరూపస్యాహంకారస్య పూర్వం నిషేధాదత్రానహంకారశబ్దేన దేహాత్మభ్రమో నివార్యత ఇత్యాహ - **అనాత్మనీ**తి । అహంకారస్య నిషేధస్తన్మూలస్య సర్వత్ర తత్సహపఠితస్య మమకారస్యాపి నిషేధం ప్రదర్శయితు మిత్యాహ - **ప్రదర్శనార్థ**మితి । శరీరప్రయుక్తజన్మాదిదోషదర్శనం నహ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోః (ఛాం. 8.12.9) ఇత్యాదిప్రకారేణ శరీరస్య హేయతాప్రతిపత్త్యర్థ మిత్యభిప్రాయేణాహ - **సశరీరత్వ** ఇతి । జన్మమృత్యుజరా-వ్యాధిభిర్జన్యం దుఃఖం జన్మమృత్యుజరావ్యాధిదుఃఖమ్, స ఏవ దోష ఇతి సమాసార్థః । జన్మాదయ ఏవ వా దుఃఖాన్తాస్సర్వే దుఃఖసాధనత్వాద్దుఃఖత్వాచ్చ దోషాః । నహి తుషతణ్డులవచ్ఛరీరమవస్థాప్య దోషాః పరిహర్తుం శక్యా ఇతి

ద్వారా వాటినిగురించిన అసహ్యతతో వ్యవహరించటం. ఇతడు ఆత్మయందే అభినివేశం కలిగి ఉండవలసినవాడు గనుక ఆత్మతప్ప ఇతరవిషయాల్లో ఆసక్తిలేనివాడుగా ఉండాలని స్పష్టం. "**విరాగస్య భావః వైరాగ్యమ్**" (ఆసక్తిలేని-వాని స్వభావం వైరాగ్యం) అనే వ్యుత్పత్తిచేత వైరాగ్యశబ్దం ఆసక్తిలేకపోవటాన్ని చెప్తున్నది. ఆ విరక్తికూడా ఈ విషయాలు దోషాలుగలవి అని ఎప్పుడూ అనుసంధానం చేసుకుంటూన్నందువల్ల కలిగే వ్యగ్రత(అసహ్యం)వల్ల కలుగుతుంది. ఈ విషయాలకి దోషాలేమిటి అంటే - కష్టపడి పొందవలసినవిగా ఉండటం. ఒకవేళ పొందినా, దుఃఖంతో కలిసినవిగానే ఉంటూ అల్పమైనవిగా ఉంటాయి. స్థిరత లేకపోవటం మొదలైనవి. 11. (**అనహంకారః ఏవ చ**) ఆత్మకాని దేహాన్ని ఆత్మ అనే భావన అహంకారమనబడుతుంది. అటువంటి అహంకారంరహితత్వం. అహంకారశబ్దం గర్వాన్ని చెప్పటానికి ప్రయోగించబడుతున్నా, అది 'అమానిత్వం' అనే మొదటి గుణంలోనే తొలగించబడవలసినదిగా చెప్పబడింది గనుక, ఇక్కడ దేహాత్మభ్రమని ఆ పదానికి అర్థంగా చెప్పటం సరియైనది.

**అనాత్మని ఆత్మబుద్ధిర్యా అస్వే స్వమితి యా మతిః ।**
**అవిద్యాతరుసంభూతిబీజమేతత్ ద్విధా స్థితమ్ ॥** (వి.పు.6-7-11)

(తాను కాని దేహంలో తాను అనే భావం, తనదికానివస్తువుల్లో తనది అనే భావమూ (సంసారబంధాన్ని కలిగించేది) అవిద్య అనే కామ్యకర్మలనబడే వృక్షం పెంచటానికి ఉపకరించే రెండు బద్దలు గల బీజం) అని చెప్పినట్లు అహంకారమనే దీనితో తనదికానిదాన్ని తనదిగా తలుచుకొనే మమకారమూ కలిసే వస్తూందేది గనుకనూ, అహంకారంచేత పుట్టేదిగనుక ఇక్కడ అది లేకపోవటంఅనేది ఉపలక్షణపద్ధతిలో చెప్పబడాలి. "ఏవ చ" అనే పదంచేత మిగతా గుణాలకంటే ఈ గుణంతాలూకు ముఖ్యత్వం తెలుపబడుతోంది. 12. (**జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్**) జన్మ, మరణం, ముసిలితనం, వ్యాధి, దుఃఖం అనే దోషాలను అనుసంధించటం.

"**అశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశతః। న హవై సశరీరస్య సతః ప్రియాప్రియయో రపహతి రస్తి**" (ఛాం.8-12-1)

(శరీరం లేని ముక్తుడిని సుఖదుఃఖాలు స్పృశించవు. శరీరమున్నంతవరకూ ఈ జీవుడికి సుఖదుఃఖాలు నశించటం అనేది ఉండదు) అనిచెప్పినట్లు శరీరమున్నంతవరకూ జన్మ, మరణం, ముసలితనం, వ్యాధి మొదలైన దోషాలు తప్పించుకొనసాధ్యంకానివిగనుక ఆత్మజ్ఞానాన్ని పొందగోరే ఇతడు ఎల్లప్పుడూ వీటి దోషాలను అనుసంధించుకొనవలెను అన్నది ప్రకటితం. "జన్మమృత్యుజరావ్యాధులవల్ల వచ్చే దుఃఖం జన్మమృత్యుజరావ్యాధి దుఃఖం అనబడుతున్నది. అదే దోషం, ఆ దోషాన్ని అనుసంధించుకొనటం" అనే గదా "జన్మమృత్యుజరావ్యాధులు, వాటివలన కలిగే దుఃఖం అనేవి అన్నీ దుఃఖంతో పూర్తి అవుతాయిగనుకనూ, ముమ్ముందు దుఃఖాన్ని కలిగించేవి

**అసక్తిరనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు ।**
**నిత్యం చ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు ॥ 9**

**భా ॥ అసక్తిః - ఆత్మవ్యతిరిక్తపరిగ్రహేషు సఙ్గరహితత్వమ్; అనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు**

దర్శయితుమవర్జనీయత్వోక్తిః । అనుదర్శనం భూయోభూయోదర్శనమిత్యాహ - అనుసంధానమితి ॥ 8 ॥

తా॥ పూర్వమ్ ఇన్ద్రియార్థేషు వైరాగ్యమితి సాంస్పర్శి(క)కే శబ్దాదివిషయే విరక్తిరుక్తా ; ఇదానీమ్ అసక్తి-రిత్యాభిమానికేషు సఙ్గరహితత్వముచ్యత ఇతి పునరుక్తిం పరిహర్తుమ్ **ఆత్మవ్యతిరిక్తపరిగ్రహేష్విత్యుక్తమ్** । తర్హి గృహస్థస్య ముముక్షోరాభిమానికసర్వధర్మపరిత్యాగేన కథమాశ్రమధర్మో నిర్వర్త్యేతేత్యత్రోచ్యతే - **అనభిష్వఙ్గః పుత్రదారగృహాదిష్వితి**। నాత్ర తేషూపయుక్తానామపి స్వరూపేణ త్యాగో వివక్షితః; ప్రవ్రజితస్యాప్యవర్జనీయేషు సఙ్గమాత్రనిషేధాత్ - *న కుణ్డల్యాం నోదకే సఙ్గో న చేలే న చ విష్టరే । నాగారే నాసనే నాన్నే యస్య వై మోక్షవిత్తు సః ॥ ఇతి । అతో ధర్మోపయుక్తత్వ మాత్రేణ (తు) పరిగ్రహ ఏవేత్యభిప్రాయేణాహ- **శాస్త్రీయేతి** । సఙ్గే**ఽ**భిష్వఙ్గహేతుః, *సఙ్గాత్సఞ్జాయతే కామః (2.62) ఇత్యుక్తత్వాత్ । అతః కారణాభావాత్కార్యాభావ ఇతి భావః । అభిష్వఙ్గో**ఽ**తిసక్తిః ।

గనుకనూ, దుఃఖమవటంచేతనూ దోషమే రూపుదాల్చినవిగా ఉండేవి. దీన్ని అనుసంధించుకొనటం" అనే అర్థం చెప్పుకోవాలి. పొట్టు ఉన్నంతవరకూ బియ్యాన్ని వండి తినటానికి ఎలా కుదరదో, స్థూలసూక్ష్మరూపమైన శరీరం ఉన్నంతకాలం దోషాలని తొలగించుకొనటం తప్పదు. కనుక, ఆత్మజ్ఞానం కలిగి ముక్తిని పొందేంతవరకూ వాటిని మళ్ళీమళ్ళీ అనుసంధించుకోవాలి అని భావం. 8.

9. ప్రతిపదార్థం: -**అసక్తిః**= (ఆత్మకాని ఇతరవిషయాలలో) అభిమానం లేకుండా ఉండటం, **పుత్రదారగృహాదిషు**= సంతానం, భార్య, గృహం మొదలైనవాటిలో, **అనభిష్వఙ్గః**= కోరిక లేకపోవుట, **ఇష్టానిష్టోపపత్తిషు**= ఇష్టమైనదో, ఇష్టంకానిదో తనకి కలిగితే, **నిత్యం**= ఎల్లప్పటికిన్నీ, **సమచిత్తత్వం చ** = ఆనందమో అసహ్యమో పొందకుండా, మనస్సు ఎప్పటికీ ఒకే స్థితిలో ఉండటం.

వ్యా. ఈ శ్లోకంలో వెనుక చెప్పినగుణాలే కాకుండా ఇంకా మిగిలిన మూడు గుణాలని చెప్పుతున్నాడు. వెనుకటి శ్లోకంలో "**ఇంద్రియార్థేషు వైరాగ్యం**" అని శరీరం, వాక్కు, నేత్రం, ముక్కు, చెవి అనే ఇంద్రియాలని స్పృశించి సుఖదుఃఖాలని కలిగించే సాంస్పర్శికమైన విషయాల్లో వికారాన్ని పొందకపోవటం చెప్పబడింది. కనుక, పునరుక్తిలేదు. 13 (**అసక్తిః**) ఆత్మకాని సంపదలు మొదలైనవాటిలో ఆసక్తిలేకపోవటం. అలాగైతే, గృహస్థుడై ఉంటూ మోక్షంపొందాలనే కోరికగలవాడు భార్య, పుత్రులు ఇల్లు మొదలైనవాటిని సమూలంగా వదిలివేయాల్సి వస్తుందిగనుక, గృహస్థధర్మాన్నే అనుష్ఠించటం సాధ్యంకాదే అనే ప్రశ్నకి సమాధానం అందిస్తోంది. తరువాత 14. (**పుత్రదారగృహాదిషు అనభిష్వఙ్గః**) శాస్త్రంలో విధించబడిన గృహస్థధర్మానికి ఉపకరించేవాళ్ళు అన్నంతవరకూ పుత్రులు, భార్య, గృహం మొదలైనవాటిలో అతిశయించిన పాశం(దృష్టి) లేకుండా ఉండటం. వాళ్ళని పూర్తిగా వదిలివేయాలి అని ఇక్కడ చెప్పలేదు. ఎక్కువగా వాళ్ళని గురించిన పాశం ఉండకూడదు. అనే చెప్పబడుతోంది. మొదటి పదం గృహస్థధర్మానికి ఉపకరించని సంపద మొదలైనవాటిని పూర్తిగా వదలివేయాలి అని చెప్తున్నది. ఈ పదం గృహస్థధర్మానికి అవసరమైనంతవరకూ వారి/వాటిమీద అతిగా ఆసక్తికూడదు అని చెప్పబడుతున్నది. కనుక, పునరుక్తిదోషం లేదు. **న కుణ్డల్యాం నోదకే సఙ్గో న చేలే న చ విష్టరే । నాగారే నాసనే నాన్నే యస్య వై మోక్షవిత్తు సః॥** (ఎవనికి కమండలంలోనో, నీళ్ళల్లోనో, వస్త్రంలోనో, కూర్మాసనం మొదలైనవాటిలోనో, మఠంలో గాని, మృగచర్మంమొదలైనవాటిమీదగాని పట్టింపులేదో, ఆ సన్యాసియే మోక్షాన్ని పొందుతాడు) అని సన్యాసికీ వదలలేని కొన్నివిషయాలలో పట్టింపులేకపోవటమే విధింపబడింది గదా! అసక్తిః అని సంగమనే పట్టు లేకపోవటాన్ని చెప్పుతున్నది. "**సఙ్గాత్సఞ్జాయతే కామః**" (2.62) అనిచెప్పినట్లుగా సంగమనే పట్టునుండి కామమనే పాశం

*– తేషు శాస్త్రీయకర్మోపకరణత్వాతిరేకేణ శ్లేషరహితత్వమ్; సఙ్కల్పప్రభవేష్విష్టానిష్టోపనిపాతేషు హర్షోద్వేగరహితత్వమ్ ॥ 9 ॥*

**మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ।**
**వివిక్తదేశసేవిత్వమరతి ర్జనసంసది ॥ 10**

*భా॥ మయి–సర్వేశ్వరే చైకాన్త్యయోగేన స్థిరా భక్తిః; జనవర్జితదేశవాసిత్వం, జనసంసది చాప్రీతిః10.*

సాంస్పర్శికేష్టానిష్టయోస్సమచిత్తత్వస్యా- శక్యత్వాదాహ - **సఙ్కల్పప్రభవేష్వి**తి । పుత్రదారాదిప్రసఙ్గాత్తద్విషయత్వం యుక్తమేవేతి (చ) భావః ॥ 9 ॥

10. *మయీత్యనేనాన్యభక్త్యున్మూలనేనావ్యభిచారిత్వోపయుక్తాకారవివక్షా మాహ - **మయి సర్వేశ్వర** ఇతి । *అనన్యయోగేనేతి దేవతాన్తరాదిపరిత్యాగస్సంగృహీతః । తత ఏవ చావ్యభిచారిత్వం తన్మూలం స్థైర్యం, అన్యథా పునరుక్తేరిత్యభిప్రాయేణాహ -**ఐకాన్త్యయోగేన స్థిరే**తి । *అనన్యయోగేనాపృథక్సమాధినేతి శఙ్కరోక్తమేతేన ప్రత్యుక్తమ్।

కలుగుతుంది, సంగమనేకారణంలేనందున అభిష్వంగమనే పాశానికి అవకాశంలేదని భావన. 15. (**ఇష్టానిష్టోపపత్తిషు నిత్యం సమచిత్తత్వం చ**) మనస్సుకి వికారంపొందించే ఇష్టానిష్టాలు సంభవించినప్పుడు క్రమంగా ఆనందమో అసహ్యమో పొందకుండా, ఎల్లప్పుడూ కూడా మనస్సు ఒక్కలాగే ఉండటం. వర్షం, ఎండ, మలయమారుతం (చల్లనిగాలి), మొదలైనసాంస్పర్శికమైన ఇష్టానిష్టాలు ఇతడిని స్పృశించేటప్పుడు మనస్సు వాటివల్ల ఆనందించటమో, బాధపడటమో కాకుండా వాటికి చలించకుండా ఒక్కలాగే ఉండటం అనేదిలేదు గనుక, ఇక్కడ మనస్సుని వికారాన్ని కల్పించేదిగా గ్రహించాలి. పూర్వార్థంలో చెప్పబడిన, పుత్రదారగృహాది ఇష్టానిష్టాలు లభించినప్పుడు వాటిమీద మనస్సు ఎప్పుడూకూడా ఒకేవిధంగా – అంటే ఇష్టాలు లభిస్తే ఎక్కువగా సంతోషించటం, లభించక పోయినప్పుడు అయ్యో వాటిని పొందలేకపోయేనే అని ఎక్కువగా దుఃఖ(బాధ)పడటం అనేవి లేకుండా ఎప్పుడూ ఒక్కలాగే– ఉండాలి అని చెప్పటం జరిగింది. చకారం ఈ గుణాన్ని ముఖ్యమైనది అని చూపుతున్నది. 9

10. ప్రతిపదార్థం:–**మయి**= సర్వేశ్వరుడనైన నాయందు, **అనన్యయోగేన**= ఇతరులెవరియందును అభినివేశము లేనందున, **అవ్యభిచారిణీ**= చలించని(దృఢమైన)స్థితిగలది అయిన **భక్తిః చ**= భక్తిన్నీ, **వివిక్తదేశసేవిత్వమ్**= జనసంచారం లేని చోట్ల బ్రతకటం, **జనసంసది అరతిః** = జనసమూహంమీద రక్తి లేకపోవటమున్నూ.

మరొక మూడు గుణాలని చెప్తున్నాడు ఈ శ్లోకంలో. 16. (**మయి అనన్యయోగేన అవ్యభిచారిణీ భక్తిః చ**) సర్వేశ్వరుడినైన నామీద మరొకరిపై ఎటువంటి అభినివేశమూ లేనందున అవిచాల్యమైన (కదల్చటానికి వీలు లేని) (స్థిరమైన)స్థితిలో ఉన్న భక్తియు. ఈ గుణంగాని లేకపోతే, మిగతాగుణాలవల్ల ప్రయోజనం లేదు అన్నమాటని చివరగానున్న ఈ చకారం చూపుతోంది. (**మయి**) సర్వేశ్వరుడినైన నామీద భక్తిని కలిగి, మరొకరి మీదగూడా భక్తిని కలిగి ఉండటం రాజమహిషి అయిన ఆమె పనివాడిమీద ఆశపెట్టుకున్నట్లే చాలా క్రూరమైన దోషమని భావం. (**అనన్యయోగేన అవ్యభిచారిణీ భక్తిః**) మరెవరిమీదా అభినివేశం లేదుగనుక, చలించని భక్తి. దీనివల్ల పొరపాటునకూడా ఇతరభక్తిలేనందున ఇది మరెవరిమీదనూ ప్రసరించనటువంటి భక్తి అని తెలియజెయ్య బడుతున్నది. ఇలా మొదటిపదం హేతువునీ, రెండో పదం స్థిరంగా ఉండటం అనే దాని స్థితిని చూపుతున్నాయిగనుక పునరుక్తి లేదు. "**అనన్యయోగేన**" అనే పదానికి "**అపృథక్సమాధినా**" అని జీవబ్రహ్మైక్యజ్ఞానాన్ని శంకరులు అర్థంగా చెప్పటం "**అవ్యభిచారిణీ**" అనే పదంతో కుదరదు. ఆ పదానికి "**నాన్యో భగవతో వాసుదేవాత్పరః అస్తి; అతః స ఏవ నః గతిః ఇత్యేవం నిశ్చితా బుద్ధిః**" (వాసుదేవునికంటె మీదివాడు ఎవరును లేరు. కనుక అతడే మనకు రక్షకము" అనే నిశ్చయజ్ఞానం) అని వారే భాష్యం చెప్పటం గమనీయం. గీతలోనూ, ఇంకా మరెన్నో

**అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థచిన్తనమ్ ।**
**ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమజ్ఞానం యదతోఽన్యథా ॥ 11**

**భా॥ ఆత్మని జ్ఞానమ్ – అధ్యాత్మజ్ఞానమ్ తన్నిష్ఠత్వమ్; తత్త్వజ్ఞానార్థచిన్తనమ్ – తత్త్వజ్ఞానప్రయోజనం యచ్చిన్తనం తన్నిరతత్వమిత్యర్థః; జ్ఞాయతేనేనాత్మేతి జ్ఞానమ్, ఆత్మజ్ఞానసాధనమిత్యర్థః; క్షేత్రసంబంధినః**

న వ్యభిచరితుం శీలమస్యా ఇత్యవ్యభిచారిణీతి । సమాధివిరోధపరిహారాద్యర్థం వివిక్తేత్యాది । అహేరివ గణాద్భీతః (భా.మో.251.3) ఇత్యాదివత్ । ఉక్తం చ మోక్షధర్మే -నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ। సత్యం ధృతిర్దణ్డనిధానమార్జవం తతస్తతశ్చోపరమః క్రియాభ్యః ॥ (283.38) ఇతి । జనోఽత్ర సత్త్వేతరేతరః ॥ 10 ॥

11.తా.చం.॥ *అధ్యాత్మజ్ఞాననిత్యత్వమిత్యత్ర నిత్యశబ్దేనావిచ్ఛిన్నానువృత్తిర్వివక్షితేత్యాహ - **తన్నిష్ఠత్వ**మితి । తత్త్వ- జ్ఞానార్థచిన్తనమితి, ఉక్తస్య తత్త్వజ్ఞానస్య అర్థచిన్తనమిత్యనుచితమ్; న హి తత్త్వజ్ఞానస్య కోఽర్థ ఇతి చిన్తనప్రకారః, అపితు తత్త్వం కిమితి తతస్తత్త్వచిన్తనమితి వా తత్త్వార్థచిన్తనమితి వా వక్తవ్యమ్; న పునస్తత్త్వజ్ఞానార్థచిన్తనమితి । ఏవం తత్త్వజ్ఞానవిషయస్య ప్రయోజనస్య వా చిన్తనం, తత్త్వజ్ఞాపురుషార్థదర్శనమిత్యాదికమపి మన్దప్రయోజనమ్; దర్శనశబ్దశ్చాత్ర

---

స్థలాల్లోనూ ఇతరదైవాలమీద భక్తిని కలిగియుండటం వర్జింపబడింది గనుక ఇక్కడ కూడా అదే అర్థాన్ని చెప్పటం యుక్తం. 17. (**వివిక్తదేశసేవిత్వం**) జనసంచారంలేని అనువైన ప్రదేశంలో జీవించటమంటే ఇష్టత. 18. **జనసంసది అరతిః**–సంసారిజనసమూహాలంటే అభినివేశంలేకపోవటం. ఈ రెండుగుణాలూ ఇతడు ఆత్మధ్యానం చేసుకొనటానికి విచ్ఛేదంలేకుండా ఉండటానికి అవశ్యమైనవి. జనసమూహమని సామాన్యంగా చెప్పినా, సాత్త్వికులైన సత్పురుషుల సహవాసం ధ్యానానికి విచ్ఛేదాన్ని కలిగించదు గనుక, రజస్తమోగుణాలుగల సంసారిజన–సందోహాన్నే ఇక్కడ చెప్పటం జరుగుతోంది. **అహేరివ గణాద్భీతః సన్మానాన్మరణాదివ । కుణపాదివచ స్త్రీభ్యః తం దేవా బ్రాహ్మణం విదుః॥** (భార.శాం.251.13) (జనసందోహాన్ని చూస్తే పాముని చూసినట్లుగానూ, సన్మానాన్ని చూస్తే మరణాన్ని చూసినట్లుగానూ, స్త్రీలని చూసినట్లైతే శవాన్ని చూసినట్లున్నూ ఎవడు భయపడి జంకుతాడో, అతడినే దేవతలు బ్రాహ్మణుడు అని తెలుసుకుంటారు) అనిన్నీ, **నైతాదృశం బ్రాహ్మణస్యాస్తి విత్తం యథైకతా సమతా సత్యతా చ । శీలే స్థితిః దణ్డనిధానమార్జవమ్ తతస్తతశ్చోపరమః క్రియాభ్యః ॥** (భార.శాం.283.38) (వేరుగా జీవించటం (అందరిదగ్గరా సమంగా ఉండటం, నిజం చెప్పుండటం, నియతమైన నడవడి కలిగియుండటం, పలాశదండం ధరించటం, ఋజుత్వం, సాంసారికమైన ఆయా కర్మలనుండి విరమించటం, అనే గుణాలకంటే బ్రాహ్మణుడికి వేరు సంపద లేదు) అని మోక్షధర్మంలో చెప్పబడినది ఇక్కడ అనుసంధేయం. 10.

11. ప్రతిపదార్థం– **అధ్యాత్మజ్ఞాననిత్యత్వం** = ఆత్మవిషయమైన జ్ఞానంలో ఎప్పుడూ కూడా మునిగిపోవటం **తత్త్వజ్ఞానార్థచిన్తనం** = యథార్థజ్ఞానం కలగటానికి ఉపయోగించే చిన్తనం, **ఏతత్** = వెనక చెప్పిన 20 గుణాలూ, **జ్ఞానమితి ప్రోక్తం** = ఆత్మజ్ఞానసాధనమని చెప్పబడుతున్నది. **యత్ అతః అన్యథా** = దీనికంటె వేరైనవి అన్నీకూడా **అజ్ఞానమ్** = ఆత్మజ్ఞానానికి ఆటంకాలని కలిగించేవే.

వ్యా. ఈశ్లోకంలో మరిరెండు గుణాలనిగురించి చెప్పి ఈప్రకరణాన్ని పూర్తిచేస్తున్నాడు. 19. (**అధ్యాత్మ–జ్ఞాననిత్యత్వమ్**) ఆత్మవిషయకమైన జ్ఞానంలో ఎప్పుడూకూడా పూర్తిగా మునిగిపోవటం. 20. (**తత్త్వజ్ఞానార్థ–చిన్తనం**) యథార్థమైన(ఉన్నదాన్ని ఉన్నట్టుగాతెలిపే) జ్ఞానమే ప్రయోజనంగాగల చిన్తనంలోనే ఎప్పుడూ ఉండటం. ఈ పదానికి "తత్త్వజ్ఞానముయొక్క అర్థచిన్తనం" అని అర్థంచెప్పటం కుదరదు. **తత్త్వం కిమితి చిన్తనం** అనో **తతస్తత్త్వచిన్తనం** అనో **తత్త్వార్థచిన్తనం** అని ఇక్కడ చెప్పవలసి ఉండగా, తత్త్వజ్ఞానార్థచిన్తనమని చెప్పటం సరిగ్గా కుదరలేదు. అర్థశబ్దానికి విషయం అనో ప్రయోజనం అనో అర్థం చెప్పి, తత్త్వజ్ఞానవిషయమైన చిన్తనం అనిగాని, తత్త్వజ్ఞానంతాలూకు ప్రయోజనంగురించిన చిన్తనం అనిగాని చెప్పటంలో విశేషార్థస్వారస్యం లేదు. కనుక,

***పురుషస్యామానిత్వాదిక ముక్తం గుణబృన్దమేవాత్మజ్ఞానోపయోగి, ఏతద్వ్యతిరిక్తం సర్వం క్షేత్రకార్య మాత్మజ్ఞాన-విరోధీత్యజ్ఞానమ్ ॥ 11 ॥***

***భా॥ అథ ఏతద్యో వేత్తీతి వేదితృత్వలక్షణేనోక్తస్య క్షేత్రజ్ఞస్య స్వరూపం విశోధ్యతే -***

***జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వామృతమశ్నుతే ।***

అధ్యేతృభి ర్న పఠ్యతే; తతోస్యార్థాన్తరముచితమాహ - **తత్త్వజ్ఞానప్రయోజన**మితి । ఫలితమన్యత్ర చిన్తారాహిత్యమభిప్రేత్య ఆహ- **తన్నిరతత్వమిత్యర్థ** ఇతి । అమానిత్వాదీనాం సర్వేషామవిశేషేణ జ్ఞానశబ్దనిర్దేశోచితం నిర్వచనమాహ - **జ్ఞాయతే ఽనేనే**తి । ఆపాతప్రతీత్యాదేః పూర్వసిద్ధత్వాదపరోక్షాదిజ్ఞానమిహ వివక్షితమ్ । *ఏతజ్జ్ఞానమితి నిర్దిశ్య *యదతో ఽన్యథేతి సామాన్యేన తద్వ్యతిరిక్తస్య సర్వస్యాజ్ఞానతోక్తిస్తస్య సర్వస్య పరిహరణీయత్వపరేత్యభిప్రాయేణాహ - **క్షేత్ర-సమ్బన్ధిన** ఇతి । క్షేత్రసంబన్ధోక్తిస్తదత్యన్తనివృత్తేః జ్ఞానసాపేక్షత్వసూచనార్థా । *ఏతదిత్యవచ్ఛిద్య నిర్దేశేనాభిప్రేతం **గుణబృన్ద మేవే**త్యవధారణేన వివృతమ్ । న కేవలం ప్రకృతగుణప్రతిపక్షభూతమానిత్వాదిమాత్ర మిత్యభిప్రాయేణాహ- **ఏత ద్వ్యతిరిక్తం** సర్వమితి । *అజ్ఞానమిత్యత్ర కరణవ్యుత్పత్తినైరపేక్ష్యాత్ప్రసిద్ధభావవ్యుత్పత్త్యనుసారేణ జ్ఞానవిరోధిత్వముచ్యత ఇత్యాహ - **క్షేత్రకార్యమాత్మజ్ఞానవిరోధీత్యజ్ఞాన**మితి । అవైరూప్యాయ కరణార్థత్వే ఽప్యసౌ ఫలితోక్తిర్వా ॥ 11 ॥

**తత్త్వజ్ఞానమే ప్రయోజనంగాగల చిన్తనం** అని అర్థం గ్రహించబడుతోంది. వేరువిషయాల చిన్తనం లేకుండా, ఇతడికి ఆవశ్యకమైనది గనుక ఈ చింతనంలోనే పూర్తిగా అభినివేశంతో ఉండాలని తెలుపబడుతోంది. "**తత్త్వజ్ఞానార్థదర్శనమ్**" అని కొంతమంది పాఠాన్తరాన్ని చెప్తుతారు. "చిన్తనం" అనే బహువ్యాప్తంగా ఉన్నపాఠం. ఇక శ్లోకంతాలూకు తరువాతిభాగంచేత క్షేత్రకార్యమైన (అంటే శరీరసంబంధంవల్ల కలిగిన) ఈ ఇరవై గుణాలూ ఆత్మజ్ఞానసాధనమైనవని, మిగతాగుణాలు దానికి ఆటంకాలుగా ఉన్నవేనని చెప్తున్నాడు. (**ఏతత్ జ్ఞానమితి ప్రోక్తమ్**) అమానిత్వం మొదలైన ఇంతవరకూ చెప్పబడిన ఇరవై గుణాలూ ఆత్మజ్ఞానసాధనంగా నాచేత చెప్పబడుతున్నాయి. ఈ గుణాలన్నింటినీ జ్ఞానమని చెప్పటం కుదరదు గనుక "**జ్ఞాయతే అనేన(ఆత్మా) ఇతి జ్ఞానమ్**" అన్న వ్యుత్పత్తిచేత జ్ఞానశబ్దం ఇక్కడ జ్ఞానసాధనాన్ని చెప్తున్నట్టుగా భావించాలి. శరీరంతో చేరియున్న చేతనుడికి ఇంతవరకూ చెప్పబడిన అమానిత్వాదిగుణాలు ఇరవైయిన్నీ ఆత్మజ్ఞానం కలగటానికి ఉపకరించేవన్నమాట. సాధారణంగా జ్ఞానమని చెప్పినా, ఈ ప్రకరణానుసారంగా, ఇది ఆత్మజ్ఞానాన్ని గురించినదే అని గ్రహించాలి. అందులోనూ, ఇన్నిగుణాలచేత సాధింపబడవలసినదని చెప్పటంవల్ల ఆత్మసాక్షాత్కారానికి ఇవన్నీ సాధనాలనిస్పష్టమైంది. ఆత్మని గురించిన జ్ఞానం ఈ గుణాలు కలగటానికి పూర్వంకూడా ఉన్నది గదా! (**యత్ అతః అన్యథా తత్ అజ్ఞానం**) శరీరసంబంధంవల్ల కలిగే ఇతరగుణాలన్నీ ఆత్మజ్ఞానానికి ఆటంకమైనవే. అజ్ఞానమన్నపదంలో ఉన్న "**నఞ్**" విరోధి అనే అర్థంగలది. ఇరవైగుణాలనీ జ్ఞానసాధనాలనిచెప్పి, శరీరసంబంధంవల్లకలిగే ఇతరగుణాలన్నీ దానికి వ్యతిరేకమైనవే అనటంచేత, ఈ ఇరవైగుణాలకీ ఎదిరి-వ్యతిరేకమైన మానిత్వం, మొదలైనవి మాత్రమే కాకుండా, శరీరసంబంధంవల్ల కలిగే ఇతరగుణాలన్నీ ఆత్మజ్ఞానం కలగటానికి ఆటంకాలుగానే ఉన్నవని స్పష్టంచేస్తున్నాడు. జ్ఞానశబ్దానికి ఆత్మజ్ఞానమనే అర్థం చెప్పుకొని అజ్ఞానశబ్దం దానికి (ఆత్మజ్ఞానానికి) విరోధిని చెప్తున్నదని తీసుకోవాలి. లేదా, "**ఏతత్ జ్ఞానమ్**" అన్నప్పటివలెనే జ్ఞానశబ్దం జ్ఞానసాధనాన్ని చెప్తున్నట్టుగా తీసుకొని అజ్ఞానశబ్దం జ్ఞానసాధనవిరోధిని చెప్తున్నట్లు చెప్పవచ్చును. అప్పుడు జ్ఞానవిరోధి అన్నది తాత్పర్యార్థంగా ఉంటుంది. 11.

12. ఇట్లా ఇంతవరకూ 'క్షేత్రం' అనబడే శరీరమూ, దాని కార్యాలూ వివరింపబడ్డాయి. ఇక మొదటి శ్లోకంలో "**ఏతద్యో వేత్తి**" అని ఆ శరీరాన్ని తెలిసినవాడుగా చెప్పబడిన క్షేత్రజ్ఞుడనబడే జీవుడి స్వరూపం ఈ 12వ శ్లోకంనుంచి ఆరు శ్లోకాలలో వివరించబడుతున్నది.

ప్రతిపదార్థం:- ***యత్ జ్ఞాత్వా***= దేనిని తెలుసుకొన్నట్లైతే, ***అమృతం అశ్నుతే***= నాశంలేని ఆత్మని పొందుతున్నాడో, ***యత్ తత్ జ్ఞేయం***= ఇటువంటి ప్రాప్యమైన ఆ ఆత్మస్వరూపాన్ని గురించి, ***ప్రవక్ష్యామి***= బాగా

**అనాది మత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥**

**భా ॥ అమానిత్వాదిభిస్సాధనైః జ్ఞేయం ప్రాప్యం యత్ప్రత్యగాత్మస్వరూపం తత్ప్రవక్ష్యామి, యత్**

తా ॥ జ్ఞాతా హి పూర్వముద్దిష్టః – *స చ యో యత్ప్రభావశ్చ(3) ఇతి; స ఏవ పునః పరామృష్టః; తత్కథం *జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామీత్యుచ్యత ఇత్యత్రాహ **అథే**తి। వేద్యవిశేషస్యాత్మనో లక్షణతయా హి వేదితృత్వం ప్రాగుక్తమితి భావః। అత ఏవ *జ్ఞేయం యదిత్యాదేః పరబ్రహ్మవిషయత్వభ్రమో నిరస్తః, క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానమితి ప్రక్రమాత్, క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా(34) ఇతి ఉపసంహరిష్యమాణత్వాత్; మధ్యే చ *ప్రకృతిం పురుషం చైవేతి తయోరేవ నిరూపణాత్, ఇన్ద్రియాధీనభోగత్వోత్క్రమణగుణవశ్యత్వాదివచనాచ్చ। స్వరూపశబ్దేన నపుంసకనిర్దేశవివక్షా-ద్యోతనమ్; వక్ష్యమాణబ్రహ్మశబ్దాపేక్షయా వా నపుంసకత్వమ్ । స్వేతరసమస్తవ్యావర్తకం హి లక్షణమ్ । తత్ర వేదితృత్వలక్షణేన వివిక్తస్వరూపస్య కిమన్యత్స్వరూపశోధనమితి చేత్, తన్న, లక్షణేనాన్యత్వమాత్రం హి ప్రతీయతే, న పునర్భావాభావరూపాః సర్వేప్రకారాః; యథా గన్ధవతీ పృథివీత్యత్ర తేనాకారేణ జలాదివ్యావృత్తిమాత్రం హి ప్రతీయతే, న పునః పాకజరూపాదిమత్త్వాదికమ్, తద్వదిహాపి జ్ఞాతృత్వలక్షణాభిధానేపి తస్య జ్ఞాతుః కార్యత్వాకార్యత్వాదివివేకో న

చెప్పుతున్నాను, **అనాది**= (ఈ ఆత్మ అనబడేది ఆది లేనిది,(అంతమూ లేనిది); **మత్పరం**= నాకు శేషమైయున్నది, **బ్రహ్మ**= చాలా పెద్దదిగా నున్నది, **తత్**= అది, **న సత్ న అసత్ ఉచ్యతే** =(కార్యావస్థలోనున్న ఆత్మనిచెప్పే) 'సత్' అనే శబ్దంచేతగాని, (కారణావస్థలోనున్న ఆత్మని చెప్పే) 'అసత్' అనే శబ్దంచేతగాని చెప్పబడటానికి తగినదిగాదు.

వ్యా. (**జ్ఞేయం యత్ తత్ ప్రవక్ష్యామి**) అమానిత్వం మొదలైన సాధనాలచేత సాక్షాత్కరించుకోదగినదై, పొందబడ దగినదైన ఆత్మతాలూకు స్వరూపాన్ని గురించి చెప్తున్నాను. క్షేత్రజ్ఞుడు అనిన్నీ, "**ఏతద్యో వేత్తి**" అని తెలుసుకొనేవాడుగా చెప్పబడినవాడినిగదా "**స చ యో యత్ ప్రభావః చ**" (3) అని వెనక చెప్పుతూ మున్ముందు వివరించబడుతుందని ప్రతిజ్ఞ చెయ్యబడింది! అతడినిగురించిన వివరం మొదలుపెట్టబోతూ **జ్ఞాత** అని చెప్పకుండా, "**జ్ఞేయం**" అని ఎందుకు చెప్తున్నాడు? అంటే, సాక్షాత్కరించుకొని పొందదగిన ఆత్మస్వరూపంతాలూకు లక్షణమే "**ఏతత్ యో వేత్తి**" ఇత్యాదిస్థలాల్లో చెప్పబడింది. ఆ తెలుసుకొనే జ్ఞాత అయిన జీవుడే వెనక చెప్పిన అమానిత్వాది సాధనాలచేత సాక్షాత్కరింపబడుతున్నాడు. కనుక, అతడిని ఇక్కడ **జ్ఞేయ**మని చెప్పటంలో దోషంలేదు. పరమాత్మ-స్వరూపంకూడా సాక్షాత్కరింపజేసుకొనదగినదే అయినా, ఈ ప్రకరణంలో పరమాత్మని గురించిన మాట లేదుగనుక, ఇక్కడ **జ్ఞేయం** అనబడేది పరమాత్మకానేరదు. ప్రారంభంలో "**క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానమ్**"(2) అని శరీరాన్ని గురించిన్నీ, జీవుడిని గురించిన్నీ వివరింపబడబోతుందని ప్రతిజ్ఞ ఉన్నది. ఈ అధ్యాయం చివరిశ్లోకంలో "**క్షేత్రక్షేత్రజ్ఞయోరేవ-మన్తరం జ్ఞానచక్షుషా**"(34) అని క్షేత్రక్షేత్రజ్ఞులే ఈ అధ్యాయంలో వివరించబడ్డారని చెప్పబడుతున్నది. మధ్యనికూడా, **ప్రకృతిం పురుషం చైవ** (19) అని ఈ ఇద్దరిగురించే చెప్పబడుతున్నది. పైగా, ఇక్కడ జ్ఞేయంగా చెప్పబడినవాడికి ఇంద్రియాలతో అనుభవించేస్వభావమూ, దేహంలోంచి బైటికివెళ్ళటం, గుణాలకివశపడి ఉండటం, చెప్పబడు తున్నాయి. కనుక, ఇక్కడ **జ్ఞేయ**శబ్దంచేత పరమాత్మ చెప్పబడలేదనీ, జీవాత్మే చెప్పబడుతున్నాడనీ స్పష్టం. "**జ్ఞేయం**" అని నపుంసకలింగంగా చూపబడినది జీవాత్మస్వరూపాన్ని విషయంగాతీసుకొని శ్లోకం ఉత్తరఖండంలో ఉన్న బ్రహ్మశబ్దాన్ని భావించటం జరిగిందని తీసుకొనాలి. తెలుసుకొనేవాడిగా, ఆత్మకి ఇదివరకే లక్షణం చెప్పబడ్డది. లక్షణం అంటే ఇతరవస్తువులకంటే భిన్నత్వాన్ని చూపేదే గదా! ఇంతకిమించి, ఆత్మస్వరూపాన్నిగురించి చెప్పవలసిన అవసరమేమొచ్చింది? అంటే, లక్షణంచేత ఇతరవస్తువులకంటే భిన్నత్వంమాత్రమే చెప్పబడుతుంది. ఆ వస్తువుకి ఉన్నవీ, లేనివీ అయిన ఇతరగుణాలు(స్వభావాలు) చెప్పటం ఉండదు. భూమికి గంధం కలిగియుండటం అనే లక్షణం చెప్పటంచేత జలంకంటే దానికి భిన్నత్వం సిద్ధిస్తుందే తప్ప దానికి పాకంచేత వచ్చే రూపాదులుకూడా ఉంటాయి అని సిద్ధించదుగదా! అదేవిధంగా ఇక్కడ జ్ఞాతృత్వాన్ని లక్షణంగా చెప్పినా, జ్ఞాత అయిన ఆ ఆత్మ

**జ్ఞాత్వా జన్మజరామరణాదిప్రాకృతధర్మరహితమమృతమాత్మానం ప్రాప్నోతి; అనాది – ఆదిర్యస్య న విద్యతే, తదనాది; అస్య హి ప్రత్యగాత్మన ఉత్పత్తిర్న విద్యతే; తత ఏవాన్తో న విద్యతే, శ్రుతిశ్చ *నజాయతే మ్రియతే వా విపశ్చిత్ (కఠ.2-18) ఇతి; మత్పరమ్ – అహం పరో యస్య తన్మత్పరమ్, *ఇతస్త్వన్యాం**

సిద్ధ్యేత్; అతస్స వక్తవ్య ఇత్యభిప్రాయేణ *జ్ఞేయమిత్యనేన సూచితాం సంగతిమాహ – **అమానిత్వాదిభి**రితి। **ప్రవక్ష్యామి** – ప్రకర్షేణ యథావద్వక్ష్యామీత్యర్థః। *అనాదిమదితి పదచ్ఛేదో న యుక్తః, ప్రత్యయమన్తరేణాపి బహువ్రీహివశాత్తదర్థసిద్ధే రిత్యభిప్రాయేణాహ – **ఆదిర్యస్యే**తి। అనాది – కారణరహితమిత్యర్థః। అయమర్థః *నాత్మా శ్రుతేః (బ్ర.2-3-18) ఇత్యధికరణసిద్ధ ఇత్యభిప్రాయేణాహ – **అస్య హీ**తి। పూర్వోక్తామృతత్వేపి హేతురయమిత్యభిప్రాయేణాహ – **తత ఏవే**తి। ఉభయత్ర ప్రమాణమాహ – **శ్రుతిశ్చే**తి। *అనాదిమదితి పదచ్ఛేదే౽త్ర నిర్దిశ్యమానం బ్రహ్మ పరశబ్దేన విశేషణీయమ్; తచ్చాప్రకరణత్వాదస్వరసమ్; అతః ప్రకరణోచితపదచ్ఛేదార్థమాహ – **అహం పరో యస్యే**తి। ప్రాగుక్తసంగ్రహో హ్యయమిత్యభిప్రాయేణాహ – **ఇతస్త్వన్యామి**తి। పరశబ్దో౽త్ర శేషిపరః। శరీరత్వే శేషత్వే చ

కార్యవస్తువా లేక కారణవస్తువా? ఇత్యాది విషయాలలో స్పష్టత లభించదు. కనుక, ఆ స్పష్టతలు రావటానికి వెనకటి శ్లోకాల్లో చెప్పబడ్డ అమానిత్వం, మొదలైన సాధనాలవల్ల తెలుసుకోదగిఉండటం, అనాదిగానుండటం, మొదలైన అనేకస్వభావాలు తెలుసుకొనే ఆత్మకి ఇక చెప్పబడుతున్నాయి. (**ప్రవక్ష్యామి**) విశేషంగా ఉన్నదాన్ని ఉన్నట్లుగా చెప్తున్నాను. (**యత్ జ్ఞాత్వా అమృతం అశ్నుతే**) ఏ ఆత్మ స్వరూపాన్ని తెలుసుకొన్నట్లైతే జన్మ, ముసలితం, మరణం మొదలైన ప్రకృతియొక్క గుణాలు లేనటువంటి తన ఆత్మస్వరూపాన్ని ఉపాసకుడు పొందుతున్నాడో, ఆ ఆత్మస్వరూపాన్నిగురించి చెప్తున్నానని మొదటిపాదంతో కలుపుకొని అర్థంచెప్పుకొనవలెను. ఇక ఆత్మస్వరూపంతాలూకు గొప్పదనాలు చెప్పబడుతున్నాయి. – (**అనాది**) దేనికి ఆది(కారణం)లేదో అది అనాది. ఈ జీవాత్మ ఒకప్పుడు సృష్టింపబడటమన్నది లేదని తాత్పర్యం. దీన్ని చెప్తున్నది 'ఈ జీవాత్మ ఒకప్పుడు నశించి పోవటం అన్నది లేనిది' అని మొదటిసగంలో అమృతశబ్దంచేత చెప్పటానికి కారణమౌతున్నది. జీవాత్మకి ఉత్పత్తి-వినాశాలులేవు అనే ఈవిషయం "**న జాయతే మ్రియతే వా విపశ్చిత్**" (కఠ. 2. 18) (జ్ఞానంగల జీవుడు ఒకప్పుడు సృష్టింపబడుట లేదు. నశించటమూ లేదు) అని ఉపనిషత్తులోనూ, "**నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః**" (బ్ర.సూ. 2.3.18) (ఆత్మ సృష్టింపబడటం లేదు, శ్రుతి అట్లు చెప్పటంచేతనున్నూ ఆ శ్రుతులనుంచి ఆత్మ నిత్యమైనది అని తెలియటంవల్లనున్నూ) అని బ్రహ్మసూత్రంలోకూడా చెప్పబడింది. (**మత్పరమ్**) పరమాత్మనైయైనన్ను పరుడిగా, శ్రేష్ఠుడిగా నాయకుడిగా గలది. ఇదే గీతలో "**ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతామ్**"(7.5) అని జీవాత్మ స్వరూపం పరమాత్మకి ప్రకారమై శరీరమై ఉండటంవల్ల ఆయనకి శేషమైఉండటమే సహజమైనలక్షణంగా గలది అని ఘోషింపబడుతోంది. జీవాత్మస్వరూపం పరమాత్మకి శరీరమై ఉండటం అనేది "**య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరో, యమాత్మా న వేద, యస్యాత్మా శరీరమ్, య ఆత్మానమన్తరో యమయతి॥**"(బృ. 5. 7. 22, మాధ్యందిన శాఖ) (ఏ పరమాత్మ జీవాత్మకి బయటా, లోపలా ఉన్నాడో, ఎవనిని ఆత్మ తెలుసుకొనలేదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మను లోనికి ప్రవేశించి నియమించుచున్నాడో) అన్న వేదవాక్యంలోనూ, జీవాత్మ పరమాత్మకు శేషమైయున్నది అని "**స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిత్ జనితా న చాధిపః**"(శ్వే. 6-9) (ఇంద్రియాలకి ప్రభువైన జీవుడికి స్వామియై, జగత్కారణమైయున్నవాడు ఆ పరమాత్మ, అతడిని సృష్టించువాడుగాని, అతడికి ప్రభువైనవాడుగాని ఎవరునులేరు), "**ప్రధాన క్షేత్రపతిర్గుణేశః**"(శ్వే. 6-16) (మూలప్రకృతి, జీవుడు అనే రెండు తత్త్వములకును స్వామియై, కల్యాణగుణాలకి స్థానమైయున్నవాడు) అన్న వేదవాక్యాలలోకూడా ఘోషింపబడిందిగదా! కొంతమంది "**అనాదిమత్**", "**పరంబ్రహ్మ**" అని పదవిభజన చేస్తారు. ఇది జీవప్రకరణంగనుక, పరంబ్రహ్మ

***ప్రకృతిం విద్ధి మే పరామ్, జీవభూతాం(7.5) ఇతి హ్యుక్తమ్ । భగవచ్ఛరీరతయా భగవచ్ఛేషతైకరసం హ్యాత్మస్వరూపమ్; తథా చ శ్రుతిః – *య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి (బృ.5.7.22.మా) ఇతి, యథా *స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః (శ్వే.6.9), *ప్రధానక్షేత్రపతిర్గుణేశః (శ్వే.6.16) ఇత్యాదికా । బ్రహ్మ –***

క్రమాచ్ఛ్రుతిమాహ – **తథా చే**తి । ఏతేన *మత్పరమితి పదచ్ఛేదేర్థాసంభవాన్మతుపో బహువ్రీహిణా సమానార్థత్వే**ఽ**పి ప్రయోగః శ్లోకపూరణార్థ ఇతి శఙ్కరోక్తం ప్రత్యుక్తమ్ । నను పరశబ్దేనావిశేషితో**ఽ**పి బ్రహ్మశబ్దః పరమాత్మన్యేవ ముఖ్యః, తత్కథమస్య జీవవిషయత్వమిత్యత్రాహ –**బృహత్త్వగుణయోగీ**తి । అణుత్వేన శ్రుతిసిద్ధస్య సంకుచితజ్ఞానస్య కథం బృహత్త్వమిత్యత్రాహ – **శరీరాదిభి**రితి । పరిచ్ఛేదరహితమ్ – స్వతస్సర్వవిషయత్వార్హస్య జ్ఞానస్య సంకోచరహితమిత్యర్థః । స్వరూపావిర్భావదశాయాం బృహత్త్వం శ్రుతిసిద్ధమిత్యాహ – సచేతి । అనన్తస్వభావస్య పరిచ్ఛిన్నత్వాసంభవాదానన్త్య మౌపచారికమిత్యత్రాహ – **శరీరపరిచ్ఛిన్నత్వం చే**తి । ఔపాధికమవస్థాభేదేనావిరుద్ధం చేత్యభిప్రాయః। ఔపచారికస్యాపి బ్రహ్మశబ్దప్రయోగస్య ప్రసిద్ధిమాహా – **ఆత్మన్యపీ**తి । అత ఏవ హి పరం బ్రహ్మేతి విశేషణస్య సార్థతేత్యభిప్రాయః । అత్రైవ శాస్త్రే బహుషు ప్రదేశేషు ప్రత్యగాత్మన్యేవ బ్రహ్మశబ్దప్రయోగం దర్శయతి – **న గుణాని**తి । **బ్రహ్మభూయాయ** – బ్రహ్మత్వాయ । న హి జీవస్య ముక్తస్యాపి సాక్షాద్బ్రహ్మత్వమ్, *మమ

అని జీవుడినిచెప్పటంలో స్వారస్యం లేదు. అంతేకాక, అనాది అంటేనే ఆది లేనిది అని స్పష్టంగా ఉన్నందున దానికి మతుప్రత్యయంచేర్చి చెప్పటం ప్రయోజనంలేనిదే అవుతుంది. శంకరులు "మత్పరం" అని పదవిభజన చెయ్యటంలో అర్థం కుదరదుగనుక, అనాదిమత్ అనే పదవిభజన చెయ్యబడాలి. మతుప్రత్యయం అర్థరహితమైనా శ్లోకాన్ని పూర్తిచెయ్యటానికి పాదపూరణం అని భాష్యం చెప్పేరు. ఇక్కడ చూపినట్లుగా "మత్పరం" అనటానికి చాలాచక్కగా సరిపోవటంచేత మతుప్రత్యయాన్ని శ్లోకపాదపూరణంగా తీసుకోవలసిన అవసరమేలేదు. (బ్రహ్మ) చాలా పెద్దదిగా ఉన్నది. "పరంబ్రహ్మ" అనే శబ్దంలాగనే, బ్రహ్మశబ్దంకూడా పరమాత్మలోనే ముఖ్యార్థంగలదే. అది ఇక్కడ జీవుడిని చెప్పటం ఎలా కుదరుతుంది? అంటే, జీవుడికీ, జ్ఞానగుణంచేత బృహత్వం ఉండటంవల్ల ఆ అర్థంతో "బ్రహ్మ" అని చెప్పబడుతున్నాడు. "అణుస్వరూపాన్ని గలదిగా వేదవాక్యాలవల్ల స్పష్టమై పరిమితమైన జ్ఞానంగల జీవాత్మస్వరూపానికి జ్ఞానంచేత బృహత్త్వం ఎట్లా కుదరుతుంది?" అన్నట్లైతే, సహజంగా అంతటా వ్యాపించే జ్ఞానంగల జీవాత్మస్వరూపానికి శరీరసంబంధంచేతనే జ్ఞానం పరిమితమైంది. ఆ శరీరసంబంధం తొలగిపోతే "స చానన్త్యాయ కల్పతే"(శ్వే.5.9)(అణువైన ఆజీవుడు (ముక్త్యవస్థలో జ్ఞానంచేత) అంతటా వ్యాపిస్తున్నాడు) అని చెప్పినట్లుగా జీవుడు జ్ఞానంచేత అంతటావ్యాపించటంబట్టి ఆ జీవుడిని "బ్రహ్మ" అని చెప్పటంలో తప్పులేదు. "సహజంగా అంతటా వ్యాపించేజ్ఞానంగలవాడు సంసారదశలో పరిచ్ఛిన్నజ్ఞానం గలవాడై యుండటం కుదరదుగనుక "ముక్తిదశలో ఇతడి జ్ఞానం వ్యాప్తిని చెందటం జరుగుతుంది. కనుకనే "ఇతడు అంతటా వ్యాపిస్తున్నాడు అన్నది ఔపచారికమే" అని అన్నట్లైతే, కర్మచేత ఇతడికి ఉన్న శరీరసంబంధంచేతనే ఇతడి జ్ఞానం సంకోచిస్తున్నదనిన్నీ, కర్మసంబంధం తొలగిపోవటంతో జ్ఞానం తన సహజమైన వ్యాప్తిని పొందినది అనిన్నీ, సంకుచితజ్ఞానం కర్మచేతనేననిన్నీ తెలుస్తోంది. గీతలోనే ఇంకా ఎన్నో స్థలాల్లో జీవుడిని గురించి బ్రహ్మశబ్దం ప్రయోగించబడింది. "**స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే। బ్రహ్మణో హి ప్రతిష్ఠాహం అమృతస్యా–వ్యయస్య చ ॥** (14.26,27) (ఆ జీవుడు ఈ సత్త్వాదిగుణాలను దాటి చాల పెద్దవాడౌతున్నాడు. పెద్దవాడుగనుకనే బ్రహ్మం అని చెప్పదగినవాడై మరణం లేనివాడై, నాశంలేనివాడైన అతడికి ఆధారమైయున్నవాడు పరబ్రహ్మమైన నేనే.) అన్నప్పుడు జీవుడు బ్రహ్మశబ్దంచేత చెప్పబడటానికి కారణాన్నీ, అతడికిన్నీ ఆధారమైయున్నవాడు పరబ్రహ్మమైన తానే అనిన్నీ చెప్పేడు. ఇక్కడ బ్రహ్మం అవుతున్నాడు అని చెప్పినప్పటికీ, ఉత్తరార్ధంతో

**బృహత్త్వగుణయోగి, శరీరాదేరర్థాన్తరభూతమ్, స్వతశ్శరీరాదిభిః పరిచ్ఛేదరహితం క్షేత్రజ్ఞతత్త్వమిత్యర్థః; *స చానన్త్యాయ కల్పతే (శ్వే.5.9) ఇతి హి శ్రూయతే; శరీరపరిచ్ఛిన్నత్వం చాస్య కర్మకృతత్వమ్; కర్మబన్ధాన్ముక్తస్యానన్త్యమ్? ఆత్మన్యపి బ్రహ్మశబ్దః ప్రయుజ్యతే – *స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే । బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ (గీ.14.26,27), *బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాఙ్క్షతి । సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥(గీ.18.54) ఇతి । న సత్తన్నాసదుచ్యతే – కార్యకారణరూపావస్థాద్వయరహితతయా సదసచ్ఛబ్దాభ్యా మాత్మస్వరూపం నోచ్యతే, కార్యావస్థాయాం హి దేవాదినామరూపభాక్త్వేన సదిత్యుచ్యతే, తదనర్హతయా కారణావస్థాయా మసదిత్యుచ్యతే ; తథా చ శ్రు**

సాధర్మ్యమాగతాః (గీ.14.2) ఇత్యాదివిరోధాదితి భావః । *బ్రహ్మణోహి ప్రతిష్ఠాహమిత్యత్ర *అహమితి పరంబ్రహ్మ నిర్దిశ్యతే; తత్ప్రతిష్ఠం చ బ్రహ్మ తతో ఽన్యదేవేతి భావః । *బ్రహ్మభూతః(18.54) ఇత్యత్ర శ్లోకే పరబ్రహ్మప్రాప్తిసాధనభూతభక్త్యుత్పత్తేః పూర్వమేవ బ్రహ్మభూతత్వం చ నహి పరబ్రహ్మత్వరూపత్వమితి భావః । *న సత్తన్నాసదుచ్యతే ఇత్యత్ర న సర్వప్రకారోక్తిగోచరత్వప్రతిక్షేపః, స్వవచన విరోధాత్ । న చ సత్త్వాసత్త్వనిషేధః, *పరస్పరవిరోధే హి న ప్రకారాన్తరస్థితిరితి న్యాయాత్; నాపి సదసత్సంజ్ఞకాభ్యాం వస్తుభ్యాం వ్యావృత్తిః; తయోరసిద్ధత్వాత్; న చ శుభాశుభాదివ్యవచ్ఛేదః, శుభత్వనిషేధాయోగాత్; అతో ఽత్ర కిముచ్యత ఇత్యత్రాహ – **కార్యకారణే**తి । పరిశు

విభేదిస్తున్నందున బ్రహ్మంతో స్వరూపైక్యాన్ని చెప్పటం కుదరదు. "**మమ సాధర్మ్యమాగతాః**" (గీ. 14. 2) (నాతో సమానమైన ధర్మములను పొందుతున్నారు) అని ఈ గీతలోనే ముక్త్యవస్థలో జీవుడికి బ్రహ్మంతోబాటుగా సామ్యం చెప్పబడిందే తప్ప స్వరూపైక్యం చెప్పబడలేదే! "**బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్॥**"(గీ. 18. 54) (ఆత్మస్వరూపావిర్భావం పొందినవాడై, క్లేశం, కామం మొదలైన వాటితో కలతచెందనివాడై, అతడు దేనినిగురించిన్నీ బాధపడడు. దేనినీ కోరడు. నన్నుతప్ప ఇతరవస్తువులనన్నింటినీ గడ్డిపోచగా భావించటంచేత, వాటిని కోరుకొనకపోవటంలో అన్నివస్తువులలోనూకూడా సమభావం కలిగినవాడై నావిషయమైన పరభక్తిని పొందుతున్నాడు) అనే శ్లోకంలో పరబ్రహ్మను పొందటానికి సాధనమైన భక్తిని పొందటానికి పూర్వమే ఇతడు బ్రహ్మం అవుతున్నాడు అనటంతో స్వరూపైక్యం కుదరదు. కనుకనే జీవాత్మవిషయంలోకూడా అముఖ్యమైన బ్రహ్మశబ్దప్రయోగం ఉన్నదని స్పష్టం. (**న సత్తన్నాసదుచ్యతే**) కార్యావస్థలో దేవాదినామరూపాలతో ఉండటాన్నిబట్టి సత్ అనిన్నీ, కారణావస్థలో ఆ నామరూపాలు లేకపోవటంతో అసత్ అనిన్నీ శాస్త్రాలలో ఆయా అవస్థలలోనున్న అచిత్సంబంధం తొలగిపోయిన ఆత్మయొక్క స్వరూపం సత్ అనే శబ్దంచేతనో, అసత్ అనే శబ్దంచేతనో చెప్పబడటం లేదు. ఇక్కడ ఈసంబంధానికి "ఉన్నది" అనో, "లేనిది" అనో ఏవిధంగానూ చెప్పటానికి సాధ్యం కానిది" అని అర్థంచెప్పుకోవటం ఈ ప్రకరణంలో ఆత్మస్వరూపాన్ని ఎన్నోవిధాలుగా వర్ణించటంతో విరోధిస్తుంది. "ఉన్నదీకాదు, లేనిదీ కాదు" అని అర్థం చెప్పుకుంటే "**పరస్పరవిరోధే హి న ప్రకారాన్తరస్థితిః**" (ఒకదానితో ఒకటి విరోధించే రెండు అవస్థలలో చేరనిది అంటే మూడవస్థితిలో ఆ వస్తువు ఉండటం సాధ్యంకాదు" అనే న్యాయంప్రకారం ఆ అర్థం కుదరనిదే అవుతుంది. "సత్" అనిన్నీ, "అసత్" అనిన్నీ చెప్పబడే ప్రసిద్ధమైన రెండు వస్తువులకంటెను వేరైనది" అని అర్థం చెప్పుకోవాలనుకుంటే, అలా రెండర్థాలు లేనందున అదీ కుదరదు. సత్ అనటానికి మంగళమైనది అనిన్నీ, అసత్ అన్నదానికి అమంగళమైనది అనిన్నీ అర్థం తీసుకొని, ఆ రెండువిధాలైన వస్తువులకంటే వేరైనది" అని అర్థంచెప్పాలనుకుంటే, పరమమంగళమైన ఆత్మను మంగళమైనదాని కంటెను, వేరైనది అని చెప్పటం కుదరదు. కనుక, ఇక్కడ చెప్పినట్లుగానే అర్థం చెప్పుకోవాలి. కార్యకారణావస్థలలో చేతనాచేతనములతోచేరియున్న పరమాత్మను "**అసద్వా ఇదమగ్ర ఆసీత్ తతో వై సదజాయత**" (తై.ఆనం. 7) (ఈ లోకం నామరూపాలులేని చేతనాచేతనాలతో కూడియున్నది గనుక, అసత్ అనబడే బ్రహ్మంగానే మొదట ఉండెను. దానినుండి, నామరూపాలుగల చేతనాచేతనాలతో చేరియున్నది గనుక సత్ అనబడే కార్యావస్థలోనున్న

***తిః – *అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతో వై సదజాయత (ఆ.7) *తద్ధేదం తర్హ్యవ్యాకృత మాసీత్తన్నామ-రూపాభ్యాం వ్యాక్రియత (బృ.3-4-7) ఇత్యాదికా । కార్యకారణావస్థాద్వయాన్వయస్త్వాత్మనః కర్మరూపావిద్యావేష్టనకృతః, న స్వరూపకృత ఇతి సదసచ్ఛబ్దాభ్యా మాత్మస్వరూపం నోచ్యతే । యద్యపి *అసద్వా ఇదమగ్ర ఆసీదితి కారణావస్థం పరం బ్రహ్మోచ్యతే, తథాఽపి నామరూపవిభాగానర్హ-***

ద్ధాకారవిషయమిదమితి జ్ఞాపనాయ **ఆత్మస్వరూపమి**త్యుక్తమ్ । అవస్థాద్వయే సదసచ్ఛబ్దయోఃప్రయోగనిమిత్తమాహ – **కార్యావస్థాయా**మితి । తన్నిబన్ధనం శ్రుతౌ పరమాత్మాదివిషయప్రయోగం దర్శయతి – **తథాచే**తి । *అసద్వా ఇదమిత్యత్రాజచ్ఛబ్దనిర్దిష్టం హి *తత ఇతి కారణతయా ఉచ్యతే; *సదజాయతేతి కార్యం సచ్ఛబ్దేన, *తద్ధేదమితి సమానార్థశ్రుత్యన్తరేణాసదాదిశబ్దౌ క్రమాన్నామరూపప్రహాణతద్యోగనిమిత్తౌ వ్యాఖ్యాతౌ। నను అసద్వా ఇదమగ్ర ఆసీదిత్యాద్యుక్తమవస్థాద్వయం జీవస్యాప్యస్త్యేవ, అన్యథా ప్రాగుక్తప్రకృతిత్వానుపపత్తేః, *తోయేన జీవాన్వ్యససర్జ భూమ్యామ్ (నా) ఇతి శ్రుత్యా చ తత్సిద్ధేరిత్యత్రాహ – **కార్యకారణే**తి । కర్మోపాధికమేవ హ్యవస్థాద్వయమ్, న పునస్స్వాభావికమ్ । అత్ర స్వాభావికరూపముచ్యత ఇత్యర్థః । నను *కారణత్వేన చాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః (బ్ర.సూ.1-4-14) ఇత్యస్మిన్నధికరణే సదసదవ్యాకృతాదయస్సర్వే కారణవాక్యగతాశ్శబ్దాః పరమాత్మపరా ఇతి నిర్ణీతమ్, తత్కథమత్రాసచ్ఛబ్దేన జీవప్రసఙ్గ ఇత్యత్రాహ – **యద్యపీ**తి । సదసచ్ఛబ్దౌ హ్యత్ర పరమాత్మని సద్వారకౌ, అతో

బ్రహ్మం పుట్టినది) అని వేదవాక్యం సత్, అసత్ అనే శబ్దములచేత చెప్పబడింది. "**తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియత**" (బృహ. 3. 4. 7) (ఈ ప్రపంచం ప్రళయకాలంలో నామరూపాలులేని చిదచిత్తులతో నున్న బ్రహ్మముగనే యుండెను. అది సృష్టికాలంలో నామరూపాలుగల చిదచిత్తులతోనున్నదిగా అయినది) అని సృష్టిప్రకరణంలో సమానమైన అర్థంగల మరొకవేదవాక్యంనుంచి కార్యావస్థలో నామరూపాలని పొందినదానితోనూ, కారణావస్థలో నామరూపానర్హతతోనూ ముందరవాక్యంలో కారణబ్రహ్మం అసత్ అనిన్నీ, కార్యబ్రహ్మం సత్ అనిన్నీచెప్పబడుతున్నది అని తెలుస్తున్నది. ఇక ఈ క్రిందివిధంగా ఒక ఆక్షేపం వస్తున్నది– పరమాత్మకి వెనుక చెప్పిన వేదవాక్యాల్లో ప్రయోగించబడిన సత్, అసత్ అనే శబ్దాలు జీవుడిని కూడా చెప్తాయని ప్రయోగించవచ్చునే. లేకపోతే జీవుడు పరమాత్మకి ప్రకారమని చెప్పటం కుదరదుగదా! "**తోయో జీవాన్ వ్యససర్జ భూమ్యామ్**" (తై.నా.) (సూక్ష్మశరీరంతోకూడా జీవులని ఈ భూమిమీద పరమాత్మ సృష్టించేడు) అనే వేదవాక్యంనుండి కార్యకారణావస్థలలో జీవుడు పరమాత్మకి ప్రకారమని తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా, ఈ గీతాశ్లోకంలో జీవాత్మస్వరూపం సత్ అనో, అసత్ అనోచెప్పటానికి వీలులేనిదని చెప్పటం ఎలా కుదురుతుంది? అని ఆక్షేపం. దానికి సమాధానం – జీవుడికి కార్యావస్థ కారణావస్థ అనే రెండవస్థలూ ఆ జీవుడు అవిద్యఅనే కర్మచేత కప్పబడిఉన్నప్పుడు, వస్తున్నాయి. సహజమైన అవస్థలు కావు. కనుక, ప్రకృతిసంబంధంలేని ఆత్మస్వరూపం సత్తనిగాని, అసత్తనిగాని చెప్పదగినది కాదు అని చెప్పటంలో దోషం లేదు. ఇక మరొక ఆక్షేపం. – **కారణత్వేన చ ఆకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః** (బ్ర.సూ. 1. 4. 14) (ఆకాశం మొదలైన కార్యాలకి కారణంగా సర్వజ్ఞత్వం మొదలైన మహత్వాలతో ఉన్నదని వెనుక చెప్పబడిన బ్రహ్మన్నే చెప్పుతున్నదిగనుక బ్రహ్మమే జగత్కారణమని వేదాంతవాక్యాలు చెప్తున్నాయి) అనే అధికరణంలో సత్ అసత్ అవ్యాకృతం మొదలైన కారణవాక్యాల్లో ఉన్న శబ్దాలన్నీ పరమాత్మనే చెప్తాయి అని నిర్ణయించబడింది. అలాంటప్పుడు ఆ పదాలు కార్యకారణావస్థల్లోనున్న జీవుడిని చెప్తాయని ఎలా చెప్పగలం? – దీనికి సమాధానం – వెనుక ఎత్తుకొనబడిన కారణవాక్యాల్లో కారణావస్థలోనున్న పరమాత్మయే అసత్ అని చెప్పబడినప్పటికీ, నామరూపవిభాగానర్హ సూక్ష్మచేతనాచేతనాలని శరీరంగాగల పరమాత్మయే కారణావస్థలో ఉన్నందునా, ఆ అవస్థలో ఆ పరమాత్మకి శరీరమైన చేతనాచేతన స్వరూపాలున్నూ అసత్ అనబడే శబ్దంచేత చెప్పబడేవే అవుతాయి. అలా అయితే, ప్రకృతిసంబంధరహితమైన ముక్తిదశలోకూడా కార్యావస్థలోనున్న నామరూపవిభాగం లేదుగనుక అప్పుడుకూడా అసత్ అనే శబ్దంచేత

***సూక్ష్మచిదచిద్వస్తుశరీరం పరం బ్రహ్మ కారణావస్థమితి కారణావస్థాయాం క్షేత్రక్షేత్రజ్ఞస్వరూప మప్యసచ్ఛబ్ద వాచ్యమ్; క్షేత్రజ్ఞస్య సాఽవస్థా కర్మకృతేతి పరిశుద్ధస్వరూపం న సదసచ్ఛబ్దనిర్దేశ్యమ్ ॥ 12 ॥***

**సర్వతఃపాణిపాదం తత్సర్వతోఽక్షిశిరోముఖమ్ ।**
**సర్వతశ్శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥ 13**

***భా॥ సర్వతః పాణిపాదం తత్ - పరిశుద్ధాత్మస్వరూపం సర్వతః పాణిపాదకార్యశక్తమ్, తథా సర్వతోక్షిశిరోముఖం సర్వతశ్శ్రుతిమత్ - సర్వతశ్చక్షురాదికార్యకృత్ *అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః(శ్వే.3.19) ఇతి పరస్య బ్రహ్మణోఽపాణిపాదస్యాపి సర్వతః పాణిపాదాది కార్యకృత్త్వం శ్రూయతే, ప్రత్యగాత్మనోఽపి పరిశుద్ధస్య తత్సామ్యాపత్త్యా సర్వతః పాణిపాదాది కార్యకృత్త్వం***

ద్వారభూతే జీవేఽపి తద్వాచ్యత్వం సిద్ధమితి భావః । తర్హి పరిశుద్ధావస్థాయామపి కార్యనామరూపవిభాగాభావాదసచ్ఛబ్దః ప్రాప్త ఇత్యత్రాహ - **క్షేత్రజ్ఞస్యే**తి । కర్మకృతావస్థాద్వయనిషేధేఽత్ర తాత్పర్యమితి భావః ॥ 12 ॥

తా॥ ఆత్మస్వరూపస్య అశరీరత్వాత్ నిరవయవత్వాత్ నిరింద్రియత్వాత్ చ పాణిపాదప్రసఙ్గ ఏవ నాస్తి, న చేదమనేకబాహుత్వాది ప్రాగుక్తపరం జీవప్రకరణత్వస్థాపనాత్; అత ఏవ జీవకర్మగృహీతైః స్వేచ్ఛాగృహీతైశ్చ పాణ్యాదిభిః విశ్వాత్మకస్య బ్రహ్మణో యోగ ఉచ్యత ఇత్యాదికల్పనాఽపి నిరస్తా । పాదాదిషు పాణ్యాది అభావాచ్చ సర్వత ఇత్యపి న ఘటతే; తత్కథం సర్వతః పాణిపాదత్వాదికమిత్యత్రాహ - **పరిశుద్ధే**తి । పాణ్యాదిరహితస్యాపి పరిశుద్ధాత్మనః పాణ్యాదిశబ్ద లక్షితే శక్తియోగే శ్రుతిం దర్శయితుం పరమాత్మనః తద్రహితస్యాపి తచ్ఛక్తియోగం తావద్దర్శయతి - **అపాణీ**తి । అపాణిపాదః (శ్వే.3.19) ఇతి నిషేధస్య కర్మేన్ద్రియవర్గస్య ఉపలక్షణమ్; అచక్షురకర్ణః ఇతి జ్ఞానేన్ద్రియవర్గస్య

పరిశుద్ధజీవుడిని చెప్పవలసివస్తుందే అన్నట్లైతే, కర్మచేత జీవుడికి వచ్చిన కారణావస్థగాని, కార్యావస్థగాని పరి- శుద్ధమైన అవస్థలో లేదని చెప్పటమే దీని భావంగనుక “పరిశుద్ధస్వరూపం సత్తనో, అసత్తనో చెప్పటానికి వీలు కాదు” అని ఇక్కడ చెప్పటంలో తప్పేమీ లేదు. 12

13. ప్రతిపదార్థం:- ***తత్***= ఆ పరిశుద్ధమైన ఆత్మస్వరూపము, ***సర్వతఃపాణిపాదం***= అంతటను కాళ్ళు చేతులు చేయగలిగిన కార్యములను చేయగలదు ***సర్వతోఽక్షిశిరోముఖం***= అంతటను కన్ను, శిరస్సు, ముఖము మొదలైనవి చేయు కార్యములను చేయగలిగినది ***సర్వతశ్శ్రుతిమత్***= అంతటను చెవిచేయు కార్యమును (వినుట)చేయగలిగినది. ***లోకే***= లోకములోనున్న ***సర్వం***= అన్నివస్తువులను ***ఆవృత్య తిష్ఠతి***= వ్యాపించియున్నది.

13. ముక్తిదశలోనున్న జీవాత్మలు చేతులు కాళ్ళు మొదలైనవాటితో బద్ధజీవుడు ఇక్కడ చేసే కార్యాలని సంకల్పంచేతనే అక్కడ చేస్తారనీ, అంతటా ఇలాగనే కార్యం చెయ్యగలిగేటట్లు లోకంలోనున్న సమస్తవస్తువులనీ జ్ఞానంచేత వ్యాపించి ఉంటాయనికూడా చెప్తున్నాడు. **తత్** - వెనకటి శ్లోకంలో చెప్పబడిన ప్రకృతినుండి విడిపోయిన ఆత్మస్వరూపం. **సర్వతః పాణిపాదం సర్వతోక్షిశిరోముఖం సర్వతశ్శ్రుతిమత్**- చేతులు, కాళ్ళు, కన్ను శిరస్సు నోరు, చెవి అనే ఇంద్రియాలు బద్ధదశలో చేసే కార్యాలని ఆ ఇంద్రియాలు లేకపోయినా, తాను చేయగలదు. “**అపాణిపాదో జవనో గృహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః**” (శ్వే. 3-19) (పరమాత్మ చేతులుకాళ్ళు లేకపోయినా వేగంగా నడవగలడు. దేనినైనా పట్టుకొనగలడు. కన్ను లేకపోయినా, చూడగలడు. చెవి లేకపోయినా, వినగలడు) అని పరబ్రహ్మానికి కాళ్ళూ చేతులూ మొదలైన కర్మేంద్రియాలూ, కన్ను, చెవి ఇత్యాది జ్ఞానేంద్రియాలు లేకపోయినా, ఆయా ఇంద్రియాలతో చెయ్యబడే కార్యాలని తానే చెయ్యగలదని చెప్పబడిన గొప్పదనం ఈ పరబ్రహ్మంతో సామ్యాపత్తిని పొంది ముక్తిదశలోనున్న పరిశుద్ధమైన ఆత్మస్వరూపానికికూడా ఉన్నదని ఇక్కడ చెప్పబడుతున్నది.

**తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి** (ముం.3-1-3) (అప్పుడు ఆ బ్రహ్మజ్ఞానియైనవాడు పుణ్యపాపాలని విదల్చుకొని, అజ్ఞానం మొదలైన ఏదోషమూ లేనివాడై, పరమాత్మతోబాటు

*శ్రుతిసిద్ధమేవ; *తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి (ముం.3-1-3) ఇతి హి శ్రూయతే; *ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః (14.2) ఇతి చ వక్ష్యతే। లోకే సర్వమావృత్య తిష్ఠతి - లోకే యద్వస్తుజాతం తత్సర్వం వ్యాప్య తిష్ఠతా, పరిశుద్ధస్వరూపం దేశాదిపరిచ్ఛేద-రహితతయా సర్వగతమిత్యర్థః ॥* 13

**సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియవివర్జితమ్।**
**అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥**

(ఉపలక్షణమ్)। తర్హి పరమాత్మాసాధారణస్వభావస్యాత్ర అల్పశక్తౌ జీవే కథం వ్యపదేశ ఇత్యత్రాహ- **ప్రత్యగాత్మనోఽపీ**తి। ముక్తదశాయాం బ్రహ్మగుణాష్టకయోగాదసఙ్కుచితజ్ఞానశక్తేః తదుపపత్తిరితి భావః। సామ్యశ్రుతిసఙ్కోచాభావాద్విశేష-కణ్ఠోక్త్యభావేఽపి సర్వతః పాణిపాదత్వాదికం సిద్ధమేవేత్యభిప్రాయేణైవకారః । సామ్యాపత్తిమాత్రే సర్వథా సామ్యం కథం శ్రుతిసిద్ధమిత్యత్రాహ - **తదే**తి । ఇదం హి పరమసామ్యం జగద్వ్యాపారవ్యతిరిక్తసర్వవిషయమితి ఫలపాదే మీమాంసితమితి భావః। స చ శ్రుత్యర్థోఽత్రాప్యుపదేక్ష్యతే, తద్వివక్షాత్ర యుక్తేత్యాహ - **ఇదం జ్ఞానమి**తి। తిష్ఠతీత్యత్ర వ్యాప్తేరప్రచ్యుతిః వివక్షితా । కర్మవేష్టితజ్ఞానస్యాణోః కథం సర్వవ్యాపిత్వాస్థితిరిత్యత్రాహ - **పరిశుద్ధే**తి । ఇదం చ వ్యాపకత్వం ధర్మభూతజ్ఞానద్వారేతి నిరూపితం శారీరకే - ప్రదీపవదావేశస్తథా హి దర్శయతి (4.4.15) ఇత్యాదినా ;

---

పరమమైన సామ్యాన్ని పొందుతున్నాడు)అని ముక్తాత్మ పరమాత్మతో పరమసామ్యాన్ని పొందుతాడని ఉపనిషత్తులో కూడా చెప్పబడిందిగదా! ఈ పరమసామ్యం జగద్వ్యాపారం మొదలైన కొన్ని సూచింపబడిన విషయాలుతప్ప ఇతరములైన పరమాత్మస్వభావాల విషయంలోకూడా ఉంటుందని బ్రహ్మసూత్రం 4వ అధ్యాయం, 4వపాదంలో నిర్ణయించబడిందిగదా! ఈ గీతలోకూడా

**ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః** (14.2) (ఈ జ్ఞానాన్ని పొంది (ముక్తిదశలో) నాతోబాటుగా పరమమైన సామ్యాన్ని జీవులు పొందుతున్నారు) అని ఈ విషయం తరువాత చెప్పబడబోతున్నది గనుక ఇక్కడ పరమాత్మస్వభావాలని ముక్తాత్మకికూడా చెప్పటంలో తప్పులేదు. (**లోకే సర్వమావృత్య తిష్ఠతి**) ఈ లోకంలోనున్న అన్నివస్తువులనీ వ్యాపించియున్నది. "నిలచి యున్నది" అనటంతో ముక్తిదశలో కలిగిన వ్యాప్తి తరువాత ఎప్పటికీ నశించదు అని తెలుపబడుతోంది. ఈ లోకంలో కర్మచేతను, ప్రాకృతశరీరంచేతను బంధింపబడి ఉన్నప్పుడు ఈ జీవస్వరూపం అన్నింటిలోనూ వ్యాపించలేనిదైనా, కర్మసంబంధమూ, దేహసంబంధమూ వదిలించుకొనిన ముక్తాత్మ సమస్తవస్తువులనీ వ్యాపించగలిగినవాడు అవుతాడనిభావం. అణువైన జీవుడు ముక్తిదశలోనే ఎలా సమస్తాన్నీ వ్యాపించగలగటం సాధ్యం? అంటే, అణువైన ఈజీవుడి ధర్మభూతజ్ఞానం ముక్తిదశలో అంతటా వ్యాపించ గలిగినదిగా ఉంటుంది గనుక జీవుడు అంతటా వ్యాపిస్తున్నాడని అర్థం. ఈ విషయం "**ప్రదీపవదావేశస్తథాహి దర్శయతి**" (బ్ర.సూ.4.4.15) (దీపకాంతివలె (ముక్తుడి జ్ఞానం) వ్యాపిస్తుంది. వేదం ఆవిధంగా చెప్పుతున్నది) అని బ్రహ్మసూత్రాలలో నిర్ణయింపబడింది. జీవస్వరూపం అణువై ఉండటాన్నే లక్షణంగా గలదైనప్పటికీ, అది వికారంలేనిదని ఉపనిషత్తులో చెప్పబడటంచేతకూడా స్వరూపం విభువౌతోందని చెప్పటం కుదరదు. అందుచేత తన జ్ఞానంతోటే ముక్తాత్మస్వరూపం అంతటా వ్యాపిస్తుందని చెప్పుకోవాలి. 13.

14. ప్రతిపదార్థం:- ***సర్వేన్ద్రియగుణాభాసం*** = అన్ని ఇంద్రియముల క్రియలచేత విషయాలని తెలుసుకొనగలది; ***సర్వేన్ద్రియవివర్జితం*** = (సహజమైన దశలో) ఏ ఇంద్రియాలూ లేకుండానే సమస్తాన్నీ తెలుసుకొనగలదు; ***అసక్తం*** = (సహజంగా) దేవాదిదేహములతో సంబంధం లేనిది; ***సర్వభృత్ చ ఏవ*** = దేవతలు మొదలైన అన్నిదేహాలనీ ధరించగలదిగా ఉండటం; ***నిర్గుణం*** = సహజంగా సత్త్వాదిగుణాలు లేనిది, ***గుణభోక్తృ చ*** = సత్త్వాదిగుణములను అనుభవించగలిగినది.

భా॥ సర్వేన్ద్రియగుణాభాసం- సర్వేన్ద్రియగుణై రాభాసో యస్య తత్సర్వేన్ద్రియగుణాభాసం, ఇన్ద్రియగుణాః ఇన్ద్రియవృత్తయః, ఇన్ద్రియవృత్తిభిరపి విషయాన్ జ్ఞాతుం సమర్థమిత్యర్థః । స్వభావతః సర్వేన్ద్రియ వివర్జితమ్ – వినైవేన్ద్రియవృత్తిభిః స్వత ఏవ సర్వం జానాతీత్యర్థః। అసక్తమ్ – స్వభావతో దేవాదిదేహసఙ్గరహితం సర్వభృచ్చైవ – దేవాదిసర్వదేహభరణసమర్థం చ, స ఏకధా భవతి త్రిధా భవతి (ఛాం. 7-26-2) ఇత్యాది

జీవస్వరూపస్యాణుత్వేనైవ లక్షణాత్, నిర్వికారశ్రుత్యా చ స్వరూపావికారాయోగాత్ ॥ 13 ॥

తా॥ స్వరూపమిన్ద్రియగుణైరాభాసత ఇత్యాదిపరోక్తవ్యుదాసాయ ఆహ – **సర్వేన్ద్రియగుణైరాభాసో యస్యేతి**। యోగ్యత్వం శుద్ధావస్థాయామప్యస్తీతి భావః । నన్విన్ద్రియాణ్యేవ కారణభూతాని, న పునరిన్ద్రియగుణా ఇత్యత్రాహ – **ఇన్ద్రియగుణా ఇన్ద్రియవృత్తయ** ఇతి । స్వయంప్రకాశస్య ఆత్మస్వరూపస్య కథమిన్ద్రియవృత్తిభిరాభాసః? విషయాభాస-వివక్షాయామపి పరిశుద్ధస్వరూపప్రసఙ్గే కథమైన్ద్రియకజ్ఞానోక్తిరిత్యత్రాహ – **ఇన్ద్రియవృత్తిభిరపీ**తి । ఏతేన *సర్వేన్ద్రియవ్యాపారైః వ్యాపృతమితి జ్ఞేయమితి శంకరస్యోద్గ్రన్థకల్పనా నిరస్తా । కదాచిదిన్ద్రియవతః కథం సర్వేన్ద్రియ వివర్జితత్వమిత్యత్రాహ – **స్వభావత** ఇతి । సర్వేన్ద్రియనిషేధే తదధీనజ్ఞానాభావాత్పరోక్తం పాషాణకల్పత్వప్రసఙ్గం ప్రాగుక్తేన పరిహరతి – **వినైవే**తి । ముక్తస్యాపి జగదాధారత్వాభావాత్పర్యాయేణ సర్వజాతీయదేహభృత్త్వాభావాచ్చ తచ్ఛక్తిరత్రాపి వివక్షితా ; స్వతస్తత్సఙ్గరాహిత్యం చ *అసక్తమిత్యుచ్యత ఇత్యాహ – **స్వభావతో దేవాదీ**తి । సామర్థ్యం పరిశుద్ధావస్థాభావినా కార్యేణ దర్శయతి – **స ఏకధే**తి । ఆత్మస్వరూపస్య భిదురత్వాభావాజ్జక్షణాదిశ్రుతివశాచ్చ విగ్రహద్వారైవ హి త్రిధాభవనాదికథనమితి భావః । ఏతేన *సర్వభృత్త్వం సర్వాధ్యాసాధిష్ఠానత్వమితి వదన్ ప్రత్యుక్తః ।

వ్యా. జీవులు సంసారదశ అనిగాని ముక్తదశ అనిగాని తేడాలేకుండా, అన్నిదశల్లోనూ ఇంద్రియాల క్రియలవల్లనే విషయాలని తెలుసుకొనగలవనిన్నీ, దేవాదిశరీరాలని ధరించగలిగినవారనీ, సత్వరజస్తమోగుణాలని అనుభవించగలవారనీ, సహజమైన ముక్తదశలో ఇంద్రియాల అవసరంలేకనే (ఇంద్రియాలు లేకుండానే) తమంతట తామే సమస్తాన్నీ తెలుసుకొనగలరనీ, దేవాదిదేహాలతో సంబంధం లేనివాళ్ళనీ సత్వరజస్తమోగుణాలు లేనివారనీ చెప్తున్నాడు. (**సర్వేంద్రియగుణాభాసం**) **సర్వేంద్రియగుణైః ఆభాసో యస్య తత్**– (అన్ని ఇంద్రియగుణాల వల్లనూ దేనికి జ్ఞానం కలుగుతున్నదో, అది సర్వేన్ద్రియగుణాభాసం అనబడుతుంది) అని విగ్రహవాక్యం. ఇక్కడ జ్ఞానం(తెలివి) అనబడేది విషయాలని గురించిన తెలివే అవుతుంది. ఇంద్రియాలవల్ల తెలిసేవి విషయాలేగదా! విషయాలు ఇంద్రియాలవల్ల తెలియబడేవిగా ఉండటం. వాటి గుణాలచేత తెలియబడేవిగా ఇక్కడ చెప్పటం ఎలా కుదరుతుంది? అంటే, ఇక్కడ గుణాలు అనబడటం ఇంద్రియాల వృత్తులైన క్రియలే. అంటే– ఇంద్రియాల క్రియలవల్ల విషయాలని తెలుసుకొనగలది జీవాత్మస్వరూపం అన్నమాట. ఇంద్రియాలు లేకుండా తనంతట తానుగా విషయాలని తెలుసుకొనగల ముక్తదశలోకూడా ఇంద్రియాలతో ఆత్మ విషయాలని తెలుసుకొనగలదిగనుక, సంసారదశ, ముక్తదశ అనే రెండింటికీ ఈ విషయాలని తెలుసుకొనటం సాధారణం అన్నమాట. తరువాత, **సర్వభృత్, గుణభోక్తృ** అని చెప్పినప్పుడుకూడా ఇదేవిధంగా చెప్పుకోవాలి. దీంతో ఆత్మస్వరూపం ఇంద్రియగుణాలవల్ల ప్రకాశిస్తున్నది అనిన్నీ, అన్ని ఇంద్రియవ్యాపారాలలోనూ ఆసక్తిగలదిగా కనబడుతున్నది అని ఒకదానికొకటి వ్యతిరేకంగా శంకరులు భాష్యం చెప్పితే అందులో స్వారస్యం లోపించింది అని స్పష్టంగా తెలుస్తోంది. **సర్వేంద్రియవివర్జితమ్** – సహజమైనముక్తిదశలో ఏ ఇంద్రియాలతోనూ సంబంధం లేనిది. ఇంద్రియాల క్రియలని ఎదురుచూడకుండానే తనంతటతానే సమస్తాన్నీ తెలుసుకొనగలది అని భావం. **అసక్తం** – సహజంగా, దేవతాదేహం, మనుష్యదేహం ఇత్యాది దేహాలతో సంబంధం లేనిది. ముక్తిదశలో ఇది ఫలవ్యాప్తిని పొందుతోంది. **సర్వభృత్ చ ఏవ** – ముక్తదశఅనిగాని, సంసారదశ అనిగాని తేడాలేకుండా, దేవాదిసమస్తదేహాలనీ ధరించగలిగినది. ఇక్కడ సర్వశబ్దం అన్నివస్తువులనీ చెప్తుందని అర్థంచెప్తే ముక్తుడు లోకానికంతటికీ ఆధారమై ఉన్నవాడు అని అర్థంవస్తుంది. శాస్త్రంప్రకారం అలాంటి గొప్పతనం పరమాత్మకే చెప్పటంచేత ముక్తాత్మకి ఇది చెప్పటం కుదరదు.

శ్రుతేః । నిర్గుణమ్ - తథా స్వభావతః సత్త్వాదిగుణరహితమ్ । గుణభోక్తృ చ - సత్త్వాదీనాం గుణానాం భోగసమర్థం చ ॥ 14 ॥

**బహిరన్తశ్చ భూతానామచరం చరమేవ చ ।**
**సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయం దూరస్థం చాన్తికం చ తత్ ॥ 15**

భా॥ పృథివ్యాదీని భూతాని పరిత్యజ్యాశరీరో బహిర్వర్తతే; తేషామన్తశ్చ వర్తతే, జక్షత్ క్రీడన్

---

*నిర్గుణమిత్యత్ర న సత్త్వాదిగుణసమవాయిత్వం ప్రతిషిధ్యతే, తస్యాశుద్ధావస్థాయామపి ప్రసఙ్గాభావాత్; *గుణభోక్తృ చేత్యేతత్ప్రతిపక్షరూపత్వాభావాచ్చ; అతో<u>ఽ</u>త్ర కర్మోపాధికస్య ప్రాకృతగుణభోగస్య ప్రతిక్షేపః క్రియత ఇతి న నిర్విశేషవాదావకాశ ఇత్యభిప్రాయేణాహ - **స్వభావతస్సత్త్వాదిగుణరహితమి**తి । **స్వభావత** ఇత్యనేన గుణభోక్తృత్వవిరోధ పరిహారః । **భోగసమర్థమి**త్యత్రాపి పూర్వవదభిప్రాయః । ఔపాధికం గుణభోక్తృత్వం, స్వభావతస్తదభావః, తత్సామర్థ్య-మాత్రం తు నిత్యమిత్యవిరోధః ॥ 14 ॥

తా॥ సశరీరత్వావస్థాయాం హి భూతాన్తర్వృత్తిరితి ముక్తస్యాశరీరత్వాత్తద్బహిర్వృత్తిర్యుక్తా ; తదన్తర్వృత్తిస్తు

---

కనుక, సంసారదశలో ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క దేవాదిదేహాలన్నింటినీ ధరించగలిగినట్లే ముక్తిదశలోకూడా వాటిని ధరించగలవాడు అనే అర్థం చెప్పుకోవాలి. ఇలా ముక్తుడూ, పరమాత్మయొక్క సంకల్పం ప్రకారం అనేకమైన శరీరాలని ధరించటం "**స ఏకధా భవతి, త్రిధా భవతి**" (ఛాం. 7. 26. 2)(ఆ ఆత్మ ఒక శరీరాన్ని ధరిస్తున్నాడు, మూడు శరీరాలని ధరిస్తున్నాడు) అని శ్రుతికూడా చెప్తున్నదిగదా! ముక్తపురుషుడి స్వరూపం ఒకటిగాకాని మూడుగాకాని కాలేదుగనుక, ఆత్మ అనేకశరీరాలని ధరించటంద్వారా "**జక్షత్ క్రీడన్ రమమాణః**" (ఛాం. 8. 12. 3) (ముక్తాత్మ తింటూ, క్రీడిస్తూ ఆనందిస్తున్నాడు) అనే వేదవాక్యంలో చెప్పబడిన ఎన్నో కార్యాలని చేస్తున్నాడు అనే చెప్పుకొనాలి. అందుచేత ఎండమావిలో నీళ్ళలా సమస్తవస్తువుల భ్రమకి స్థానమై ఉన్నది అని శంకరులవారు ఈపదానికి అర్థం చెప్పటం కుదరదు అని స్పష్టం. **నిర్గుణం** - సహజంగా సత్త్వం, రజస్, తమస్ అనే ప్రకృతిగుణాలు మూడూ లేనిది ఆత్మ. ఈ మూడు గుణాలూ దేహాన్ని బట్టి ఉండేవి గనుక సంసారదశలోనూ, ముక్తదశలోనూ ఆత్మ వీటితో సంబంధం లేనిది అని భావం. **గుణభోక్తృ చ** - ఆ మూడు గుణాలనీ వెనకచెప్పిన రెండుదశల్లోనూ అనుభవించగలదిగా ఉన్నది. మూడుగుణాలనీ అనుభవించటం శరీరసంబంధంచేతనే సంసారదశలో కలుగుతుంది. సహజంగా ఆత్మస్వరూపానికి అది లేదు. వాటిని అనుభవించే సామర్థ్యం సంసారదశలోలాగనే ముక్తిదశలోకూడా ఉన్నందున అది నిత్యం అని భావం. 14.

15. ప్రతిపదార్థం:-**భూతానాం బహిః అన్తః చ** =భూమి మొదలైన పంచమహాభూతాలని వదలి బయటనే ఉన్నట్టుగను, వాటి లోపల ఉన్నట్టుగను ఉన్నది. **అచరం చరం ఏవ చ** =(సహజంగా) చలించనిదై, (దేహంతో కలిసి ఉండటంవల్ల)కదలికగలదిగా ఉండటం, **సూక్ష్మత్వాత్** =చాల సూక్ష్మమైనదిగా ఉండటంచేత, **తత్** = ఆ ఆత్మవస్తువు, **అవిజ్ఞేయం** = తన దేహంలో ఉన్నప్పటికీ, ఆ శరీరంకంటేవేరైనదిగా సంసారులచేత) తెలుసుకోబడలేనిది, **తత్** = ఆ ఆత్మవస్తువు, **దూరస్థం చ** =( అమానిత్వమూ మొదలైన గుణాలు లేనివాళ్లకిన్నీ ఆ గుణాలకి వ్యతిరేకమైన గుణాలు గలవాళ్లకిన్నీ) తమ దేహంలో ఉన్నప్పటికిన్నీ చాలా దూరంలోనున్నది, **తత్** = అదే, **అన్తికం చ** =(అమానిత్వం మొదలైన గుణాలుగలవారికి) దగ్గరగనే ఉన్నది.

వ్యా. శుద్ధాత్మస్వరూపం భూమి మొదలైన భూతాలకి బయటా, లోపలాకూడా ఉన్నది అనిన్నీ స్థావరంగానూ, జంగమంగానూ కూడా ఉన్నది అనిన్నీ, చాలా సూక్ష్మమైనదిగనుక, సంసారులచేత దేహంకంటే వేరైనదానినిగా గమనించబడలేనిదిగానూ, అమానిత్వాదిగుణాలు లేనివాళ్ళకి చాలా దూరంలోనుండేదిగానూ, ఆ గుణాలున్నవాళ్ళకి అతిదగ్గరగా నున్నదనిన్నీ చెప్తున్నాడు. (**బహిరంతశ్చ భూతానాం**) - ముక్తిదశలో ఆత్మస్వరూప

***రమమాణః స్త్రీభిర్వా యానైర్వా (ఛాం.8-12-3) ఇత్యాదిశ్రుతిసిద్ధస్వచ్ఛన్దవృత్తిషు; అచరం చరమేవ చ***

కథమిత్యత్రాహ - **జక్షదితి**। స్వచ్ఛన్దవృత్తిషు తేషామన్తశ్చ వర్తత ఇత్యన్వయః। న చైతత్కర్మకృతం సశరీరత్వం, స్వేన రూపేణాభినిష్పద్యతే(ఛాం.8-12-2) ఇత్యావిర్భూతస్వరూపస్య తదుక్తేః, తస్య చ విధూతపుణ్యపాపత్వాత్ *స్వరాడ్భవతి (ఛాం.7-25-2) ఇతి వచనాచ్చ। తదేతదభిప్రేత్య **స్వచ్ఛన్దవృత్తిష్విత్యుక్తమ్**। *స యది పితృలోకకామో భవతి (ఛాం. 8-2-1), ఇమాన్ లోకాన్ కామాన్నీ కామరూప్యనుసఞ్చరన్ (భృ) ఇత్యాదికమాదిశబ్దేన గృహ్యతే । స్వరూపతో నిర్వికారస్యాత్మనః త్రిధా భావాదికం జక్షణాదికం పితృలోకకామాదికం చ శరీరపరిగ్రహమన్తరేణ నోపపద్యతే; శరీరం చాస్య ప్రాకృతానా మప్రాకృతానాం వా భూతానాం సంఘాత ఏవేతి భూతాన్తర్వర్తిత్వం సిధ్యతీత్యభిప్రాయః । అచరత్వచరత్వయో ర్న చరాచరాన్తరత్వే శుద్ధావస్థాయామన్వయః; అతః *బహిరన్తః ఇత్యుక్తసశరీరత్వాశరీరత్వే తత్ర హేతూ ఇతి దర్శయతి - **స్వభావతోऽచరం చరం చ దేహిత్వ** ఇతి। పాదాద్యధీనసంచారతదభావావిహ వివక్షితౌ । యోగ్యానుపలమ్భబాధకపరిహారాయోచ్యతే - **సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయమితి** । అహమితి నిత్యముపలభ్యమానస్య అవిజ్ఞేయత్వం కేనాకారేణేత్యత్రాహ -**ఏవం సర్వశక్తియుక్తం సర్వజ్ఞమితి** । తచ్ఛబ్దపరామృష్టోऽయమర్థః । యోగ్యత్వశఙ్కా సూచనాయ దూరత్వాద్యనుపలమ్భః అస్తీతి తద్వ్యుదాసాయోక్తమ్ - **అతిసూక్ష్మత్వాదితి** । అహం జానామీత్యాత్మన ఉపలమ్భే సత్యపి వివిచ్య జ్ఞాతుమశక్య(త్వ)మవిజ్ఞేయ(త్వ)మితి సోపసర్గనిషేధేన వివక్షితమితి

మనేది భూమి మొదలైన పంచభూతాలని వదలివేసి బయటికివచ్చి, ఆ భూతాలచేతనిర్మింపబడిన శరీరం లేనిదై, ప్రకృతిమండలానికి బాహ్యంగా నున్నది. ఆ ముక్తాత్మస్వరూపమే, పరమాత్మసంకల్పానికి అనుగుణంగా తన సంకల్పంచేతనే ఈలోకంలో శరీరాలని ధరించేటప్పుడు, ఆ భూతాలకి లోపలకూడా ఉంటోంది, ఇట్లా శరీరంలోపల ఉండటం కర్మచేతవచ్చినదిగాదు. "**ఏష సంప్రససాదః అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరఞ్జ్యోతి-రుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే**"(ఛాం. 8. 12. 2) (ఈ జీవుడు ఈ శరీరంలోంచి బయలుదేరి సరంజ్యోతియైన పరమాత్మను పొంది తన స్వరూపావిర్భావం (తన సహజస్వరూపాన్ని- సంసారంఅనే కర్మఫలంచేత వచ్చే ఆచ్ఛాదం(కప్పు) తొలగిపోయింది గనుక, నివురు తొలగించిన నిప్పులాగ) పొందుతున్నాడు) అనిన్నీ, "**స స్వరాడ్భవతి**" (ఛాం. 8. 12. 3) (ముక్తాత్మ కర్మకి వశముకాని స్వతంత్రుడౌతున్నాడు), అనిన్నీ, కర్మవశుడు కానివాడై, ప్రకృతిమండలాన్ని వదలి బయటికి బయలుదేరి, పరమపురుషుడిని పొంది స్వరూపప్రకాశత్వాన్ని పొందిన ముక్తుడికి గదా! "**జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా**" (ఛాం. 8. 12. 3) (ముక్తాత్మ అనుభవిస్తున్నవాడై, స్త్రీలతోటీ, వాహనాలతోటీ క్రీడించి ఆనందించినవాడవుతున్నాడు)అనిన్నీ, "**స యది పితృలోకకామో భవతి। సంకల్పాదేవాస్య పితరస్సముత్తిష్ఠన్తి ॥**" (ఛాం. 8. 2. 1) (ఆ ముక్తాత్మ పితృసమూహాన్ని పొందాలని కోరినట్లైతే సంకల్పంచేతనే ఇతడి పితరులు మీదికి వస్తారు.), "**ఇమాన్ లోకాన్ కామాన్నీ కామరూప్యనుసఞ్చరన్**" (తై. భృ. 5) (పరమాత్మగుణములను ఆహారంగాగల ముక్తాత్మ కోరినరూపంతో ఈలోకాలకి పరమాత్మని అనుసరించి వస్తున్నాడు) అనిన్నీ, "**స ఏకధా భవతి, త్రిధా భవతి**" (ఛాం. 7. 26. 2) ఆ ముక్తాత్మ ఒకవిధం(శరీరంగలవాడి)గా అవుతున్నాడు, మూడువిధాలు(శరీరాలుగలవాడి)గా అవుతున్నాడు)అనిన్నీ, ఎన్నోశరీరాలని ధరించి ఉభయ-విభూతులలోనూ సంచరించే మహత్వం చెప్పబడుతున్నది. స్వరూపంచేత మార్పులులేని ముక్తాత్మ స్వరూపానికి ఈ ప్రమాణాల్లో చెప్పబడినట్లు అనేకవిధాలుగా అనుభవించటం మొదలైనవీ, పితృసమూహాన్ని పొందటం మొదలైనవాటినీ, శరీరాలని ధరించితేనే తప్ప సాధ్యంకాదుగదా! ఈ ముక్తాత్మతాలూకు శరీరం ఈ ముక్తాత్మ ఇచ్ఛనిబట్టి ప్రాకృతశరీరాన్నో అప్రాకృతశరీరాన్నో పొందవచ్చును గనుక ప్రాకృతమైన లేక అప్రాకృతమైన భూతాల లోపల ఈ ముక్తాత్మ ఉండటం కుదరుతుందని భావం. (**అచరం చరమేవ చ**) జీవాత్మస్వరూపం సహజంగా ముక్తదశలో నడవటం మొదలైన చేష్టలని చేయనిదిగాను, దేహంతో ఉన్నప్పటిదశలో వాటిని చేసేదిగానూ ఉంటుంది. సంసారదశలో చరాచరశరీరాలని గలదిగా ఉండటాన్ని ఇక్కడ అర్థంచెప్పుకున్నట్లైతే అదిశుద్ధాత్మస్వరూప

***– స్వభావతోచరం చరం చ దేహిత్వే, సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయమ్ – ఏవం సర్వశక్తియుక్తం సర్వజ్ఞం తదాత్మత్త్వ మస్మిన్ క్షేత్రే వర్తమానమప్యతిసూక్ష్మత్వాత్ దేహాత్ పృథక్త్వేన సంసారిభిః అవిజ్ఞేయమ్ – దూరస్థం చాన్తికే చ తత్ – అమానిత్వాద్యుక్తగణరహితానాం విపరీతగుణానాం పుంసాం స్వదేహే వర్తమానమప్యతిదూరస్థమ్, తథా అమానిత్వాదిగుణోపేతానాం తదేవాన్తికే వర్తతే ॥ 15 ॥***

దర్శయితుం – దేహాత్పృథక్త్వేన ఇత్యుక్తమ్ । పృథక్త్వస్య సర్వదా సర్వైరనుపలమ్భే శశశృఙ్గాదివదప్రామాణికత్వమేవ స్యాత్, యోగాభ్యాసవిధానస్య చ నిరర్థకత్వం స్యాదిత్యత్రోక్తం- **సంసారిభి**రితి । యోగినామపి ముక్తవదవిచ్ఛిన్నవిశదతమప్రత్యయాభావాత్ – **సంసారిభి**రితి సామాన్యేనోక్తమ్ । యద్వా యోగవిరహితా ఇహ సంసారిశబ్దేన వివక్షితాః, యోగినామాసన్నమోక్షత్వేన ముక్తప్రాయత్వాత్ । దూరస్థం చాన్తికే చ తదిత్యనేన న వ్యాప్తిర్వివక్షితా, తస్యాః *సర్వమావృత్య తిష్ఠతీతి ప్రాగేవోక్తత్వాత్ । అతో౽త్ర సూక్ష్మత్వాత్సంసారిభి రవిజ్ఞేయస్య కథం త్వైరేవ

లక్షణాలని వివరించే ఈ ప్రకరణానికి తగి ఉండదు. కనుక, ఆత్మస్వరూపం భూతములకు బయటా, లోపలా ఉంటుంది అని వెనక చెప్పినదాన్ని వివరించటమే ఇక్కడ చేస్తున్నట్లుగా గ్రహించటమే తగినది. ముక్తదశలో శరీరంలేకుండా ఉన్నప్పుడు శరీరంవల్ల కలిగే గమనాదిప్రక్రియలు లేనిదిగానూ, శరీరంతోనున్నప్పుడు వాటిని చేస్తూండేదిగానూ ఉంటుందని భావం. శరీరంలేకపోయినా, సంకల్పంచేత ఈ ముక్తాత్మవల్ల కదల్చటానికి వీలుగా ఉన్నప్పటికీ ఇక్కడ అచరమని శరీరంచేతచేసే క్రియలని చేయలేనిదనే అర్థంచెప్పుకోవాలి. (**సూక్ష్మత్వాత్తదవిజ్ఞేయమ్**) ఆ ఆత్మవస్తువు ఈ శరీరంలో ఉన్నప్పటికీ, చాలా సూక్ష్మమైనదిగనుక, దేహంకంటే వేరైనదిగా సంసారులకి తెలియదు. (**తత్**) సహజమైనదశలో సమస్తశక్తులనూగలద్దై, సర్వజ్ఞత్వంగల ఆఆత్మస్వరూపం (**అవిజ్ఞేయమ్**) తెలుసుకొనటానికి సాధ్యంకానిది. "నేను, నేను" అని ఎప్పుడూ తెలిసేద్దై, చాలాదూరంలో కాకుండా, ఈ శరీరంలోనే ఉండే ఆత్మయొక్క స్వరూపాన్ని తెలుసుకొనటం సాధ్యంకాదు అనేవిషయం ఎలా కుదురుతుంది అంటే, దేహంకంటేవేరుచేసి సంసారులచేత తెలుసుకొనటానికి సాధ్యంకానిదిగా ఉండటమే ఇక్కడ భావించబడు తున్నందున అది కుదురుతుంది. **అజ్ఞేయం** అని చెప్పకుండా **అవిజ్ఞేయం** అనిచెప్పటంచేత "దేహంనుంచి వేరుచేసి తెలుసుకొనటానికి సాధ్యంకానిది" అనే అర్థం తెలుస్తున్నది. ఈ విధంగా, తెలుసుకోవటానికి వీలు కాకుండా ఉండటానికి కారణాన్ని చెప్తున్నది– **సూక్ష్మత్వాత్** అని. అంటే చాలా సూక్ష్మమైనదిగనుక అని. అందుచేత వేరుచేసి చెప్పుకొనటానికి సాధ్యంకాకుండా ఉన్నదని. భూమ్యాదులకంటే సూక్ష్మమైనద్దైనప్పటికీ, వాయువు మొదలైవి భూమి మొదలైనవాటినుంచి వేరుగా తెలియబడుతున్నాయి. ఈ ఆత్మస్వరూపం వాయువు మొదలైనవాటికంటే చాలాసూక్ష్మమైనదిగా ఉండటంచేత దేహంనుంచి వేరుచేసి తెలుసుకొనటానికి సాధ్యంకాదని "**అతిసూక్ష్మత్వాత్**" అనే భాష్యం చూపుతున్నది. ముక్తులు ఆత్మస్వరూపాన్ని విడదీసి తెలుసుకొనదగినవారు గనక, అందరిచేతనూ ఆత్మస్వరూపం విడదీసి తెలుసుకొనదగినదికాదు అని అర్థంచెప్పటం కుదరదు. అలా చెప్పవలసివస్తే ఆత్మస్వరూపాన్ని తెలుసుకొనటానికి యోగాభ్యాసాన్ని శాస్త్రం విధించటం అప్రయోజకమే అవుతుంది. అందుచేతనే "సంసారులచేత వేరుచేసి చూడబడసాధ్యంగానిది అని భాష్యంలో అర్థంచెప్పబడింది. యోగులకీ, ముక్తులవలెనే విచ్ఛేదంలేకుండా ఎప్పుడూకూడా సుస్పష్టంగా తెలుసుకొనటం వీలుకాదుగనుక, సంసారులు అనే పదంలో వాళ్ళనికూడా చేర్చవచ్చు. లేదా, తొందరలోనే ముక్తిని పొందే యోగులు తప్ప ఇతరబద్ధజీవులని చెప్పినట్లుగాకూడా చెప్పవచ్చు. (**దూరస్థం చ అన్తికే చ తత్**) అమానిత్వం మొదలైన వెనకచెప్పిన ఆత్మగుణాలు లేనివాళ్ళకీ, వాటికి వ్యతిరేకమైన గుణాలుగల వాళ్ళకీ తమదేహంలో ఉన్నప్పటికీ ఈ ఆత్మస్వరూపం అందనిదే గనుక, ఆ ఆత్మస్వరూపమే దగ్గరగానున్నదీ అవుతుంది, దూరంగానున్నదీ అవుతుందని ఇది అన్నిచోట్లా ఉండటాన్ని చెప్పినట్లు చెప్పవచ్చుగదా అంటే, "**సర్వమావృత్య తిష్ఠతి**"(13) అన్నచోటే ఆవిషయం చెప్పబడిందిగనుక ఆ అర్థం ఇక్కడచెప్పటం కుదరదు. కనుక, చాలా సూక్ష్మమైనదిగనుక, సంసారులచేత ఆత్మస్వరూపం తెలియసాధ్యంకానిద్దై ఉండగా, దానిని తెలుసుకొనాలని

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥ 16

భా॥ దేవమనుష్యాదిభూతేషు సర్వత్ర స్థితమాత్మవస్తు వేదితృత్వైకాకారతయా అవిభక్తమ్; అవిదుషాం దేవాద్యాకారేణ అయం దేవో మనుష్యః ఇతి విభక్తమివ చ స్థితమ్; దేవోహం, మనుష్యోహమితి

విజ్ఞాతవ్యత్వవిధిరితి శఙ్కావ్యుదాసాయాధికారిభేదేన దుర్గ్రహత్వసుగ్రహత్వ పరత్వమాహ - అమానిత్వాదితి ॥ 15 ॥

తా॥ స్వరూపభేదవత్స్వవిగ్రహక్షేత్రాదిషు అవిభక్తశబ్దప్రయోగాత్ *పణ్డితాస్సమదర్శినః (5.18) ఇతి ప్రాగుక్తం సామ్యమిహాపి వివక్షితమిత్యాహ- **దేవమనుష్యాదీ**తి। అవిభక్తం - స్వరూపేణ దే(వత్వా)వాదివిభాగరహితమిత్యర్థః। *విభక్త- మివేతీవశబ్దేన భ్రాన్త్యోపలమ్భవిషయీకారసూచనామాహ- **అవిదుషా**మితి । ఏవం శుద్ధ్యవస్థోక్తా, తత్ర *భూతభర్త్రిత్యాదీనాం జగద్వ్యాపారభ్రమవ్యుదాసాయ ప్రకరణస్య భోక్తృవ్యతిరేకపరతామేవ వదన్ పూర్వోక్తపునరుక్తించ పరిహరతి- **దేవోऽహమి**త్యాదినా గ్రన్థద్వయేన। అహంత్వానహంత్వజ్ఞాతృత్వాజ్ఞత్వ(జ్ఞాతృత్వా)దిరూపో భేదః ప్రాగుక్తః; అత్ర త్వాధారాధేయభావభోక్తృత్వ భోగ్యత్వవికార్యత్వవికారహేతుత్వైర్వివేకః క్రియత ఇత్యర్థః। అత్ర జీవభర్తవ్యవిషయో భూతశబ్దోऽచిన్మాత్రపరః; తత్రాపి ప్రసిద్ధ్యనురోధేన మహాభూతవిషయత్వేऽపి క్షేత్రప్రకరణాత్తాదృశపరిణామవద్భూతవిషయ ఇత్యాహ-***భూతానా***మితి। జ్ఞేయశబ్దశ్చ జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామీత్యుపక్రాన్తత్వేऽపి

శాస్త్రాలు విధించటం ఎలా కుదరుతుంది? అని మూడోపాదంలో సందేహాన్ని చెప్పి, “వెనుక చెప్పిన గుణాలు లేని సంసారులకే అది అసలు అందుబాటులో లేనిదిగాని అటువంటి ఆత్మగుణాలనిగలవారికి అది అందుబాటులో ఉన్నదే. వారినిగురించి శాస్త్రం విధించటంలో తప్పులేదని ఇక్కడ సమాధానం చెప్పుకొనటమే తగినది. 15.

16. ప్రతిపదార్థం:- ***తత్*** = ఆ ఆత్మస్వరూపం, ***భూతేషు చ*** = (దేవమనుష్యాది)సమస్తశరీరాల్లోనూ (ఉన్నప్పటికీ), **అవిభక్తం** = (తెలుసుకొనేవాడుగనే ఉండటంచేత) వేరుకానిదిగనే ఉంటుంది. అయినా, **విభక్తం ఇవ చ స్థితం** = (అజ్ఞానులకి దేవాది)భేదం గలదానివలె ఉంటుంది ***భూతభర్తృ చ*** = (దేవాదిశరీరాలుగా చేరి ఉండే) భూతాలను ధరించేదిగానున్నూ, ***గ్రసిష్ణు(చ)*** = (భూతాలచేత వచ్చిన అన్నాదులను) పట్టుకొనేదిగాను, ***ప్రభవిష్ణు చ*** = (రేతస్సు, గర్భం మొదలైన) పరిణామాలు కలగటానికి కారణంగానూ(ఉండటంవల్ల) ***జ్ఞేయమ్*** = (భూతాలు మొదలైనవాటికంటెను భిన్నమైనదిగా) తెలుసుకొనదగినది.

16. అన్నిదేహాల్లోనూ ఒకేవిధంగానుండే ఆత్మస్వరూపం ఎన్నోకారణాలవల్ల శరీరం మొదలైన అచేతన వస్తువులకంటే వేరైనదిగా తెలుసుకొనవలెను అని అంటున్నాడు. (**అవిభక్తం చ భూతేషు**) పంచభూతకార్యాలైన దేవమనుష్యాదిశరీరాలన్నింటిలోనూ ఉన్నప్పటికిన్నీ, ఆత్మస్వరూపం జ్ఞాత(తెలుసుకొనేవాడి)గానే ఉన్నందున వేరుకాదన్నట్లుగానే ఉంటుంది. దేవాదిశరీరాల్లో భేదం ఉన్నప్పటికీ ఆ శరీరాల్లోనున్న ఆత్మలన్నీ క్షేత్రమైన శరీరాన్ని తెలుసుకొనే క్షేత్రజ్ఞులుగనే ఉన్నందున, ఒకరితో ఒకరు స్వరూపంలో భేదంలేనివాళ్ళుగానే ఉంటారు అనిభావం. (**విభక్తం ఇవ చ స్థితం**) జ్ఞానంలేనివాళ్ళకి తమ ఆత్మస్వరూపం కనబడకుండా శరీరమే కనబడుతున్నందువల్ల “నేను దేవుడను, నేను మనుష్యుడిని” అని భేదమున్నట్లుగా ఆత్మస్వరూపం అనిపిస్తుంది. ‘**ఇవ**’శబ్దంచేత ఇలా అనిపించటం భ్రమ అని తెలుపబడుతున్నది. ఇట్లా ఈ శ్లోకం పూర్వార్ధంలో “**పణ్డితా స్సమదర్శినః**”(5.18) అని వెనుకనే తెలుపబడిన పరిశుద్ధాత్మస్వరూపాల సామ్యం చెప్పబడింది. ఇక ఉత్తరార్ధంచేత ఎన్నో కారణాలతో ఈ ఆత్మస్వరూపం దేహాద్యచేతనవస్తువులకంటె భిన్నమైనదిగా తెలుసుకొనదగినదని అంటున్నాడు. ఈ అధ్యాయం ప్రారంభంలో “**ఏతద్యో వేత్తి**” అని ‘నేను దేవతను, నేను మనుష్యుడిని” అని దేహంతో ఒకటిగా అనుసంధింపబడినా, ఆత్మ ఈ దేహాన్ని తెలుసుకున్నవాడుగనుక, దేహంకంటే వేరైనవాడుగా తెలుసుకొనదగినవాడు అని చెప్పబడింది. ఇక ఇక్కడ మరికొన్ని కారణాలవల్ల దేహంకంటే భిన్నమైనవాడుగా తెలియబడదగినవాడు అనిచూపుతున్నాడు. (**భూతభర్తృ చ తత్ జ్ఞేయమ్**) దేహరూపంగా కలిసి ఉండే భూమ్యాదిపంచభూతాలనీ ధరించి ఉంచేది గనుక ఈ

***దేహసామానాధికరణ్యేనానుసన్ధీయమానమపి వేదితృత్వేన దేహాదర్థాన్తరభూతం జ్ఞాతుం శక్యమితి ఆదావుక్త(మ్)మేవ ఏతద్యో వేత్తి(1) ఇతి; ఇదానీం ప్రకారాన్తరైశ్చ జ్ఞాతుం శక్యమిత్యాహ-భూతభర్తృ చేతి । భూతానాం పృథివ్యాదీనాం దేహరూపేణ సంహతానాం యద్భర్తృ, తద్భర్తవ్యేభ్యో భూతేభ్యోర్థాన్తరం జ్ఞేయమ్, అర్థాన్తరమితి జ్ఞాతుం శక్యమిత్యర్థః । తథా గ్రసిష్ణు-అన్నాదీనాం భౌతికానాం గ్రసిష్ణు, గ్రస్యమానేభ్యో భూతేభ్యో గ్రసితృత్వేనార్థాన్తరభూతమితి జ్ఞాతుం శక్యమ్, ప్రభవిష్ణు చ- ప్రభవహేతుశ్చ, గ్రస్తానామన్నాదీనామాకారాన్తరేణ***

పునరిహెూచ్యమానత్వా- త్తదతిరిక్తార్థతయా వ్యాఖ్యాతః। భర్తృత్వ భర్తవ్యత్వఫలితమాహ-**అర్థాన్తరమితి**। ప్రభవహేతురితి- దేహవ్యతిరిక్తత్వోపపాదనే తాత్పర్యాదయమేవార్థ ఉచిత ఇతి భావః। ప్రభవోఽత్ర రేతోగర్భాదిరూపేణ పరిణామః। ఆకారాన్తరేణ- రసమలధాత్వాదిరూపేణేత్యర్థః ।నను శరీరేణైవ గ్రాసాదికం క్రియమానం దృశ్యతే, న చ కార్యకరణసంఘాతమన్తరేణ నిరవయవస్య గ్రసనాదిసంభవః, తత్కథ మాత్మ- ధర్మత్వేన వ్యపదివ్యత ఇతి శఙ్కాయాముక్తమర్థం వ్యతిరేకేణ ద్రఢయతి-**మృతశరీర** ఇతి । క్షేత్రం శరీరత్వవేషేణ గ్రసనాదికారణమ్? ఉత

ఆత్మస్వరూపం తనచేత ధరింపబడే భూతాలకంటే వేరైనదిగా తెలియదగినది. ఇది జీవాత్మస్వరూపాన్ని గురించిన ప్రకరణంగనుక, "**భూతభర్తృ**" ఇత్యాదిపదాలు పరమాత్మని చెప్పటం కుదరదు. ముక్తస్వరూపానికి సమస్తవస్తువులనీ ధరించగలిగిఉండటం మొదలైన మహత్వాలు లేనందువల్ల ఇక్కడ భూతశబ్దం అచిత్తైన పంచభూతాలని, అందులోనూ క్షేత్రప్రకరణంగనుక వాటివికారమైన దేవాదిదేహాలని గురించిదే అని గ్రహించాలి. "**జ్ఞేయం యత్ తత్ ప్రవక్ష్యామి**" (12) అని ప్రాప్యమైన ఆత్మస్వరూపాన్ని చెప్పటం ప్రారంభించి ఇక్కడ దాన్ని చెప్తూరావటంలో "**జ్ఞేయమ్**" అనే పదాన్ని ప్రయోగించటంచేత దానికంటే దీనికి వేరు అర్థం ఉండి ఉండాలి. కనుక "భూతాలని ధరించే ఆత్మస్వరూపం ధరింపబడే భూతాలకంటే భిన్నమైనదిగా తెలుసుకొనవలెను"అని ఇక్కడ అర్థం చెప్పుకోవటమే ఉచితం. (**గ్రసిష్ణు చ తత్ జ్ఞేయమ్**) అదేవిధంగా, ఆ పంచభూతాలనుండి వచ్చిన ఆహారం, జలం మొదలైనవాటిని లోపలికి తీసుకునే ఆ ఆత్మ స్వరూపం, లోపలికి తీసుకొనబడేవాటికంటే వేరైనదిగా తెలియదగును అని ఇక్కడ అర్థం చెప్పుకోవటమే స్వరసమైనది. (**ప్రభవిష్ణు చ తత్ జ్ఞేయమ్**) అదేవిధంగా లోపలికి తీసుకొనబడే జలాదుల పరిణామమైన రేతస్సు(వీర్యం), గర్భం మొదలైనవాటిని సృష్టించే ఆ ఆత్మస్వరూపం సృష్టింపబడే వాటికంటే వేరైనదిగా తెలుసుకొనదగును అని ఇక్కడ అర్థం చెప్పుకొనటమే తగియున్నది. పరిణామాన్ని చెప్పే ప్రభవశబ్దం ఇక్కడ వెనక చెప్పిన ఆహారం జలం మొదలైనవాటి పరిణామమైన రేతస్సు, గర్భం మలం, మూత్రం మొదలైనవాటిని చూపుతున్నది. **ప్రభవిష్ణు**శబ్దం "ఆ పరిణామాలకి కారణమై ఉన్నది" అని అర్థంగలది. ఆత్మస్వరూపం దేహాద్యచేతన వస్తువులకంటే భిన్నమైనది అని స్పష్టంచేసే ప్రకరణంగనుక, "**భూతభర్తృ**" ఇత్యాది మూడుపదాలకీ ఈప్రకారంగానే అర్థంచెప్పటమే ఉచితమని గమనీయం. అయితే ఇక్కడ ఒక ఆక్షేపం – ఆహారాన్ని తీసుకొనటం, రేతస్ మొదలైన పరిణామాలకి కారణమైయుండటం శరీరంచేస్తున్నదిగదా! దేహమూ, దాని అవయవాలూ సహజంగా చెయ్యవలసినవి చేయటం సాధ్యమౌతుందితప్ప, అవయవాలు లేని ఆత్మ ఇక్కడ వస్తువులని గ్రహించటం మొదలైనవి చెయ్యటం సాధ్యంగాదే! అని ఆక్షేపం. దానికి సమాధానం– లోపలికి తీసుకొనటం, పరిణామహేతువుగా ఉండటంగా కనబడే శరీరం ఒక ఆత్మకి శరీరంగా ఉంటూ, వాటినిచేస్తున్నదా? లేక కేవలం పంచభూతాల సమవాయమై వాటినిచేస్తున్నదా? అని పరిశీలించి చూస్తే చనిపోయినశరీరం ఆహారాన్ని తినటంగాని వస్తువులని గ్రహించటంగాని చేయటం లేదుగనుక కేవలం పంచభూతాలసమవాయమై ఉన్న శరీరంవాటిని చెయ్యటంలేదు అనిన్నీ ఒక ఆత్మ ఈ శరీరాన్ని ధరిస్తూ ఈ కార్యాలని చేస్తున్నదని స్పష్టం అవుతున్నది. ఈ విధంగా ఆత్మని కలిగిఉన్నప్పుడే ఆహారాన్ని స్వీకరించటం, మొదలైనవాటిని శరీరం చేయటంతో ఇక్కడ ఆత్మ వాటిని చేస్తున్నదని చెప్పబడుతున్నది" ఇది సమాధానం. చనిపోయిన శరీరానికి కలిగే మరికొన్ని పరిణామాలకి ఆత్మ కారణం కాకపోయినప్పటికీ, జీవుడి జ్ఞానంతోటే శరీరధారణం, ఆహారస్వీకారం మొదలైనవాటి పరిణామమైన రేతస్, గర్భం మొదలైనవి

***పరిణతానాం ప్రభవహేతుః, తేభ్యోర్థాన్తరమితి జ్ఞాతుం శక్యమిత్యర్థః; మృతశరీరే గ్రసనప్రభవాదీనామదర్శనాత్ న భూతసంఘాతరూపం క్షేత్రం గ్రసనప్రభవభరణహేతురితి నిశ్చీయతే ॥ 16 ॥***

***17. జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।***
***జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥ 17.***

***భా॥ జ్యోతిషాం - దీపాదిత్యమణిప్రభృతీనామపి తదేవ జ్యోతిః - ప్రకాశకమ్, దీపాదిత్యాదీనా***

---

భూతసంఘాతమాత్రేణ? ఆద్యే శరీరత్వస్యాత్మప్రతియోగికత్వా దాత్మసాపేక్షత్వం గ్రసనాదే- స్సిద్ధమ్, ద్వితీయే మృతశరీరాదిష్వదర్శనాదయుక్తిః । యద్యపి మృతశరీరేపి కేచిద్విశేషా దృశ్యన్తే; తథాపి జీవజ్ఞానపూర్వకగ్రసనభరణాద్యభావాన్న తే జీవాపేక్షాః। ఈశ్వరాపేక్షా తు సార్వత్రికీతి న తత్ర విశేష ఇతి భావః। అత్ర భరణగ్రసనాదికం రజ్జ్వాదిషు సర్పాదేరివేతి వదన్తశ్శ్రుతహానాశ్రుతకల్పనాదిభిర్నిరస్తాః ॥ 16 ॥

తా ॥ నను స్వరూపమాత్రప్రకాశరూపస్య ఆత్మస్వరూపస్య ఆత్మస్వరూపస్య కథం మణ్యాదిప్రకాశకత్వ మిత్యత్రాహ-**దీపాదిత్యాదీనామపీ**తి। దీపాదిత్యాదీనాం యథా విషయసంబంధిప్రభాద్వారా ప్రకాశకత్వం, న స్వరూపతః, తద్వదత్రాపి ప్రభాస్థానీయేన జ్ఞానాఖ్యధర్మేణ ప్రకాశకత్వమితి భావః । అన్యప్రకాశకానామపీత్యపిశబ్దార్థః । ప్రకాశ్యభూతఘటాదివత్తత్ప్రకాశకజ్ఞానాశ్రయభూతే ప్రత్యగాత్మనీతి భావః । విషయేన్ద్రియసన్నికర్షశబ్దేనాత్ర సామగ్రీమధ్యపాతిసన్నికర్షోభిప్రేతః; తన్మూలప్రకాశో వా లక్షితః, సన్తమస్య కుడ్యాదివదిన్ద్రియసన్నికర్షవిరోధిత్వాభావాత్

---

చనిపోయిన శరీరంలో లేవుగనుక కేవలంపంచభూతాల కూటమి అయిన శరీరం వీటికి కారణం కాదనీ, శరీరాన్ని ధరించే ఆత్మయే వీటన్నింటికీ కారణం అనీ స్పష్టమని భావం. ఆత్మవల్ల ధరింపబడే శరీరం, చనిపోయిన శరీరం అనే రెండింటి పరిణామాలకీ ఈశ్వరుడు సామాన్యమైన కారణమనిన్నీ ఇక్కడ గమనించదగినది. ఈ విధంగా జీవేశ్వరులు అచేతనపరిణామాలకి కారణమని అర్థంచెప్పటానికి అవకాశం ఉంటే, “ఈ రజ్జువు పాము అని భావించినట్లే మిథ్య అయినవే” అని శంకరులు అర్థంచెప్పటం వేదశాస్త్రాలకి విరుద్ధమైన కల్పనేగనుక అనాదరణీయం. ఇట్లా అన్నిదేహాల్లోనూ ఒకేవిధంగానుండే ఆత్మ, దేహాద్యచేతనవస్తువులని ధరించేదై, అనుభవించేదై వికారాన్ని పొందించేదిగా ఉన్నందున అచేతనవస్తువులకంటే భిన్నమైనదని చెప్పబడుతున్నది. 16.

17. ప్రతిపదార్థం:- ***తత్***= ఆ ఆత్మ, ***జ్యోతిషామ్ అపి జ్యోతిః***= దీపము, సూర్యుడు మొదలైన జ్యోతిః-పదార్థములకును జ్యోతియై(వాటిని ప్రకాశంపజేసేదై) ఉన్నది. ***తమసః***= మూలప్రకృతికి ***పరం***= మీదిదిగా ***ఉచ్యతే*** = (ఆ ఆత్మ) చెప్పబడుచున్నది. ***జ్ఞానం జ్ఞేయం*** = (ఆ ఆత్మ) జ్ఞానమే స్వరూపంగాగలదని తెలుసుకొనదగును. ***జ్ఞానగమ్యం***= (అమానిత్వము మొదలైన)జ్ఞానసాధనాలచేతనే పొందబడదగినది; ***సర్వస్య***= మనుష్యాదిజీవులయొక్క ***హృది***= హృదయంలో ***విష్ఠితమ్***= ఉన్నది.

వ్యా. జ్ఞానం ఒక్కటే స్వరూపంగాగల ఆత్మయొక్క స్వరూపం అచిత్తైన జ్యోతులన్నింటికీ జ్యోతిగా, మూలప్రకృతికంటే వేరైనదై, జ్ఞానసాధనాలవల్లనే పొందబడేదై అచిత్తైన హృదయంలో ఉండేది గనుక, అచిత్తుకంటెను వేరైనది అంటున్నాడు కృష్ణపరమాత్మ. **(తత్)** ఆ ఆత్మస్వరూపం. **(జ్యోతిషామపి జ్యోతిః)** ఇతరవస్తువులని ప్రకాశింప జేసేది. దీపం, సూర్యుడు, రత్నం మొదలైన తేజఃపదార్థాలనికూడా ప్రకాశింపజేసే జ్యోతిస్సుగా ఉన్నది. అణువై, స్వయంప్రకాశమైన ఆత్మస్వరూపం బయటనున్నమిగతా అచేతనవస్తువులని ప్రకాశింపజెయ్యటం ఎలా కుదురు తుంది? అంటే దీపం, సూర్యుడు మొదలైనవి ఎలా బైటనున్న మిగతావస్తువులతో సంబంధంగల తమ కాంతిమంతమైన కిరణాలచేత ఆ వస్తువులని ప్రకాశింపజేస్తున్నాయో, అలాగే ఈ ఆత్మస్వరూపంకూడా తనకి ధర్మమైన జ్ఞానంతో బాహ్యవస్తువులతో సంబంధంపెట్టుకొని వాటిని ప్రకాశింపజేస్తుందని తెలుసుకొనాలి. నిజానికి దీపం, సూర్యుడు మొదలైన అచేతనతేజఃపదార్థాలనికూడా ఆత్మతాలూకు జ్ఞానప్రకాశంగా ఉండే ధర్మభూతజ్ఞానమే

**మప్యాత్మప్రభారూపం జ్ఞానమేవ ప్రకాశకమ్; దీపాదయస్తు విషయేన్ద్రియసన్నికర్షవిరోధసన్తనిరసనమాత్రం కుర్వతే; తావన్మాత్రేణ తేషాం ప్రకాశకత్వమ్ । తమసః పరముచ్యతే – తమశ్శబ్దస్సూక్ష్మావస్థప్రకృతివచనః, ప్రకృతేః పరముచ్యత ఇత్యర్థః । అతో జ్ఞానం జ్ఞేయమ్ – జ్ఞానైకాకారమితి జ్ఞేయమ్ । తచ్చ జ్ఞానగమ్యమ్ – అమానిత్వాదిభిర్జ్ఞానసాధనైరుక్తైః ప్రాప్యమిత్యర్థః । హృది సర్వస్య విష్ఠితమ్ – సర్వస్య మనుష్యాదేః హృది**

। అన్యథా సన్తమసవర్తినః పురుషస్య సన్తమసాన్తరితప్రకాశమధ్యవర్తినాం పదార్థానాం కుడ్యాన్తరితపదార్థవదప్రకాశప్రసఙ్గాత్। ఏతేన దీపాదేః చాక్షుషపదార్థమాత్రప్రతినియతతయా జ్ఞానవన్న సర్వవ్యాపకం ప్రకాశకత్వమితి జ్ఞాపితమ్ । **తావన్మాత్రేణ**–న తు సాక్షాత్ప్రకాశజనకత్వేనాపీత్యర్థః । జ్యోతిస్సన్నికర్షాత్ప్రసిద్ధిప్రాచుర్యాచ్చ అత్ర తమశ్శబ్దస్య తిమిరవిషయత్వ–ధీవ్యుదాసాయాహ – **తమశ్శబ్ద** ఇతి । జ్యోతిషామపి ప్రకాశకతయా కైముత్యసిద్ధస్య తిమిరాత్పరత్వస్యాభిధానే ప్రయోజనాభావాత్, ప్రకృతేః పరత్వస్య చావశ్యవక్తవ్యత్వాత్, తమశ్శబ్దస్య చ యస్య తమశ్శరీరం (బృ.5–7–13), తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతం (అష్ట.2.8.9.4), యదా తమస్తత్ (శ్వే.4.18), తమ ఏవ ఏకీ భవతి(సు.2), ఆసీదిదం తమోభూతమ్ (మను1–6) ఇత్యాదిషు మూలప్రకృతివిషయతయా శ్రౌతస్మార్తప్రయోగప్రాచుర్యాచ్చేతి భావః । పరమ్ – అన్యదిత్యర్థః; భోక్తృతయా ప్రధానభూతమితి వా । ప్రాగపి హి తే పరావరతయా (ప్రకృతి)విభక్తే । ఉచ్యత ఇతి । నిర్గుణః ప్రకృతేః పరః (వి.2.14.29) ఇత్యాదిష్వితి శేషః । ఏతేన జడవైలక్షణ్యం వివక్షితమిత్యభిప్రాయేణాహ – అత ఇతి । పూర్వవద్ద్వైధర్మ్యానుసంధానశక్యతాయాం జ్ఞేయశబ్దస్య తాత్పర్యమ్; అన్యథా పౌనరుక్త్యాదిత్యభిప్రాయేణాహ– **జ్ఞానైకాకారమితి జ్ఞేయ**మితి । *జ్ఞానగమ్యమిత్యత్ర సర్వసాధారణజ్ఞానవిషయత్వమాత్రాభిధానే ప్రయోజనాభావాత్ *జ్ఞేయమిత్యనేన

గదా ప్రకాశింపజేస్తోంది! అటువంటి ప్రకాశకత్వం(అందరికీ తెలియజేసే లక్షణం) నిజానికి దీపం మొదలైనవాటికి లేదే. కన్నుమొదలైనవి బాహ్యవస్తువులనిచూచే దృశ్యానికి ఆటంకంగా ఉండేచీకటిని తొలగించటంవల్లనే దీపం మొదలైనవి ఆ వస్తువులని ప్రకాశింపజేస్తున్నాయని చెప్పబడుతున్నది. (**తమసః పరముచ్యతే**) తమస్ అనబడే మూలప్రకృతికంటే వేరైనదిగా ఈ ఆత్మస్వరూపం చెప్పబడుతున్నది. జ్యోతిస్సుని గురించి చెప్పి తరువాత చెప్పబడే తమశ్శబ్దం జ్యోతిస్సుకివిరోధిగా లోకంలోప్రసిద్ధమైన చీకటిని చెప్పటంగదా ఉచితం! అంటే, చీకటికంటే వేరైనది ఆత్మస్వరూపం అని ఇక్కడచెప్పటంలో ప్రయోజనంలేదు. అచేతనవస్తువులకన్నింటికీ మూలమైన ప్రకృతినికంటే వేరయినది ఆత్మస్వరూపమనే విషయం ఇక్కడ తప్పకుండా చెప్పబడవలసినది. కనుకనే శ్రుతిస్మృతుల్లో తమశ్శబ్దంతో చాలాచోట్ల చెప్పబడే మూలప్రకృతిని ఈ శబ్దం చెప్పుతున్నదని గ్రహించటమే ఉచితం."**యస్య తమః శరీరం**" (బృ. 5. 7. 13), (ఏపరమాత్మకి తమస్ అనే మూలప్రకృతి శరీరమో"), (**తమ ఆసీత్ తమసా గూఢమగ్రే ప్రకేతమ్**) (యజు. అష్ట2. 8. 9. 4) (ప్రళయకాలంలో తమస్సనే మూలప్రకృతే ఉండెను. ఆ మూలప్రకృతిచే పరమాత్మ కప్పబడిపోయెను), "**యదా తమః తన్నదివా రాత్రిః**"(శ్వే. 4. 18) (ఏ ప్రళయకాలంలో రాత్రి, పగలు మొదలైనవి ఏవీ లేవో, తమస్ అనబడే మూలప్రకృతిమాత్రముండెనో) "**తమః పరే దేవ ఏకీ భవతి**" (సుబాల. 2) (తమస్ అనబడే మూలప్రకృతి పరమాత్మతోనొకటిగా అగుచున్నది), "**ఆసీదిదం తమోభూతం**"(మను. 1. 6) (ఈ సమస్తలోకమూ ప్రళయకాలంలో తమస్ అనబడే మూలప్రకృతిగనే ఉన్నది) మొదలైన శ్రుతిస్మృతి వాక్యాలవల్ల **తమశ్శబ్దం**చేత చెప్పబడేది మూలప్రకృతే గదా! (**తమసః పరం**) మూలప్రకృతికంటే వేరైనది ఆత్మస్వరూపమని భావం. మూలప్రకృతిని అనుభవించేదిగనుక దానికంటే ముఖ్యమైనదని అర్థం చెప్పుకొనాలి. "**అపరేయం ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్**"(గీ. 5) అని మూలప్రకృతికంటే జీవుడు మేలైనతత్త్వంగా వెనకనే చెప్పబడింది గదా! (**తమసః పరం ఉచ్యతే**) "**త్రిగుణాః ప్రకృతేః పరః**" (వి. పు. 2. 14. 29) (సత్వరజస్తమోగుణాలు లేనిదై ప్రకృతికంటెను వేరైనది ఆత్మస్వరూపము.) మొదలైన శాస్త్రాల్లో ఈవిధంగా చెప్పబడుతున్నది అని భావం. ఇట్లా శ్లోకం పూర్వార్థంలో అచేతనమైన సమస్తవస్తువులకంటెను వేరైనది ఆత్మస్వరూపము అని చెప్పబడింది. ఇక తరువాతి సగంచేత ఆ ఆత్మస్వరూపంతాలూకు ప్రత్యేకతలు కొన్నింటిని చూపిస్తున్నాడు. (**జ్ఞానం జ్ఞేయమ్**)

***విశేషేణావస్థితమ్- సన్నిహితమ్ ॥ 17 ॥***

**ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।**
**మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥ 18.**

**భా॥ ఏవం మహాభూతాన్యహఙ్కారః (5) ఇత్యాదినా *సంఘాతచేతనాధృతిరిత్యన్తేన క్షేత్రతత్త్వం సమాసేనోక్తమ్ । *అమానిత్వం ఇత్యాదినా తత్త్వజ్ఞానార్థచిన్తనామిత్యన్తేన జ్ఞాతవ్యస్య ఆత్మతత్త్వస్య జ్ఞానసాధన**

పౌనరుక్త్యాద్గమ్యశబ్దస్య ప్రాప్యపర్యాయత్వాప్రసిద్ధేశ్చ ప్రకృతసంగతం వివక్షితమాహ-**అమానిత్వాదిభి**రితి। *ఏతజ్జ్ఞాన మితివత్ (11)అత్రాపి కరణవ్యుత్పత్తిం వ్యనక్తి - **జ్ఞానసాధనైరుక్తై**రితి । **మనుష్యాదే**రితి। పిణ్డస్యేతి శేషః। భోక్తృత్వాది రూపేణావస్థానం విశేషేణావస్థానమ్ । యద్వా హృది స్వరూపేణావస్థానమ్ ; అవయవాన్తరేషు తు స్వధర్మభూతజ్ఞానేనేతి విశేషః । స్థితిశబ్దస్య అత్ర ముఖ్యార్థాయోగాత్సన్నిధిమాత్రపరత్వముక్తమ్; సర్వస్య గృహేష్వయమేవ వ్రీహిరితివజ్జాత్యైక్య వివక్షయా సర్వస్య హృది స్థితినిర్దేశః ॥ 17 ॥

18. తా॥ ఉపసంహరన్నుక్తయాథాత్మ్యజ్ఞానస్య ఫలం చాహ- *ఇతీతిశ్లోకేన । ప్రకృతపరామర్శిన

ఈవిధంగా అచిత్తుకంటెను, వేరైనదిగనుక జ్ఞానాన్నే స్వరూపనిరూపకధర్మంగాగల ఆ ఆత్మస్వరూపం తెలియబడ దగినది. వెనుకటి శ్లోకంలోనున్న జ్ఞేయపదంలాగనే ఇక్కడున్న జ్ఞేయపదంకూడా ఆత్మస్వరూపం అచిత్తుకంటేవేరైనదై జ్ఞానస్వరూపంగా ఉన్నదని చెప్పుతున్నదని గమనీయం. లేకపోతే, "**జ్ఞేయం యత్ తత్ ప్రవక్ష్యామి**" అని 12వ శ్లోకంలో చెప్పినదాంతో పునరుక్తి వస్తుంది. (**జ్ఞానగమ్యం**) ఆ ఆత్మస్వరూపం, జ్ఞానసాధనాలుగా వెనుక చెప్పబడిన అమానిత్వాది గుణాలవల్ల పొందబడదగినది. **జ్ఞానగమ్యం** అన్నదానికి జ్ఞానంచేత తెలుసుకొనదగినదని అర్థం చెప్పుకొనవచ్చే అంటే అన్నిపదార్థాలకీ సాధారణమైన ఈ అర్థాన్ని ఇక్కడ చెప్పటంలో విశేషమైన ప్రయోజనం లేకపోయినందున, **జ్ఞేయం**(జ్ఞానంచేత తెలియబడేది) అని చెప్పటంతో పునరుక్తి సంభవిస్తుందిగనుకనూ, "**గమ్యం**" అనే పదానికి 'తెలియదగినది' అనే అర్థం కంటే పొందబడవలసినది అనే అర్థంలోనే బాగా ప్రసిద్ధి ఉన్నందువల్లనూ, 16వశ్లోకానికివలెనే జ్ఞానశబ్దానికి కరణవ్యుత్పత్తిచేతనే జ్ఞానసాధనమనే అర్థంతీసుకొని జ్ఞానసాధనాలైన అమానిత్వాది సాధనాలవలన పొందదగినదని అర్థం చెప్పుకొనటమే ఉచితం. (**హృది సర్వస్య విష్ఠితమ్**) మనష్యులు మొదలైన అందరి శరీరాల్లోనూ హృదయంలోనే విశేషంగా ఉంటున్నది. కర్మఫలాలని అనుభవిస్తూ ఉండటమే ఇక్కడ విష్ఠితమని విశేషమైన వాసం అని చెప్పబడుతున్నది. మిగతా అవయవాలతో ధర్మభూతజ్ఞానంవల్ల ఆత్మ సంబంధం కలిగి ఉంటోందేతప్ప ప్రత్యక్షంగా ఉండదని భావించి, **హృదివిష్ఠితమ్** (హృదయంలో బాగా కూర్చున్నది) అని చెప్పినట్లనుకొనవచ్చు. **స్థితిశబ్దం** వసించటాన్ని చెప్పేదే అయినా, హృదయం ఆత్మకి ఆధారంగా కాదుగనుక ఇక్కడ ఆత్మ హృదయంలో ఉన్నదనే అర్థంచెప్పుకోవాలి. అందరి హృదయాల్లో ఆత్మ ఉన్నదని ఇక్కడ చెప్పటం "అన్ని ఇళ్ళల్లోనూ ధాన్యం ఉన్నవి" అనే ప్రయోగంవంటిది గనుక, ఆయా ఆత్మలస్వరూపం ఆయాశరీరాల హృదయాలలో ఉన్నది అనే చెప్పుకొనాలి. 17.

18. ప్రతిపదార్థం:- **ఇతి** = ఈ విధముగా **క్షేత్రం**= క్షేత్రమనబడే శరీరమూ, **తథా జ్ఞానం**= ఆత్మజ్ఞానసాధనములును, **జ్ఞేయం**= తెలుసుకొనదగిన ఆత్మస్వరూపమును, **సమాసతః ఉక్తం**= సంగ్రహంగా చెప్పబడినది. **మద్భక్తః**= నా భక్తుడు, **ఏతత్**= ఈ మూడింటిని, **విజ్ఞాయ**= ఉన్నదానిని ఉన్నట్లుగా తెలుసుకొని, **మద్భావాయ ఉపపద్యతే** = నావలెనే సంసారముతో సంబంధములేనివాడగుటకు తగినవాడగుచున్నాడు.

వ్యా. "**తత్ సమాసేన మే శృణు**"(3)అని మొదటచెప్పినట్లుగా క్షేత్రాన్నీ, జ్ఞానసాధనాలనీ ఆత్మస్వరూపాన్ని గురించి ఇంతవరకూ సంగ్రహంగాచెప్పి పూర్తిచేసి, వీటిని తెలుసుకొన్నవాడికి కలిగే ఫలం ఈ శ్లోకంలో చెప్తున్నాడు కృష్ణపరమాత్మ. (**ఇతి క్షేత్రం సమాసతః ఉక్తమ్**) "**మహాభూతాన్యహంకారః**" అనిప్రారంభించి **సంఘాతః చేతనాధృతిః**"

**ముక్తమ్ । *అనాదిమత్పరం(12) ఇత్యాదినా హృది సర్వస్య విష్ఠితమిత్యన్తేన జ్ఞేయస్య క్షేత్రజ్ఞస్య యాథాత్మ్యం చ సంక్షేపేణోక్తమ్ । మద్భక్తః ఏతత్ – క్షేత్రయాథాత్మ్యమ్, క్షేత్రాద్వివిక్త ఆత్మస్వరూపప్రాప్త్యుపాయయాథాత్మ్యమ్ క్షేత్రజ్ఞయాథాత్మ్యం చ విజ్ఞాయ, మద్భావాయోపపద్యతే మమ యో భావః – స్వభావః, అసంసారిత్వమ్; అసంసారిత్వప్రాప్తయే ఉపపన్నో భవతీత్యర్థః ॥ 18 ॥**

**అథ అత్యన్త వివిక్తస్వభావయోః ప్రకృత్యాత్మనోః సంసర్గస్య అనాదిత్వం సంసృష్టయోర్ద్వయోః కార్యభేదస్సంసర్గహేతుశ్చోచ్యతే –**

***ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।***
***వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥ 19***

ఏతచ్ఛబ్దస్య విశేషకాభావాత్ప్రకృతార్థత్రయవిషయత్వ మాహ-**క్షేత్రయాథాత్మ్య**మిత్యాదినా । మద్భావాయేత్యత్ర సామ్య శ్రుత్యాదివిరుద్ధతాదాత్మ్యభ్రమవ్యుదాసాయాహ- **మమ యో భావః స్వభావ** ఇతి। నిత్యసిద్ధజ్ఞానత్వాదిస్వభావవ్యవచ్ఛేదా-యాహ – **అసంసారిత్వ**మితి । ఉపపద్యతే ఇత్యస్య జ్ఞానజన్యయోగ్యతాయాం తాత్పర్యముపపన్నశబ్దేన దర్శితమ్ ॥18॥

తా: అథ 'బన్ధహేతురిత్యనేన (గీ.సం.17) సంగృహీతం 'ప్రకృతిం పురుషమిత్యారభ్య వివేకానుసంధానా

అన్నంతవరకూ 5వ శ్లోకంలో క్షేత్రం అనబడే శరీరాన్నిగురించిన నిజమైన జ్ఞానం (యాథాత్మ్యజ్ఞానం) సంగ్రహంగా చెప్పబడింది. (**తథా జ్ఞానం సమాసతః ఉక్తమ్**) "**అమానిత్వం**" అని ప్రారంభించి "**తత్త్వజ్ఞానార్థచిన్తనమ్**" అన్నంతవరకూ తెలుసుకొనదగిన ఆత్మతత్త్వాన్ని పొందటంకోసం సాధనమైన అమానిత్వం మొదలైన గుణాలూ సంగ్రహంగా చెప్పబడ్డాయి. (**జ్ఞేయం చ సమాసతః ఉక్తమ్**) "**అనాదిమత్పరం**"(12) అని మొదలుపెట్టి "**హృదిసర్వస్య విష్ఠితం**"(17) అన్నంతవరకూ తెలుసుకొనదగిన ఆత్మస్వరూపాన్ని గురించినయథార్థజ్ఞానం సంగ్రహంగా చెప్పబడింది. (**మద్భక్త ఏతత్ విజ్ఞాయ**) నాయందు భక్తిగలవాడై(1) క్షేత్రాన్ని గురించి, (2) క్షేత్రంకంటే వేరైన ఆత్మస్వరూపాన్ని పొందటానికి ఉపాయాన్నిగురించిన్నీ, (3) క్షేత్రజ్ఞుడైన జీవాత్మనిగురించిన్నీ నాచేత ఇంతవరకూ చెప్పబడిన ఈ మూడు యాథాత్మ్యజ్ఞానాలనీ తెలుసుకొని. "**ఏతత్**" అన్న శబ్దం శ్లోకపూర్వభాగంలో చెప్పబడిన ఈ మూడింటినే చూపుతుందని తెలుపుతున్నది. "**చతుర్విధా భజన్తే**" (7.16) అని ఆత్మని పొందాలనికోరే కైవల్యనిష్ఠుడుకూడా సాధనంగా భక్తిని అనుష్ఠిస్తున్నాడు గనుక, అతడినికూడా మద్భక్తః అనటంలో తప్పులేదు. (**మద్భావాయ ఉపపద్యతే**) "**మమ యో భావః మద్భావః**" అనే వ్యుత్పత్తిచేత మద్భావశబ్దం పరమాత్మ అయిన కృష్ణుడిస్వభావాన్ని సూచిస్తుంది. పరమాత్మస్వభావాల్లో నిత్యసిద్ధమైన జ్ఞానంగలవాడవటం మొదలైనవి సంసారంలో బంధింపబడిన జీవుడికి కుదరదుగనుక సంసారంతో సంబంధం లేకపోవటమనే స్వభావమే ఇక్కడ భావించబడుతోంది అని గ్రహించాలి. "**పరమం సామ్యం ఉపైతి**" అని శ్రుతిలోనూ, "**మమ సాధర్మ్యమాగతాః**" (గీ.14.2) అని ఈ గీతలోనూ చెప్పబడిన సామ్యంతో విరోధించటంచేత ఇక్కడ మద్భావశబ్దంచేత ఐక్యం చెప్పబడుతున్నదని చెప్పటం కుదరదు. (**మద్భావాయ ఉపపద్యతే**) ఈ మూడింటిని గురించిన యథార్థజ్ఞానాన్ని తెలిసినవాడు నావలెనే సంసారంతో సంబంధం లేనివాడవటానికి తగిన అర్హత పొందుతున్నాడు. 18.

19.ప్రతిపదార్థము: ***ప్రకృతిం చ***= మూలప్రకృతియు, ***పురుషం అపి ఉభౌ ఏవ***= జీవాత్మయు అను రెండునుకూడ, ***అనాదీ విద్ధి***= అనాదిగా కలసియున్నవని తెలుసుకొనుము. ***వికారాన్ చ***= (సంసారబంధమునకు కారణమైన ఇచ్ఛేద్వేషాది) వికారములును, ***గుణాన్ చ ఏవ***= (మోక్షమునకుకారణమైన అమానిత్వము మొదలైన) గుణములునను రెండింటినియు, ***ప్రకృతిసంభవాన్ విద్ధి***= ప్రకృతిచే కలుగునవిగా తెలుసుకొనుము.

వ్యా. ఇంతవరకును "**దేహస్వరూపం, ఆత్మాప్తిహేతూ, ఆత్మవిశోధనమ్**" అనిగీతార్థసంగ్రహంలో (17శ్లో) చెప్పబడిన మూడువిషయాలూ వివరించబడినాయి. ఇక "**బంధహేతుః**" అని అక్కడ చెప్పబడిన తరువాతివిషయం ఈ శ్లోకంతో ప్రారంభించి 22వ శ్లోకంవరకూ చెప్పబడుతున్నాయి. అందులో ఈ శ్లోకంలోనూ, తరువాతి

***భా- ప్రకృతిపురుషావుభావన్యోన్యసంసృష్టావనాదీ ఇతి విద్ధి; బన్ధహేతుభూతాన్ - ఇచ్ఛాద్వేషాదీన్, అమానిత్వాదికాంశ్చ గుణాన్ మోక్షహేతుభూతాన్ ప్రకృతిసంభవాన్ విద్ధి; పురుషేణ***

---

త్పూర్వస్యార్థం వివనక్తి - అథేతి । సంసర్గహేతుశ్చేతి । ప్రవాహానాదేస్సంసర్గస్య నిమిత్తమిత్యర్థః । 'ఉభావనాదీ ఇత్యత్ర ప్రకృతిం పురుషం చేతీతరేతరయోగపరచకారేణ లబ్ధం విశేషం దర్శయతి-ప్రకృతిపురుషావుభావన్యోన్యసంసృష్టావితి । తదపేక్షయా ద్వివచనాన్తప్రయోగ ఉపపన్నః । ప్రకృతిపురుషావిత్యత్ర 'పరవల్లిఙ్గం ద్వన్ద్వతత్పురుషయోః (అష్టా.2-4-26) ఇతి పుల్లిఙ్గమ్। తద్విశేషణత్వాత్ 'ఉభావనాదీ ఇత్యనయోరపితల్లిఙ్గతైవ । 'ఇచ్ఛాద్వేష ఇత్యాదినా (6)'అమానిత్వమిత్యాదినా (7) చ నిర్దిష్టా యథాక్రమం వికారగుణశబ్దాభ్యామనూద్యన్త ఇతి దర్శయతి- బన్ధహేతుభూతానితి। 'తత్క్షేత్రం....యద్వికారి (3) ఇతి ప్రకరణోపక్రమే వికారిశబ్దః క్షేత్రకార్యమాత్రపరః । తత్రప్రత్యభిజ్ఞానచ్చాత్రాపి వికారశబ్దస్తద్విషయః। అతః ప్రకరణబలాన్న మహదాదివికారపరత్వమ్। తత్సాహచర్యాచ్చ గుణశబ్దస్యాపిప్రాకరణికార్థవిషయత్వౌచిత్యాత్ సత్త్వాదిగుణ

---

శ్లోకంలోనూ, చాలాభిన్నమైన స్వభావాలుగల అచేతనప్రకృతిన్నీ, జీవాత్మా, ఒకదానితో మరొకటి సంబంధంగలవిగా ఉండం అనాదినుంచీ వస్తున్నదే" అనిన్నీ, ఆవిధమైన సంబంధంగల ఆరెండింటివల్లా వచ్చే విషయాలని గురించి చెప్పటం జరుగుతోంది. తరువాతి రెండుశ్లోకాల్లో ఆ రెండున్నూ అనాదిగా ఒకదానితోనొకటి సంబంధం కలిగి ఉండటానికి కారణంచెప్పబడుతోంది. (**ప్రకృతిం పురుషం చైవ ఉభావపి అనాదీ విద్ధి**). అచేతనమైన మూలప్రకృతిన్నీ, పురుషడనబడే జీవాత్మా, ఒకదానితోనొకటి కలఽయుండటం అనాదికాలంగా వస్తున్నదని తెలిసికొనుము. '**ఉభావపి**" అని చెప్పటంతోబాటు "**ప్రకృతిం పురుషం చ**" అని చకారాన్ని ప్రయోగించటం "ఇవి రెండున్నూ ఒకదానితోనొకటి అనాదిగా కలిసే ఉంటున్నాయి" అని చూపుతున్నది. చకారం ఇతరేతరయోగాన్ని (ఒకదానితో ఒకటి చేరి ఉండటం) చూపుతున్నది. '**పరవల్లిఙ్గంద్వంద్వతత్పురుషయోః**" (అష్టాధ్యాయీ-2. 4. 26) (ద్వంద్వసమాసంలోనూ, తత్పురుషసమాసంలోనూ సమస్తపదంతాలూకు లింగం తరువాతిపదంతాలూకు లింగాన్ని పొందుతుంది.) అనే పాణినిసూత్రాన్ననుసరించి "**ప్రకృతిపురుషౌ**" అని భాష్యంలో ద్వంద్వసమాసం చెప్పబడింది. దానికి విశేషనమై ఉన్నందున "**ఉభౌ అనాదీ**" అనే రెండుపదాలున్నూ పుంలింగపదాలుగానే ఉన్నాయి. ఇక శ్లోకం ఉత్తరభాగంతో సంసారబంధానికి కారణమైన ఇచ్ఛాద్వేషాది వికారాలున్నూ, ఆ బంధంలోంచి విడిపడటానికి కారణమైన అమానిత్వాది గుణాలున్నూ ప్రకృతిసంబంధంచేత కలుగుతున్నాయి అని చూపుతున్నాడు- (**వికారాంశ్చ ప్రకృతిసంభవాత్ విద్ధి**)- **ఇచ్ఛాద్వేషః సుఖం దుఃఖం** అని 6వ శ్లోకంలో క్షేత్రమైన శరీరంతాలూకు వికారాలుగా చెప్పబడి, సంసారబంధానికి కారణమైన ఇచ్ఛాద్వేషాలు, వాటివలన కలిగే సుఖదుఃఖాలు; లాభాలాభాలనే మనోభావాలు, జయాపజయాలు మొదలైన ద్వంద్వాలున్నూ, ప్రకృతినుంచే వస్తాయని తెలిసికొనవలెను. '**ప్రకృతిసంభవాన్ వికారాన్**' అనే పదాలకి ప్రకృతినుండి సృష్టింపబడే మహత్తు మొదలైన వికారాలని అర్థంగా చెప్పుకోకూడదా అంటే, ఈ ప్రకరణంలో ప్రకృతివికారాలైన మహదాదులు చెప్పబడలేదు. అందుచేత "**తత్క్షేత్రం....యదవికారీ**" అని 3వశ్లోకంలో ప్రకృతివికారాలు చెప్పబడి, 6వశ్లోకంలో వివరించబడిన ఇచ్ఛాద్వేషాలు మొదలైనవాటిని వికారశబ్దానికి అర్థంగా గ్రహించటం ఈ ప్రకరణానికి తగియున్నది. ఇక్కడ '**ఇచ్ఛ**' అంటే, దానికి ముందు కలిగే జ్ఞానానికీ, తరువాత కలిగే ప్రయత్నానికీ ఉపలక్షణం. శాస్త్రాలలో విధించబడిన ప్రాకృతవిషయాలలో ఈ జ్ఞానేచ్ఛాప్రయత్నాలు కలిగినప్పుడు ఈ చేతనుడు పుణ్యంచేసినవాడు అవుతున్నాడు. ఇక్కడ '**ద్వేషం**' అంటే, దానికిముందు కలిగే జ్ఞానానికీ, ఆ తరువాతవచ్చే నివృత్తికీ ఉపలక్షణం. శాస్త్రాలలో విధించబడిన ప్రాకృతవిషయాలలో జ్ఞానద్వేషనివృత్తులు కలిగితే ఈ చేతనుడు పాపం చేసేవాడవుతున్నాడు. శాస్త్రాల్లో నిషేధించబడిన ప్రాకృతవిషయాల్లో ఈతడికి జ్ఞానద్వేషనివృత్తులు కలిగితే ఈ చేతనుడు పుణ్యం చేసిన వాడౌతున్నాడు. పుణ్యమనేది ప్రాకృతమైన సుఖాన్నీ, గెలుపునీ, లాభాన్నీ వీడికి కలిగిస్తుంది. పాపమనేది ప్రాకృతమైన దుఃఖాన్నీ, ఓడిపోవటాన్నీ, నష్టాన్నీ కలిగిస్తుంది. పుణ్యపాపాలు ముమ్ముందు వీడిని సుఖదుఃఖాదులచేత భ్రమింపజేసి,

సంస్పృష్టేయమనాదికాలప్రవృత్తా క్షేత్రకారపరిణతా ప్రకృతిః స్వవికారైరిచ్ఛాద్వేషాదిభిః పురుషస్య బన్ధహేతుర్భవతి; సైవామానిత్వాదిభిః స్వవికారైః పురుషస్యాపవర్గహేతుః భవతీత్యర్థః

**కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।**
**పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥ 20 ॥**

భా: కార్యం - శరీరమ్, కారణాని - జ్ఞానకర్మాత్మకాని సమనస్కానీన్ద్రియాణి, తేషాం

---

విషయత్వ మయుక్తమితి భావః । 'వికారాంశ్చ గుణాంశ్చేతి భేదోక్తినిదానజ్ఞాపనాయ బన్ధమోక్షహేతుత్వేన వచనమ్ । హేయోపాదేయగుణవర్గద్వయోపదేశో హానోపాదానార్థతయా సప్రయోజనః, తస్య ప్రకృతిసంభవత్వోపదేశస్తు కిమర్థం ఇతి శఙ్కాయాముచ్యమానతయా జ్ఞాతవ్యార్థే 'విద్ధీత్యధికోక్త్యభిప్రేతమాహ - పురుషేణేతి । ప్రకృతేరేవాకారభేదేన హేయత్వో- పాదేయత్వజ్ఞాపనార్థస్తత్సంభవత్వోపదేశ ఇతి భావః ।యస్స్వవికారైరిత్యమానిత్వాదీనాం వికారత్వభాషణం 'ప్రకృతిసంభవానిత్యుక్తప్రకృతికారణత్వావిశేషాద్గోబలీవర్దనయసూచనార్థమ్ ॥ 19 ॥

తా: అథాన్యోన్యసంసృష్టయోః ప్రకృతిపురుషయోస్సంసర్గవిశేషనిబన్ధనో వ్యాపారభేద ఉచ్యతే - 'కార్యకారణేతి శ్లోకేన । కార్యశరీరమితి । ప్రకరణాత్ కారణశబ్దస్య సమభివ్యాహారాచ్చ అత్ర కార్యశబ్దో భోగాయతనాఖ్యకార్యవిశేషపర

---

మున్ముందు పుణ్యపాపాలని కలిగించి మున్ముందు సుఖదుఃఖాదిద్వంద్వాలలో మునిగిపోయేటట్లు సంసారంలో వీడిని కట్టిపడవేస్తాయి. ఇక్కడ "**ఇచ్ఛాద్వేషసముత్థేన**" (7.27) అనే శ్లోకవ్యాఖ్యానం అనుసంధేయం. (**గుణాంశ్చైవ ప్రకృతిసంభవాన్ విద్ధి**) "**అమానిత్వం అదంభిత్వం**" అనే 7వశ్లోకం మొదలు 11వశ్లోకంవరకూ ఆత్మజ్ఞానసాధనంగా గ్రహించవలసినవిగా చెప్పబడినగుణాలని వెనుకచెప్పినట్లుగా ప్రకృతివలన కలిగేవిగనే తెలుసుకో. "**ప్రకృతిసంభవాన్ గుణాన్**" అని చెప్పబడటంవల్ల ప్రకృతియొక్క గుణాలైన సత్త్వరజస్తమస్సులనో దాని వికారగుణాలైన శబ్దాదిగుణాలనో చెప్తే సరిపోతుందేమో అంటే, ఆ గుణాలనిగురించి ఈ ప్రకరణంలో చెప్పటంలేదు. ఆత్మజ్ఞానసాధనమైన అమానిత్వాదిగుణాలనిగురించే ఇక్కడ ప్రస్తావనచెయ్యబడుతున్నది. కనుక, ఇక్కడ '**గుణాన్**'అని వాటిని చెప్పు- కొనటమే ఉచితం. ఈ గుణాలు ఆత్మజ్ఞానసాధనాలుగనుక మోక్షానికికారణమైనవని స్పష్టం. (**ప్రకృతిసంభవాన్ విద్ధి**) బంధహేతువైన వెనకచెప్పిన వికారాలూ, మోక్షహేతువులుగా వెనక చెప్పబడిన గుణాలున్నూ ప్రకృతినుంచే కలుగుతున్నాయ'ని తెలుసుకో. జీవుడితో అనాదిగా చేరియుండి క్రియాత్మకమైన శరీరంగా పరిణమించియున్న ప్రకృతి తనవికారాలైన ఇచ్ఛాద్వేషాదులచేత జీవుడు సంసారంలో కట్టుబడిపోవటానికి కారణమౌతున్నది. అదే ప్రకృతి తనవల్లకలిగే అమానిత్వాదిగుణములచేత జీవుడికి మోక్షకారణంకూడా అగుచున్నది. ఈ శరీరమే బంధ- హేతువైనప్పుడు త్యజింపదగినదిగానూ, మోక్షకారణమైనప్పుడు గ్రహించదగినదిగానూ అవుతున్నదని భావం. 19

20. ప్రతిపదార్థము: **కార్యకారణకర్తృత్వే**= శరీరమూ, పదకొండు ఇంద్రియాలూ కార్యాన్ని చేసే విషయంలో **ప్రకృతిః** = (జీవుడిచేతఅధిష్ఠించబడిన) ప్రకృతే. **హేతుః**= కారణంగా, **ఉచ్యతే** = చెప్పబడుతోంది. **పురుషః**= జీవుడు, **సుఖదుఃఖానాం భోక్తృత్వే**= సుఖదుఃఖాలని అనుభవించే విషయంలో, **హేతుః**= (ఆ అనుభవాలకి స్థానంగా ఉంటూ) కారణం అవుతున్నాడని, **ఉచ్యతే**= చెప్పబడుతున్నాడు.

వ్యా. ఇక ప్రకృతిపురుషులు ఒకరితో ఒకరు కలిసి ఉన్నందున, వాటికి కలిగే కార్యభేదాలు ఈశ్లోకంలో చెప్పబడుతున్నాయి. (**కార్యకారణకర్తృత్వే ప్రకృతిః హేతురుచ్యతే**)శరీరమూ, పదకొండు ఇంద్రియాలూ కార్యాన్వితాలు కావటానికి ప్రకృతే కారణమని చెప్పబడుతోంది. ఇక్కడ కార్యం అని శరీరం చెప్పబడుతోంది. కారణమని జ్ఞానేంద్రియాలైదూ, కర్మేంద్రియాలైదూ, రెండింటినీ నియమించే మనస్సూ మొత్తం పదకొండు ఇంద్రియాలనే కరణాలు చెప్పబడుతున్నాయి. "**ఇంద్రియాణి దశైకం చ**" అని 5వశ్లోకంలో చెప్పబడిందిగనుకనూ, కరణమని, కారణమనీ ఇంద్రియాలకి ప్రసిద్ధి ఉన్నందునా, ఇక్కడ కారణశబ్దం ఇంద్రియాలని చెప్పటముచితమే.

***క్రియాకారిత్వే పురుషాధిష్ఠితా ప్రకృతిరేవ హేతుః; పురుషాధిష్ఠితక్షేత్రాకారపరిణతప్రకృత్యాశ్రయా భోగసాధనభూతాః క్రియా ఇత్యర్థః । పురుషస్యాధిష్ఠాతృత్వమేవ; తదపేక్షయా 'కర్తా శాస్త్రార్థత్వాత్***

ఇతి భావః। 'ఇన్ద్రియాణి దశైకం చ ((5)ఇతి ఇన్ద్రియాదిప్రకృతవిషయోఽత్ర కారణశబ్ద ఇత్యత్రాహ - జ్ఞానకర్మాత్మకానీతి । ఏతేన కార్యభూతతన్మాత్రరూపేణ దశవిధమ్; కరణం బుద్ధ్యహంకారరూపేణ త్రయోదశవిధమ్; తేషాం స్వరూపోత్పత్తౌ ప్రతిక్షణపరిణామే చ హేతుః మూలప్రకృతిః ఇత్యాదివ్యాఖ్యానాన్తరాణి నిరస్తాని । 'కార్యకరణకర్తృత్వే ఇతి పరోక్తం పాఠాన్తరమప్రసిద్ధేరనాదృతమ్ । కర్తృశబ్దోఽత్ర న ప్రయత్నాద్యాశ్రయపరః, అచేతనే తదసంభవాత్; అతో యథాస్వం వ్యాపారాశ్రయత్వం వివక్షితమిత్యాహ - **తేషాం క్రియాకారిత్వ** ఇతి। యద్యప్యబుద్ధిపూర్వేషు కేషుచిన్మన శ్రోత్రాది వ్యాపారేషు పురుషేచ్ఛాధీనత్వం నాస్తి; తథాంపి తేషాం పురుషభోగార్థత్వాత్ భోక్తృత్వదశాపన్న పురుషసన్నిధాన రూప మధిష్ఠాన మపేక్షితమ్ ; బాహుల్యేన చ ప్రయత్నాధీనత్వ మస్తీత్యభిప్రాయేణాహ - పురుషాధిష్ఠితేతి। విభజ్య వ్యాపారనిర్దేశాత్ ప్రకృతిరేవే త్యవధారణలాభః। నను పురుషాధిష్ఠితా ప్రకృతిరిత్యయుక్తం, ప్రలయదశాయాం కరణకళేబరవిధురస్య సంసారిణః స్వేచ్ఛయా ప్రకృత్యధిష్ఠానాసంభవాదిత్యత్రాహ - పురుషాధిష్ఠితక్షేత్రాకారపరిణతేతి। భోగతత్సాధనయో రాశ్రయత్వ లక్షణం హేతుత్వమిహ వివిచ్యత ఇత్యభిప్రాయేణ ప్రకృత్యాశ్రయత్వాదికథనమ్ । ప్రకృతేః కర్తృత్వే **కర్తా శాస్త్రార్థత్వాత్ (బ్ర.సూ.2.3.33)** ఇత్యాదిభిస్సూత్రైర్విరోధస్స్యాదిత్రాహ - **పురుషస్యాధిష్ఠితత్వమేవేతి** । యది

**కార్యకరణకర్తృత్వే** అని ఒక పాఠం ఉన్నప్పటికీ, అది అప్రసిద్ధంగనుక, "**కార్యకారణకర్తృత్వే**" అన్న పాఠమే భాష్యకారులచేత ఆదరించబడింది. ఇంద్రియాలతో కలిపి చెప్పబడటంచేత కార్యశబ్దం ప్రకృతితాలూకు కార్యవిశేషమైన శరీరాన్ని చెప్పటమే ఉచితం. "**న తస్య కార్యం కరణం చ విద్యతే**" (శ్వే. 6-8)(ఆ పరమాత్మకి ప్రాకృతమైన శరీరేంద్రియాలు లేవు) అని ఉపనిషత్తులోకూడా ఇలాగే ఈ రెండూ చెప్పబడ్డాయి. అందుచేత, "5 భూతాలూ, 5 తన్మాత్రలూ, మొత్తం పదివిధాలైన ప్రకృతికార్యాలూ, కార్యశబ్దంచేత చెప్పబడుతున్నాయి. పృథివి, అహంకారం, 11 ఇంద్రియాలూ మొత్తం 13 కరణాలని చెప్పబడుతున్నాయి. అవి ఉండటంకంటే ప్రతిక్షణమూ పరిణామంపొందటానికి కారణంగా ఉన్నది మూలప్రకృతే" అనిన్నీ, ఇంకా ఎన్నోవిధాలుగానూ చెయ్యబడే వ్యాఖ్యానాలు కుదరనివి అని స్పష్టం. ఇక్కడ కర్తృశబ్దం ప్రయత్నస్థానమనే అర్థంలో ప్రయోగించబడలేదు. అచేతనమైన మూలప్రకృతి ప్రయత్నానికి స్థానం కాలేదుగదా! కనుక, క్రియలకి స్థానంగా ఉండటమే ఇక్కడ కర్తృత్వం అని చెప్పబడుతోందని స్పష్టం అవుతోంది. శరీరంమాత్రం క్రియాప్రయత్నం చెయ్యలేదుగనుక, జీవుడిచేత అధిష్ఠింపబడిన శరీరమే ఇక్కడ ప్రకృతిశబ్దంచేత చెప్పబడుతున్నదని చెప్పుకోవాలి. బుద్ధిపూర్వంకాని కొన్ని ఇంద్రియవ్యాపారాలు జీవుడి ఇచ్ఛచేత కలగకపోయినా, ఆ క్రియలు జరగటాన్నీ, ఆయన ఇచ్ఛచేతనే కలగక పోయినా, ఆ చేష్టలు కలగటమూ, ఆయన అనుభవించటానికి ఉపయోగించే ఆయనయొక్క సాన్నిధ్యం ఆయాస్థలాల్లోకూడా ఉన్నది. బుద్ధిపూర్వమైన సామాన్యమైన క్రియల్లో ఆయనయొక్క ప్రయత్నానికి కారణమైన అధిష్ఠానమే ఉన్నదని స్పష్టం. కనుక, జీవుడిచేత అధిష్ఠింపబడినదై, శరీరంగా పరిణమించిన ప్రకృతిలో ఉండేవి జీవుడి అనుభవానికి (భోగానికి) సాధనంగా ఉండే క్రియలు చేష్టలు అని శ్లోకపూర్వఖండానికి భావం. (**ప్రకృతిః హేతురుచ్యతే**) తరువాత జీవుడిని వేరొకదానికి కారణంగా చెప్పటంచేత, ఇక్కడ ఈ విషయంలో ప్రకృతియే కారణమని చెప్పబడుతున్నదని ఏవకారాన్ని కలుపుకొని భాష్యంలో అర్థంగ్రహించబడింది. ప్రళయదశలో శరీరేంద్రియాలులేని సంసారిజీవుడు ప్రకృతిని అధిష్ఠించటం సాధ్యంకాదుగనుక, ప్రకృతిశబ్దంచేత ఇక్కడ ప్రకృతియొక్క పరిణామమైన శరీరమే చెప్పబడుతోందని గ్రహించాలి. ఇట్లా ప్రకృతికే కర్తృత్వం ఉన్నట్లైతే "**కర్తా శాస్త్రార్థవత్త్వాత్**"(బ్ర.సూ. 2.3.33) (శాస్త్రంప్రయోజనంగలది గనుక ఆత్మ కర్త అవుతున్నాడు) మొదలైన సూత్రాలలో ఆత్మని కర్తగాచెప్పటంతో వ్యతిరేకిస్తున్నదే అంటే, జీవుడు క్రియనిజరిపే శరీరాన్ని అధిష్ఠించి ఉండటమే చేస్తున్నాడు గనుక, దానితో ఈ సూత్రం అమరి ఉన్నదిగనుకనూ క్రియకి స్థానంగాఉండటం అనే కర్తృత్వం ప్రకృతికిమాత్రమే

***(బ్ర.సూ. 2. 3. 33) ఇత్యాదికముక్తమ్ ; శరీరాధిష్ఠానప్రయత్నహేతుత్వమేవ హి పురుషస్య కర్తృత్వమ్;***

పురుషస్యాధిష్ఠాతృత్వమాత్రం, తదా సాక్షాత్కర్తృత్వం ప్రకృతేరేవేతి పురుషస్య కర్తృత్వమౌపచారికం స్యాదిత్యత్రాహ - **శరీరాధిష్ఠానే**తి । అయమాభిప్రాయః - నహి ప్రయత్నాధీనపరిస్పన్దాశ్రయత్వలక్షణం కర్తృత్వం పురుషస్య సూచ్యతే; తత్ర శాస్త్రార్థవత్త్వాదిహేతూనామన్యథాసిద్ధేః; నచ శరీరాదిప్రేరకప్రయత్నాశ్రయత్వే కర్తృశబ్దస్యౌపచారికతా, కృతిప్రయత్నయోః పర్యాయత్వాత్కృత్యాశ్రయత్వరూపత్వాచ్చ కర్తృత్వస్య। తతశ్చాన్యత్రైవ కర్తృత్వ మౌపచారికమితి ఫలితమ్ । యది పునర్యథాస్వం వ్యాపారాశ్రయత్వమేవ సర్వేషాం కర్తృత్వమిత్యుచ్యతే; తథాఽపి పురుషస్య కర్తృత్వం ముఖ్యమేవేతి । నను పురుషస్సుఖదుఃఖానాం భోక్తేత్యయుక్తమ్, శుద్ధస్య పురుషస్య ప్రియాప్రివవిధురత్వశ్రుతేః । యద్యపి మోక్షే విలక్షణం సుఖమనుభూయతే, తథాపి దుఃఖప్రసఙ్గస్తు నాస్త్యేవేత్యత్రాహ - **ప్రకృతిసంసృష్ట** ఇతి । *నహ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి (ఛాం.8-12-1) ఇత్యపి శ్రూయత ఇతి భావః । విషయేన్ద్రియాదిరూపేణ పరిణతాయాః ప్రకృతేరపి, భోక్తృత్వే హేతుత్వమస్తి; తత్కథం పురుషో విశిష్య నిర్దిశ్యత ఇత్రత్రాహ - **సుఖదుఃఖానుభవాశ్రయ** ఇతి । తత్కాలస్వసమవేతసుఖదుఃఖసాక్షాత్కారో భోగ ఇతి భోగలక్షణమప్యనేన సూచితమ్। ఏతేన నిర్వికారపురుషసన్నిధానాత్ ప్రకృతేరేవ భోక్తృత్వమితి పక్షో నిరస్తః । తదా *పురుషోస్తి భోక్తృ భావాత్ (సాం.కా.17),

ఉన్నందున, ఇక్కడ వ్యతిరేకత లేదు. ఇలా ఒప్పుకున్నట్లైతే పురుషుడి కర్తృత్వం ఔపచారికమే అవుతుందే అని సందేహం వచ్చినప్పుడు, ఈ సూత్రంలో పురుషుడికి ప్రయత్నం వల్ల కలిగే క్రియకి స్థానంగా ఉండటం అనే కర్తృత్వం చెప్పబడలేదు అన్నది సత్యమే. అలా చెప్పినట్లు ఒప్పుకుంటే, శాస్త్రం ప్రయోజనవత్తుగా ఉండటం అనే కారణం శరీరంలో ఉండటంవల్ల ఆత్మకి కుదరదు. కనుక, శరీరాన్ని నియమించటం అనే ప్రయత్నానికి స్థానంగా ఉన్నవాడు ఆత్మ అని, ఈ ఆత్మతాలూకు ప్రయత్నమే వీడికున్న కర్తృత్వం అనే చెప్పుకోవాలి. ప్రయత్నమూ, కృతీ ఒకే అర్థాన్నిచెప్తాయిగనుక, ఈ ఆత్మకున్న కర్తృత్వమే ముఖ్యమైనదవాలి. ఆ ప్రయత్నంచేత వచ్చే కదలికలుమాత్రమే ఉన్న శరీరంతాలూకు కర్తృత్వమే ముఖ్యంకానిది అని స్పష్టం అవుతోంది. ఈవిధంగా, శ్లోకం పూర్వభాగంవల్ల భోగసాధనాలైన క్రియలకి స్థానంగా ఉన్నది ప్రకృతి అని చెప్పబడింది. ఇక ఉత్తరభాగంవల్ల సుఖదుఃఖాలను అనుభవించటం అనే భోగాలకి స్థానమైనవాడు పురుషుడే అని చెప్పబడుతోంది. (**పురుషః సుఖదుఃఖానాం, భోక్తృత్వే హేతురుచ్యతే**) వెనుక చెప్పిన ప్రకృతితో చేరిన పురుషుడు సుఖదుఃఖాలని అనుభవించే విషయంలో కారణంగా చెప్పబడుతున్నాడు. పురుషుడికి ఈ లోకంలో సుఖదుఃఖానుభవాలు లభించవు అనిగదా వేదవాక్యాలు చెప్తున్నాయి. మోక్షంలో పురుషుడికి సుఖమున్నా, దుఃఖం లేదు. అలా ఉన్నప్పుడు పురుషుడిని సుఖదుఃఖాలకి స్థానమైనవాడు అని చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, "**నహ వైసశరీరస్య సతః ప్రియాప్రియయోః అపహతిరస్తి**" (ఛాం. 8. 12. 1) (శరీరంతోనున్నంతవరకూ జీవుడికి సుఖదుఃఖాలని తప్పించటం సాధ్యంకాదు) అనే వేదవాక్యం ప్రకారం శరీరంతోనున్న జీవుడికి సుఖదుఃఖాలని చెప్పటానికి లోటులేదు. "శబ్దాది విషయాలుగానూ, ఇంద్రియాలు గానూ పరిణామాన్ని పొందే ప్రకృతికూడా సుఖదుఃఖాలని అనుభవించటానికి కారణంగా కనబడుతోంది. అలా ఉంటే, ఇక్కడ పురుషుడిని మాత్రం కారణంగా చెప్పటం ఎలా కుదురుతుంది?" అంటే, సుఖదుఃఖానుభవానికి ప్రత్యక్షంగా స్థానమైనాడు గనుక, జీవుడే ఆ అనుభవాలకి ముఖ్యకారణమనిచెప్పి ఇలాచెప్పబడింది. దీనివల్ల వికారంలేని పురుషుడి సన్నిధిచేతనే ప్రకృతికే సుఖదుఃఖానుభవసహత్వం కలుగుతోంది అని చెప్పే సాంఖ్యమతం నిరసింపబడింది. ఈ విధంగా చెప్తున్న వీళ్ళే "**పురుషోఽస్తి భోక్తృభావాత్**" (సాంఖ్యతత్త్వకారిక-17) ( సుఖదుఃఖాలని అనుభవించే స్వభావంచేతను, పురుషుడున్నాడని స్పష్టమగుచున్నది), "**పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య పఙ్గ్వన్ధవదుభయోరపి సంయోగ స్తత్కృతస్సర్గః**"(సాంఖ్యతత్త్వకారిక-21) (నడవటం సాధ్యంకాని కుంటివాడు, దారి చూడలేని గుడ్డివాడి భుజాలమీద ఎక్కి, కుంటివాడు దారిచూపుతూండగా గుడ్డివాడు నడుస్తూంటే ఇద్దరూ చేరవలసిన స్థలానికివెళ్ళి తమకికావలసిన ప్రయోజనాన్ని పొందినట్లుగా ప్రకృతికి పురుషుడివలన చూపులభించటానికిన్నీ, అదేవిధంగా పురుషుడికి దుఃఖరహితమైన మోక్షస్థితిని పొందటానికీ, పరస్పరం చేరిక

**ప్రకృతిసంసృష్టః పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతుః, సుఖదుఃఖానుభవాశ్రయ ఇత్యర్థః ॥20॥**

*పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య (21) ఇత్యాదిస్వగ్రన్థవిరోధశ్చ । అయం హి పక్షః శారీరకే రచనానుపపత్తేశ్చ (2-2-1) ఇత్యారభ్య, విప్రతిషేధా చ్చాసమఞ్జసమ్(9) ఇత్యన్తైస్సూత్రైః విస్తరేణ ప్రతిక్షిప్తః । అత్ర చ శ్లోకే యది ప్రకృతేరేవ భోక్తృత్వమపి వివక్షితం స్యాత్, తదా కర్తృత్వే భోక్తృత్వే చ ప్రకృతిరేవ హేతురితి వక్తవ్యమ్; నతు వివేక్తవ్యమ్ భోక్తృత్వస్యాపి కర్తృత్వవిశేషత్వాత్, శాస్త్రఫలం ప్రయోక్తరి(పూ.మీ.3-7-18) ఇతి న్యాయాచ్చ । నచ వాచ్యం కర్తృత్వం ప్రకృతేస్స్వతస్సిద్ధం, భోక్తృత్వే తు తస్యాః పురుషో హేతురితి ప్రదర్శనాయ వివేక ఇతి; పురుషనిరపేక్షాయాః కేవలాయాః ప్రకృతేః కర్తృత్వస్యాప్యయోగాదనభ్యుపగమాచ్చ । అన్యథా విశుద్ధకేవలజ్ఞానోదయేఽపి *తేన నివృత్తప్రసవా మర్థవశాత్సప్తరూపవినివృత్తామ్ (సాం.కా.65) ఇత్యుక్తసప్తరూపవినివృత్తిభఙ్గప్రసఙ్గాత్ । తథా చ ముక్తావపి యథాపూర్వమేవ ప్రకృతిప్రవృత్తిస్స్యాత్ । *సంఘాతపరార్థత్వాత్త్రిగుణాదివిపర్యయాదధిష్ఠానాత్ । పురుషోఽస్తి భోక్తృభావాత్ కైవల్యార్థప్రవృత్తే

కలుగుతున్నదని స్పష్టం. పైగా, ఈ సాంఖ్యమతం "**రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ**" (బ్ర.సూ. 2.2.1) ((చేతనుడిచేత అధిష్ఠింపబడకపోతే) జగత్సృష్టి కుదరదుగనుకనూ (చేతనుడివలన అధిష్ఠింపబడితేనే) అచేతన వస్తువులు వికారంచెందటం (కార్యరూపందాల్చటం) జరగటం కనబడటంవల్లనూ, అనుమానంచేత తెలియబడే మూలప్రకృతి జగత్కారణంకానేరదు)అనిప్రారంభించి, "**విప్రతిషేధాచ్చ అసమఞ్జసమ్**"(బ్ర.సూ. 2.2.9) (ఒకదానితో నొకటి వ్యతిరేకిస్తూన్నందున సాంఖ్యమతం కుదరనిదే అవుతుంది) అన్నంతవరకూ ఉన్న బ్రహ్మసూత్రాలలో 2వ అధ్యాయంలో 2వపాదం 1వ అధికరణంలో నిరసించబడింది. ఈ శ్లోకంలో మూలప్రకృతికే భోక్తృత్వంకూడా ఉన్నదని కృష్ణపరమాత్మ భావించటంవల్ల "కర్తృత్వంలోనూ, భోక్తృత్వంలోనూ ప్రకృతిమాత్రమే హేతువౌతోంది" అనిచెప్పి ఉండాలేతప్ప "ప్రకృతి కర్తృత్వవిషయంలోనూ, పురుషుడు భోక్తృత్వవిషయంలోనూ హేతు"వని విడదీసి చెప్పటం కుదరదు. నిజానికి "భోక్తృత్వం" (సుఖదుఃఖాలను అనుభవించటం) అనేదికూడా ఒకరకమైన కర్తృత్వమే అనే విషయాన్ని "**శాస్త్రఫలం ప్రయోక్తరి**"(పూ.మీ. 3.7.1.8) (ఎవడు శాస్త్రంలోచెప్పబడినప్రకారం అనుష్ఠిస్తున్నాడో, వాడికే దానిప్రయోజనం కలుగుతుంది) అనే న్యాయాన్నీ గమనించినప్పుడు, పురుషుడికే వెనకచెప్పినట్లుగా కర్తృత్వమూ, భోక్తృత్వమూ ముఖ్యమైనదని తెలుస్తుంది. "కర్తృత్వం ప్రకృతికి సహజమైనది, కాని దానికున్న భోక్తృత్వానికి పురుషుడు (తనసన్నిధిద్వారా) కారణమౌతున్నాడు. దానితో ఈ శ్లోకం విడదీసి చెప్పుతున్నది" అని చెప్పటంకూడా కుదరదు. పురుషుడు లేని కేవలప్రకృతికి కర్తృత్వాన్ని చూడలేదే, ఎవరూ దాన్ని అంగీకరించటమూ లేదు. అలాకాకపోతే, "**తేన నివృత్తప్రసవాం అర్థవశాత్ సప్తరూప వినివృత్తాం। ప్రకృతిం పశ్యతి పురుషః ప్రేక్షకవదవస్థితః స్వచ్ఛః॥**" (సాం.కా. 65) (శుద్ధమైన జ్ఞానంకలిగినవాడై, సభలో నడవటం చూచినవాడిలా క్రియాహీనుడైన పురుషుడు ఆ తత్త్వసాక్షాత్కారంచేత ప్రయోజనం పొందటంవల్ల క్రియలేనిదై ధర్మం, అధర్మం, అజ్ఞానం, వైరాగ్యం, అవైరాగ్యం, ఐశ్వర్యం, అనైశ్వర్యం, అనే ఏడువిధాలైన రూపాలు లేని ప్రకృతిని చూచుచున్నాడు) అని విశుద్ధకేవలజ్ఞానం కలుగుతున్నప్పుడు ప్రకృతికి ఏడువిధాలైన రూపాలు తొలగుతున్నాయి అని వీరు చెప్పటం కుదరకనే పోతుంది. దీనిని ఒప్పుకుంటే, ముక్తిలోకూడా సంసారంలో ఉన్నప్పటివలెనే ప్రకృతి కార్యప్రయోజకంగా కావల్సివస్తుంది. "**సంఘాతపరార్థత్వాత్ త్రిగుణాదివిపర్యయాదధిష్ఠానాత్ । పురుషోఽస్తి భోక్తృభావాత్ కైవల్యార్థం ప్రవృత్తేశ్చ॥ జననమరణకరణానాం ప్రతినియమాత్ అయుగపత్ ప్రవృత్తేశ్చ। పురుషబహుత్వం సిద్ధం త్రైగుణ్య-విపర్యయాచ్చైవ॥**" (సాం.కా. 17,18) (అనేకపదార్థాల చేరికయైన(సంఘాతరూపమైన) అవ్యక్తాదులు ఇతరులకొరకే అవటంచేతను, ఆ ప్రయోజనాన్నిపొందే వస్తువు మూడుగుణాలతోనున్న సంఘాతవస్తువులనుండి వేరైనదిగా ఉండాలిగనుకనూ (త్రిగుణాత్మకవస్తువులు) వేరొకరిచేత నిలపెట్టబడియుండటంచేతనూ, (సుఖదుఃఖాలను ప్రతిఒక్కరూ అనుభవించటం నుంచి) అనుభవించేవాడు ఒకడు ఉండాలిగనుకనూ దుఃఖరహితమైన స్థితియైన మోక్షావస్థకోసం (శాస్త్రాలూ జ్ఞానులూ) ప్రయత్నం చెయ్యటంచేతనూ, (అవ్యక్తం, బుద్ధి, మొదలైన త్రిగుణాత్మక వస్తువులకంటే వేరైన) పురుషుడు ఒకడున్నాడని స్పష్టమైంది. ప్రతి ఒక్కడికీ జన్మ, మరణం, ఇంద్రియాలూ

భా॥ ఏవమన్యోన్యసంసృష్టయోఃప్రకృతిపురుషయోః కార్యభేద ఉక్తః; పురుషస్య స్వతస్స్వానుభవైకసుఖస్యాపి వైషయికసుఖదుఃఖోపభోగహేతు(త్వ)మాహ –

**పురుషః ప్రకృతిస్థోహి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ ।** *21

భా॥ గుణశబ్దః స్వకార్యేష్వౌపచారికః; స్వతస్స్వానుభవైకసుఖః పురుషః ప్రకృతిస్థః –

---

శ్చ ॥ జననమరణకరణానాం ప్రతినియమాదయుగపత్ప్రవృత్తేశ్చ । పురుషబహుత్వం సిద్ధం త్రైగుణ్యవిపర్యయాచ్చైవ॥ (సాం.కా.17,18) ఇత్యధిష్ఠానాయుగపత్ప్రవృత్తిభ్యాం పురుషతత్త్వబహుత్వకల్పనం చ భజ్యేత । అత్ర పురుషః ప్రకృతిస్థోహి భుఙ్క్తే ప్రకృతజాన్గుణానిత్యనన్తరోక్తిశ్చ వ్యాహన్యేతేతి భావః ॥ 20 ॥

*21తా.చం.॥ ఉక్తైకదేశే శఙ్కోదయార్థం(ఉక్త)వక్ష్యమాణపునరుక్తిపరిహారార్థం చోక్తం వివిచ్యానుభాషతే – ఏవమితి । పరిశుద్ధస్య స్వానుభవసుఖైకతానస్య ప్రత్యగాత్మనో వైషయికబాహ్యసుఖదుఃఖోపభోగో న తాత్త్వికః స్యాత్, అపి తు స్ఫటికమణౌ జపాకుసుమపాటలిమవదాసక్తివిశేషాదారోపిత ఏవ స్యాదితి శఙ్కా *పురుష ఇత్యర్ధేన పరిహ్రియత

---

వేరువేరుగా ఉండటంవల్లనున్నూ ప్రతి ఒక్కడూ ఒకేసమయంలో ప్రయత్నించేసేవాడుగా ఉండడుగనుకనూ ప్రతివాడికీ సత్వరజస్తమోగుణాల్లో హెచ్చుతక్కువలు ఉండటంచేతనూ పురుషులనేకులు అనే స్పష్టమౌతున్నది) అని ప్రకృతిని అధిష్ఠించటంతో పురుషుడినీ, ఒకే సమయంలో ప్రయత్నించేసేవాళ్ళుకానందున పురుషులు అనేకులు అనిన్నీ, సాధించటంబట్టి పురుషుడిని అపేక్షించని కేవలప్రకృతికి కర్తృత్వమున్నది" అనే వాదం కుదరదని తెలుస్తున్నది. ఆ వాదం గీతలో ఈ శ్లోకంలో ఆదరించబడిందని చెప్పటం తరువాతి శ్లోకంలో "ప్రకృతిలో ఉండే పురుషుడు ఆ ప్రకృతిసంబంధంచేత కలిగే సుఖదుఃఖాలని అనుభవిస్తున్నాడు" అని చెప్పటంతో విరోధిస్తుంది అని గమనించదగినది. 20

21. ప్రతిపదార్థం:– **ప్రకృతిస్థః**= ప్రకృతిసంబంధమున్న, **పురుషః**= జీవుడు, **ప్రకృతిజాన్**= ప్రకృతిసంబంధం వల్ల కలిగే, **గుణాన్** = సత్వాదిగుణాలవల్ల ఏర్పడే సుఖదుఃఖాదులని **భుఙ్క్తే హి** = అనుభవిస్తున్నాడు గదా!

వ్యా. వెనుకటిశ్లోకంలో ఒకదానితోనొకటి కలిసియున్న ప్రకృతికి, పురుషుడుకి (క్రమంగా) వారివారికి తగిన కర్తృత్వమూ, భోక్తృత్వమూ, చెప్పబడ్డాయి. దానిమీద ఒక సందేహం వస్తోంది – "పరిశుద్ధుడై, తన స్వరూపానుభవంచేత సుఖాన్నే పొందాలనికోరుకొనే జీవుడికి శబ్దాదివిషయాలని అనుభవించి సుఖదుఃఖాలని పొందటం తత్త్వాన్ననుసరించినది కాకూడదే, కనుక తెల్లటి స్ఫటికం ఒకటి జపాకుసుమం ప్రక్కనున్నప్పుడు ఈ పువ్వుతాలూకు ఎరుపురంగు ఆ స్ఫటికంలోకి తెచ్చిపెట్టినట్లు కనిపిస్తుంది. అదేవిధంగా, ప్రకృతితో కలిసియున్నందున జీవుడిమీద ఈ అనుభవం తెచ్చిపెట్టబడుతుందా? అని ఆ సందేహం. అది ఈ శ్లోకంతాలూకు పూర్వభాగంచేత తొలగింపబడుతోంది. (**ప్రకృతిస్థః పురుషః**) ప్రకృతితో చేరియుండే పురుషుడు. ప్రకృతికార్యమైన శరీరంగల పురుషుడు అన్నమాట. ప్రకృతిపురుషులగురించి వివరించే ప్రకరణంగనుక, "ప్రకృతిస్థ"శబ్దం "దేహారోగ్యం", "మనశ్శాన్తి" మొదలైనవాటిని చెప్పకుండా, ఈ అర్థాన్నే ఇక్కడ చెప్తున్నది. (**ప్రకృతిజాన్ గుణాన్ భుఙ్క్తే** ) ప్రకృతిసంబంధంవల్ల కలిగే సత్వాదిగుణకార్యమైన సుఖదుఃఖాలని అనుభవిస్తున్నాడు. ఇక్కడ గుణశబ్దం సత్వాదిగుణాలని చెప్పి, ఆ గుణాలవల్ల కలిగే సుఖదుఃఖాలు, ఇచ్ఛాద్వేషాలు(ఇష్టానిష్టాలు) మొదలైనవాటిని చెప్తున్నది. చేష్టలవల్ల అనుమానించి తెలుసుకొనవలసిన సత్వాదిగుణాలని ఎవడూ అనుభవించటం సాధ్యంకాదు గనుక, గుణశబ్దం లక్షణచేత వాటి కార్యమై వెనుకటి శ్లోకంలో ప్రస్తావించబడిన సుఖదుఃఖాదులని చెప్పుతున్నట్టుగానే గ్రహించాలి. "**ప్రకృతిజాన్ గుణాన్**"అనేపదాలకి ప్రకృతిలోనున్న సుఖదుఃఖాలని అర్థంచెప్పటం కుదరదు. నిజానికి సుఖదుఃఖాలు ఆత్మకికదా ఉంటాయి! కనుక, "ప్రకృతి సంబంధం కారణంగా కలిగే సుఖదుఃఖాలు" అనే అర్థం చెప్పుకోవాలి. (**పురుషః గుణాన్ భుఙ్క్తే హి**) సహజంగానే తనస్వరూపానుభవంచేత సుఖాన్నే పొందవలసినపురుషుడు

ప్రకృతిసంసృష్టః, ప్రకృతిజాన్ గుణాన్ - ప్రకృతిసంసర్గోపాధికాన్ సత్త్వాదిగుణకార్యభూతాన్

ఇత్యాహ - **పురుషస్యేతి** । సత్త్వాదిగుణా న సాక్షాద్భోక్తవ్యాః; (అపి తు) సుఖదుఃఖమోహకార్యోన్నేయతయా అతీన్ద్రియత్వాత్? తత్సుఖదుఃఖానాం భోక్తృత్వం చ ప్రసక్తముపపాదనీయమ్; తచ్చ హిశబ్దేన ద్యోతితమ్। అత్ర తు *ప్రకృతిజాన్ గుణాన్ భుఙ్క్తే ఇతి గుణభోక్తృత్వం కథముచ్యత ఇత్యత్రాహ - **గుణశబ్ద** ఇతి । **స్వకార్యేష్వితి** లక్షణానిమిత్తకథనమ్ । స్వశబ్దేన గుణస్వరూపగ్రహణమ్ । యద్యపి గుణశబ్దస్సుఖదుఃఖేష్వపి ముఖ్యః, తథాఽపి ప్రకృతిగుణత్వస్య వివక్షితత్వాదౌపచారిక ఇత్యుక్తమ్ । ఉత్తరత్రాపి హి బహుశో గుణశబ్దస్సత్త్వాదివిషయ ఏవ । యథావస్థితాకారోఽత్ర పురుషశబ్దేనానూదిత ఇత్యాహ - **స్వతస్స్వానుభవైకసుఖ** ఇతి । ప్రకృతిస్థశబ్దస్స్వాస్థ్యాదిపరోఽపి ప్రయుజ్యత ఇతి తద్వ్యుదాసాయ -**ప్రకృతిసంసృష్ట** ఇత్యుక్తమ్ । *ప్రకృతిజానిత్యనేన ప్రకృత్యాశ్రయత్వం న వివక్షితమ్- సుఖ్యహం దుఃఖ్యహమితి స్వాశ్రితతయైవ తదుపలమ్భాత్, అతఃకరణవికారాణాం సుఖాదీనాం స్వాత్మన్యారోప ఇతి పక్షస్యనిర్దిష్టప్రమాణవిరుద్ధత్వాత్ । అతస్తదుపాధికత్వమేవ వివక్షితమితి జ్ఞాపనాయ ప్రకృతిసంసర్గోపాధికత్వోక్తిః । ఆదిశబ్దేన పూర్వసమభివ్యాహృతేచ్ఛాద్వేషాది సంగ్రహః । తేఽపిహి కర్మఫలభూతా భోక్తవ్యాః । ఆత్మనేపదాన్తత్వాదర్థానన్వయాచ్చాత్ర పాలనార్థత్వమయుక్తమ్; అభ్యవహారార్థోఽప్యత్రానౌచిత్యాదేవ త్యక్తః; అతోఽత్ర భుఙ్క్తే ఇతి ప్రస్తుతానుభవమాత్రం వివక్షితమ్ । స్వసమవేతవర్తమాన- సుఖదుఃఖసాక్షాత్కారో భోగ ఇత్యపి హి లక్షయన్తీత్యభిప్రాయేణాహ - **అనుభవతీతి**॥

స్వానుభవైకతానస్య వైషయికసుఖదుఃఖోపభోగో ప్రకృతిసంసర్గో హేతురుక్తః, పరిశుద్ధస్యాత్మనస్సోఽపి ప్రకృతిసంసర్గః కథమితి శఙ్కామనన్తరం పరిహరతీత్యభిప్రాయేణాహ-**ప్రకృతిసంసర్గహేతుమాహేతి** । బీజాఙ్కుర

దానికి బదులుగా, గుణాలవల్ల కలిగే సుఖదుఃఖాలని అనుభవిస్తునాడుగదా అని ఆశ్చర్యం చూపబడుతున్నది. గుణశబ్దంచేత సుఖదుఃఖాలు చెప్పబడవలసినా, ప్రకృతినిగురించిన ప్రకరణంగనుకనూ, వెనుక చాలాస్థలాల్లో గుణశబ్దం ప్రకృతిగుణాలనే చెప్పటాన్ని చూసినందునా, ఇక్కడకూడా ప్రకృతిగుణాలైన సత్త్వాదిగుణాలనే చెప్పుతున్నదని గ్రహించి, వాటివల్ల కలిగే సుఖదుఃఖాలు ఔపచారికంగా చెప్పబడుతున్నవని గ్రహించాలి. "పురుషుడు గుణాలని అనుభవిస్తున్నాడుగదా! అనే వాక్యంలో వైరుధ్యం కనబడుతున్నది అందుచేత "పురుష" శబ్దానికి ఇక్కడ "సహజమైనస్థితిలో ఆనందాన్నేపొందే జీవుడు" అని అర్థంగ్రహించబడింది. **(భుఙ్క్తే)** "**భుజోనవనే**" అన్న సూత్రంప్రకారం ఆత్మనేపదమైనందున, అర్థంకూడా కుదరనందునా, ఇక్కడ రక్షిస్తున్నాడు అని అర్థం చెప్పుకొనటం కుదరదు. "తింటున్నాడు" అనే అర్థంకూడా ఆహారాన్నితినే ప్రకరణంకానందున కుదరదు. కనుక, అనుభవిస్తున్నాడు అనే అర్థంచెప్పుకోవాలి. "తనతో వర్తమానంలో చేరియుండే సుఖదుఃఖాలని నేరుగా సాక్షాత్కరించుకొనటం భోగం" అని అనుభవలక్షణమవుతుంది. పరమజ్ఞానియైన నమ్మాళ్వారుని మధురకవులు, మరణించేదాని కడుపులో చిన్నదిపుడితే అది దేనినితిని ఎక్కడ ఉంటుంది" (జ్ఞానంలేని అచిత్తైన దేహంతో అణువైన ఆత్మకలిసి పుట్టితే, అది దేన్ని అనుభవిస్తూ ఎక్కడ ఉంటుంది?) అని ప్రశ్నిస్తే, "దానినే తిని, అక్కడే ఉంటుంది" (ఆ శరీరసంబంధంచేత కలిగే సుఖదుఃఖాలని అనుభవిస్తూ ఆ శరీరంలోనే ఉంటుంది) అని నమ్మాళ్వారు ప్రసాదించిన సమాధానం ఈ శ్లోకపు సారార్థమే అవుతుందని తెలుసుకొని స్వారస్యం అనుభవింపదగినది. *21

21*(శ్లోకం ఉత్తరభాగానికి) ప్రతిపదార్థం: ***అస్య***= ఈ పురుషుడికి, ***సదసద్యోనిజన్మసు***= ఉచ్చమైన (దేవతాది)జన్మలలోనూ, నీచమైన(తిర్యక్స్థావర)జన్మలలోనూ పుట్టటానికి, ***కారణం***= కారణం, ***గుణసఙ్గః*** = సత్త్వాదిగుణాలవలన కలిగే సుఖదుఃఖాల సంగమే.

వ్యా. సహజమైన తన స్వరూపానుభవంచేత ఆనందాన్నే పొందవలసిన పురుషుడు, శబ్దాదివిషయాలని అనుభవించి సుఖదుఃఖాలని పొందడం, ప్రకృతిసంబంధంచేతనే అని శ్లోకం పూర్వభాగంలో చెప్పబడింది. ఇక శ్లోకం ఉత్తరభాగంలో "పరిశుద్ధమైన ఆత్మస్వరూపానికి ఆ ప్రకృతిసంబంధం కలగటానికి కారణం ఏది?" అనే ప్రశ్నకి సమాధానం చెప్పబడుతున్నది- (**అస్య**) పరిశుద్ధమైనస్వరూపంగల ఈ పురుషుడికి. (**సదసద్యోనిజన్మసు**

**సుఖదుఃఖాదీన్, భుఙ్క్తే - అనుభవతి ॥**

**భా॥ ప్రకృతిసంసర్గహేతుమాహ -**

**కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥** ***21.**

**భా॥ పూర్వపూర్వప్రకృతిపరిణామరూపదేవమనుష్యాదియోనివిశేషేషు స్థితోఽయం పురుషః తత్తద్యోనిప్రయుక్తసత్త్వాదిగుణమయేషు సుఖదుఃఖాదిషు సక్తస్తత్సాధనభూతేషు పుణ్యాపాపకర్మసు ప్రవర్తతే;**

న్యాయేన ప్రవాహానాదిత్వాదన్యోన్యాశ్రయణచక్రకాదిపరిహారసిద్ధా నానవస్థాదోషః; ప్రవాహేషు చ పూర్వ(హేతు)వైచిత్ర్యసిద్ధిః। గుణసఙ్గస్య విహితనిషిద్ధకర్మద్వారా తత్ఫలానుభవార్థవిచిత్రజన్మహేతుత్వాచ్ఛాస్త్రసాఫల్యం, కపూయచరణా అభ్యాశో హ యత్తే కపూయాం యోనిమాపద్యేరన్.... రమణీయచరణా అభ్యాశో హ యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ (ఛా.5-10-7) ఇతి సదసద్యోనిప్రాప్తేః కర్మమూలత్వశ్రుత్యవిరోధం చాహ- పూర్వపూర్వేతి। సత్త్వాదీనాం సాక్షాత్సఙ్గాస్పదత్వాయోగాదత్రాపి గుణశబ్దస్య పూర్వవదౌపచారికత్వాభిప్రాయేణ **సత్త్వాదిగుణమయేషు సుఖదుఃఖాదిష్విత్యుక్తమ్**। దుఃఖసఙ్గో నామ దుఃఖే సుఖభ్రాన్త్యా సఙ్గః; దుఃఖహేతుషు హి సాగరతరణాదిషు సుఖలవసఙ్గాత్సజ్జతే; *భ్రాన్తిజ్ఞానవతాం

**కారణం గుణసఙ్గః**) దేవాది ఉచ్చయోనులలోనూ, స్థావరతిర్యగాది నీచయోనుల్లోనూ జన్మించటానికి కారణం వెనకచెప్పిన సత్త్వాదిగుణాలచేత కలిగిన సుఖదుఃఖసంగమే. "సుఖదుఃఖాలని అనుభవించటానికి దేహసంబంధం కారణమనీ, దేహసంబంధంకలగటానికి సుఖదుఃఖాలయందు సంగం కారణమనీ చెప్పటంవల్ల అన్యోన్యాశ్రయణం, అనవస్థ మొదలైన దోషాలు వస్తాయే" అంటే, "విత్తనం చెట్టువల్లే వస్తుంది, చెట్టుకి కారణం విత్తనమేగదా" అనే బీజాంకురన్యాయంతో అనాదికాలంగా ప్రవాహరూపంగా వస్తున్న ఈ విషయంలో అన్యోన్యాశ్రయణదోషం లేదు- అంతంలేదుగనుక అనవస్థాదోషమూ లేదని-గమనించాలి. అంటే, అనాదికాలంగా, ప్రకృతిపరిణామమైన దేవమనుష్యాదిశరీరాల్లో ఉండే జీవుడు ఆయా శరీరాలకి తగిన సత్త్వాదిగుణాలచేత కలిగే సుఖదుఃఖాల్లో సంగం కలిగియుంటాడు. అందుచేత వాటిని పొందటానికి సాధనాలైన పుణ్యపాపకర్మల్లో అన్వయించుకుంటాడు. ఆ తరువాత, ఆ పుణ్యపాపాల ఫలానుభవంకోసం వెనకచెప్పిన దేవాది ఉచ్చశరీరాలనో, తిర్యగాది నీచశరీరాలనో పొందుతాడు. తిరిగి, ఆ శరీరాల్లో సుఖదుఃఖాలమీద పట్టుతో వాటిని కలిగించే పుణ్యపాపకర్మలని చేస్తాడు. వాటి ఫలం అనుభవించటానికి మళ్లీ వెనుకచెప్పిన ప్రకారం శరీరాలని పొందుతాడు. ఈ విధంగా, అనాదికాలంగా నడుస్తూవచ్చినందున ఇందులో అన్యోన్యాశ్రయణదోషమో, అనవస్థాదోషమో చెప్పటం కుదరదన్నమాట. ఇట్లా సుఖదుఃఖాలలో ఉండే సంగంచేత పుణ్యపాపకర్మలుచేసి పుణ్యంచేత మంచి జన్మని పొందటం, పాపంచేసినందువల్ల నీచమైన జన్మలని పొందుతారుగనుక, "**రమణీయచరణా రమణీయాం యోనిమాపద్యేరన్...కపూయచరణాః కపూయాం యోనిమాపద్యేరన్**"(ఛాం.5.10.7) (పుణ్యం చేసినవారు మంచి జన్మలను పొందుతారు, పాపం చేసినవారు నీచజన్మలని పొందుతారు) అనేశ్రుతిలో జన్మకి కారణంగా పుణ్యపాపకర్మలని చెప్పటానికీ, ఇక్కడ సుఖదుఃఖాలలో సంగంకారణంగా చెప్పటానికీ విరోధంలేదు. సత్త్వాదిగుణాలు ప్రత్యక్షంగా సంగాన్ని కలిగించసాధ్యం కాదుగనుక, పూర్వభాగంలోవలెనే, ఇక్కడ కూడా గుణశబ్దం గుణకార్యమై సంగాన్ని కలిగించగల సుఖదుఃఖాలని ఔపచారికంగా చెప్పటం జరుగుతున్నదని గ్రహించాలి. సుఖంమీద సంగం కలగవచ్చు కాని దుఃఖంమీద సంగం ఎలా కలుగుతుంది? అంటే దుఃఖాన్నికూడా జీవుడు సుఖంగానే భ్రమిస్తాడు. అందుచేత దానిలోకూడా సంగం కలగవచ్చు. మహాదుఃఖాన్ని కలిగించే మధుపానాదులవల్ల కలిగే అల్పసుఖాన్ని భావించి సుఖసాధనంగా భ్రమించి, వాటిలో ఇష్టంతో అన్వయించుకుంటాడు. "**భ్రాన్తిజ్ఞానవతాం పుంసాం ప్రహారోపి సుఖాయతే**" (వి.పు.1.17.61) (భ్రమించినవారికి (దుఃఖాన్నే కలిగించే) దెబ్బకూడాసుఖాన్నే ఇస్తుంది)అని చెప్పబడిందిగదా! (**అస్య సదసద్యోని-జన్మసు**) ఛాందోగ్యం(5.10.7)లో "**రమణీయం యోనిం, కపూయం యోనిం**" అని చెప్పబడినట్లుగా మంచి యోనుల్లో జన్మించటం, నీచయోనుల్లో జన్మించటం, **సదసద్యోనిజన్మశబ్దం**చేత తెలుపుతున్నందున, "**సదసదోర్యోనిషు**

***తతస్తత్పుణ్యపాపఫలానుభవాయ సదసద్యోనిషు సాధ్వసాధుషు యోనిషు జాయతే; తతశ్చ కర్మారభతే; తతో జాయతే; యావ దమానిత్వాదికా నాత్మప్రాప్తిసాధనభూతాన్ గుణాన్ (న) సేవతే, తావదేవ సంసరతి; తదిదముక్తం కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ఇతి ॥ 21.***

***ఉపద్రష్టానుమన్తా చ భర్తా భోక్తా మహేశ్వరః ।***
***పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥ 22***

పుంసాం ప్రహరోఽపి సుఖాయతే(వి.1-17-61) ఇతి చాహుః । యో హి యదిచ్ఛతి, తస్య తస్మిన్ తత్సాధనే వా కార్యతాబోధ ఇతి స్థితే సుఖస్య స్వరూపేణ కర్తుమశక్యత్వాత్తత్సాధనేష్వేవ పురుషప్రవృత్తిరిత్యభిప్రాయేణ **తత్సాధన-భూతేష్విత్యుక్తమ్** । శ్రూయతే చ -*స యథాకామో భవతి తత్క్రతుర్భవతీతి(బృ.6-4-5); సదసచ్ఛబ్దయోరస్తినాస్తీత్యా ద్యర్థతాయామనన్వయాత్, *తద్య ఇహ రమణీయచరణా అభ్యాశో హ యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిం వా క్షత్రియయోనిం వా వైశ్యయోనిం వా.... అథ య ఇహ కపూయచరణా అభ్యాశో హ యత్తే కపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా చణ్డాలయోనిం వా ఇత్యాదిశ్రుత్యనుసారాచ్చ, సాధ్వసాధుశబ్దః సాధ్వసాధుషు యోనిష్వితి వదతా *సదసతోర్యోనిషు జన్మస్వితి పరవ్యాఖ్యా నిరస్తా। బహువచనేనైకస్యైవ పురుషస్య ప్రవాహరూపేణ విచిత్రానన్తసదసద్యోనిసంబన్ధో వివక్షిత ఇత్యభిప్రాయేణ **తతశ్చ కర్మారభతే, తతో జాయత** ఇత్యాదిక ముక్తమ్। ఏవం ప్రవాహతోఽనాదిత్వవదవిచ్ఛేదాత్ప్రవాహానన్తత్వమపి కిం స్యాదితి శఙ్కాం పరిహరతి- **యావదితి**। ప్రకృతి-సంసర్గస్య గుణసంసర్గః కారణమిత్యుక్తే సతి, అర్థాత్ కారణాభావే కార్యాభావ ఇతి న్యాయాదమానిత్వాదిభిర్గుణసఙ్గ-నివృత్త్యా సదసద్యోనిజన్మప్రవాహోఽప్యుచ్ఛిద్యేతేత్యుక్తం భవతీత్యాహ - **తదిదముక్తమితి**। అత్ర కణ్ఠోక్త్యభావేఽపి గుణసఙ్గస్య పూర్వపూర్వదేహసంబంధప్రయుక్తత్వం కర్మద్వారా యోనిప్రాప్తిహేతుత్వాదికం చ శ్రుతిస్మృత్యన్తరానుసారాదభిప్రాయత ఉక్తమితి భావః ॥ 21 ॥

**జన్మసు**" (మంచిదానికీ, చెడ్డదానికీ కారణమైన జన్మలలో)అని శంకరులు వ్యాఖ్యానించటం స్వరసమైనది కాదని గమనీయం. "**జన్మసు**" అనేబహువచనంతో ఒకపురుషుడు అనాదికర్మప్రవాహంచేత విచిత్రమైన లెక్కలేని సదసద్యోనులు ఎన్నింట్లోనో పుడుతాడు అని చూపబడుతున్నది. ఈవిధంగా సుఖదుఃఖాలలో సంగం, దానివల్ల పుణ్యపాపాలని చెయ్యటం. దానివల్ల సదసద్యోనుల్లో జన్మించటం అనాదికాలంగా వస్తూన్నట్లే, అనంతమైన భవిష్యత్తులోకూడా విచ్ఛేదంలేకుండా జరుగుతుందా? అంటే, ఈ అధ్యాయంలో 7వశ్లోకంనుంచి 11వ శ్లోకం వరకూ చెప్పబడిన ఆత్మప్రాప్తిసాధనాలైన అమానిత్వాది 20గుణాలనీ ఈ జీవుడు ప్రయత్నించి పొందితే, ఈ అనాదికాలంగానున్న సంబంధం తొలగుతుంది. అంతవరకూ ఇది ఇలా వస్తూనే ఉంటుందని ఇక్కడ తాత్పర్యార్థంగా స్పష్టమౌతుంది. ఎలా అంటే, గుణాల్లో పట్టు, ప్రకృతిసంబంధానికి కారణమని ఇక్కడ చెప్పబడింది. **కారణాభావే కార్యాభావః** (కారణం లేకపోతే, కార్యమూ ఉండదు) అనే న్యాయంచేత, అమానిత్వం మొదలైన ఆత్మగుణాలని అభ్యసించటంచేత సత్త్వాదిగుణాలలో పట్టు తొలగిపోయినవెంటనే సదసద్యోనిజన్మప్రవాహమూ తనంతటతానే ఛేదించుకుపోతుంది. అందుచేత ప్రత్యక్షంగా ఇక్కడ చెప్పకపోయినా పూర్వప్రకరణాన్నీ, ఇతరశాస్త్రవాక్యాలని గమనిస్తే ఈ విషయం తాత్పర్యార్థంగా స్పష్టమవటంలో సందేహం లేదు. 21.

22. ప్రతిపదార్థం:- ***అస్మిన్ దేహే*** = ఈ దేహంలో (ఉండే), ***పరః పురుషః*** = అంతులేని జ్ఞానశక్తులు గలవాడై యుండు) మహత్త్వమును పొందిన ఈ జీవుడు, ***ఉపద్రష్టా*** = (దేహమును) చూచి కర్మమును చేయువాడు, ***అనుమన్తా*** = (దేహము చేయుకర్మను) అనుమతించువాడును ***భర్తా*** = దేహమును భరించువాడు, ***భోక్తా*** = (దేహముయొక్క కర్మలచే కలుగు సుఖదుఃఖములను) అనుభవించువాడు, ***మహేశ్వరః*** = (దేహం, ఇంద్రియం, మనస్సు, అనేవాటికి) పెద్ద ఈశ్వరుడు(నియన్త), ***పరమాత్మా*** = (దేహము, ఇంద్రియము, మనస్సు అనువాటికంటెను) గొప్పదైన ఆత్మగా నున్నవాడు, ***ఇతి చాపి ఉక్తః*** = అనిన్నీ చెప్పబడుతున్నాడు.

***భా॥ అస్మిన్ దేహేఽవస్థితోఽయం పురుష దేహప్రవృత్త్యనుగుణసఙ్కల్పాదిరూపేణ దేహస్యోపద్రష్టా అనుమన్తా చ భవతి । తథా దేహస్య భర్తా చ భవతి; తథా దేహప్రవృత్తిజనితసుఖదుఃఖయోర్భోక్తా చ భవతి । ఏవం దేహనియమనేన, దేహభరణేన, దేహశేషిత్వేన చ దేహేన్ద్రియమనాంసి ప్రతి మహేశ్వరో భవతి । తథా చ వక్ష్యతే శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః । గృహీత్వైతాని సంయాతి***

తా॥ సదసద్యోనిజన్మసమనన్తరభావినః పురుషస్వభావానాహ – *ఉపద్రష్టేతి శ్లోకేన। ద్రష్టా ప్రమాణాదివశేన దృశ్యానాం ప్రదర్శకః; ఉపద్రష్టా యథాప్రియం ప్రవృత్తః; అనుమన్తా – ప్రవర్తమానస్య అనుసన్ధాతా; తత్తత్సాధర్మ్యాదిహేతూపద్రష్టనుమన్తృశబ్దావిత్యాహ – **దేహప్రవృత్త్యనుగుణసఙ్కల్పాదిరూపేణే**తి। ఆదిశబ్దేన ప్రేరణం సంగృహీతమ్ । యద్వా ప్రవృత్తస్య ప్రవర్తకోనుమన్తేతి భేదమభిప్రేత్య ఆదిశబ్దః । ఉపద్రష్టృత్వానుమన్తృత్వాదేః ప్రతిసమ్బన్ధిసాపేక్షత్వాదధికకరణతయా సన్నిహితోఽపి దేహః ప్రతిసంబన్ధితయాప్యర్థాదన్వయమర్హతీత్యభిప్రాయేణ **దేహస్యే**త్యుక్తమ్। నియన్తృత్వధారకత్వశేషిత్వానాం శరీరప్రతిసంబన్ధ్యాత్మలక్షణానాం విభాగప్రదర్శనాయ ప్రవృత్తివిషయోపద్రష్టృత్వానుమన్తృత్వయోరేకవాక్యకరణం, తథేత్యాదివాక్యభేదశ్చ । భర్తా – ధారకః । ఉక్తహేతుకం సన్నిహితదేహాదివిషయమేవాస్య మహేశ్వరత్వమిత్యాహ – ఏవమితి। దేహజన్యఫలభోక్తృత్వకథనేన దేహస్య తదర్థతయా దేహినశ్శేషిత్వం ఫలితమిత్యభిప్రాయేణాహ – **దేహశేషిత్వేన చే**తి। కర్మాధీనజననమరణభాగిని జీవ ఏవేశ్వరశబ్దస్య పరిచ్ఛిన్నవిషయతయా ప్రయోగం దర్శయతి – తథా చేతి। జీవాత్మన్యేవ జ్ఞానతో వ్యాప్త్యా పరమాత్మశబ్దప్రయోగోపపత్తయే సన్నిహితసంకోచ

వ్యా. సదసద్యోనిజన్మలకి తరువాత కలిగే స్వభావాలు ఈ శ్లోకంలో చెప్పబడుతున్నాయి. సహజమైన అవస్థలో అనంతమైన జ్ఞానశక్తులుగల ఈ జీవుడు వెనుకచెప్పిన జన్మలచేత కలిగే ప్రకృతిసంబంధంచేత తన శరీరానికిమాత్రం మహేశ్వరుడై, దానికిమాత్రమే పరమాత్మగా ఉంటాడని చెప్పబడుతున్నది. (**ఉపద్రష్టా**) ద్రష్ట అని ప్రమాణయుక్తులతో దర్శించబడగలవాటిని బాగుగా చూచేవాడిని చెప్తున్నది. **ఉపద్రష్టా** అని ఆ విధంగా చూడటానికి అనుగుణంగా కర్మని చేయించేవాడిని చెప్పుతున్నది. ఇక్కడ దేహంలో ఉండే పురుషుడిని గురించి చెప్పటంచేత దేహాన్నిచూచి దానికి అనుగుణంగా కర్మని నియమించేవాడిని చెప్తున్నది. **(అనుమన్తా)** ఈ పదంకూడా ఆ కారణంచేతనే దేహం క్రియని చేయటాన్ని అనుమతించేవాడని అర్థం వస్తుంది. ఇట్లా రెండు పదాలచేతనూ దేహం కర్మని చెయ్యటానికి అనుగుణంగా సంకల్పించటం, నియమించటమూ అనే రెండుక్రియలనూ చేస్తూ దేహం కర్మలని చేయటాన్ని అనుసంధించుకొనేవాడు అని చెప్పినట్లన్నమాట. లేదా, **అనుమన్తా** అని కర్మని చేసే దేహాన్ని, కర్మచేసేటట్లు నియమించేవాడు అని చెప్పినట్లుగానూ చెప్పవచ్చు. ఇక్కడ ఉన్న ఉపద్రష్ట మొదలైన అన్ని శబ్దాలూ ఫలానాదాన్ని గురించి అని చెప్పకుండా, సామాన్యంగా చెప్పబడినప్పటికీ, ఇది దేహాన్నీ జీవుడినీ పూర్తిగాతెలిపే ప్రకరణంగనుక ఈ శ్లోకంలోనే ఉత్తరార్ధంలో " "**అస్మిన్ దేహే పురుషః**"అని జీవుడుండే స్థానం ఈ దేహం" అని చెప్పటంచేతనూ, ఈ జీవుడు ఉపద్రష్టృత్వం మొదలైన లక్షణాలని గలిగినవాడుగా చెప్పటం ఈ దేహాన్ని గురించేనని గ్రహించబడుతున్నది. (**భర్తా**) ఆ విధంగానే ఈ దేహాన్ని నిలబెట్టినవాడుగా ఉన్నాడు. (**భోక్తా**) అదేవిధంగా, దేహం కర్మనిచేసినందువల్ల కలిగే సుఖదుఃఖాదులను అనుభవించేవాడుగాకూడ ఉన్నాడు. ఈ నాలుగుపదాలలో మొదటి రెండింటివల్లా దేహాన్ని నియమించేవాడనీ, భర్తా అనే మూడవపదంచేత దేహాన్ని నిలబెట్టేవాడనీ, భోక్తా అన్న నాలుగవ పదంతో దేహంవల్ల కలిగే ఫలాలని అనుభవించేవాడనిన్నీ చెప్పటంచేత నియమించేవాడుగానుండటం, నిలబెట్టేవాడుగానుండటం, కర్మఫలాన్ని అనుభవించే శేషిగా అనే మూడూ ఆత్మలక్షణాలని– నియమింపబడేదిగా ఉండటం, ధరింపబడేదిగా ఉండటం, ఫలాలని కలిగించే శేషవస్తువుగా ఉండటం అనే మూడూ దేహలక్షణాలని తెలియచెయ్యబడుతున్నది. దీనివల్లనే భాష్యకారులు మొదటి రెండు పదాలనీ ఒక వాక్యంచేతనూ, తరువాతి పదాలని వేరువేరువాక్యాలచేతనూ వివరించేరు. (**మహేశ్వరః**) ఈవిధంగా దేహాన్ని నియమించేవాడిగనూ, దేహాన్ని నిలబెట్టేవాడుగను, దేహానికి శేషిగానూ, ఉండటంచేత దేహానికీ,

***వాయుర్గన్ధానివాశయాత్॥(15.8) ఇతి। అస్మిన్ దేహే దేహేన్ద్రియమనాంసి ప్రతి పరమాత్మేతి చాప్యుక్తః। దేహే మనసి చాత్మశబ్దోఽనన్తరమేవ ప్రయుజ్యతే- ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా(24) ఇతి; అపిశబ్దాన్మహేశ్వర ఇత్యప్యుక్త ఇతి గమ్యతే; పురుషః పరః- అనాది మత్పరమ్(12) ఇత్యాదినోక్తోఽపరిచ్ఛిన్నజ్ఞానశక్తిరయం పురుషోఽనాదిప్రకృతిసంబంధకృతగుణసఙ్గాదేతద్దేహమాత్ర మహేశ్వరో***

కాన్వయమాహ- **అస్మిన్దేహ** ఇతి। సాక్షాత్పరమాత్మవిషయత్వే సతి అస్మిన్ దేహ ఇత్యసఙ్గతమితి భావః। అత్ర దేహేన్ద్రియ-మనాంసీతి మనసః పృథగుపాదానం తస్యాప్యాత్మశబ్దప్రయోగవిషయత్వప్రదర్శనార్థమ్ । పరమశబ్ద వ్యవచ్ఛేద్యాభావా-జ్జీవవిషయత్వానుపపత్తిరిత్యత్రాహ - దేహే మనసి చేతి। అయం ప్రయోగః ప్రబన్ధాన్తరే ప్రదేశాన్తరే వా న మృగ్యః; అపి త్వేతత్ప్రకరణే శ్లోకమాత్రవ్యవధానేన; అతో వ్యవచ్ఛేద్యసన్నిధానమపి తద్వ్యవచ్ఛేదమాత్రార్థత్వస్య వ్యవస్థాపక-మిత్యభిప్రాయేణ **అనన్తరమేవే**త్యుక్తమ్। పరమాత్మశబ్దవన్మహేశ్వరశబ్దస్యాపి సన్నిహితసంకోచకావచ్ఛిన్నవిషయత్వం చకారాతిరిక్తవిషయేణాపిశబ్దేనాపి ప్రతీతమిత్యాహ-**అపిశబ్దాది**తి। *ఉక్తః ఇత్యనేనాపరమాత్మన్యయమాపేక్షికః పరమాత్మాది శబ్ద ఇతి సూచితమ్। *పురుషః పరః ఇత్యత్ర పరశబ్దస్యాపి పూర్వవదవిచ్ఛిన్నవిషయత్వానుగ్రాహకం దేహవ్యపదేశస్యాపేక్షిక-మహేశ్వరత్వాదివ్యపదేశస్య చ తాత్పర్యం, శ్లోకే చోద్దేశ్యోపాదేయవిభాగం। పిణ్డితార్థం చ దర్శయతి-అనాదీతి। అనాదిమత్పర-మిత్యాదినోక్త ఇతి(అనేన) పరమత్వాభా(వ ఉక్తః)వోక్తిః। **అపరిచ్ఛిన్నజ్ఞానశక్తి**రితి తు పరత్వమాత్రప్రదర్శనమ్। అయమి త్యనేన తన్మధ్యపతితః *ఉపద్రష్టేతి శ్లోకోఽపి తద్విషయ ఏవేతి ప్రకరణస్య జీవవిషయత్వం ప్రదర్శితమ్।

దానిలోనున్న జ్ఞాన,కర్మేంద్రియాలకీ, మనస్సుకీ మహేశ్వరుడుగా ఉన్నవాడు. కర్మానికి వశపడి పుడుతూ, మరణిస్తూ క్రిందుమీదులవుతున్న జీవుడిని ఈశ్వరుడు అనవచ్చా? అంటే, **"శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః। గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్ ॥** (15.8) (ఇంద్రియాలకి ఈశ్వరుడైన జీవుడు ఏశరీరాన్ని పొంది, అందులోంచి వెళిపోతున్నాడో, అలాగ వెళిపోతున్నప్పుడు బాగావాసనగల వస్తువులనుండి గాలి ఆవాసనతో వీచినట్లుగా, ఆ శరీరంనుండి భూతసూక్ష్మములతోకూడిన ఈ ఇంద్రియాలను తీసుకొనే వెళ్తున్నాడు) అని తనయొక్క దేహేంద్రియమనస్సులనుగురించి జీవుడిని ఈశ్వరుడని చెప్పటం వాడుకలో ఉన్నందున, ఇక్కడకూడా, వాటిని గురించి "మహేశ్వరుడు" అని జీవుడిని చెప్పటంలో తప్పులేదు. (**పరమాత్మ ఇతి చాపి ఉక్తః**) ఆత్మ అనబడే దేహం, ఇంద్రియం, మనస్సు అనేవాటికంటే జీవుడు గొప్పదైన(పరమైన) ఆత్మగానున్నందున ఆ దేహంలోనుండే జీవుడు పరమాత్మ అని చెప్పబడుతున్నాడు. పరమపురుషుడిని చెప్పే పరమాత్మ అనే పదాన్ని జీవుడిని గురించి చెప్పటానికి ఉపయోగించవచ్చా? అంటే, "**అస్మిన్ దేహే పురుషః**" అని ఇతడిని ఈ దేహంలో ఉండేవాడిగా చెప్పటంచేతనూ, ఇతడున్నూ తన దేహేంద్రియమనస్సులని జ్ఞానంచేత వ్యాపించియుండటంవల్లనూ, ఇక్కడ పరమాత్మశబ్దం జీవుడినే చెప్తున్నది అని గ్రహించాలి. పరమాత్మని చెప్తున్నట్టుగా తీసుకున్నట్లైతే "**అస్మిన్ దేహే**" (ఈ దేహంలో) అనివిశేషించి చెప్పటంకుదరదు. "జీవాత్మకంటే గొప్పవాడైన ఈశ్వరుడిని పరమైన ఆత్మ అనటం కుదురుతుంది. జీవాత్మని గొప్పదైన పరమైన ఆత్మ అని చెప్పటం ఎలా కుదురుతుంది? అతడికంటే తక్కువవైన ఆత్మలు ఏవీ ఉన్నట్టుగా ఎక్కడా తెలియటం లేదే? అంటే, దేహాన్నీ మనస్సునీ, ఆత్మశబ్దంచేత శాస్త్రాలలోనూ, నిఘంటువులలోనూ చెప్పటం ఉన్నదిగనుక వాటికంటే గొప్పదైన జీవాత్మని గొప్పదైన ఆత్మ అనటం తగినదే. తరువాతనున్న 24వ శ్లోకంలోనే "**ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా**" (కొంతమంది శరీరంలో ఉన్న ఆత్మని మనస్సుచేత ధ్యానంద్వారా చూచుచున్నారు)అని శరీరాన్నీ, మనస్సునీ చెప్పే ఆత్మశబ్దం ప్రయోగించబడింది గదా! **చ**కారంతోబాటు **అపి**శబ్దాన్నికూడా ప్రయోగించటంచేత మహేశ్వరశబ్దంకూడా ఇక్కడ దేహేంద్రియ-మనస్సులకు ఈశ్వరుడైన(నియంతయైన) జీవుడినే చెప్తున్నదని తెలియపరచబడుతున్నది. "**ఉక్తః**" (చెప్పబడినాడు) అని చెప్పటంచేత, పరమపురుషుడినే ముఖ్యంగా చెప్పగల ఈ రెండుపదాలూ జీవుడిని గురించి అముఖ్యంగా ప్రయోగించబడుతున్నాయని తెలియజేయబడుతున్నది. (**పురుషః పరః**) శ్రేష్ఠుడైన పురుషుడైన ఈ జీవుడు. "**అనాదిమత్పరమ్**" (13.12) అని ఆరంభించి ఈ ప్రకరణంలోనే ఎన్నో విశేషాలుగలవాడుగా చెప్పబడినవాడై,

దేహమాత్రపరమాత్మా చ భవతి ॥ 22 ॥

యః ఏనం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ ।
సర్వథా వర్తమానోऽపి న స భూయోऽభిజాయతే ॥

భా॥ ఏనం - ఉక్తస్వభావం పురుషమ్, (ఏనామ్-) ఉక్తస్వభావాం చ ప్రకృతిం వక్ష్యమాణస్వభావయుక్తైస్సత్త్వాదిభిర్గుణైస్సహ, యో వేత్తి - యథావద్వివేకేన జానాతి, స సర్వథా -

దేహేఽస్మిన్నిత్యనేన ప్రాగుక్తో హేతుర్వివక్షిత ఇత్యభిప్రాయేణ **అనాదిప్రకృతిసంబన్ధకృతగుణసఙ్గాది**త్యుక్తమ్ ॥ 22 ॥

తా॥ అథ వివేకానుసన్ధానప్రకారం వక్తుం తత్రాత్యాదరాయ తత్ఫలం ప్రథమం ప్రదర్శ్యతే *య ఏనమితి శ్లోకేన । అన్వాదేశః ప్రాగుక్తవివిక్తాకారపరామర్శీత్యాహ - **ఉక్తస్వభావ**మితి । ప్రకృతేరపి ప్రాగేవోక్తత్వాత్ *ఏనామితి విపరిణమ్య ఉక్తస్వభావామిత్యుక్తమ్ । గుణానాం తు ప్రస్రదర్శనమాత్రమ్; ప్రపఞ్చనం తు చతుర్దశాధ్యాయ ఇత్యభిప్రాయేణాహ - వక్ష్యమాణస్వభావయుక్తైరితి । ప్రకృతిపురుషయోరేవ ప్రధానత్వాద్గుణానాం చాప్రధానత్వాత్ **గుణైస్సహే**త్యుక్తమ్ । పురుషస్య ప్రకృత్యా సముచ్చిత్య సహనిర్దేశేऽపి గుణశబ్దోऽత్ర పూర్వోత్తరప్రపఞ్చిత ప్రకృతిగుణమాత్రవిషయ ఇతి జ్ఞాపనాయ సత్త్వాదిభిరిత్యుక్తమ్। ప్రకృతితద్గుణసహితవేదనమశుద్ధవేదనం స్యాదితి శఙ్కాయాం ఏనం వేత్తీత్యనేనాభిప్రేతమాహ - **యథావద్వివేకేన జానాతీ**తి । ఉచ్ఛాస్త్రప్రకృతిత్వశఙ్కావ్యుదాసాయ

తన సహజమైనదశలో అపరిచ్ఛిన్నమైన జ్ఞానశక్తులు గలవాడైన ఈ జీవుడు "**అస్మిన్ దేహే**" అని చెప్పబడిన అనాదిదేహసంబంధంతో బంధింపబడటంచేత కలిగిన గుణసంగంచేత ఈ దేహానికి మాత్రమే మహేశ్వరుడిగానూ, ఈ దేహానికి మాత్రమే పరమాత్మగనూ అవుతున్నాడని భావం. 22.

23. ప్రతిపదార్థం:- ***ఏనం పురుషం***= వెనుక చెప్పబడిన ఈ జీవునికూడ ***(ఏనాం) ప్రకృతించ***= ఈ ప్రకృతిని, ***గుణైః సహ***= సత్త్వాదిగుణములతో కూడ ***యః వేత్తి***= ఎవరు యథార్థముగా ఉన్నదానిని ఉన్నట్లుగ చక్కగా తెలుసుకొనుచున్నాడో, ***సః***= అతడు ***సర్వథా వర్తమానః అపి***= దేవమనుష్యాది దేహములలో ఎట్టి దేహమునందు బంధించబడియున్నను, ***భూయః న అభిజాయతే*** = తిరిగి జన్మ ఎత్తడు.

23. ఇకపై 33వశ్లోకంవరకూ **వివేకః** అని గీతార్థసంగ్రహంలో చెప్పబడిన - ఆత్మనీ, అచిత్తునీ వేరువేరుగా అనుసంధించుకొనే ప్రకారం వివరింపబడుతున్నది. అందులో మంచి అభినివేశం కలగటానికి ఈ శ్లోకంలో దాని ఫలం మొదటగా చూపబడుతున్నది. (**ఏనం పురుషం**) "**అనాది మత్పరమ్**" అన్న శ్లోకంనుంచీ వివరించబడిన గుణాలు లక్షణాలు గల జీవుడినీ, (**ప్రకృతిం చ**) **మహాభూతాని** అని ప్రారంభించి రెండు శ్లోకాలతో వివరించబడిన లక్షణాలుగల ప్రకృతినీ. **ఏనం పురుషం** అన్నప్పుడున్న ఏతచ్ఛబ్దాన్ని స్త్రీలింగంగా మార్చి **ఏనాం ప్రకృతిం** అని ఇక్కడకూడా చేర్చుకొనాలి.. పురుషుడిలాగనే ప్రకృతినిగురించికూడా వెనక వివరించబడిందిగదా! (**గుణై స్సహ యో వేత్తి**) సత్త్వం, రజస్, తమస్ అనే మూడుగుణాలతోనున్న ఏ జీవుడు విశదంగా తెలుసుకొంటున్నాడో. ఈ గుణాలువెనకనే చూపబడినవైనప్పటికీ తరువాతిదైన 14వ అధ్యాయంలోనే వీటిని విస్తారంగా వివరించటం జరగబోతోంది. ప్రకృతీ, పురుషుడూమాత్రమే ముఖ్యమైన తత్త్వాలు గనుకనూ, సత్త్వాదిగుణాలు అముఖ్యాలు గనుకనూ "**సహయుక్తే అప్రధానే**" అనే పాణిని సూత్రాన్ని అనుసరించి "**గుణైస్సహ**" అని గుణాల అప్రాధాన్యత తెలుపబడింది. ప్రకృతి, పురుషులు ఇద్దరినీ ఎత్తుకొని వాటితోబాటు **గుణైస్సహ** అని చెప్పినప్పుడు ఈ గుణశబ్దం ప్రకృతిగుణాలని మాత్రమే చెప్పుతున్నదని భాష్యంలో చెప్పబడటానికి కారణం ఏమిటి? అంటే, ఫలాన గుణం అని విశేషించకుండా సాధారణంగా చెప్పబడే గుణశబ్దం శాస్త్రాల్లో సాధారణంగా సత్త్వాదిగుణాలని గురించే ప్రయోగించబడటం కనబడుతుందిగనుక ఆ విధంగానే భాష్యంలో ప్రయోగించటం జరిగింది. (**యో వేత్తి**) ప్రకృతినీ, దాని గుణాలనీ తెలుసుకొనటం అశుద్ధజ్ఞానం గనుక, అది మరుజన్మలేకపోవటానికి ఎలా కారణం అవుతుంది? అంటే, (**ఏనాం ప్రకృతిం**) అని ప్రకృతినీ దానిగుణాలనీ త్యజించదగును అనే తత్త్వజ్ఞానమే ఇక్కడ

**దేవమనుష్యాదిదేహేష్వితిమాత్రక్లిష్టప్రకారేణ వర్తమానోఽపి, న భూయోఽభిజాయతే - న భూయః ప్రకృత్యా సంసర్గమర్హతి, అపరిచ్ఛిన్నజ్ఞానలక్షణమపహతపాప్మాన మాత్మానం తద్దేహావసానసమయే ప్రాప్నోతీత్యర్థః ॥ 23 ॥**

**ధ్యానేనాత్మని పశ్యన్తి కేచిదాత్మానమాత్మనా ।**
**అన్యే సాఙ్ఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥ 24**

సర్వథేత్యనేన నానావిధదేహసంసర్గప్రయుక్తో యోగవిరోధివిచిత్రక్లేశాన్వయో వివక్షిత ఇత్యభిప్రాయేణాహ- **దేవమనుష్యాదీ**తి। ఏతదుక్తం భవతి- తత్త్వవిదః ప్రారబ్ధకర్మవశాత్తదానీన్తనక్లేశానుభవేఽపి నేతరపురుషసాధర్మ్యేణ జన్మాన్తర మనుమాతుం శక్యమితి। అపిశబ్దాదక్లిష్టవృత్తిషు కైముత్యం సూచితమ్। న జాయతే మ్రియతే(2.20) ఇత్యనేనైవ ఆత్మ-స్వరూపస్య జన్మాభావ ఉక్తః; అతోఽత్ర తత్ప్రసఙ్గాభావాత్తత్ర భూయశ్శబ్దానన్వయాచ్చ *సదసద్యోనిజన్మసు(21)ఇతి ప్రసక్తదేహసంసర్గలక్షణజనిరేవ నిషిధ్యత ఇత్యభిప్రాయేణాహ- **న భూయఃప్రకృత్యా సంసర్గమర్హతీ**తి। ప్రలయాద్యవస్థాసు వినష్టదేహస్య దేహానన్తరమేవ దేహసంబంధలక్షణజన్యభావేఽపి పునర్దేహసంబంధయోగ్యతాఽస్తి, అస్య తు జ్ఞానాగ్నిదగ్ధ-కర్మత్వాత్ సాఽపి నాస్తీత్యభిప్రాయేణార్హతిశబ్దః। అనర్హతామేవ వ్యఞ్జయన్ పునర్భవాదిరూపానిష్ట నివృత్తేరర్థాదిష్టప్రాప్తి-పర్యన్తతామాహ-**అపరిచ్ఛిన్నే**తి। అజ్ఞానస్య కర్మణశ్చ నిశ్శేషవినాశాత్ నహి దేహసంబంధయోగ్యతేత్యభిప్రాయేణ **అపరిచ్ఛిన్న-జ్ఞానలక్షణమపహతపాప్మాన**మితి విశేషణద్వయమ్। భూయశ్శబ్దాభిప్రేతమాహ- **తద్దేహావసానసమయ** ఇతి ॥ 23 ॥

చెప్పబడుతున్నది గనుక, అదికూడా మోక్షానికి కారణం అవుతుంది. (**సర్వథా వర్తమానోఽపి**) దేవశరీరం, మనుష్యశరీరం మొదలైనవాటిలో చాలా క్లేశాలని అనుభవించి ఉన్నప్పటికీ, మనస్సు ఎలా తిప్పుతే అలా జీవించటం మోక్షానికి కారణం కాబోదుగనుక ఇక్కడ "**సర్వథా వర్తమానోఽపి**" అంటే "ఎలా జీవించినా" అని అర్థం చెప్పటం కుదరదు. కనుక "బహువిధములైన దేహాల్లో ఆత్మసాక్షాత్కారానికి ఆటంకాలైన, విచిత్రాలైన క్లేశాలతో బతికినా" అనే అర్థం చెప్పుకోవాలి. ఆత్మజ్ఞానియైనవాడు ప్రారబ్ధకర్మవశంచేత ఆయాసందర్భాలలో క్లేశాలని అనుభవించినా, మిగతామనుష్యులలాగ ఇతడికి మళ్ళీ పుట్టుక ఉండదు అని "**అపి**" శబ్దంతోనున్న ఉత్తరార్ధంచేత తెలుపబడుతున్నది. "క్లేశాలతోనున్నవాళ్ళకి పునర్జన్మ లేదు" అని చెప్పటంచేత ఆత్మసాక్షాత్కారంపొందినవారై క్లేశాలులేనివారైన అధికారులకి పునర్జన్మ లేదని చెప్పకుండానే చెప్పినట్లైంది. ఇదే విషయాన్ని నమ్మాళ్వారుకూడా "**అఱ్ఱదు పఱ్ఱెనిల్ ఉఱ్ఱదు వీడుయిర్**" (జీవుడికి ప్రకృతితో ఉన్న పట్టు కాస్తా పోతే ఆత్మప్రాప్తిఅనే కైవల్యాన్ని ఈ ఆత్మ పొందినది) అని తిరువాయ్మొழி (1.2.5)లోసాయించేరు. (**సః న భూయః అభిజాయతే**) ఆ జీవుడు మరల ప్రకృతిసంబంధం కలగటానికి తగినవాడు కాకపోతాడు; అవిచ్ఛిన్నమైన జ్ఞానంగలదీ, పాపాలు తొలగిపోయిన తన ఆత్మస్వరూపాన్ని ఆ దేహావసానంలోనే పొందుతాడని భావం. "**న జాయతే మ్రియతే**"(2.20) అనే శ్లోకంలో ఆత్మస్వరూపం జన్మలేనిది, నిత్యమైనది అని ఆత్మనిత్యత్వం చెప్పబడిందిగనుక ఇక్కడదాన్ని చెప్పవలసిన అవసరం లేదు. పైగా, అలా అర్థం చెప్తే **భూయః**(తిరిగి) అనే పదం అక్కడ కుదరదు. కనుక **సదసద్యోనిజన్మసు**(21) అని ఈ ప్రకరణంలో చెప్పబడిన దేహసంబంధరూపమైన జన్మ వాడికి తిరిగి కలగదని చెప్తున్నట్లే గ్రహించాలి. ప్రళయదశలో దేహమే నశించిపోయినతరువాత ఇతనికికూడా జన్మలేకపోయినా, తిరిగి సృష్టికాలంలో జన్మ కలగటానికి తగిన లక్షణా లుంటాయని దీనికర్థం చెప్పబడింది. "పునర్జన్మ లేదు" అని అనిష్టనివృత్తిని చెప్పటంచేత, అవిచ్ఛిన్నమైన జ్ఞానంగలదై, పాపాలు తొలగిపోయిన తన ఆత్మస్వరూపాన్ని పొందటం అనే ఇష్టప్రాప్తికూడా చెప్పబడినట్లే అయింది. 23.

24. ప్రతిపదార్థం:-**కేచిత్**= (యోగం చేతికందిన)కొందరు **ఆత్మని**= శరీరంలో(ఉండే) **ఆత్మానం**= తమ ఆత్మని **ఆత్మనా**= మనసుచేత **ధ్యానేన**= యోగంద్వారా **పశ్యన్తి**= చూస్తున్నారు. **అన్యే**= (యోగం చేతికి అందని) కొందరు **సాఙ్ఖ్యేన యోగేన**= జ్ఞానయోగంచేత (మనస్సుని యోగానికి తగినదిగా చేసికొని, వెనుక చెప్పిన ప్రకారం ఆత్మని దర్శిస్తారు. **అపరే చ**= మరికొందరు **కర్మయోగేన** = (జ్ఞానంతోనున్న కర్మయోగంచేత (మనస్సుని యోగానికి తగినదిగా చేసి వెనుకచెప్పినట్లుగా ఆత్మను దర్శిస్తారు).

***భా॥ కేచిత్ - నిష్పన్నయోగా ఆత్మని- శరీరేవస్థితమాత్మానం ఆత్మనా-మనసా ధ్యానేన-యోగేన పశ్యన్తి । అన్యే చ అనిష్పన్నయోగాః, సాంఖ్యేన యోగేన-జ్ఞానయోగేన, యోగయోగ్యం మనః కృత్వా ఆత్మానం పశ్యన్తి । అపరే-జ్ఞానయోగానధికారిణః తదధికారిణశ్చ సుకరోపాయసక్తాః, వ్యపదేశ్యాశ్చ, కర్మయోగేనాన్తర్గతజ్ఞానేన మనసో యోగయోగ్యతామాపాద్యాత్మానం పశ్యన్తి ॥ 24 ॥***

తా॥ ఉక్తసేవార్థంశ్లోకద్వయేన వివృణ్వన్నాత్మజ్ఞానస్య పర్వభేదానాహ-**ధ్యానేనే**తి । అధికరణతయా, కర్మతయా, కరణతయా చ నిర్దేశాదాత్మశబ్దత్రయమిహ భిన్నవిషయమితి తత్తదుచితమాహ-ఆత్మని శరీర ఇత్యాదినా । ఉత్తరోత్త రాపకృష్టపర్వనిర్దేశక్రమాత్ ధ్యానశబ్దోऽత్ర సాఙ్ఖ్యాదప్యుత్కృష్టం సాక్షాద్యోగాఖ్యం పర్వాభిధత్తే । అనిష్పన్నయోగా ఇత్యాది పర్వక్రమప్రదర్శనమాత్మదర్శనే స్వతన్త్రోపాయత్వశఙ్కావ్యుదాసార్థమ్ । *జ్ఞానయోగేన సాఙ్ఖ్యానామ్ (3.3) ఇతి పూర్వోక్తా-నుసారేణ *సాఙ్ఖ్యేన యోగేనేత్యస్యార్థమాహ - **జ్ఞానయోగేనే**తి । *అపరే ఇత్యనేనప్రాగుక్తకర్మయోగాధికారివర్గవివక్షే త్యభిప్రాయేణాహ - జ్ఞానయోగానధికారిణ ఇత్యాదినా ॥ 24 ॥

24. వెనుకటి శ్లోకంలో "**యు ఏనం వేత్తి పురుషమ్**" అని చెప్పబడినదానిని రెండు శ్లోకాలతో వివరించుతూ ఆత్మజ్ఞానంతాలూకు పలువిధాలని చెప్పుతున్నాడు. అందులో మొదటి భాగంతో జ్ఞానకర్మయోగాలు పూర్తిచేసి యోగావస్థని చేజిక్కించుకున్నవారినీ, ఉత్తరభాగంతో యోగం చేతికందని జ్ఞానయోగనిష్ఠులనీ కర్మయోగనిష్ఠులనీ చెప్తున్నాడు. (**కేచిత్**) జ్ఞానకర్మయోగాలు పూర్తియైయోగావస్థని పొందినవాళ్ళు కొంతమంది. (**ఆత్మని ఆత్మానం**) ఆత్మశబ్దంచేత చెప్పబడే శరీరంలో ఉండే తమ జీవాత్మస్వరూపాన్ని (**ఆత్మనా పశ్యన్తి**) ఆత్మ అనబడే మనస్సుతో చూస్తారు. ఇక్కడ **"ఆత్మని" "ఆత్మానం", "ఆత్మనా"** అని మూడు ఆత్మశబ్దాలు వేరువేరు విభక్తులలో చెప్పబడటంచేత "**ఆత్మని**" అని ఉండే ప్రదేశాన్ని చెప్పే శబ్దానికి **స్థానమైన శరీరం**, "**ఆత్మానం**" అని చూడబడే విషయాన్ని చెప్పే శబ్దానికి చూడబడే **జీవాత్మా**, "**ఆత్మనా**" అని చూడటానికి ఉపకరణాన్ని చెప్పే శబ్దానికి ఉపకరణమైన **మనస్సునీ** అర్థంగా చెప్పటం జరిగింది. (**ధ్యానేన పశ్యన్తి**) యోగంచేత చూస్తారు. ఈ శ్లోకపు ఉత్తరభాగంలోనూ, తరువాతి శ్లోకంలోనూ ముమ్ముందు నీచాధికారులు చెప్పబడుతారని తెలియటంచేతనూ, ఉత్తరార్ధంలో "**సాంఖ్యేన యోగేన**" అని జ్ఞానయోగమూ, **కర్మయోగేన** అని కర్మయోగమూ చెప్పబడుతున్నాయి అని ప్రకటించటంవల్లనూ ఇక్కడ ధ్యానశబ్దంచేత కర్మజ్ఞానయోగాలకంటె గొప్పదీ ప్రత్యక్షంగా యోగం అని చెప్పదగినదొక స్థితి చెప్పబడుతున్నదని గ్రహించబడుతున్నది. ఇక శ్లోకంతాలూకు ఉత్తరార్ధంచేత యోగావస్థ అందని జ్ఞానయోగనిష్ఠులూ కర్మయోగనిష్ఠులూ మనస్సుని యోగదశకి తగినదిగాచేసి ఆత్మని దర్శిస్తున్నారు అని చెప్పబడుతున్నది. (**అన్యే సాంఖ్యేన యోగేన**) పూర్వార్థంలో చెప్పబడినయోగదశ ఇంకా పొందని కొంతమంది జ్ఞానయోగంచేత మనస్సుని యోగానికి తగినఅర్హతని కిలిగినదిగా చేసుకొని అటువంటి మనస్సుచేత శరీరంలో ఉండే తమ ఆత్మస్వరూపాన్ని దర్శిస్తున్నారు. "**ఆత్మని ఆత్మానం ఆత్మనా పశ్యన్తి**" అనే పదాలని పూర్వార్ధంలోంచి మూడవ, నాలుగవ పాదాల్లో వేరువేరుగా చేర్చుకొని అర్థం చెప్పుకోవాలి. ముమ్ముందు తక్కువదశలని చెప్పటం వివరించటంచేత పూర్వార్ధంలో చెప్పబడిన యోగదశని పొందనివాళ్ళే మూడవ, నాలుగవ పాదాల్లో చెప్పబడుతున్నారని తెలుస్తుంది. అందులో "**జ్ఞానయోగేన సాంఖ్యానాం**" (3-3) అని ఇదివరకే జ్ఞానయోగులని సాంఖ్యశబ్దంచేత చెప్పటంచేత "**సాంఖ్యేన యోగేన**" అని జ్ఞానయోగమే చెప్పడుతుందని తెలుపుతున్నాడు. వీరు తమ జ్ఞానయోగంచేత తమ మనస్సుని యోగదశకి తగినదిగాచేసి యోగంచేత ఆత్మని దర్శిస్తున్నారని గ్రహించవలెను. (**కర్మయోగేన చాపరే**) యోగదశని పొందని మిగిలినవారు మొదటి షట్కంలో చెప్పినట్లుగా 'జ్ఞానాన్ని ఇముడ్చుకొన్న కర్మయోగం' అని కర్మయోగశబ్దానికి అర్థం గ్రహించబడింది. మొదటి షట్కంలో చెప్పినట్లుగా అశక్తిచేత జ్ఞానయోగానికి అధికారంలేనివారై కర్మయోగంలో దిగినవారున్నూ, అందులో అధికారం ఉన్నప్పటికీ సులభమైన ఉపాయమైన కర్మయోగంలో అభినివేశంగలవాళ్ళూ, జ్ఞానయోగంలో అధికారం ఉన్నప్పటికీ లోకప్రసిద్ధి పొందినవాళ్ళై అందులో అధికారం లేనివాళ్ళని రక్షించటానికి కర్మయోగాన్నే అనుష్ఠించవలసినవాళ్ళూ ఇక్కడ "అపరే" అనేశబ్దంచేత చెప్పబడుతున్నారు. 24.

**అన్యే త్వేవమజానన్తః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే ।**
**తేపి చాతితరన్త్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥** **25**

**భా ॥ అన్యే తు - కర్మయోగాదిష్వాత్మావలోకనసాధనేష్వనధికృతా అన్యేభ్యః-తత్త్వదర్శిభ్యో జ్ఞానిభ్యః శ్రుత్వా, కర్మయోగాదిభిరాత్మాన ముపాస్తే; తేప్యాత్మదర్శనేన మృత్యుమతితరన్తి; యే శ్రుతి-పరాయణాః-శ్రవణమాత్రనిష్ఠాః, తే చ శ్రవణనిష్ఠాః పూతపాపాః క్రమేణ కర్మయోగాదికమారభ్య**

తా॥ అనిష్పన్నకర్మయోగానాం ముముక్షూణాం కర్మయోగోపక్రమదశోచ్యతే । *అన్యేత్వితి తు శబ్దేన, *ఏవ మజానన్తః ఇత్యనేన చ స్వవివేచనశక్త్యాద్యభావాత్కర్మయోగాదిష్వనధికృతత్వం ద్యోతితమ్ । *అన్యేభ్యః ఇత్యనేన ఉపదేష్టృ(త్వ)విషయేణ *ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః(4-34) ఇతి ప్రాగుక్తా వివక్షితా ఇత్యభిప్రాయేణోక్తం - **తత్త్వదర్శిభ్యో జ్ఞానిభ్య** ఇతి । *తేऽపీత్యాదినా కర్మయోగోపక్రమేప్యసమర్థా నిర్దిశ్యన్త ఇత్యభిప్రాయేణాహ- **తేప్యాత్మే**తి। యద్వాऽస్య వాక్యస్య పూర్వేణాన్వయః ; శ్రుతిపరాయణాశ్చేత్యన్వయేన వాక్యాన్తరమ్; తద్దర్శయతి- **యే శ్రుతిపరాయణా** ఇతి। శ్రుతిః పరమయనం నిష్ఠా యేషాం తే శ్రుతిపరాయణాః; శ్రుతిపరాయణశబ్దశ్శ్రుత్వోపాసీనేభ్యో వ్యవచ్ఛేదకః; అన్యథా శ్రుత్వేత్యుక్తేపి శ్రుతిపరాయణశబ్దస్య నైరర్థక్యప్రసఙ్గాదిత్యభిప్రాయేణాహ- **శ్రవణమాత్రనిష్ఠా** ఇతి । అత్ర శ్రవణనిష్ఠాయాః పావనత్వరూపం ప్రాశస్త్యం ఇవక్షితమిత్యాహ- **శ్రవణనిష్ఠాః పూతపాపా** ఇతి। క్రమేణేత్యాదినా కర్మయోగాది- విధివైయర్థ్యప్రసఙ్గపరిహారః। అత్ర పృథగుపాయాన్తరపరత్వం కిం న స్యాదిత్యత్రాహ - **అపిశబ్దా**దితి ।

25. ప్రతిపదార్థం:-**ఏవమ్ అజానన్తః**= వెనక చెప్పబడిన ఆత్మదర్శనసాధనాలని తెలియని, **అన్యేతు** = మరికొంతమంది **అన్యేభ్యః**= జ్ఞానులనుండి, **శ్రుత్వా**= కర్మయోగం మొదలైనవాటిని ఉపదేశమూలంగా తెలుసుకొని, **ఉపాసతే**=(వాటితో ఆత్మను) ఉపాసిస్తారు. **శ్రుతిపరాయణాః తే అపి చ**= ఉపదేశం పొందటంలో ఆసక్తిని చూపినవారున్నూ, **మృత్యుం**= సంసారమును **అతితరన్తి ఏవ** = దాటటమే చేస్తున్నారు.

వ్యా. జ్ఞానయోగమో లేక కర్మయోగమో పూర్తిచేసుకొనినవాళ్ళనుండి ఉపదేశంపొంది, కర్మయోగాన్ని ప్రారంభించేదశ ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. (**అన్యే తు**) వెనుకటి శ్లోకంలో ఆత్మదర్శనసాధనమైన జ్ఞానయోగమో లేక కర్మయోగమో ప్రారంభించనివారు. **తు** శబ్దంచేతనున్నూ, "**ఏవం అజానన్తః**" (వెనుక చెప్పబడిన ప్రకారం తెలియనివారు) అనే పదాలచేతనూ తమ ఆత్మనిగురించి బాగుగా తెలుసుకొనే శక్తిలేనందున, ఆత్మదర్శనసాధనమైన కర్మయోగం మొదలైనవాటిలో ప్రారంభంకూడ చెయ్యనివారు వీరని తెలుస్తున్నది. (**అన్యేభ్యః శ్రుత్వా**) ఆత్మయాథాత్మ్యజ్ఞానంగల జ్ఞానులనుండి ఉపదేశాన్ని పొంది, "**ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః**" (4.24) (ఆత్మను యథార్థంగా తెలిసిన జ్ఞానులు నీకు ఆత్మనిగురించిన యథార్థజ్ఞానం ఉపదేశింతురు) అని వెనకనే చెప్పబడింది గనుక ఉపదేశించేవారిని చూపే "**అన్యేభ్యః**" అనే పదం ఆత్మతత్త్వదర్శులైన జ్ఞానులనే చెప్తుంది. (**ఉపాసతే**) ఆ ఉపదేశంచేత కర్మయోగం మొదలైనవాటిని తెలుసుకొని, వాటితో ఆత్మని ఉపాసిస్తున్నారు. (**శ్రుతి-పరాయణాః తేపి మృత్యుం అతితరన్త్యేవ**) ఉపదేశం పొందటానికి ఆసక్తిగల వాళ్ళూ వెనకచెప్పబడిన కర్మయోగం మొదలైనవాటివల్ల ఆత్మని దర్శించి సంసారాన్నిదాటటమే చేస్తున్నారు. లేక "**శ్రుత్వా ఉపాసతే**" అని చెప్పటంతోబాటు పునరుక్తి లేకుండా ఉండటానికి "**శ్రుతిపరాయణాః**" అనే పదం ఉపదేశంపొంది ఉపాసించే వెనుకచెప్పబడినవారిని చెప్తున్నట్లుగాకూడా గ్రహించవచ్చును. ఇప్పుడు '**(యే) శ్రుతిపరాయణాః**'అనే పదాలతోబాటు '**తేపి మృత్యుం అతితరన్త్యేవ**' అనే పదాన్నికూడా మళ్ళీ కలిపి అర్థంచెప్పుకొనాలి. ఉపదేశంపొంది, కర్మయోగంచేత ఆత్మని ఉపాసించటం ప్రారంభించకుండా, వీరు ఎంతోమంది జ్ఞానులనుండి వినటంమీదనే ఆసక్తిగలవారై ఉంటారు. వీరున్నూ ఆ శ్రవణనిష్ఠచేతనే ఉపదేశంపొందటానికి ఆటంకంగానున్న పాపం తొలగింపబడి క్రమంగా ఉపదేశం పొంది కర్మయోగం మొదలైనవాటిని తెలుసుకొని వాటినిప్రారంభించి ఆత్మని ఉపాసించే వెనకచెప్పిన అధికారులై సంసారాన్ని దాటుతున్నారు అని భావం. "**తేపి**' అనే శబ్దంచేత "చాలా తక్కువవారైన ఈ అధికారులే సంసార-

***అతితరన్త్యేవ మృత్యుమ్; అపిశబ్దాచ్చ పర్వభేదోఽవగమ్యతే ॥ 25 ॥***

***భా॥ అథ ప్రకృతిసంసృష్టస్యాత్మనో వివేకానుసన్ధానప్రకారం వక్తుం సర్వం స్థావరం జఙ్గమం చ సత్త్వం చిదచిత్సంసర్గజమిత్యాహ–***

***యావత్సఞ్జాయతే కిఞ్చిత్సత్త్వం స్థావరజఙ్గమమ్ ।***
***క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాద్విద్ధి భరతర్షభ ॥ 26.***

***భా॥ యావత్ స్థావరజఙ్గమాత్మనా సత్త్వం జాయతే, తావత్ క్షేత్రక్షేత్రజ్ఞయోరితరేతరజంయోగా***

అపిశబ్దేనాన్యేషాం కైముత్యమేషామపకృష్టపర్వనిష్ఠత్వం చ సూచితమితి భావః ॥ 25 ॥

తా॥ ఏవమాత్మదర్శనముక్తం, తదర్థం *సమం సర్వేషు (27) ఇత్యాదిభిః శ్లోకైః ప్రకృతిపురుషయోర్వివేకానుసంధానప్రకారో వక్ష్యతే । స చావివిక్తప్రతీతౌ సత్యామేవోపదేష్టవ్యః, అన్యథా నిష్ప్రయోజనత్వాత్; సా చ న దోషమన్తరేణ ఘటతే; సచ దోషోऽత్ర భోక్తృత్వభోగాయతనత్వనిర్వాహకస్సంసర్గవిశేషః; తదిదం యావత్సంజాయతే ఇతి శ్లోకేనోచ్యత ఇతి సంగతిమాహ– అథేతి । సర్వశబ్దేన యావచ్ఛబ్దస్యాత్ర సాకల్యపరత్వముక్తమ్ । యావచ్ఛబ్దస్య యచ్ఛబ్దార్థత్వేన వ్యాఖ్యానమవాచకత్వాన్మన్దప్రయోజనత్వాచ్చాయుక్తమితి భావః। సత్త్వశబ్దో అత్ర జన్తుపరః; *ద్రవ్యాసువ్యవసాయేషు సత్త్వమస్త్రీ తు జన్తుషు (నామ.3.నా) ఇతి పాఠాత్ । వృక్షగుల్మలతావీరుత్తృణాదిషు చైతన్యవికాసాభావమాత్రేణ జైనప్రక్రియయా కేవలాచేతనత్వశఙ్కానిరాసాయాత్ర స్థావరశబ్దః । స్థావరజఙ్గమత్వయోర్బాల్యయౌవనవార్ధకాదివద యావచ్ఛరీరభావిత్వాభావజ్ఞాపనాయ – **స్థావరజఙ్గమాత్మనే**త్యుక్తమ్ । క్షేత్రక్షేత్రజ్ఞాభ్యాం సహాన్యస్య సంయోగశఙ్కా–

సముద్రాన్ని దాటేటప్పుడు ముందుండేవారు సంసార సముద్రాన్ని దాటటానికి చెప్పటంకూడా కావాలా?" అని భావం తోచటంచేత ఈ రెండు శ్లోకాల్లోనూ ముందరి వాళ్ళకంటే వరుసలువరుసలుగా తక్కువదశల్లో ఉన్న అధికారులే చెప్పబడుతున్నారని స్పష్టం అవుతున్నది. 25

26. ప్రతిపదార్థం:–***భరతర్షభ*** = భరతకులనాయకుడా! ***కిఞ్చిత్ స్థావరజఙ్గమమ్*** = కదలని ఒక స్థావరముగనో, చలనముగన జంగమముగనో ***యావత్ సత్త్వం సఞ్జాయతే*** =ఎంతవరకు జంతువు పుట్టుచున్నదో, ***తత్*** = (అంతవరకు జంతువుయొక్క) సమస్త జన్మలును ***క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగాత్*** = క్షేత్రము(శరీరము) క్షేత్రజ్ఞుడు(జీవుడు) అను రెండు తత్త్వముల చేరికచేతనే (కలుగుచున్నదని) ***విద్ధి*** =తెలుసుకొనుము.

వ్యా. వెనుకటి మూడు శ్లోకాలలో ఆత్మను, అచిత్తును, విడదీసి తెలుసుకొనే క్రమమైన వివేకముచే కలుగు ఫలమును, విడదీసి తెలుసుకొనువారు తమతమ జ్ఞానపరిపక్వతకు తగిన అనేకవిధములలో నున్నారనియు వివరించబడినది. తరువాతి శ్లోకమునుండి, విడిగా అనుసంధించు ప్రకారమను వివేకము వివరించబడబోవును, ఈవిధమైన వివేకించుట చాల అరుదైనదగుటకు కారణము– జంగమ, స్థావరములనబడే అన్ని జీవరాశులును కర్మఫలమును అనుభవించు చిత్తు అయిన తమ ఆత్మయు, అది అనుభవించు స్థానమైన అచిత్తను దేహమును పుట్టినప్పటినుండే (కర్మమను బంధముచే) లాగికట్టబడుటయే అని అనుచున్నది ఈ శ్లోకము. (**కించిత్ స్థావరజంగమం యావత్ సత్త్వం సఞ్జాయతే**) అచిత్తైన ఒక స్థావరముగనో, చలించునట్టి జంగమముగనో ఎంతవరకు జీవరాశి పుట్టుచున్నదో, "**యావత్ తావత్ సాకల్యే**" అను ప్రయోగముననుసరించి ఇచ్చట **యావత్** అను శబ్దము "ఎంతఉన్నదో అంతయు" అనే అర్థమును చూపుచున్నది. యావచ్ఛబ్దమును యచ్ఛబ్దపర్యాయముగా శంకరులు భాష్యములోచెప్పుట బాధించబడి అర్థముచెప్పుచున్నదిగనుక, ప్రయోజనరహితముగనుక, స్వారస్యరహితమైనది. సత్త్వశబ్దము ఇచ్చట ప్రకరణబలముచేత జీవరాశిని చెప్పుచున్నది. "**ద్రవ్యాసువ్యవసాయేషు సత్త్వమస్త్రీ తు జన్తుషు**" (నామలిం. 3)అని అమరకోశము సత్త్వశబ్దమును జంతువాచకముగాచెప్పుట కనబడుచున్నది. స్థావరమునుకూడ జంతువుగా చెప్పుటచేత, వృక్షము, లత మొదలగునవి చైతన్యమును ప్రకటించవుగనుక అచేతనపదార్థములే అను జైనపక్షము నిరసింపబడుచున్నది. (**తత్**)– అట్టి జంతువుయొక్క ఆ పుట్టుక అంతయు.

***దేవ జాయతే - సంయుక్తమేవ జాయతే, న త్వితరేతరవియుక్తమిత్యర్థః॥ 26 ॥***

***సమం సర్వేషు భూతేషు తిష్ఠన్తం పరమేశ్వరమ్ ।***
***వినశ్యత్స్వవినశ్యన్తం యః పశ్యతి, స పశ్యతి ॥ 27***

***భా॥ ఏవమితరేతరయుక్తేషు సర్వేషు భూతేషు దేవాదివిషమాకారాత్ వివిక్తం తత్రతత్ర తత్తద్దేహేన్ద్రియమనాంసి ప్రతి పరమేశ్వరత్వేన స్థితమాత్మానం జ్ఞాతృత్వేన సమానాకారం తేషు దేహాదిషు వినశ్యత్సు వినాశానర్హస్వభావేనావినశ్యన్తం యః పశ్యతి, స పశ్యతి - స ఆత్మానం యథావదవస్థితం***

---

వ్యుదాసాయోక్తమ్- **ఇతరేతరసంయోగాది**తి । విధేయాంశం దర్శయితుం - **సంయోగాదేవే**త్యుక్తమ్ । మాతాపిత్ర-సంసర్గాత్ పుత్రోత్పత్తివత్ క్షేత్రజ్ఞసంయోగాత్తతోన్యత్పత్త్యం జాయేతేత్యత్రాహ- **సంయుక్తమే**వేతి। పృథక్సిద్ధ ప్రసిద్ధ క్షేత్రక్షేత్రజ్ఞసంబంధవ్యవచ్ఛేదాయాహ- **నత్వి**తి । తద్విద్ధీతి తచ్ఛబ్దేన జన్మనః పరామర్శః ॥ 26 ॥

తా॥ అథ సమత్వవిషమత్వనియన్తృత్వనియామ్యత్వనిత్యత్వానిత్యత్వైర్ద్వయోర్వివేకానుసంధానమభిధాయ తదేవ తత్త్వాధ్యవసాయరూపత్వేన పరమపురుషార్థహేతుతయా ప్రశంసతి- సమమితి శ్లోకేన। *క్షేత్రక్షేత్రజ్ఞసంయోగా దిత్యత్ర శంకరేణోక్తమ్ । ఆకాశవన్ని(రంశ)రవయవతయా అవయవసంశ్లేషలక్షణసంయోగాసంభావాత్ క్షేత్రక్షేత్రజ్ఞయో

---

(**క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ (ఇతి) విద్ధి**) క్షేత్రమైన శరీరము, క్షేత్రజ్ఞుడగు జీవుడును ఒకదానితోనొకటి చేరియుండుట చేతనే పుట్టుచున్నదని తెలుసుకొనుము. ఈ రెండింటితోబాటు మూడవదనుచు ఏదియును కలసిపుట్టుట లేదని తెలుసుకొనుము. మాతాపితరుల చేరికచేతనే పుత్రుడు పుట్టుటవలె ఈరెండింటియొక్క చేరికచేత మూడవదగు ఒక తత్త్వము పుట్టుట లేదనియు, వేరు వేరుగా ఉండే ఈ రెండింటి సంయోగమాత్రముచేతనేకాక, కర్మమను బలమైన త్రాటితో సులభముగా విడదీసి తెలుసుకొనుటకు సాధ్యముకాకుండ బంధింపబడియుండుటచే కలుగు చున్నదని తాత్పర్యసిద్ధముగా లభించుచున్నది. (**భరతర్షభ**)-అల్పజ్ఞులైనవారికి వీటిని విశ్లేషించి వివేకించి తెలిసికొనుట చాలకష్టము. అయినను భరతకులములోని జ్ఞానియైన నీకు వీటిని వివేకించి తెలుసుకొనుట సులభమేగదా అని భావము. 26

27. ప్రతిపదార్థము: -**సర్వేషు భూతేషు** = (దేవాది)సమస్తజీవరాశిలోనూ, **సమం** = సామ్యతగల వాడును, **పరమేశ్వరం తిష్ఠంతం** = (ఆయా దేహములు, ఇంద్రియములు, మనస్సు మొదలైనవాటిని గురించి) పరమేశ్వరుడైనవాడున్నూ **వినశ్యత్సు** = ఆ దేహం, ఇంద్రియాలూ మొదలైనవి నశించేటప్పుడున్నూ **అవినశ్యన్తం** = తాను నశించకుండ ఉన్నదైన ఆత్మని **యః పశ్యతి** = ఎవడైతే చూస్తాడో **సః పశ్యతి** = అతడే ఆత్మని ఉన్నదానిని ఉన్నట్లుగా చూస్తాడు.

వ్యా. ఈ శ్లోకంతో మొదలుగా అధ్యాయంచివరివరకూ ఆత్మనీ, అచిత్తునీ విడివిడిగా తెలుసుకొనే వివేకం వివరించబడుతున్నది. అందులో ఈ శ్లోకంలో ఆత్మ, అచిత్తు క్రమంగా సమంగానూ, విషమంగానూ, నియమించేదిగానూ, నియమింపబడేదిగానూ, నిత్యంగానూ అనిత్యంగానూ ఉండేవని తెలిపి ఈ విషయాన్ని నిశ్చయంగా తెలిసినవాడికి మోక్షమనే ఫలం లభిస్తుందని చెప్తున్నాడు. "**క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్**" అని వెనుకటి శ్లోకంలో ఉన్నదాన్నికూడా ఈశ్లోకం వివరించేటప్పుడు "క్షేత్రజ్ఞుడైన ఆత్మ అవయవాలు లేనిదిగనుక, అవయవమున్న క్షేత్రంతో దానికి సంయోగం కుదరదు. క్షేత్రక్షేత్రజ్ఞులు క్రమంగా కార్యంగానూ కారణంగానూ లేవుగనుక సమవాయ రూపమైన సంబంధంకూడా కుదరదు. కనుక, జ్ఞానమాత్రమైన ఆత్మకి ఆ జ్ఞానంలో కనబడే క్షేత్రానికీ ఒకదానిగుణం మరొకదానిలో తెచ్చిపెట్టుకొనటం అనే అధ్యాసమే సంయోగం అనబడుతున్నది అని గ్రహించాలి. ఆ అధ్యాసాన్ని తొలగించే సమ్యగ్దర్శనం(చక్కని చూపు) "**సమం సర్వేషు**" అని ప్రారంభమయే శ్లోకంలో వివరించబడుతున్నది" అని శంకరులవారు భాష్యంలో చెప్పటం చిన్నపిల్లలమాటలవంటిది. అవయవాలు లేని ఆకాశం మొదలైనవాటికీ అవయవం ఉన్న లేక అవయవాలు లేని ఇతరపదార్థాలతో సంయోగం కలగటం కుదిరేదే, తగినదే అవుతుంది. "వేరువేరుగా ఉన్న రెండు వస్తువులు ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉండటం సంయోగం" అని గదా

**పశ్యతి; యస్తు దేవాదివిషమాకారేణాత్మానమపి విషమాకారం జన్మవినాశాదియుక్తం చ పశ్యతి, స**

రితరేతరకార్యకారణభావానభ్యుపగమేన సమవాయాసంభవాచ్చ విషయవిషయిణోః తయోరితరేతరధర్మాధ్యాసలక్షణ స్సంయోగః; తన్నివర్తనం చ సమ్యగ్దర్శనం *సమం సర్వేష్విత్యాదినోచ్యతే ఇతి; తదేతద్బాలిశభాషితమ్, నిరవయవస్యాపి సంయోగసంభవాత్; యుతసిద్ధయోస్సంబంధస్సంయోగః ఇతి హి తం లక్షయన్తి; స చ నిరవయవయోస్సావయవయోః నిరవయవసావయవయోశ్చ సంభవతి । తన్మతే చ అధ్యాసానుపపత్త్యాదయః ప్రపఞ్చితాః । *సర్వేషు భూతేష్వితి దేవమనుష్యాదిరూపవైషమ్యమ్ వివక్షితమ్ । యథా మృణ్మయహిరణ్మయాదిఘటోపాత్తస్యాపి గఙ్గోదకస్య తత్రతత్ర స్థితిమాత్రమేవ, న పునర్మృణ్మయత్వాదిసిద్ధి; తథాత్మనోపి దేవమనుష్యాది దేహేషు స్థితిమాత్రమేవ; న తు రుమాప్రక్షిప్త కాష్ఠాదిలవణత్వన్యాయేన స్వరూపేణదేవమనుష్యత్వాదివైషమ్యాశ్రయత్వమితి *తిష్ఠన్తమిత్యస్యాభిప్రాయమాహ – దేవాదివిషమాకారాద్వివిక్తమితి । యద్వా *సమమితి వచనాదర్థాక్షిప్తవైషమ్యనివృత్తికథనమిదమ్; *తిష్ఠన్తమితి తు పరత్రాన్వేతవ్యమ్ । అతో హి భాష్యతే – **తత్రతత్ర తత్తద్దేహేన్ద్రియమనాంసి ప్రతీతి** । దేహాత్మాభిమానినో హి దేహనాశాదాత్మనాశం మన్యన్తే? నత్వప్రతీతస్య పరమాత్మనో నాశమ్; తస్మాత్ అవినశ్యన్తమితి ప్రసక్తవినాశప్రతిషేధార్థ పదసమానాధికరణః పరమేశ్వరశబ్దః ప్రక్రాన్తవిషయ ఇతి భావః । సమశబ్దేన న బాహ్యదేవత్వాదివైషమ్యనివృత్తిమాత్రం వివక్షితమ్; అపితు, గవామనేకవర్ణానాం క్షీరస్యత్వేప్యేకవర్ణతా । క్షీరవత్పశ్యతే జ్ఞానం లిఙ్గినస్తు గవాం యథా ॥ (అ.బి.ఉ ) ఇతి శ్రుత్యనుసారేణాత్మనాం స్వరూపేషు మిథో వైషమ్యనివృత్తిరపి । తచ్చ సామ్యం కథంభూతమితి శఙ్కాయాం

సంయోగలక్షణం చెప్పబడుతున్నది! ఆ సంయోగం అవయవరహితాలైన వస్తువులు, అవయవాలతోనున్న వస్తువులు, అనేతేడా లేకుండా ఏ రెండు వస్తువులకైనా సంబంధం ఉండవచ్చుగదా! పైగా, చిదచిత్తులలో ఒకదాని స్వభావం మరొకదానిలో తెచ్చిపెట్టబడటం అనే అధ్యాసం అసలే కుదరదని వెనకనే వివరించబడింది. ఈ విషయం శ్రీభాష్యంలోకూడా స్థాపించబడింది. కనుక, ఇక్కడ భాష్యంలో చూపబడినది ఇక్కడకూడా తగినదే అవుతుంది. (**సమం సర్వేషు భూతేషు**) క్షేత్రక్షేత్రజ్ఞుల సంయోగంచేత వచ్చిన దేవ, మనుష్యాది సమస్తజీవరాశులూ ఆ శరీరాలలోనున్న వైషమ్యాలు (భేదాలు) లేనివాడై ఒకేవిధంగా ఉండేవాడైన ఆత్మనుఅని భావం. మట్టిపాత్రలోనో లేక బంగారపుపాత్రలోనో నింపబడిన గంగాజలం ఆయాపాత్రలలో ఉన్నప్పటికీ మట్టిగానో బంగారంగానో అయిపోనట్లే ఆత్మకూడా దేవశరీరం, మనుష్యశరీరం ఇత్యాది శరీరాల్లో ఉన్నప్పటికీ వాటిభేదాన్ని చూపే లక్షణాలని పొందదు. ఉప్పుమడుల్లో పడవేసిన కర్ర కొన్నాళ్లకి ఉప్పుకర్రగా అయినట్లు, ఆత్మ దేవాదిశరీరాల్లో ఉన్నప్పటికీ వాటి భేదలక్షణాలని పొందదన్నమాట. "**తిష్ఠన్తం**" అనే పదాన్ని "**సర్వేషు భూతేషు సమం తిష్ఠన్తం**" అని మొదటిపదాలతో కలిపి "సమస్తజీవరాశులలోనూ వాటి భేదలక్షణాలు లేకుండా ఒకే విధంగా ఉండేవి" అనే అర్థం చెప్పవలెను. "**పరమేశ్వరం తిష్ఠన్తం**" అన్న తరువాతిపదంతో చేర్చికూడా అర్థం చెప్పవచ్చు. (**పరమేశ్వరం తిష్ఠన్తం**) ఆయా శరీరాల్లో ఆయాశరీరం, ఇంద్రియాలూ, మనస్సు అనేవాటినిగురించి గొప్పవాడైన ఈశ్వరుడుగా ఉండే ఆత్మని. ఈశ్వరుడుకానివాడై, అల్పశక్తిమంతుడైన జీవుడిని పరమేశ్వరుడు అనటం 22వశ్లోకంలో జీవుడిని చెప్పినా, ఇక్కడ పరమేశ్వరుడు అని పరమాత్మని చెప్తున్నట్లుగా చెప్పుకోవచ్చునుగదా! అంటే తరువాత, "నశించిపోయే శరీరాల్లో నశించకుండా ఉండేవాడు" అని చెప్పబడటంచేత ఇక్కడకూడా జీవుడిని చెప్తున్నట్టుగా చెప్పటమే చక్కగా కుదురుతుంది. దేహాత్మాభిమానులు దేహంనశించటంచేత ఆత్మ నశించిపోయినట్లుగా భావిస్తారే తప్ప తమకి తెలియని పరమాత్మ నశించిపోతాడని అనుకోరుగదా! కనుక "దేహం నశించిపోయేటప్పుడు నశించనివాడు" అని తరువాతిదిగా చెప్పటం జీవాత్మే కావాలితప్ప వాడితోబాటు సామ్యంతో చెప్పబడే పరమేశ్వరుడుకూడా 22వ శ్లోకంలో చెప్పబడిన జీవుడే కావాలి. (**సమం యః పశ్యతి**) "దేహాలలోనున్న భిన్నత్వాలు లేనటువంటి వాడుమాత్రమే కాకుండా జ్ఞాతృత్వం (తెలుసుకొనేవాడిగా ఉండటం), జ్ఞానస్వరూపత్వం (జ్ఞానమే స్వరూపంగా గలవాడుగా ఉండటం) మొదలైన స్వభావాలచేత ఒకేవిధంగాఉండేవాడుగా కూడా ఉన్నవాడుగా ఎవరు తెలుసుకుంటాడో అని భావం. "**ఏతద్యో వేత్తి**" (13.1) "**జ్ఞానం జ్ఞేయమ్**" (13.17) మొదలైన స్థలాల్లో ఆత్మలన్నీ

*నిత్యమేవ సంసరతీత్యభిప్రాయః ॥ 27 ॥*

**28. సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్ ।**
**న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్ ॥ 28.**

ఏతద్యో వేత్తి (1) ఇతి ప్రక్రమానుసారేణాహ - జ్ఞాతృత్వేన సమానాకారమితి । జ్ఞానత్వాదేరప్యుపలక్షణమేతత్ । *యేన సర్వమిదం తతమ్ (18.43) ఇత్యాదినా ప్రపఞ్చితానవినాశిత్వహేతూన్ స్మారయతి- **వినాశానర్హస్వభావేనే**తి। *యః పశ్యతి స పశ్యతీత్యనయోరనతిశయితార్థతయా నైరర్థక్యమ్, ద్దేశ్యోపాదేయభఙ్గశ్చేత్యత్రాహ- **న ఆత్మానం యథావదవస్థిత** మితి । ఇతరే తు పీతశఙ్ఖాదిదర్శివద్విపరీతదర్శితయా పశ్యన్తోపి న పశ్యన్తీతి భావః । *స పశ్యతీతి ప్రశంసయాऽత్ర పరమపురుషార్థాలాభాదినిబన్ధనా వ్యతిరేకనిన్దా చ ఫలితేత్యభిప్రాయేణాహ - యస్త్వితి ॥ 27 ॥

తా॥ ఉక్తముపపాదయతి-*సమం పశ్యన్నితిశ్లోకేన । హీతి హేతౌ । ప్రస్తుతం సమదర్శనం హ్యత్ర ఫలద్వారా

జ్ఞాతృత్వం, జ్ఞానత్వం మొదలైన గుణాలు గలవాళ్ళు అని చెప్పబడింది గదా! ఇక్కడ "**గవామనేకవర్ణానాం క్షీరస్య త్వేకవర్ణతా। క్షీరవత్ పశ్యతే జ్ఞానం లిఙ్గిన స్తు గవామ్ యథా॥**" (అమృతబిందూపనిషత్) (ఎన్నో రంగులలోనున్న ఆవుల పాలు ఒకే రంగులోఉంటాయి. అలాగే ఎన్నోరకాలైన శరీరాల్లోనున్న జ్ఞానమయమైన ఆత్మని జ్ఞాని ఒక్కరకంగానే చూస్తాడు) అన్న వేదవాక్యం అనుసంధింపదగినది. (**వినశ్యత్సు అవినశ్యన్తం యః పశ్యతి**) నశించిపోయే శరీరాల్లో, నశించడానికి అవకాశంలేని స్వభావంగలవాడవటంచేత నాశంలేనివాడుగాఎవడు కనబడుతున్నాడో, "**యేన సర్వమిదం తతమ్**" (2.17) మొదలైన స్థలాల్లో వివరించబడినట్లుగా నశించటానికి అవకాశమేలేని జీవాత్మను ఎవడుచూస్తున్నాడో అని భావం. "**సమం యః పశ్యతి**" అన్నందువల్ల క్షేత్రక్షేత్రజ్ఞ తత్త్వాలని క్రమంగా భేదం ఉన్నట్లుగానూ, ఒకేవిధంగా ఉన్నట్లుగానూ "**పరమేశ్వరం యః పశ్యతి**" అన్నదానిచేత క్రమంగా, నియమింపబడేదిగానూ, నియమించేదిగానూ, "**అవినశ్యత్వం యః పశ్యతి**" అన్నమాటతో క్రమంగా నశించేదిగానూ, నాశంలేనిదిగానూ బాగుగా తెలుసుకొనవలెను అని వివేకప్రకారం చెప్పబడింది. (**యః పశ్యతి స పశ్యతి**) ఎవడు చూస్తున్నాడో, వాడే చూస్తున్నాడు అని అర్థం వస్తోంది. "ఇందులో మొదటిభాగానికీ, తరువాతి భాగానికీ అర్థైక్యంలేనందున అర్థంలేని వాక్యంలా అనిపిస్తున్నది. "**ఎవడు చూచుచున్నాడో**" అని ఒకదాన్ని ఎత్తుకొని దానిగురించి మరొకదానిని విధించవలసివచ్చినప్పుడు "**అతడు చూస్తున్నాడు**" అని ఎత్తుకున్నదాన్నే విధించటం కుదరదు" అనే సందేహాలు ఇక్కడ వస్తున్నాయి. వీటిని తొలగించటానికే ప్రకరణాన్ననుసరించి "ఎవడు ఈ విధంగా ఆత్మని ప్రకృతినుండి వివేకముతో తెలుసుకుంటున్నాడో, అతడే ఆత్మను యథాతథంగా తెలిసికొంటున్నాడు" అనే అర్థంచెప్పుకోవాలి. ఈ విధంగా యథాతథంగా తెలుసుకొనకుండా కంటికి కామెరలదోషం ఉంటే తెల్లని శంఖం పచ్చగా ఉందని చెప్పేవాడిలాగ, ఆత్మని అచిత్తుగానే తెలుసుకొనే వారు చూసినా, చూడనివాళ్ళ కిందకే లెక్కకి వస్తారు అని భావం. అన్ని వాక్యాలూ ఏకార్థాన్ని కలిగినవే అనే న్యాయంచేత "స పశ్యతి" అన్నదానికి అతడే చూస్తాడు" అని అర్థాన్ని గ్రహించాలి. ఈ విధంగా, ఈ అధికారిని చెప్పటంచేత "ఆత్మని అచిత్తులాగ వేరైనదిగానూ భావించి, నశించేదిగానూ, ఎవడైతే చూస్తాడో, అలాంటివాడు, ఎప్పటికీ సంసారంఅనే సుడిలో చిక్కుపడి అందులోనే తిరుగుతూంటాడు" అని విపరీతలక్షణములుగల అధికారిని గురించిన నష్టంకూడా తాత్పర్యార్థంగా తేటతెల్లమౌతున్నది. 27

28. ప్రతిపదార్థం:- ***సర్వత్ర*** = (దేవాది)సమస్తశరీరాల్లోనూ, ***సమవస్థితం ఈశ్వరం*** = (ఆయా శరీరాలకి) స్వామిగాను, ఆధారంగానూ,నియమించేవాడుగానూ,ఉండే ఆత్మను, ***సమం పశ్యన్*** = (వెనక చెప్పినట్లు) ఒకేవిధంగా ఉన్నవాడినిగా చూచువాడు, ***ఆత్మనా*** = తనమనసుతో ***ఆత్మానం*** = తనను ***న హినస్తి హి*** = నశించకుండా రక్షిస్తున్నాడుగదా! ***తతః*** = ఈ సమదర్శనముచేత ***పరాం గతిం*** = మంచిదైన ప్రాప్యమైన తన ఆత్మను ***యాతి హి*** =పొందుచున్నాడుగదా!

***భా॥ సర్వత్ర–దేవాదిశరీరేషు తత్తచ్ఛేషిత్వేనాధారతయా నియన్తృతయా చ స్థితమీశ్వరం–ఆత్మానం దేవాదివిషమాకారవియుక్తం జ్ఞానైకాకారతయా సమం పశ్యన్ ఆత్మనా–మనసా, స్వం–ఆత్మానం, న హినస్తి–రక్షతి, సంసారాన్మోచయతి; తతః – తస్మాత్ జ్ఞాతృతయా సర్వత్ర సమానాకారదర్శనాత్, పరాం గతిం యాతి; గమ్యత ఇతి గతిః, పరం గన్తవ్యం యథావదవస్థితమాత్మానం ప్రాప్నోతి;***

స్తూయతే। *సర్వత్రావస్థితో దేహే(32) ఇతి వక్ష్యమాణావేక్షణేన సర్వత్రేతి శబ్దస్య వివక్షితమాహ– **దేవాదిశరీరేష్వితి**। భర్తా భోక్తా మహేశ్వరః(22) ఇతి పూర్వోక్తానురోధేన సమవస్థితమిత్యత్రోపసర్గసామర్థ్యలబ్ధస్థితివైశేష్యం వ్యనక్తి– **తత్తచ్ఛేషిత్వేనే**త్యాదినా। అత ఏవ హి *స్థితమిత్యేతావద్విభజ్య నిర్దిష్టమ్। ఈశ్వరశబ్దేనాపి శేషిత్వనియన్తృత్వే సిద్ధే। అత్రాపీశ్వరశబ్దః పూర్వోక్తన్యా(యాత్పరి)యేనావచ్ఛిన్నవిషయోనుసన్ధేయః। దేహాత్మాభిమానప్రసక్త దేవాదివైషమ్యప్రతిషేధార్థోత్ర సమశబ్ద ఇత్యభిప్రాయేణాహ – **దేవాదివిషమాకారవియుక్త**మితి। *క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ (26) యదా భూతపృథగ్భావమ్(30) ఇతి పూర్వాపరపరామర్శాద్దేహసంబంధసిద్ధవైషమ్యనివృత్తిర్వివక్షితేతి భావః। తృతీయాన్త ఆత్మశబ్దోత్ర కరణవిభక్త్యన్తత్వా దౌచిత్యాచ్చ మనోవిషయః; ద్వితీయాన్తస్తు హిసాకర్మత్వసామర్థ్యాత్సంసార్యాత్మవిషయ ఇతి జ్ఞాపయతి – మనసా స్వాత్మాన మితి। సమదర్శి(త్వాత్)నో హింసకత్వం నాస్తీత్యత్ర అవిహితప్రతిషిద్ధ(వర్గ)కర్తృవత్సమదర్శ(న)కస్యాబాధకత్వమాత్రముక్తం

28. వెనుకటి శ్లోకంలో చెప్పిన సమదర్శనానికి ఆత్మప్రాప్తే ప్రయోజనంగా అభిస్తుంది అని కీర్తించటం ద్వారా వెనకటి శ్లోకాన్ని వివరిస్తున్నాడు. "**హి**" అనేపదం వెనకటి శ్లోకంలో చెప్పిన అర్థానికి కారణాన్ని చూపిస్తున్నది ఈ శ్లోకం అని తెలుపుతున్నది. (**సర్వత్ర**) "**సర్వత్రావస్థితో దేహే తథాత్మా**" అని 32వ శ్లోకంలో చెప్పబడబోతున్నది గనుక "దేవమనుష్యాది సమస్తశరీరాల్లోనూ" అని ఇక్కడ ఈ పదానికి అర్థం చెప్పటమే స్వరసమైనది. (**సమవస్థితమ్**) "**భర్తా భోక్తా మహేశ్వరః**" అని వెనక చెప్పినట్లుగా ఆయా శరీరాలకి స్వామిగానూ, ఆధారంగానూ, నియన్తగానూ ఉన్నవాడు అని "**సమ్**" అనే ఉపసర్గవల్ల స్పష్టమవుతున్నది. (**ఈశ్వరం**) ఈ శబ్దంచేతనూ దేహానికి స్వామిగానూ, నియన్తగానూ ఉన్నవాడు అని తెలుస్తున్నది. ముందరి శ్లోకాల్లోని మహేశ్వర, పరమేశ్వర శబ్దాలవలెనే ఈ ఈశ్వరశబ్దంకూడా తనదేహం మొదలైనవాటిని నియమించే జీవుడు అనే అర్థం వస్తున్నది. (**సమం పశ్యన్**) దేహాత్మాభిమానంవల్ల ఆత్మకి కనబడే దేవ,మనుష్యాది భేదాలు లేనివాడై, జ్ఞానాన్నే స్వభావంగాగలవాడవటంచేత అన్నిశరీరాల్లోనూ ఒకేవిధంగా ఉన్నవాడుగానే కనబడుతాడు. "**క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్**" (26), "**యథా భూతపృథగ్భావం** (30) అని ఈ ప్రకరణంలో ముందువెనకలు దేహసంబంధంచేత సిద్ధిస్తున్నట్లుగా చెప్పబడిన భేదాలు లేనివాడై, స్వరూపంలో జ్ఞానాన్నే రూపంగాగలవాడుగా తన ఆత్మని చూచేవాడు అని భావం. అలాంటివాడికి కలిగే ఫలం తరువాతిభాగంలో చెప్తున్నాడు – (**ఆత్మనాఆత్మానం న హినస్తి**) మనస్సుచేత తన ఆత్మని హింసించని (బాధించని)వాడవుతున్నాడు. అంటే – ఆత్మని సంసారంలోంచి విడిపించి రక్షిస్తున్నాడు అని భావం. "**ఆత్మనా**" అని తృతీయావిభక్తిలో చెప్పబడటంచేత ఇది కరణమైన మనస్సుని చెప్పటం ఉచితం. "**ఆత్మానం**" అని ద్వితీయావిభక్తిలో చెప్పబడిన ఆత్మని హింసించనివాడౌతున్నాడు అనటంచేత ఇది సంసారియైన తన ఆత్మని చెప్పటం ఉచితం. లోకంలో శాస్త్రంచేత విధించబడటంగాని నిషేధించబడటంగాని లేకుండా ఉన్న కార్యాలని చేసేవాడున్నూ, ఆత్మకి హింసని (ఆత్మని బాధించటం లేదు)చెయ్యటం లేదు. అంటే చెడు చెయ్యటం లేదు. ఇక్కడ ఇటువంటివాడికంటే గొప్ప సమదర్శకుడికి ఫలంగా చెప్పటంచేత "న హినస్తి" అన్నది చెడుచెయ్యకపోవటం కంటే గొప్పదైన ఒక అర్థాన్ని చెప్పాలి. ఆత్మ నిత్యంగనుకనూ, విషమదర్శికూడా దానికి ప్రత్యక్షంగా బాధించటం కుదరదు. కనుక, ఇక్కడ సమదర్శి ఆ సమదర్శనంచేత తాను కోరుకొనే ఆత్మరక్షణని చేస్తున్నాడు అనే అర్థం చెప్పుకోవాలి. ప్రకరణాన్నిబట్టికూడా, నాలుగోపాదంప్రకారం చూచినప్పుడు ఇక్కడ చెప్పబడే రక్షణం సంసారం లోంచి విడిపడటమే అవుతుందని తెలుస్తున్నది. (**తతో యాతి పరాం గతిం**) "**సమం పశ్యన్**" అని చెప్పబడిన సమదర్శనముచేతనే పరమప్రాప్యమైన శుద్ధాత్మస్వరూపాన్ని పొందుతున్నాడు. ముందరి పాదంలో చెప్పినట్లు

*దేవాద్యాకారయుక్తతయా సర్వత్ర విషమ(ఆకార(మాత్మానం పవ్యన్ ఆత్మానం హినస్తి-భవజలధిమధ్యే ప్రక్షిపతి ॥ 28 ॥*

*ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।*
*యః పశ్యతి తథాత్మానమకర్తారం స పశ్యతి ॥* 29

స్యాత్; తచ్చానర్థకమ్; అపిచ విషమదర్శినోపి ఆత్మా నిత్యత్వాత్ న హింసార్హః; అతోऽత్ర ऽ*న హినస్తీత్యనేన కిమపి సమదర్శనసాధ్యం పురుషేష్టమభిప్రేతమిత్యాహ - రక్షతీతి । ప్రకరణతో వాక్యశేషాచ్చ రక్షాం విశినష్టి - సంసారాదితి । తతశ్శబ్దోऽత్ర న వాక్యార్థాదిపరామర్శో, అనిష్టనివృత్తేరపి స్వయంఫలత్వేనేష్టప్రాప్తిహేతుత్వ నిర్దేశానౌచిత్యాత్; అత ఉభయకారణం సమదర్శనమేవ పరామృశ్యత ఇత్యాహ-**తస్మాదిత్యాదినా** ।* పరాం గతిమితి ప్రాప్యవిశేషస్య వివక్షితత్వాద్భావార్థమాత్ర పరత్వే తదసిద్ధేః తదుచితాం వ్యుత్పత్తిమాహ- **గమ్యత ఇతీతి** । తదేవ విశినష్టి- **యథావదితి** । ప్రకరణం హీదం జీవవిషయం సమర్థితమ్; పరగతిశబ్దశ్చ అవ్యక్తోక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్ (గీ.8.21) ఇత్యాదిషు జీవేపి ప్రయుక్తచర ఇతి భావః । ఆత్మని వైషమ్యదర్శీ తు స్వాత్మానం హినస్తీతి, విశేషనిషేధశ్శేషాభ్యనుజ్ఞానార్థః ఇతి న్యాయేన సిద్ధమిత్యాహ-**దేవాద్యాకారేతి**। నిత్యస్యాత్మస్వరూపస్యాచ్ఛేద్యత్వాదిస్వభావతయా *కం ఘాతయతి హన్తి కమ్(2.21) ఇతి ప్రాగుక్తస్య కా(సా)ऽసౌ హింసేత్యత్రాహ- **భవజలధీతి** । అనేనాపి శ్లోకేన ప్రకృతిపురుషయోస్స్వాకారానుదర్శనద్వారా సంసారహేతుత్వమోక్షహేతుత్వాభ్యామపి వివేక ఉక్తో భవతీత్యభిప్రాయః ॥ 28 ॥

అనిష్టమైన సంసారంనుండి విడుదలపొందడంతోబాటు ఇష్టమైన ఆత్మనికూడా పొందుతున్నాడని భావం. "**తతః**"అనే పదం వెనక చెప్పినదానిని కారణంగా చూపుతున్నది. ముందరిపాదంలో చెప్పిన అనిష్టనివృత్తికూడా ఫలంగా ఉండటంచేత దానిని ఇష్టప్రాప్తికి కారణంగా చూపటం ఉచితంకాదు. కనుక అనిష్టనివృత్తికి కారణంగా చెప్పబడిన సమదర్శనమే ఈ పదంచేత ఇష్టప్రాప్తికికూడా కారణంగా చూపబడుతున్నదని గ్రహించాలి. "**పరాం గతిం**" అని ఈజీవుడికి గొప్పప్రాప్యమైన ఇష్టప్రాప్తిని చెప్పవలసిన ప్రకరణంకావటంచేత గొప్పదైన గమనాన్ని పొందు తున్నాడని అర్థంచెప్పుకొనటం స్వరసమైనది కాదు. కనుక "**గమ్యతే ఇతి గతిః**"అనే వ్యుత్పత్తిచేత ఉత్కృష్టప్రాప్యం అయిన తన శుద్ధాత్మని పొందుతున్నాడనే అర్థంచెప్పుకోవాలి. అందుచేతనే శ్లోకం ఉత్తరభాగంచేత ప్రకృతిసంబంధం తొలగిపోయి అంటే సూక్ష్మశరీరంకూడా తొలగిపోయి తన శుద్ధాత్మస్వరూపాన్ని అనుభవించటం అనే కైవల్యమోక్షాన్ని పొందుతున్నాడు అన్నమాట. ఈ ప్రకరణం జీవవిషయంగనుకనూ, "**అవ్యక్తోక్షర ఇత్యుక్త స్తమాహుః పరమాం గతిమ్**" (8.21) అని జీవుడిని పరమప్రాప్యమైనవాడని వెనకనే చెప్పటంచేత, ఇక్కడ పరగతిశబ్దంతో తనని చెప్పుతున్నట్లుగా గ్రహించటమే ఉచితం. "**నహినస్తి**" అని ఇక్కడ సమదర్శికి ఫలాన్ని చెప్పటం "**విశేషనిషేధః శేషాభ్యనుజ్ఞానార్థః**" (ఒకదానిని నిషేధించటం మరొకదానిని అనుమతించటాన్ని తెలుపుతున్నది) అనే న్యాయంచేత "ఆత్మని దేవాదిభేదాలుగలదిగా అన్ని చోట్లనూ చూచేవాడు ఆత్మని నాశనం చేస్తున్నాడు. అంటే సంసారసముద్రంలో ముంచటంద్వారా ఆత్మస్వరూపనాశాన్ని కలిగిస్తున్నాడు" అనేవిషయాన్నికూడాచెప్పుతున్నది. "**కం ఘాతయతి హన్తి కం**" (2.21) అని వెనకచెప్పినట్లు నిత్యమైన ఆత్మస్వరూపానికి నాశంలేదుగనుక సంసారంలో మునిగి పోవటమే ఇక్కడ నాశంగా చెప్తున్నట్లు గ్రహించాలి. ఈ శ్లోకంలో "ప్రకృతిని తెలుసుకొనటం సంసారహేతువు అవుతున్నది అనిన్నీ, ఆత్మని తెలుసుకొనటం మోక్షహేతువవుతున్నది అనిన్నీ, ప్రకృతిపురుషవివేకం తెలుపబడిందనిన్నీ గమనించదగును. 28.

29. ప్రతిపదార్థం:-***సర్వశః కర్మాణి***= అన్ని కర్మలను, ***ప్రకృత్యా ఏవ క్రియమాణాని***= ప్రకృతికార్యమైన శరీరమువల్లనే చేయబడేవి అనిన్నీ, ***తథా***= అదే విధంగా ***ఆత్మానం***= ఆత్మను, ***అకర్తారం చ***= ఆ కర్మలను చేసేవాడు అనిన్నీ, ***యః పశ్యతి***= ఎవడు చూస్తాడో ***సః పశ్యతి*** = అతడే (ఆత్మను యథావస్థితంగా(ఉన్నదానిని ఉన్నట్లుగా) చూస్తాడు.

*భా॥ సర్వాణి కర్మాణి కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే (20) ఇతి పూర్వోక్తరీత్యా ప్రకృత్యా క్రియమాణానీతి యః పశ్యతి, తథా ఆత్మానం జ్ఞానాకారమకర్తారం చ యః పశ్యతి, తస్య ప్రకృతిసంయోగస్తదధిష్ఠానం తజ్జన్యసుఖదుఃఖానుభవశ్చ కర్మరూపాజ్ఞానకృతానీతి చ యః పశ్యతి, స ఆత్మానం యథావదవస్థితం పశ్యతి ॥ 29 ॥*

**యదా భూతపృథగ్భావమేకస్థమనుపశ్యతి ।**
**తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥ 30**

తా॥ అథ సాక్షాత్క్రియాశ్రయత్వ, తదభావాది వైధర్మ్యముచ్యతే- *ప్రకృత్యైవేతి శ్లోకద్వయేన। అత్ర కర్మాణ్యాకుఞ్చన-ప్రసారణాదీని। ప్రకృత్యా క్రియమాణానాం కర్మణాం స్వరూపదర్శనమాత్రం విద్వదవిద్వత్సాధారణమ్; విదుషస్తు ప్రకృత్యా క్రియమాణత్వదర్శనం విశేష ఇత్యుపాదేయాంశవిశదీకరణాయ **క్రియమాణానీతీ**తి ఇతికరణమ్। అకర్తృత్వమాత్మశబ్దా-భిప్రేతేన శుద్ధాకారేణ స్థాపయతి-**జ్ఞానాకారమి**తి। *జ్ఞాతాకారమితి వా పాఠః। కథం తర్హి శాస్త్రవశ్యత్వ తత్ఫలభోక్తృత్వాదిక మిత్యత్రాహ- **తస్యే**తి సర్వస్యాస్య చక్రవత్పరివర్తమానోపాధిప్రవాహనిబన్ధనత్వాత్ న కశ్చిద్దోష ఇతి భావః ॥ 29 ॥

29. ఈ శ్లోకంలోనూ తరువాతి శ్లోకంలోనూ క్రియలకి స్థానమైయున్నది ప్రకృతి అనిన్నీ, వాటికి స్థానంకానిది ఆత్మ అనిన్నీ, రెండుతత్త్వాల గురించిన వివేకం వివరించబడుతున్నది. (**సర్వశః కర్మాణి**) కాలు, చెయ్యి, మొదలైనవాటిని చాచటం, ముడవటం మొదలైన అన్ని క్రియలూ, (**ప్రకృత్యైవ క్రియమాణాని యః పశ్యతి**) "**కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే**" అని 20వ శ్లోకంలో చెప్పినప్రకారమే ప్రకృతితాలూకు కార్యవస్తువైన శరీరంచేత చెయ్యబడేవి అని ఎవడు చూస్తున్నాడో. సంసారులు, జ్ఞానులు అనే ఇద్దరే శరీరం ఈ క్రియలని చేస్తున్నదని చూస్తున్నారు. జ్ఞాని శరీరమే ఈక్రియలకి స్థానమైనది, అంతేకాని ఆత్మకాదు అనే విషయాన్ని తెలుసుకుంటున్నాడని గమనించతగినది. దీన్ని వివరిస్తున్నారు (**తథా ఆత్మానం అకర్తారం చ యః పశ్యతి**) ఆ విధంగా జ్ఞానమే స్వరూపమైన ఆత్మ ఈ క్రియలకు స్థానమైనది కాదు అని ఎవడు చూస్తున్నాడో- "**జ్ఞానాకారం**" అని భాష్యంలో వివరించబడింది "శుద్ధాత్మస్వరూపానికే అకర్తృత్వమనే ఈ విశిష్టత." అని చూపుతున్నది. "**జ్ఞాతాకారం**" అనేపాఠం ఉన్నట్టుగా తాత్పర్యచంద్రిక చెప్తున్నది. ఆ పాఠంలో ఇదివరకే జ్ఞానమే స్వరూపంగా, జ్ఞాతగానూ తెలియబడిన ఆత్మస్వరూపానికే ఈ గొప్పతనమని చెప్తున్నది. ఈ విధంగా ఆత్మ అకర్తగానున్నట్లైతే మనుష్యుడు శాస్త్రవిధినిషేధాలకి వశపడి నడుచుకొనటం, ఆ విధంగా వ్యవహరించినందువల్ల సుఖదుఃఖాలని అనుభవించటం ఎలా జరుగుతుంది అంటే, ఆత్మకి శరీరంతో కలిసిఉండటం, దానిని నిలబెట్టటం, దానివల్ల కలిగే సుఖదుఃఖాల అనుభవం కర్మకారణంగా వచ్చినవే అని గమనించవలెను. "**అవిద్యాకర్మసంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే । యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వదా**"(వి.పు. 6.7.61) (విద్య అనబడే జ్ఞానంకంటె వేరైన(యాగాది) కర్మం (ఈశ్వర, జీవులనే రెండుశక్తులకి మీదనున్న) మూడవశక్తిగా గ్రహించబడుతున్నది. ఆ కర్మచేత జీవుడనే శక్తి చుట్టబడి యున్నది.) అని శ్రీపరాశరమహర్షి చెప్పినది ఇక్కడ అనుసంధేయం. (**స పశ్యతి**) ఈవిధంగా శరీరమే క్రియలకి స్థానం అనీ, ఆత్మ అటువంటిది కాదు అనిన్నీ శరీరాత్మల కలయిక శరీరాన్ని ఆత్మ నిలబెట్టి ఉంచటం, దానిచేతనే సుఖదుఃఖాలు కలగటమనేది కర్మచేత తిరిగితిరిగి వచ్చేవి అనిన్నీ ఎవడు గమనిస్తున్నాడో అతడే సహజమైన స్థితిలోనున్న ఆత్మని చూస్తాడు. ఈవిధంగా ఈ శ్లోకంచేత క్రియలకి ప్రత్యక్షంగా స్థానమై ఉన్నది శరీరమనీ, ఆత్మ అటువంటి స్థానం కాదనీ ప్రకృత్యాత్మవివేకం వివరించబడింది. 29

30. ప్రతిపదార్థం: **భూతపృథగ్భావం** = ప్రకృతి, పురుషులు ఒకరితోమరొకరు కలసియుండే దేవాది జీవులలో (దేవత్వము, మనుష్యత్వము, పొట్టితనము, పొడుగుతనము మొదలైన) భేదాలని **ఏకస్థం** = (ప్రకృతి అనే) ఒకే తత్త్వంలో ఉన్నదని **యదా అనుపశ్యతి** = ఎప్పుడు గమనిస్తాడో **తతః ఏవ** = ఆ ప్రకృతిలోంచే, **విస్తారం చ** = (పిల్లవాడు, మనుమడు మొదలైన భేదాల) విస్తారాన్ని(ఎప్పుడు చూస్తాడో), **తదా** = అప్పుడు, **బ్రహ్మ** = సహజమైన స్వరూపంగల తన ఆత్మను **సంపద్యతే** =పొందుతున్నాడు.

***భా॥ ప్రకృతిపురుషతత్త్వద్వయాత్మకేషు దేవాదిషు సర్వేషు భూతేషు సత్సు తేషాం దేవత్వ మనుష్యత్వహ్రస్వత్వదీర్ఘత్వాది పృథగ్భావం ఏకస్థం- ఏకతత్త్వస్థం, ప్రకృతిస్థం యదా పశ్యతి, నాత్మస్థమ్, తత ఏవ- ప్రకృతిత ఏవోత్తరోత్తరపుత్రపౌత్రాదిభేదవిస్తారం చ యదా పశ్యతి, తదైవ బ్రహ్మ సంపద్యతే-***

తా॥ అథ పరిణామిత్వ అపరిణామిత్వ లక్షణం వైషమ్యముచ్యతే - *యదేతిశ్లోకేన । (ఏకశబ్దేనాన్యతరస్య నిర్ధారణార్థం) భూతశబ్దోఽత్ర తిలతైలవన్మిథశ్లిష్టచిదచిత్సముదాయపర ఇత్యభిప్రాయేణాహ - **ప్రకృతిపురుషేతి** । పృథగ్భావశబ్దోఽత్ర జాతిరూపం గుణాదిరూపం చ భేదమవిశేషాత్సంగృహ్ణాతి। స చ సర్వోప్యవస్థాన్తరాపత్తిరూపతయా నిర్వికా(రాత్పురుషా)రస్వరూపాద్భేదః, తదాహ- **దేవత్వమనుష్యత్వహ్రస్వత్వదీర్ఘత్వాదిపృథగ్భావమితి**। ఏకశబ్దోఽత్ర

30. ఈ శ్లోకంలో ప్రకృతి అనేది పరిణమించేది అనిన్నీ, పురుషుడు పరిణామం లేనివాడు అనిన్నీ తేడాలు తెలుపబడుతున్నాయి. (**భూతపృథగ్భావం**) ప్రకృతిపురుషతత్త్వాలు నూనె,నువ్వులు ఎలాగైతే నువ్వులగింజలో ఉంటాయో అలాగే ఒకదానితో ఒకటి పెనవేసుకొనిపోయిఉండే దేవ,మనుష్యాది సమస్తజీవరాశులలోనూ కనబడే దేవత్వ,మనుష్యత్వ, హ్రస్వత్వ, దీర్ఘత్వాది భేదాలుకూడా. తరువాతి '**ఏక**'శబ్దంచేత ప్రకరణంలోని ప్రకృతిపురుషులలో ఒకదాన్ని ఎత్తుకొనటంచేత ఇక్కడ 'భూత'శబ్దం ప్రకృతిపురుషులచేర్తియైన జీవరాసులని చెప్పుతున్నట్టుగా గ్రహించటం ఉచితం. "**పృథగ్భావం**" అనే పదంచేత ఆ జీవరాసులలోని దేవ,మనుష్యాది జాతిభేదాలున్నూ, హ్రస్వత్వ,దీర్ఘత్వాది గుణభేదాలున్నూ అనేతేడా లేకుండా ఎత్తుకొనబడ్డాయని చెప్పుకోవటమే సరియైనది. ఈ భేదాలన్నీ ప్రకృతియొక్క అనేకములైన పరిణామదశలే కనుక పరిణామంలేని పురుషుడికంటే ప్రకృతికి ఉన్న భేదం ఈ పదంచేత తెలుపబడుతున్నది. (**ఏకస్థం యదా అనుపశ్యతి**) ఈ రెండుతత్త్వాల్లో ఒకటైన ప్రకృతిలో ఉన్నట్టుగా ఎప్పుడుచూస్తాడో(తెలుసుకుంటాడో). ఈ ప్రకరణంలోనున్న ప్రకృతిపురుషులలో ఒకటే ఇక్కడ ఏకశబ్దంచేత ఎత్తుకొనబడాలి, "**సమం పశ్యన్**" (28) అని ఈ ప్రకరణంలోనూ, "**పణ్డితాః సమదర్శినః**"(5.18)అని ప్రకరణాన్తరంలోనూ ఆత్మ అనేది (స్వరూప)భేదంలేనిది అని నిరూపించబడింది గనుక, వాటితో విరోధించకుండా ఉండటానికి ఇక్కడ భేదంగలదిగా చెప్పబడే తత్త్వం ప్రకృతేతప్ప ఆత్మకాదని నిర్ణయించబడుతోంది, "**ఏకస్థం**" అనే పదానికి "సన్మాత్రమైన ఒక బ్రహ్మంలో అన్ని భేదాలూ, అన్ని పరిణామాలు ఉన్నాయి" అని వ్యాఖ్యానించిన యాదవప్రకాశాదిపక్షాల వాదనలు ప్రమాణవిరుద్ధమైనవి అని వెనుకనే నిరసించబడినందున ఇక్కడ చెప్పినదే సరైన అర్థం అవుతుంది. (**తతః ఏవ చ విస్తారం**) ఆ ప్రకృతిలోనుంచే ముమ్ముందు పుత్రుడు, మనుమడు మొదలైన భేదాలు విస్తరిస్తాయని ఎప్పుడు తెలుసుకుంటాడో. "**యదా అనుపశ్యతి**' అనేదాన్నీ ఇక్కడకూడా కలుపుకొనాలి. "**ఆత్మా వై పుత్రనామాసి**" (యజు.మన్త్రప్రశ్నం.2.12) మొదలైన వేదవాక్యాల్లో తానే పుత్రుడు మొదలైనవారుగా పరిణమిస్తున్నట్టు చెప్పటంకూడా "**అంగాదంగాత్ సంభవసి**"(యజు. మన్త్రప్రశ్నం) (నా ఒక్కొక్క అవయవంలోనుంచీ పుట్టుతున్నావు)అని ఆమంత్రంలో చెప్పబడినట్లు ప్రకృత్యంశపరిణామమేనని వివరించబడు తున్నదిగదా!. ఈ వేదవాక్యానన్ననుసరించే "**తత ఏవ**" అన్నదానికి "ప్రకృతినుండే" అనిన్నీ "**విస్తారం**" అన్నదానికి "కుమారుడు, మనుమడు మొదలైన భేదాల విస్తరణ" అనిన్నీ అర్థం చెప్పబడింది. ఏవకారంచేత పరిణామాన్నీ, తరువాత కుమారుడూ, మనుమడూ మొదలైన పరిణామాలనీ పొందేటప్పుడు, భోక్తయైన పురుషుడు సుఖదుఃఖా- నుభవం కోసం ఆ ప్రకృతితో పెనవేసుకుపోతున్నాడే తప్ప సుఖదుఃఖానుభవస్థానమైన ప్రకృతిలోని వికారాలని పొందటంలేదు" అని తెలుపబడుతున్నది. (**తదా బ్రహ్మ సంపద్యతే**) అప్పుడే దేహబంధంలేనిదై జ్ఞానమే స్వరూపంగా గల ఆత్మను పొందుతున్నాడు. "**బ్రహ్మ సంపద్యతే**" అని ఇక్కడ చెప్పటానికి "పరమాత్మగా అగుచున్నాడు" అని అర్థంచెప్పటం ప్రమాణవిరుద్ధంగనుక, బ్రహ్మశబ్దం పరమాత్మనిచెప్పటం కుదరదు. ఆ పదం జీవాత్మనే చెప్పుతున్నదని చెప్పేటప్పుడు, జీవాత్మగాఉండటమే పురుషుడికి నిత్యంగనుక, "అప్పుడు జీవాత్మ అవుతున్నాడు" అన్నదీ కుదరదు. కనుక, బ్రహ్మశబ్దం పరమాత్మని చెప్పేటప్పుడు "**పరమం సామ్య ముపైతి**"(ముం.3.1.3), "**మమ సాధర్మ్యమాగతాః**" (14.2) అని ప్రమాణాల్లో చెప్పినట్లుగా బ్రహ్మంతో ఉత్కృష్టమైన సామ్యాన్ని పొందుతున్నాడు అనే అర్థం చెప్పుకొనాలి.

అనవచ్ఛిన్నం జ్ఞానైకాకారమాత్మానం ప్రాప్నోతీత్యర్థః ॥ 30

అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాఽయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌన్తేయ న కరోతి న లిప్యతే ॥ 31

భా॥ అయం పరమాత్మా దేహాన్నిష్కృష్య స్వస్వభావేన నిరూపితః, శరీరస్థోఽపి అనాదిత్వాత్-అనారభ్యత్వాత్ అవ్యయః-వ్యయరహితః, నిర్గుణత్వాత్-సత్త్వాదిగుణరహితత్వాత్, న కరోతి, న

ప్రకృతయోరన్యతరనిర్ధారణార్థ ఇత్యాహ - **ఏకతత్త్వస్థ**మితి । కిం తదేకమిత్యత్రాహ -**ప్రకృతిస్థ**మితి । 30॥

31.తా.చం॥ ఆత్మనో నిత్యత్వాకర్తృత్వాపరిణామిత్వాదిభిరుక్తం వైధర్మ్యం సహేతుకం స్థిరీకరోతి- *అనాదిత్వాదితి శ్లోకేన। ఆపేక్షికపరమాత్మత్వవిషయేణ అయం పరమాత్మేత్యనేనాభిప్రేతమాహ- **దేహాన్నిష్కృష్యే**త్యాదినా। జ్ఞానసఙ్కోచరూపవ్యయస్య దేహాదిప్రేరణరూపకర్తృత్వస్య చ ప్రత్యక్షాదిసిద్ధత్వాత్కథ మవ్యయత్వాదిరిత్యత్రాహ- **స్వస్వభావేన నిరూపిత** ఇతి। అనాదిత్వాదిత్యవ్యయహేతోరుత్పత్తిరాహిత్యం వివక్షితమిత్యాహ-**అనారభ్యత్వా**దితి। ఆరభ్యమాణమేవ హి వ్యేతీతి దృష్టమితి భావః। *నిర్గుణత్వాదితి సామాన్యేన జ్ఞానాదిగుణనిషేధపరిహారాయాహ-**సత్త్వాదిగుణరహితత్వా**దితి। ఏవం హేతుద్వయశక్త్యనుసారేణ యథాయోగ్యం సాధ్యద్వయాన్వయో దర్శితః । లేపశఙ్కాప్రతిషేధయో స్సంభావిత విషయయోరేవ యుక్తత్వాత్, *తత్సప్తధాతు త్రిమలం ద్వియోని చతుర్విధాహారమయం శరీరం ఇత్యామ్నాతస్య పటాదిషు

లేక, బ్రహ్మశబ్దంచేత జీవాత్మని చెప్పుతున్నట్లుగా తీసుకొని "సంపద్యతే" అని ముక్తిదశలో బంధవినిర్ముక్తమైన తన ఆత్మయొక్క అనుభవాన్ని పొందుతున్నాడు అని చెప్పినట్టుగా కూడా చెప్పుకొనవచ్చును. 30.

31. ప్రతిపదార్థం:-**కౌన్తేయ**= ఓ కుంతీపుత్రా! ***అయం పరమాత్మా***= (దేహముకంటెను) ఉత్కృష్టుడైన ఈ జీవుడు, ***శరీరస్థః అపి***= శరీరములోనున్నను ***అనాదిత్వాత్***= ఒకప్పుడు సృష్టింపబడని అనాదివస్తువు గనుక, ***అవ్యయః***= నాశము లేనివాడు, ***నిర్గుణత్వాత్***= సత్త్వాదిగుణములు లేనందున, ***న కరోతి***= (దేహమువలె) క్రియకు స్థానమగుట లేదు, ***న లిప్యతే*** = దేహముయొక్క స్వభావము అంటుట(ఈ జీవునికి సంక్రమించుటయు) లేదు.

వ్యా. ఆత్మ నిత్యమైనందునను, క్రియకి స్థానముకానందుననూ, పరిణామము లేనిదిగనుకనూ, శరీరముకంటె వేరైనది అని వెనకటి శ్లోకంలో చెప్పబడిన అర్థాన్ని కారణం చూపించి బలపరుస్తున్నాడు. (**అయం పరమాత్మా**) దేహంనుంచి వేరుచేసి, నిత్యత్వాదిలక్షణాలున్నవాడిగా వెనుకటి శ్లోకంలో నిరూపించబడిన తన సహజమైన స్థితిలోనున్న జీవాత్మ. (శరీరస్థోఽపి అనాదిత్వాత్ అవ్యయః) సృష్టింపబడని అనాదివస్తువుగనుక శరీరంలో కట్టుబడిపోయినప్పటికీ, నాశం లేనివాడు. లోకంలో సృష్టింపబడినవస్తువులనికదా నశించిపోయేవిగా చూస్తున్నాం! ఈ లోకంలో కర్మచేత సృష్టింపబడిన శరీరబంధంచేతనే ఈ జీవుడికి జ్ఞానంలో సంకోచవికాసాలు కలుగుతున్నాయి. సహజంగా ఈ జీవుడు స్వరూపంలోనూ జ్ఞానంలోనూ నాశం లేనివాడే అని భావం. (**నిర్గుణత్వాత్ న కరోతి**) సత్వం, రజస్సు, తమస్సు అనే మూడుగుణాలూ లేనివాడు గనుక, వాటితోనున్న శరీరంలాగ ఆ శరీరంలో ఉండే ఈ జీవుడు క్రియకి స్థానం కాదు. ఇక్కడ "నిర్గుణుడు" అని సాధారణంగా చెప్పినా, "జ్ఞానాది సమస్తగుణాలూ లేనివాడు" అని అర్థంచెప్పుకొనటం ప్రమాణవిరుద్ధంగనుక, "ప్రకృతికిమాత్రమే ఉన్న సత్త్వాది గుణాలు లేనివాడు" అని అర్థం చెప్పుకోవాలి. (**నిర్గుణత్వాత్ న లిప్యతే**) సత్త్వాదిగుణరహితుడు గనుక, దేహస్వభావాలు తనకి అంటనివాడు. సత్త్వాదిగుణమయమైన శరీరంలో ఉండటంచేత బురదచేత మాసిపోయే బట్టలాగ "**తత్ సప్తధాతు త్రిమలం ద్వియోనిః చతుర్విధాహారమయం శరీరమ్**" (ఆ శరీరం ఏడు ధాతువులు గలదై, వాతపిత్తకఫములనే మూడుదోషాలు గలదై, పురుషుడు,స్త్రీ అనే ఇద్దరి కలయికచేత సృష్టింపబడేదై పంటిచేత కరవబడటం, పెదిమలచేత జుర్రబడటం, నాలుకచేత రుచి చూడబడటం, నోటితో త్రాగటం, అనే నాలుగువిధాలైన ఆహారాల పరిణామమై ఉండేది) అని వేదాల్లో చెప్పబడిన శరీరంతాలూకు స్వభావాలచేత ఆత్మ స్పృశింపబడునేమో అనే సందేహం కలిగినప్పటికీ, శరీరగుణాలైన సత్త్వాదులు లేవుగనుక ఆత్మ శరీరంతాలూకు స్వభావాలచేత స్పృశించబడదు అని భావం. (**కౌన్తేయ**) "కృష్ణా!నిన్ను మేం ఎల్లప్పుడూ తలుచుకొంటూ ఉండేటట్లు మాకు

*లిప్యతే-దేహస్వభావైర్న లిప్యతే ॥*

**భా॥ యద్యపి నిర్గుణత్వాన్న కరోతి, నిత్యసంయుక్తో దేహస్వభావైః కథం న లిప్యత ఇత్యత్రాహ-**

**యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే ।**
**సర్వత్రావస్థితో దేహే తథాఽఽత్మా నోపలిప్యతే ॥ 32**

**భా॥ యథా ఆకాశం సర్వగతమపి సర్వైర్వస్తుభిస్సంయుక్తమపి సౌక్ష్మ్యాత్సర్వవస్తుస్వభావైర్న**

---

పఙ్కాదేరివ సంసర్గేణ లేపకత్వస్వభావాత్ *శరీరస్థోఽపీత్యనేన సూచితమాహ- **దేహస్వభావై**రితి ॥31

32.తా.చం॥ *న కరోతీత్యుక్తమకర్తృత్వం తు పూర్వోత్తరత్ర చ విరోధితస్వరూపమ్; *శరీరస్థోఽపి న లిప్యతే ఇత్యస్మిన్ సాధ్యాంశో రుమాగతకాష్ఠాదిన్యాయశంకా అనన్తరశ్లోకేన పరిహ్రియత ఇత్యాహ- **యద్యపీ**తి । *సంసర్గజా దోషగుణా భవన్తి *శుష్కేణార్ద్రం దహ్యతే మిశ్రభావాత్ (భా.రా.73.23) ఇతి హి ప్రసిద్ధమితి భావః । *యం ప్రాప్యాతిపవిత్రాణి వస్త్రాణ్యాభరణాని చ । అశుచిత్వం క్షణాద్యాన్తి కిమన్యదశుచిస్తతః ॥ ఇతి న్యాయాద్దేహేన క్షణమాత్రయోగేఽపి వస్త్రాదయ ఉపహన్యన్తే; కింపునరనాదిసంయుక్త ఇత్యభిప్రాయేణాహ- **నిత్యసంయుక్త** ఇతి । సంసర్గస్య సంసర్గిణి సంసర్గ్యన్తరస్వభావాపాదకత్వ మనియతమితి వ్యభిచారోపపాదనార్థో *యథా సర్వగతమిత్యనువాద

---

ఆపదలు ఎప్పటికీ కలుగుతుండాలి" అని కావలసిన దేహాత్మవివేకం ఉన్న కుంతితాలూకు కుమారుడవైన నువ్వు ఆమెలాగనే వివేకంగలవాడిగా ఉండద్దా? అని అడుగుతున్నట్లు భావం.31

32. ప్రతిపదార్థం:- ***ఆకాశం***= ఆకాశం, ***సర్వగతం***= అన్ని వస్తువులతోనూ చేరి ఉన్నప్పటికీ, ***సౌక్ష్మ్యాత్***= సూక్ష్మంగా ఉండటంచేత, ***యథా న ఉపలిప్యతే***= ఆ వస్తువులన్నింటి స్వభావాలని తనకు తెచ్చుకొనదో లేక ఆ వస్తువుల స్వభావాలుగాని గుణాలుగాని ఆకాశానికి ఎలా అంటకుండా ఉన్నదో, ***తథా***= అదే విధంగా ***ఆత్మా***= జీవాత్మకూడా ***సర్వత్ర దేహే అవస్థితః***= దే, మనుష్యాది శరీరాలన్నింటిలోనూ ఉన్నప్పటికీ ***(సౌక్ష్మ్యాత్***= చాలచిన్నదిగా ఉండటంవల్ల***) న ఉపలిప్యతే***= ఆయా శరీరాలస్వభావాలు జీవాత్మకి అంటడం లేదు.

32. వెనకటి శ్లోకంలో "ఆత్మ దేహంచేసే క్రియలకి స్థానంకాదు" అనిన్నీ, "దేహంతాలూకు స్వభావాలను తనకు తెచ్చుకొనదు" అనిన్నీ చెప్పబడింది. "సత్వాదిగుణరహితం కావటంచేత క్రియలకి స్థానంకాదని చెప్పటం వెనుకనే వివరించబడింది. తరువాతి అధ్యాయంలోకూడా వివరింపబడుతుంది. దీనిని అంగీకరించినా, "శరీరంలో ఉన్నప్పటికీ, దాని స్వభావాలు తనకంటుకొనటంలేదు." అని చెప్పటం కుదురుతున్నట్లు కనబడదు. ఉప్పుమళ్ళలో పడవేసిన కఱ్ఱముక్క ఉప్పతనాన్ని తనకి తెచ్చుకుంటుంది. అదేవిధంగా దేహంతో ఎప్పుడూ పెనవేసుకొని ఉండే ఆత్మకూడా దేహంతాలూకు లక్షణాలని(స్వభావాలని) తనకి కూడా తెచ్చుకుంటుందని అనిపిస్తున్నది" అనే ఆక్షేపానికి దృష్టాంతాన్ని(ఉదాహరణని) చూపించి సమాధానం చెప్తున్నది ఈ శ్లోకం. "**సంసర్గజా దోషగుణా భవన్తి**"(దోషాలూ, గుణాలూ (వాటినిగల వేరు వస్తువులతో) కలిసినందువల్ల వస్తున్నాయి. "**శుష్కేణార్ద్రం దహ్యతే మిశ్రభావాత్**" (ఎండిపోయిన కఱ్ఱతోబాటుగా ఉన్న తడికూడా కాలిపోతుంది) (భా.రా.73.23) అని ప్రసిద్ధి ఉన్నది. కొంతకాలం కలిసి ఉన్న సామాన్యమైన వస్తువులకే ఈ స్థితి ఉన్నదంటే "**యం ప్రాప్యాతిపవిత్రాణి వస్త్రాణ్యాభరణాని చ । అశుచిత్వం క్షణాత్ యాన్తి కిమన్యదశుచిస్తతః**" (చాలా పరిశుద్ధమైన వస్త్రాలూ, ఆభరణాలూ ఏశరీరంతో క్షణకాలం మాత్రం చేరిక కలిగితే అపరిశుద్ధమౌతున్నాయో, దానికంటే అశుచియైన వస్తువు మరొకటి ఏమి ఉన్నది?) అని చెప్పినట్లు అతినీచమైన ఈ శరీరంతో ఎప్పుడూ కలిసి ఉండే ఆత్మకి శరీరంతాలూకు దోషాలు రాకుండా ఎలా ఉంటుంది? అన్నది ఆక్షేపం. ఈ ఆక్షేపం "చేరికచేత ఒకదానిగుణం మరొకదానికి వచ్చిచేరుతుంది అన్నది అన్నిచోట్లా కనబడేది కాదని ఆకాశదృష్టాంతంద్వారా మనం చూడవచ్చును" అనే యుక్తిచేత పరిహరింపబడుతున్నది ఈ శ్లోకంలో. (**ఆకాశం సర్వగతమ్**) ఆకాశమనేది అన్నివస్తువులతో కలిసి ఉన్నప్పటికీ, "కలిసి ఉండేవాటిలో ఒకదానిగుణం మరొకదానికి వస్తున్నది" అనే ఆక్షేపానికి సమాధానం చెప్పాలని ఈ శ్లోకం ఏర్పాటైందిగనుక,

లిప్యతే, తథా ఆత్మా అతిసౌక్ష్మ్యాత్సర్వత్ర - దేవమనుష్యాదౌ దేహేऽవస్థితోऽపి తత్తద్దేహస్వభావైర్నలిప్యతే ॥ 32 ॥

**యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।**
**క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥ 33**

ఇతి జ్ఞాపనాయోభయత్ర అపిశబ్దోపాదానమ్ । సర్వగతత్వానువాదః *శరీరస్థోऽపీతి శఙ్కోత్థాపక ఇతి చ భావః । **సర్వైర్వస్తుభిస్సంయుక్తమపీ**తి సర్వగతశబ్దేన పరస్పరవిరుద్ధానన్తస్వభావలేపప్రసఙ్గోऽభిప్రేత ఇతి భావః । యథా ఆకాశో భూతాన్తరేభ్యస్సూక్ష్మః, తథా ఆకాశాదపి సూక్ష్మతరోऽయమితి జ్ఞాపనార్థముక్తమ్- **అతిసౌక్ష్మ్యాది**తి । తథేత్యనేన హేతురప్యతిదిశ్యత ఇతి భావః । కేచిత్పదార్థాః కైశ్చిత్సంసర్గే తత్స్వభావలేపరహితా అపి తతోऽన్యైః కైశ్చిత్సంసర్గే తత్స్వభావలేపవన్తో దృశ్యన్తే; యథా కార్పాసాదావఞ్జనాదివాసనయాపి న శ్యామతాదియోగః, లాక్షారసవాసనయా త్వరుణతా దృష్టా; తథేహాపి సంభవతీతి శఙ్కావ్యుదాసాయ దృష్టాన్తదార్ష్టాన్తికయోస్సర్వశబ్దః ॥ 32 ॥

33.తా.చం॥ అథాధ్యాయారమ్భే *ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞమితి వేద్యత్వ వేదితృత్వాభ్యాం

"కలిసి ఉన్నా, ఒకదానిగుణం రెండోదాన్లో అన్నిసందర్భాలలో సంభవించదు" అనే అర్థం వచ్చేటట్లుగా "**సర్వగతం**" అనే పదంతో, ఉత్తరార్ధంలో "**అవస్థితః**" అనే పదంతోబాటు "**అపి**" అనే పదాన్ని చేర్చుకొనే అర్థం చెప్పుకొనాలి. ఒకదానితో మరొకటి కలిసియున్నంత మాత్రంచేత ఒకదాని గుణం మరొకదానికి వస్తుందని భావించినట్లైతే, ఒకదానితో ఒకటి విభేదించే గుణాలుగల లెక్కలేనన్ని వస్తువులతో చేరి ఉన్న ఆకాశానికి విభేదించే లెక్కలేనన్ని గుణాలు వచ్చి ఉండాల్సివస్తుందని భావం. కలిసి ఉన్నప్పటికీ, గుణాలు అంటకపోవటానికి కారణం ఏమిటి? అంటే, (**సౌక్ష్మ్యాత్**) తనతోచేరి ఉండే వస్తువులకంటే చాలాసూక్ష్మమైనదిగనుక, ఆకాశం వాటితో చేరి ఉన్నప్పటికీ వాటి గుణాలు అంటటానికి కుదరటంలేదని భావం(**సౌక్ష్మ్యాత్ యథా ఆకాశం న ఉపలిప్యతే, తథా సర్వత్ర దేహే అవస్థితోపి ఆత్మా న ఉపలిప్యతే**) కలిసి ఉన్న ఇతరపదార్థాలకంటే సూక్ష్మంగానుండటంచేత ఆకాశం ఆ వస్తువుల గుణాలని తనలో ఎలా చేర్చుకోవటంలేదో, అలాగే ఆ ఆకాశంకంటేకూడా అతిసూక్ష్మమై ఉన్నందువల్ల ఆత్మ దేవమనుష్యాది సమస్తదేహాలతోటీ కలిసి ఉన్నప్పటికీ వాటిగుణాలతో అంటుకొనటంలేదని భావం. "**తథా**" అనే శబ్దంచేత పూర్వార్ధంలోనున్న **సౌక్ష్మ్యాత్** అనే హేతువుకూడా ఎత్తుకొనబడిందని గ్రహించాలి. దృష్టాంతంలో సర్వగతం అనీ, దార్ష్టాంతికంలో సర్వత్ర దేహే అవస్థితః అనిన్నీ సర్వశబ్దాన్ని ప్రయోగించటంలో భావం ఏమిటి? అంటే, "పత్తిని పండించేటప్పుడు ఎరువు, నీరు, మొదలైనవాటిలో అంజనాన్ని(కాటుకని) చేర్చితే ఆ పత్తిలో కాటుకతాలూకు నల్లదనం ఎక్కుతోందా? వాటిలో లాక్షారసం(లక్కరంగు) చేరిస్తే పత్తిలో పత్తిలో ఎరుపురంగు వస్తున్నది. ఇక్కడకూడా అలాగే కొన్ని వస్తువులతో చేరేటప్పుడు వాటి గుణాలు అంటుకొనకపోయినా, వేరేకొన్ని వస్తువులతో చేరినప్పుడు వాటి గుణాలు అంటవచ్చునా? అనే సందేహాన్ని తొలగించటానికి రెండు సన్నివేశాల్లోనూ సర్వశబ్దం ప్రయోగించబడింది. 32.

33. ప్రతిపదార్థం:-***భారత*** = భారతకులంలో పుట్టినవాడా! ***ఏకః రవిః*** = ఒక సూర్యుడు, ***ఇమం కృత్స్నం లోకం*** = ఈ సమస్తలోకాన్నీ, ***యథా ప్రకాశయతి*** = ఎలాగ ప్రకాశింపజేస్తున్నాడో, ***తథా*** = అదేవిధంగా, ***క్షేత్రీ*** = శరీరంగలవాడైన జీవుడు ***క్షేత్రం*** = తనశరీరాన్ని ***కృత్స్నం*** = లోపలా, బయటా పాదంనుండి శిరస్సువరకూ ***ప్రకాశయతి*** = (తన జ్ఞానంచేత) ప్రకాశింపచేస్తున్నాడు.

వ్యా. ఈ అధ్యాయప్రారంభంలో "**ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః**" (1) అని క్షేత్రజ్ఞుడైన జీవుడు జ్ఞానంగలవాడనీ, క్షేత్రం (శరీరం) అతడిచేత తెలియబడుతుందనీ చెప్పటంద్వారా శరీరం అవయవాల సంఘాతం గనుక అనేకములుగా ఉంటుందనీ, జీవుడు అవయవాలు లేనివాడుగావున ఒకడుగానే ఉంటాడనీ రెండు తత్త్వాలకీ భేదం తెలియచెయ్యబడింది. ఆ విషయం ఈ శ్లోకంలో బలపరచబడుతున్నది. (**ఏకః రవిః యథా కృత్స్నం ఇమం లోకం ప్రకాశయతి**) ఒకడైన సూర్యుడు ఈ లోకాన్నంతటినీ తన కాంతిచేత ఎలాగ ప్రకాశింపజేస్తున్నాడో. ఒకడైన జీవుడు తనశరీరాన్నంతటినీ ప్రకాశింపచేయటానికి ఇది దృష్టాంతం.

**భా॥ యథైక ఆదిత్యః స్వయా ప్రభయా కృత్స్నమిమం లోకం ప్రకాశయతి, తథా క్షేత్రమపి క్షేత్రీ, మమేదం క్షేత్రమీదృశం ఇతి కృత్స్నం-బహిరన్తశ్చాపాదతలమస్తకం స్వకీయేన జ్ఞానేన ప్రకాశయతి; అతః ప్రకాశ్యాలోకాత్ప్రకాశకాదిత్యవద్వేదితృత్వేన వేద్యభూతాదస్మాత్ క్షేత్రాదత్యన్తవిలక్షణోఽయముక్తలక్షణ ఆత్మేత్యర్థః ॥ 33 ॥**

ప్రతిపాదితం సంఘాతాత్మకత్వాసంఘాతాత్మకత్వప్రయుక్త నానాత్వైకత్వాభ్యాం సిద్ధం చ భేదం దృష్టాన్తపూర్వం స్థిరీకరోతి *యథా ప్రకాశయతీతి శ్లోకేన। స్వరూపధర్మభూతయోర్జ్ఞానయోరేకజాతీయయోరపి వైధర్మ్యప్రదర్శనార్థం ప్రభో-దాహరణమ్। *కృత్స్నం క్షేత్రమిత్యనేన కృత్స్నశబ్దేన సర్వేషాం శరీరాణాం సంగ్రహః ప్రతీయతే। వ్యాచఖ్యుశ్చ పరే- *రవిదృష్టాన్తోఽత్ర రవివత్సర్వక్షేత్రేష్వేక ఆత్మా అలేపకశ్చేతి జ్ఞాపనార్థ ఇతి। తచ్చాయుక్తం, ప్రతిక్షేత్రమాత్మనాం భిన్నత్వాదేకైకస్య సర్వక్షేత్ర ప్రకాశనాభావాజ్జాతిపరత్వే తు ఆదిత్యదృష్టాన్తాసఙ్గతిరిత్యభిప్రాయేణాహ- **బహిరన్తశ్చాపాద-తలమస్తక**మితి। బహిస్త్వగాదిః, అన్తర్మాంసాదిః। ఏకైకస్య శరీరస్య అవయవభేదప్రయుక్తనానాత్వేన ఆత్మవ్యతిరేకప్రదర్శనార్థ మవయవేషు కస్యచిద్వేదితృత్వశఙ్కావ్యుదాసార్థం చ కృత్స్నశబ్ద ఇతి భావః। అనేకావయవసముదాయాత్మకాచ్ఛరీరా-త్తదఖిలమపి జ్ఞాతృత్వేన ప్రతిసంధీయమాన ఏక ఆత్మా భిన్న ఇత్యుపలమ్భబలసిద్ధమిత్యుక్తం భవతి। న ప్రకాశకత్వమాత్ర ప్రతిపాదనపరోఽత్ర దృష్టాన్తః; అపితు తదధీనవైలక్షణ్యపర ఇత్యాహ- ప్రకాశ్యాదితి । కర్మకర్తృభావాదినా భేదోఽత్ర

కాంతిమయుడైన సూర్యుడు తనగుణమైన కాంతివంతమైన కిరణాలచేత లోకాన్ని ప్రకాశింపచేసినట్లు జ్ఞానమయుడైన జీవుడుకూడా తనగుణమైన జ్ఞానంచేత ఈ శరీరమంతటినీ ప్రకాశింపజేస్తున్నాడు అనే అర్థం ఈ దృష్టాంతంవల్ల స్పష్టమౌతున్నది. (**తథా కృత్స్నం క్షేత్రం క్షేత్రీ ప్రకాశయతి**) ఆ విధంగానే ఒక్కడుగా ఉన్న జ్ఞానమయుడైన జీవుడు తనశరీరాన్ని లోపలా, బయటా కూడా తలనుంచి పాదాలవరకూ తనకి గుణమైన జ్ఞానంచేత "నాదైన ఈ శరీరం ఇటువంటిది"అని తెలియజేస్తున్నాడు. "**కృత్స్నం క్షేత్రం**" అన్నందువలన సమస్తశరీరాలనీ ఎత్తుకొనినట్లు అనిపించవచ్చును. శంకరులుకూడా "**రవిదృష్టాన్తోఽత్ర రవివత్ సర్వక్షేత్రేషు ఏక ఆత్మా అలేపకశ్చ ఇతి జ్ఞాపనార్థః**" (సూర్యుడు ఇక్కడ దృష్టాంతంగా ఎత్తుకొనబడటం సూర్యుడివలె ఎత్తుకొన బడటం, ఒకే ఆత్మ సూర్యుడివలె సమస్తశరీరాల్లోనూ (ఆ శరీరాలతో అంటకుండా) ప్రకాశిస్తున్నాడని తెలపటానికి) అని భాష్యం చెప్పేరు. ఒక శరీరంలో ఉండే జీవుడు ఆ శరీరాన్నే ప్రకాశింపజేస్తున్నట్లేగాని లోకంలో ఉన్న అన్ని శరీరాలనీ ప్రకాశించజేయటం లేదు గనుక, ప్రతీ శరీరంలోనూ వేరువేరు ఆత్మలు ఉన్నట్టుగా స్పష్టమవటంచేత ఈ అర్థం కుదరదు. "**క్షేత్రీ**" అని ఆత్మజాతినంతటినీ చెప్పుతున్నట్లు తీసుకున్నట్లైతే ఒక్కడైన సూర్యుడిని దృష్టాంతంగా ఎత్తుకొనటం కుదరదు. కనుక, "**కృత్స్నం క్షేత్రం**" అని శరీరంలో బయటనున్న చర్మం మొదలైనవాటినికూడా లోపల్లోపలనున్న మాంసం మొదలైనవాటినీ తలనుండి పాదములవరకునున్న అన్ని అవయవాలనీ చెప్పుతున్నదని భావించాలి. కృత్స్నశబ్దం ప్రతిశరీరమూ ఎన్నో అవయవాలు గలదని, అందుచేత అనేకశరీరాలని చెప్పి, దానికి భిన్నంగా ఆత్మ అంటే ఒక్కలాగనే ఉంటుందికనుక, ఆ శరీరాలకంటే అత్యంతమూ భిన్నమైన ఆత్మలనిన్నీ శరీరంలో ఉండే అవయవాలలో ఏదీ కూడా జ్ఞాని యైన జీవుడిగా కావటం అనేది అసంభవం అనీ చూపుతున్నది. ఈ విధంగా ఎన్నో అవయవాలనన్నింటినీ తెలిసినవాడుగానూ తెలియబడేవాడుగానూ ఉన్న ఆత్మ భిన్నమైనవాడు అని ప్రత్యక్షప్రమాణంచేత సిద్ధిస్తున్నదనిఈ శ్లోకంచేత చెప్పబడింది. ఈ శ్లోకంలో దృష్టాంతదార్ష్టాంతాలని గమనించినప్పుడు "సూర్యుడు లోకాన్ని ప్రకాశింపజేసినట్లు జీవుడు శరీరాన్ని ప్రకాశింపచేస్తున్నాడు" అనిమాత్రమే చెప్పవచ్చిన శ్లోకం కాదిది అని తెలుస్తుంది. దీనివల్ల "ప్రకాశింపజేయబడే లోకంకంటే ప్రకాశింపజేసే సూర్యుడిలాగ తెలియబడే ఈ లోకంకంటే తెలుసుకొనేవాడైన జీవుడు చాలా భిన్నమైనవాడు అనే అర్థాన్నీ చెప్పటమే ఉద్దేశ్యం" అని స్పష్టమౌతుంది. అధ్యాయపు మొదటి శ్లోకంలో చెప్పబడిన అర్థమే ఈ విధంగా ఈ శ్లోకంలో బలపరచబడింది. (**భారత!**) భరతకులంలో పుట్టిన నీ పూర్వులైన రాజులందరూ ఈ దేహాత్మవివేకం గలవాళ్ళే. యుద్ధమనే స్వధర్మాన్ని నిర్వర్తించేటప్పుడు ఆ కులంలోపుట్టిన నువ్వు దేహాన్నే ఆత్మగా భ్రమించి యుద్ధంచేయకుండా ఉండవచ్చా? అని భావం. 33.

క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్ ॥ 34

॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగో నామ త్రయోదశోఽధ్యాయః ॥ 13 ॥

భా॥ ఏవం- ఉక్తేన ప్రకారేణ క్షేత్రక్షేత్రజ్ఞయోరన్తరం- విశేషం వివేకవిషయజ్ఞానాఖ్యేన చక్షుషా యే విదుః, భూతప్రకృతిమోక్షం చ, తే పరం యాన్తి-నిర్ముక్తబన్ధమాత్మానం ప్రాప్నువన్తి; మోక్ష్యతేనేనేతి స్ఫుట ఇతి భావః॥ 33 ॥

తా॥ అథ ఏతదధ్యాయప్రధానార్థభూతహేయోపాదేయవిజ్ఞానస్య ఫలముచ్యతే - **క్షేత్రక్షేత్రజ్ఞయో**రితి । ఏవం శబ్దానూదితమాహ- **ఉక్తేన ప్రకారేణే**తి । అజ్ఞత్వ వేదితృత్వధార్యత్వధారకత్వశేషత్వశేషిత్వాదిప్రకారేణేత్యర్థః । *అన్తరమవకాశావధిపరిధానాన్తర్ధిభేదతాదర్థ్యే (నామ.3.నా.187) ఇత్యనూకార్థస్యాన్తరశబ్దస్య అత్ర వివక్షితమాహ- **విశేష**మితి। *జ్ఞానచక్షుషేత్యత్ర దివ్యజ్ఞానాదిప్రసఙ్గవ్యుదాసార్థం వివేకవిషయత్వోక్తిః। ప్రక్రాన్తోపదేశలబ్ధజ్ఞానమిహ వివక్షితమితి భావః । జ్ఞానస్య చక్షుష్ట్వరూపణామపరోక్షజ్ఞానాన్తరహేతుత్వాత్ । వివిచ్యతే అనేనేతి వివేకోఽత్ర వ్యావర్తకాకారః । భూతమయ్యాః ప్రకృతేర్మోక్షః భూతప్రకృతిమోక్షః, భూతానాం జీవానాం ప్రకృతేర్మోక్ష ఇతి వా । యత్తు భూతానాం ప్రకృతిరవిద్యాలక్షణా అవ్యక్తాఖ్యా, తస్యాః ప్రకృతేర్మోక్షణమభావగమనమ్ ఇతి శంకరేణోక్తమ్, తత్ గౌరనాద్యనవతీ(మం.ఉ

34. ప్రతిపదార్థం:- **ఏవం** = ఈ అధ్యాయంలో చెప్పినట్లుగా **క్షేత్రక్షేత్రజ్ఞయోః అన్తరం** = క్షేత్రక్షేత్రజ్ఞులైన రెండు తత్త్వముల భేదాన్నీ, **భూతప్రకృతిమోక్షం చ** = భూతాలుగా పరిణమించిన ప్రకృతినుంచి విడవబడటానికి సాధనమైన అమానిత్వాది గుణాలనీ, **జ్ఞానచక్షుషా** = (క్షేత్రక్షేత్రజ్ఞులనిగురించి బాగా తెలిపే) జ్ఞానమనే కంటితో, **యే విదుః** = ఎవరు తెలుసుకుంటారో, **తే** =వారు, **పరం యాన్తి** = (సంసారబంధం లేనందున) ఉత్కృష్టమైన) తమ ఆత్మను పొందుతారు.

వ్యా. ఈ అధ్యాయపు చివరి శ్లోకమైన దీనిలో ఈ అధ్యాయంలో ముఖ్యంగా చెప్పబడిన "క్షేత్రం" అనబడేశరీరం చాల తక్కువది(నీచమైనది)గనుక త్యజించదగినది, "క్షేత్రజ్ఞుడు" అనబడే ఆత్మస్వరూపంఉత్కృష్టమైనది గనుక స్వీకరింపదగినది" అనేజ్ఞానంవల్ల కలిగేఫలం చెప్పబడుతున్నది. (**ఏవం**) ఇంతవరకూ చెప్పబడిన పద్ధతిలో శరీరం జ్ఞానంలేనిదై, ధరించబడేదై, స్వత్వం(సొత్తు)గా ఉండేదనిన్నీ, ఆత్మ తెలుసుకొనేదనిన్నీ, శరీరాన్ని ధరించేవాడై ఆ శరీరాన్ని తనదిగా గలవాడైయున్నాడని ఈ అధ్యాయంలో చెప్పబడిన విధంగా. (**క్షేత్రక్షేత్రజ్ఞయోః అన్తరం**) శరీరం, ఆత్మ అనే తత్త్వాల భిన్నత్వాన్ని. "**అన్తరం అవకాశావధి పరిధానాన్తర్ధిభేద తాదర్థ్యే**" (నామలిం. 3. నానా. 187)అని అన్తరశబ్దానికి ఉన్న అనేకార్థాల్లో భేదం అనే అర్థమే ఇక్కడ ప్రకరణానికి తగినది. (**జ్ఞానచక్షుషా యే విదుః**) ఈ రెండుతత్త్వాల భేదాలని గురించిన జ్ఞానమనే కంటితో ఎవరు తెలిసికొనుదురో, "**దివ్యం దదామి తే చక్షుః**"(11. 8) మొదలైన స్థలాలలోవలెనే దివ్యజ్ఞానాన్ని అర్థంగా తీసుకొనటం కుదరదుగనుక, ఈ ప్రకరణానికి తగినట్లుగా వెనుకచెప్పిన ప్రత్యేకతలను గురించిన ఉపదేశంవల్ల కలిగే జ్ఞానమే అర్థంగా తీసుకొనబడుతున్నది. ఉపదేశంవల్ల పొందిన ఈ జ్ఞానం ఆత్మని నేరుగా చూడటానికి సాధనంగనుక, "జ్ఞానమనే కన్ను" అని కన్నుగా రూపణం చెయ్యబడుతున్నది. "**వివిచ్యతే అనేన ఇతి వివేకః**" అనే వ్యుత్పత్తిచేత భాష్యంలో వివేకశబ్దం భేదాన్ని చూపించే క్షేత్రక్షేత్రజ్ఞుల వేరువేరుగా ఉండే లక్షణాలని చెప్తుంది. (**భూతప్రకృతించ యే విదుః**) పంచభూతరూపంగా పరిణమించే ప్రకృతినుండి విడివడటానికి కారణమైన అమానిత్వం మొదలైన గుణాలనికూడా ఎవరు తెలుసుకొని అనుష్ఠిస్తారో. భూతశబ్దం జీవాత్మలని చెప్పేదై, జీవాత్మలకి ప్రకృతినుంచి విడిపడటానికి కారణమైన వెనకచెప్పిన గుణాలని చెప్పేది అని కూడా చెప్పవచ్చును. ఈ అధ్యాయం ప్రారంభంలో మొదట క్షేత్ర క్షేత్రజ్ఞులని వివరించి ఆ తరువాత పరిశుద్ధాత్మని పొందటానికి పరంపరయా ఉపాయమైన అమానిత్వాది గుణాలు వివరింపబడ్డాయి. ఇక్కడ చివరగాకూడా మొదటిపాదంలో **క్షేత్రక్షేత్రజ్ఞు**లని చెప్పి మూడో పాదంలో "**భూతప్రకృతిమోక్షం**" అని చెప్పటం ఆ గుణాలని చెప్పినట్లుగా తీసుకొనటమే ఉచితం. కనుక, "**మోక్ష్యతే అనేనేతి మోక్షః**" అనే వ్యుత్పత్తివల్ల

***మోక్షః, అమానిత్వాదికం (ఉక్తం) మోక్షసాధనమిత్యర్థః; క్షేత్రక్షేత్రజ్ఞయోర్వివేకవిషయేణ ఉక్తేన జ్ఞానేన తయోః వివేకం విదిత్వా భూతాకారపరిణత ప్రకృతిమోక్షోపాయం అమానిత్వాదికం చ అవగమ్య య ఆచరన్తి, తే నిర్ముక్తబన్ధాః స్వేన రూపేణావస్థితం అనవచ్ఛిన్నజ్ఞానలక్షణం ఆత్మానం ప్రాప్నువన్తీత్యర్థః॥***

***॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే త్రయోదశోऽధ్యాయః ॥ 13 ॥***

.) ఇత్యాదిశ్రుతివిరోధాదవధీరణీయమ్ । జీవాత్మజ్ఞానఫలవిషయత్వాత్పరశబ్దోऽత్ర పరిశుద్ధజీవవిషయః । తస్య చ పరత్వం సంసారిత్వలక్షణస్వకీయపూర్వావస్థాపేక్షయేత్యభిప్రాయేణాహ - **నిర్ముక్తబన్ధ**మితి । అధ్యాయారమ్భే క్షేత్రక్షేత్రజ్ఞౌ పూర్వ ముపపాదితౌ; పరంపరయా పరిశుద్ధాత్మప్రాప్త్యుపాయతయా అమానిత్వాదిగుణవర్గశ్చ; అతోऽత్ర నిగమనేపి క్షేత్రక్షేత్రజ్ఞాభ్యాం సహ సముచ్చీయమానో భూతప్రకృతిమోక్షస్య ఏవ గుణవర్గో భవితుమర్హతీత్యభిప్రాయేణాహ- **మోక్ష్యతేऽనే**నేతి । ల్యుప్త్రాభ్యాసే సన్నన్తే వా, మోక్షశబ్దప్రకృతికే మోక్షయతీతి ణిజన్తే వా మోక్ష మోక్షణే ఇతి ధాత్వన్తరే వా మోక్ష్యత ఇతి యత్ప్రయోగః । తత్ర చాయం మోక్షశబ్దః అకర్తరి చ కారకే జంజ్ఞాయామ్(అష్టా.3-3-19) ఇతి కరణార్థఘఞన్తః॥ ఉక్తేషు జ్ఞాతవ్యేషు సిద్ధం జ్ఞాతవ్యాంశం వివృణ్వన్, వాక్యార్థజ్ఞానమాత్రస్య సాక్షాన్మోక్షహేతుత్వాభావాదనుష్ఠానశేషతాం చ జ్ఞాపయన్ భూతప్రకృతియోక్షశబ్దేనానిష్టనివృత్తిం సూచయన్, పరం యాన్తీత్యనేన చేష్టప్రాప్తేర్వివక్షితత్వం దర్శయన్,పిణ్డితం మహావాక్యార్థమాహ- క్షేత్రక్షేత్రజ్ఞయోరితి ॥ 34 ॥

ఇతి శ్రీమద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం చతుర్దశోऽధ్యాయః॥ 14 ॥

మోక్షశబ్దం మోక్షసాధనమైన ఆ గుణాలని చెప్తున్నది అని గ్రహించబడుతున్నది. "భూతాలకి ప్రకృతియైన(కారణమైన) అవ్యక్తమనబడే మూలప్రకృతిని లేకుండా చేయటమే భూతప్రకృతిమోక్షం అని శంకరులు అర్థం చెప్పేరు. "**గౌరనాద్యన్తవతీ**" అని మంత్రికోపనిషత్తులో మూలప్రకృతిని 'ఆది అంతం లేనిది' అనిచెప్పటంతో విరోధిస్తూ ఉన్నందున వారుచెప్పిన అర్థం ఆదరణీయంకాదు. (**తే పరం యాన్తి**) వారు సంసారబంధంనుంచి విడిపడి తమ సహజదశలో ఉండే అపరిమితజ్ఞానం గల ఆత్మని పొందుతారు. తన జీవాత్మస్వరూపాన్ని తెలుసుకొనటానికి ఫలాన్ని చెప్పే ప్రకరణం గనుక పరశబ్దం ఇక్కడ పరిశుద్ధజీవస్వరూపాన్నే చెప్తుంది. సంసారిగా ఉన్నప్పుడు సంకుచితమైన జ్ఞానంతోనున్నవాడు ఇప్పుడు అంతటా వ్యాపించిన జ్ఞానంగలవాడవటమే పరత్వం అని గ్రహించాలి. "యే విదుః" అని తెలుసుకొనటంమాత్రమే చెప్పబడినప్పటికీ వాక్యార్థజ్ఞానమాత్రం నేరుగా మోక్షసాధనం కాలేదుగనుక, "తెలుసుకొని అనుష్ఠిస్తారో" అని అనుష్ఠానపర్యంతంగా అర్థం చెప్పబడుతున్నది. భూతప్రకృతిమోక్ష-శబ్దంచేత వీడికి అనిష్టమైన సంసారం తొలగుతున్నదనిన్నీ "**పరం యాన్తి**" అనటంచేత వీడికి ఇష్టమైన ఆత్మానుభవం లభిస్తున్నదనిన్నీ తెలుపబడుతున్నది. ఇట్లు- "క్షేత్రక్షేత్రజ్ఞులని గురించిన భేదాలని(ప్రత్యేకతలని) తెలుసుకొనటం ద్వారా ఆ రెండుతత్త్వాలనీ విడదీసి తెలుసుకొని, ప్రకృతినుండి విడిపడటానికి ఉపాయమైన అమానిత్వాది ఇరవై గుణాలనీ తెలుసుకొని ఎవరు అనుష్ఠానంలోకి తీసుకువస్తారో, వాళ్ళు సంసారబంధం తొలగించబడి, అపరిమితజ్ఞానంగల తమ పరిశుద్ధాత్మానుభవం పొందుతారు" అనే ఈ అధ్యాయంతాలూకు సారార్థాన్ని చెప్పి అధ్యాయాన్ని పూర్తి చేయటం జరిగింది. 34

శ్రీమాన్ కృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసరామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో పదమూడవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం

## పదమూడవ అధ్యాయం

| శ్లో. | అర్థం |
|---|---|
| 1. | శరీరమే క్షేత్రం అనబడుతుంది. దానిని తెలిసిన జీవుడు క్షేత్రజ్ఞుడు అనబడుతున్నాడు. |
| 2. | రెండూ సర్వేశ్వరుడికి శేషమైనవి అని తెలుసుకొనటమే యథార్థజ్ఞానం. |
| 3. | రెండింటినిగురించీ సంగ్రహంగా చెప్పబడబోతున్నదని ప్రతిజ్ఞ చేయబడుతున్నది. |
| 4. | ఈ జ్ఞానం సకలప్రమాణసిద్ధం. |
| 5,6. | క్షేత్రాన్ని గురించిన యథార్థజ్ఞానాన్ని సంగ్రహంగా చెప్పటం. |
| 7-11 | ఆత్మజ్ఞానసాధనమైన అమానిత్వాది ఇరవైగుణాలనీ చెప్పటం. ఇది క్షేత్రంవల్ల కలిగే కార్యాన్ని వివరించటంకూడా అవుతుంది. |
| 12-17. | క్షేత్రజ్ఞుడు అనబడే జీవుడి స్వరూపవివరణం. |
| 18. | కార్యంతో కూడుకున్న క్షేత్రాన్ని, క్షేత్రజ్ఞుడినీ తెలుసుకున్నందుకు ఫలం. |
| 19-22. | ఆత్మ శరీరంలో కట్టుబడి ఉండటానికి కారణం సత్వాదిగుణాలవల్ల కలిగే సుఖదుఃఖాలమీద సంగమే. |
| 23. | ప్రకృతి, పురుషుల భేదాన్ని తెలుసుకొనే వివేకజ్ఞానంతాలూకు ఫలం జన్మ తొలగిపోవటం. |
| 24-25. | విడదీసి తెలుసుకొనే వివేకంగలవాడికి కలిగే ఫలదశలు. |
| 26. | దేహమూ, ఆత్మా పుట్టుకనుంచే బంధింపబడియున్నందున వాటిని వేరువేరని తెలుసుకొనటం చాల కష్టమైనది. |
| 27-33. | దేహాత్మలని వేరువేరని తెలుసుకొనే ప్రకారమైన వివేకాన్ని వివరించటం. |
| 34. | క్షేత్రక్షేత్రజ్ఞులని వేరువేరుగా తెలుసుకొనటం అనే జ్ఞానంవల్ల కలిగే ఫలం ఆత్మప్రాప్తి అని చెప్పి, అధ్యాయాన్ని పూర్తిచెయ్యటం. |
| | పదమూడవ అధ్యాయంలోని గీతాశ్లోకాల అర్థసంగ్రహం పూర్తి అయినది. |